ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

సంపుటము ౧౬. { ప్రభవనామసంవత్సరము / మార్గశిర — ఫాల్గునమాసములు. } సంచిక ౫, ౬.

కవిరాజసూరికాలనిర్ణయము.

— శ్రీమాన్ యీయుణ్ణి వేంకట వీరరాఘవాచార్యులుగారు —
(ఆంధ్రగీర్వాణసాహిత్యసమేళనాధ్యక్షుఁడు, విజయనగరము.)

"శ్లో॥ శ్రీమద్రామాయణా గఙ్గా భారతం సాగరో మహాన్
తత్సంయోజన కార్యేస్మిన్ కవిరాజభగీరథః॥"

రాఘవపాండవీయమ్ 1, 40

1 పీఠిక.

ఏకవిరాజసూరిదీధితికౌశల్యముచే భారతరామాయణరాజీవము వికసించెనో; యేకవిరాజరసజ్ఞుఁడు రామాయణమాధ్వీకమును, భారతమృద్వీకము నొక్కపాత్రమున సంయోజించి రసాస్వాదనలోలుపము లగురసికమధువ్రతములకు నొసంగెనో; యేకవిరాజపండితుఁడు, రామాయణరత్న భారతప్రవాళముల నేకసూత్రమున గ్రుచ్చి యామనోహరహారముచే గీర్వాణవాణీగ్రీవము నలంకరించెనో యట్టిసుగృహీతనాముని నామమాత్రస్మరణమున మనము చరితార్థుల మగుదుము.

ఈకవితల్లజుని బుత్రునిగాఁ బడసినపుణ్యాత్ము లెవరో తెలియుటలేదు. ఈకవిశిరోమణి జననముచే నేదేశము ఖ్యాత మయ్యెనో, యీతని సైకకాలికు లగుభాగ్య మెవరికిఁ గలిగెనో యించుక యరయుదము.

గీర్వాణసారస్వతమున, 'వాసవదత్తా' రచయిత యగు సుబన్ధుమహాకవియు, 'గాదంబరీ' కావ్యనిర్మాత యగుభట్టబాణమహాకవియు శ్లేషకవితా

నిర్మాణదక్షులు; కాని వీరు ద్వ్యర్థికావ్యకవులుకారు. i 'రాఘవపాండవీయము'ను రచించి కవిరాజు ద్వ్యర్థికావ్యనిర్మాణమునకు మార్గదర్శకుం డయ్యెను; దీనివలనఁ గవిరాజునకుఁ బూర్వము ద్వ్యర్థికావ్యకవులు లేనట్లు సువిదితము. పిమ్మట నైషధకథనంజయుఁడు (దశరూపకధనంజయునికంటె భిన్నుఁడు) ii రాఘవపాండవీయాపరనామము గల 'ద్విసంధాన' మహాకావ్యమును రచించెను. పిమ్మటఁ గ్రీస్తుశకైకాదశశతాబ్దిలో 'సన్ధ్యాకరనన్ది' యనుకవి iii రామచరిత మనుద్వ్యర్థికావ్యమును రచించెను. [Edited by M. M. Haraprasada Sastri, M. A., 'Memoirs of the Asiatic Society of Bengal' Vol. III P. I.] తరువాత హరదత్తసూరి (17 వ శతాబ్ది) iv. "రాఘవనైషధీయ మనుద్వ్యర్థికావ్యమును దద్వ్యాఖ్యానమును రచించెను. 'కమలినీకలహంస, కావ్యదర్పణాదిగ్రంథనిర్మాత యగు 'రాజచూడామణిదీక్షితుఁడు v. "రాఘవయాదవపాండవీయ" మను త్ర్యర్థికావ్యము రచించినట్లు తెలియుచున్నది. [Vide Preface to 'Kamalinikalahamsa' p. v, Sri Vani Vilas Series, Srirangam]

ఆంధ్రసారస్వతమున 'వేములవాడ భీమకవి' రాఘవపాండవీయ' మను ద్వ్యర్థికావ్యమును నిర్మించినట్లును, నది పింగళి సూరనకుఁ బూర్వమే ఖిలమైనట్లును సూరనకృత 'రాఘవపాండవీయము' వలననే తెలియుచున్నది. [చూ. రాఘవపాండవీయ పీఠిక: 5 పు. 10, 11 ప. వావిళ్లవారిప్రతి.] అందుచే ii నాంధ్ర రాఘవపాండవీయ నిర్మాతయే, యాంధ్రద్వ్యర్థికావ్యనిర్మాణ మార్గమునఁ బ్రథమపథికుఁడు (16 వ శతాబ్ది) తరువాత రామరాజభూషణుఁడు (3) "హరిశ్చంద్రనలోపాఖ్యాన" మను ద్వ్యర్థిప్రబన్ధమును రచించెను. పిమ్మటఁ గృష్ణాధ్వరి (4) నైషధపారిజాతీయ మనునొకద్వ్యర్థికావ్యమును రచించెను. [చూ. శ్రీరామమూర్తిగారి 'కవిజీవితము' ఆంధ్రద్వ్యర్థికావ్యకవుల చరిత్ర. 25 పు. 1894] పిండిప్రోలు లక్ష్మణకవి (18 వ శతాబ్ది) (5) "రావణదమ్మీయము (లంకావిజయము)" మను ద్వ్యర్థికావ్యమును నిర్మించెను. (6) క్రొత్తలంక మృత్యుంజయుకవి (18 వ శతాబ్ది) ధరాత్మజాపరిణయ మనుద్వ్యర్థికావ్యమును వ్రాసెను. ఈకవి గ్రంథనామములోఁగూడ ద్వ్యర్థిచమత్కారముం జూపెను. భూమిజ (సీత) యొక్కయు, గిరిజ (పార్వతి) యొక్కయుఁ బరిణయము లిందు వర్ణితములు. తరువాత బుక్కపట్టణము తిరుమలవేంకటాచార్యకవి, నైషధప్రబంధమువలెనే (7) "అచలాత్మజాపరిణయ" మనుద్వ్యర్థిప్రబంధమును రచించెను.

ఈకవిగూడఁ బ్రబంధనామమునఁ గూడ ద్వ్యర్థివైభవముం జూపెను—అచలాత్మజ- సీత; పార్వతి. ఇందువీరికల్యాణవృత్తాంతము వర్ణింపఁబడెను. (8) పోచూరి పెదరామకవి "శివరామాభ్యుదయ" మను కథాద్వితయ సంఘటితకావ్యమును రచించెను. [ఈసందర్భమున సాహితీచక్రవర్తులును, విద్వత్కవులునగు స్వర్గీయ శొంఠిభద్రాద్రిరామశాస్త్రిగారి "శివరామశతక"మను ద్వ్యర్థిశతకము జ్ఞాపకమునకు వచ్చుచున్నది] ('శివరామాభ్యుదయము' చూ. ఆంధ్రకవులచరిత్ర III భా. (9) మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి "కృష్ణార్జునచరిత్ర" మను ద్వ్యర్థికావ్యమును నిర్మించెను. (10) శ్రీపాద వేంకటాచలకవి ('కౌసల్యాపరిణయ' ప్రణేత: 19 వ శతాబ్ది) "రామకృష్ణోపాఖ్యాన"మను ద్వ్యర్థికావ్యమును విరచించెను.

ఆంధ్రత్ర్యర్థికావ్యరచనకు ముందంజ వేసినవాఁడు మహోపాధ్యాయబిరుదాలంకృతుఁడగు నెలకూచి బాలసరస్వతి (17వ శతాబ్ది) ఇతఁడు (11) "రాఘవయాదవపాండవీయ"మను త్ర్యర్థికావ్యమును ప్రబంధీకరించెను. (12) నెల్లూరి వీరరాఘవకవి (18 వ శతాబ్ది) "యాదవరాఘవపాండవీయ" మనునొక త్ర్యర్థిప్రబంధమును నిర్మించెను. అయ్యగారి వీరభద్రకవి "రాఘవపాండవయాదవీయ" మను మూఁడర్థముల కావ్యమును రచించెను. (చిత్రాడ: "అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము"న ముద్రితము.) (14) ఓరుగంటి సోమశేఖరకవి, రాఘవయాదవపాండవార్థముల నిచ్చు "రామకృష్ణార్జునరూప నారాయణీయ" మనునొక త్ర్యర్థి నిబంధనమును నిర్మించెను. (15) మతికొంకకవి "నలయాదవరాఘవపాండవీయ" మను చతురర్థిప్రబంధమును రచించినట్లు తెలియుచున్నది. [చూ. 'కవిజీవితములు, ఆంధ్రద్వ్యర్థికావ్యకవులచరిత్ర 42 పు.] గీర్వాణాంధ్రద్వ్యర్థిత్ర్యర్థిచతురర్థి కావ్యవిషయము నింతటితో విరమించి లేఖనిని బ్రసంగాంతరచర్చకు మరల్చుదము.

II కవిరాజసూరి కాలనిర్ణయచర్చ

కవిరాజుకాలనిర్ణయచర్చకుఁ బూర్వము, ప్రాచ్యపాశ్చాత్యవిద్వాంసులీవిషయమున నొసంగినయభిమతముల విమర్శింతము.

1. విద్వచ్ఛిరోమణి యగు "మెక్ డానెల్" మహాశయుఁడు స్వవిరచిత "గీర్వాణసారస్వతచరిత" మున నిట్లు వ్రాసియున్నాఁడు:

"The culmination of artificiality is attained by the Raghava-pandaviya, a poem composed by Kaviraja, who perhaps flourished about A. D. 800"

—(Dr. A. A. Macdonell's 'History of Sanskrit Literature' P. 331)

2. 'డఫ్'పండితునియభిప్రాయము: (As given by Sriman M. Krishnamachariar avl, M. A, M. L., Ph. D., M. R. A. S, in his 'History of Skt. Literature?)

"Dr Duffs 'Chronology' makes Sruta-kirti the author of the poem, whose name is mentioned in an inscription dated 1130 A. D. In that case, the poem must be assigned to about the 10th or 11th Century"

3. శ్రీమాన్ కృష్ణమాచార్యులవారియభిమతము:—"The poet's (Kaviraja's) history is utterly in the dark; but he appears to have flourished about the beginning of the 9th century"

—(History of Classical Skt. Literature," P. 41, by Dr. M. Krishnamachariar).

4. పండిత మాధవదాసచక్రవర్తి, సాంఖ్యతీర్థుని యభిప్రాయము:—"Kaviraja, the author of Raghava-Pandaviya" flourished at about 800 A. D." (A short History of Skt. Lit." P. 141, by Professor Madhabdas Chakravarty," M A, Sankhya-tirtha)

5. ఆచార్య "బెరిడేల్ కీత్" మహాశయుని యభిప్రాయము:—"The ultimate result of the love of playing with language which marks both Bharavi and Magha is seen in the 'Raghava-Pandaviya' of Kaviraja, which is most probably to be dated under Kadamba Kamadeva about A. D. 1190, though it has been ascribed to the ninth century"—(Dr. A. B. Keith's Classical Skt. Lit. P. 56)

6. శ్రీమత్పండిత పరవస్తు వేంకటరామానుజస్వామివారి యాశయము:—"As Vamana who belongs to the 8th century A. C., refers to Kaviraja (Kavyalankarasutrani IV. Adhikarana, i. Adhyaya 10th Sutra) the latter must have flourished in the 7th century A. C."

'కవిరా'జని కవియొక్క బిరుదము గాని కవినామము కాదు. ఇట్లు బిరుదములచేతనే కొందఱుకవులు వ్యవహరింపఁబడుట సుప్రసిద్ధము. ఉదా. 'భవభూతి' యని కవి యొక్క బిరుదము; కవినామము 'శ్రీకంఠుఁడు' కాని యి

తఁడు 'భవభూతి' యనియే' వ్యవహరింపఁబడుచున్నాఁడు. 'రసగంగాధర' మనోరమాకుచమర్ద'నాది గ్రంథప్రణేత యగుజగన్నాథపండితుఁడు, 'పండితరాయ' లను బిరుదనామముచేతనే వ్యవహరింపఁబడుచున్నాఁడు. ఈవిషయమై సాంఖ్యతీర్థ లగు శ్రీ చిన్తాహరణచక్రవర్తి M. A. యిట్లు వ్రాసియున్నాఁడు:—
"The practice of referring to a scholar by his title alone is not unknown or rare in India. Even great kings are sometimes found to be referred to, not by their proper names but by their epithets. Thus king Asoka in all his inscriptions but one, refers to himself as Priyadarsi—प्रियदर्शि—his favourite epithet. And this kind of frequent use of the epithet to the negligence of the proper names, has been responsible, in some cases, for the entire forgetting of the proper name by later day people. Thus the son of Govinda III of the Rastrakúta family of Mányakheta is known to us from all documents so far obtained, only by his epithets such as Amogha-varsa etc., Of scholars known by their titles, we may cite the example of Jagannátha, author of the 'Rasagangàdhara,' who is generally known by his title of Panditaràja. The proper name of the founder of the Vaisesika system of philosophy is yet unknown, he being generally known by his various epithets Kanáda, Aulukya etc." (Prof-Chintaharana Chakarvarty's Introduction to the 'Pavanadutam' of Dhoyi, Page 3.)

'కవిరాజసూరి' నామము మృగ్యము. కావ్యాంతమునందలి XIII. 62. శ్లో॥ చక్రబన్ధమునఁ గూడఁ "గవిరాజకావ్య" మనియే వ్రాయఁబడి యున్నది 'కవిరాజ' బిరుదాలంకృతు లగుకవుల నరయుట ప్రకృత మవసరము.

(1) క్రీ. శ. 4 వ శతకమున రాజ్యపాలన మొనర్చిన "సముద్రగుప్త" నకుఁ గవిరాజబిరుదముఁ గలదు.

"Samudragupta, we learn, was a poet himself whose title of *King of poets* (Kaviràja)—later the style of poet laureate awarded to successful writers—was established by the composition of many poems worthy of imitation by the learned, who was master of a poetic style worthy of study, and who enriched by his efforts the spiritual treasures of the poets."

—Dr. A B. Keith's "Classical Sanskrit Literature," P. 28)

(2) "బాలరామాయణ, కావ్యమీమాంసా"ది గ్రంథనిర్మాత యగు రాజశేఖరమహాకవిగూడఁ గవిరాజబిరుదాలంకృతుఁడు. ఇతఁడు, 'కర్పూరమం

జరీ' ప్రస్తావనలోఁ దనసమకాలీను లగు 'మృగాంకలేఖాకథాకారాపరాజిత కవులు' తన్ను నుతించినట్లుగా "బాలకవిః 'కవిరాజో' నిర్భయరాజస్య తథోపాధ్యాయః" అని చెప్పికొనెను.

(3) 'కర్ణభూషణ' మనునలంకారగ్రంథకారుఁ డగు 'గంగానందు'నకుఁ గూడఁ గవిరాజబిరుదము గలదు.

(4) వంగదేశాధీశుఁ డగు 'బల్లాలసేన'సూనుఁ డగు 'లక్ష్మణసేను'ని సభాలంకారభూతుఁడును "పవనదూత" కావ్యనిర్మాతయు నగు 'ధోయీకవి'కిఁ గూడఁ గవిరాజబిరుదము గలదు. 'పవనదూత'కావ్యాంతమునందలి గద్య:
"ఇతి శ్రీధోయీకవిరాజవిరచితం పవనదూతాఖ్యం కావ్యం సమాప్తం"

శ్లో॥ దన్తివ్యూహం కనకలతికాం చామరం హైమదణ్డం
యో గౌడేన్ద్రా దలభత కవిక్ష్మాభృతాం చక్రవర్తీ।
శ్రీధోయీకః సకలరసికప్రీతిహేతో ర్మనస్వీ
కావ్యం సారస్వత మివ మహామన్త్ర మేత జ్జగాద."

పవనదూతమ్ 101 శ్లో.

"శ్లో॥ ....యావ ద్రాధారమణతరుణీకేలిసాక్షీ కదమ్బ
స్తావ ద్దీయా త్కవినరపతే రేష వాచాం విలాసః॥"

ప. దూ. 103 శ్లో.

ఈగ్రంథికోదాహరణమువలన 'ధోయీ,' కవిరాజబిరుదాంచితుఁ డని విదిత మగుచున్నది. మఱియు, జయదేవమహాకవి తన "గీతగోవిన్ద" కావ్యమున నిట్లు వ్రాసియుండెను. (I-4)

"శ్లో॥ వాచః పల్లవయ త్యుమాపతిధర స్సన్దర్భశుద్ధిం గిరాం
జానీతే జయదేవ ఏవ శరణ శ్శ్లాఘ్యో దురూహద్రుతేః।
శృంగారోత్తరసత్ప్రమేయరచనై రాచార్యగోవర్ధన
స్పర్ధీ కోఽపి న విశ్రుత శ్శ్రుతిధరో 'ధోయీ'కవిక్ష్మాపతిః॥"

ఈశ్లోకమున జయదేవుఁడు తనసమకాలీనకవుల నుల్లేఖించియున్నాఁడు. లక్ష్మణసేనుని సభాభవనద్వారమునందున్న శిలాశాసనమునందు—

"శ్లో॥ గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః।
కవిరాజశ్చ రత్నాని సమితౌ లక్ష్మణస్య చ॥"

అనుశ్లోకము వ్రాయఁబడియున్నట్లు తెలియుచున్నది. పైరెండుశ్లోకములవలన

'ధోయీ,' కవిరాజబిరుదాంచితుఁ డని తెలియుచున్నది. ఈవిషయమై 'కీత్' పండితుఁ డిట్లు వ్రాసియున్నాఁడు.

"Of infinitely greater importance is the 'Gita Govinda' of Jayadeva, one of the court poets of Laksmana Sena of Bengal, a contemporary of Govardhana, Dhoyi Srutadhara 'Kaviraja', Sarana and Umapatidhara, who with him make up The five * jewels in whose possession the Court of his patron vied with the nine of Vikramaditya, though with better historical warrant." (Prof A. B. Keiths "Classical Skt. Literature. P. 120)

కొంచె మప్రస్తుత మైనను నిట నొక్కవిషయము వ్రాయవలసియున్నది. పండిత శివప్రసాదభట్టాచార్యులవారు, లక్ష్మణసేనునియాస్థానమున, విక్రమాదిత్యునియాస్థానమునందు వలెనే తొమ్మండుగురు పండితరత్నము లుండి రని వ్రాసియున్నారు కాని యిది యచారిత్రక మని పూర్వోద్ధృతశ్లోకములవలనను "బెరిడేల్ కీత్" పండితుని గ్రంథమునందలి ఉటంకరమువలనను దెలియుచున్నది. (Prof. Sivaprasada Bhatta charya, M. A , opines in his scholarly essay "The Gaudi Riti in Theory and Practice" in 'The Indian Historical Quarterly, Vol. III. No 2. June 1927. Laksmana Sena, king of Bengal, was regarded as the Vikramaditya of Bengal, as would appear from a verse—101 Sloka—of the 'Pavanaduta' This age has been called the Augustan age. There were also nine * gems in his court". P. 391; Footnote no 1.

లక్ష్మణసేనుఁడు 12 వ శతాబ్దిలో రాజ్యపాలన మొనర్చుటచే ధోయీకవికూడ నాకాలముననే యుండినట్లు నిశ్శంకనీయముగఁ దెలియుచున్నది.

రాజశేఖరమహాకవినిశ్చితకాలము క్రీ. శ. 880—920. కాని, ధోయీకవిరాజు 12 వ శతాబ్దిని నుండెను. అందుచే రాజశేఖరస్తుత్యుఁ డగుకవిరాజు, ధోయీకవిరాజుకంటె భిన్నుఁడుఁ బూర్వుఁడు నని విశద మగుచున్నది.

(5) 'సాహిత్యదర్పణ' కారుఁ డగు 'విశ్వనాథు'నకుఁ గూడఁ గవిరాజ బిరుదము గలదు. (1300—1350 A D) కాని పైఁజెప్పిన 'సముద్రగుప్త రాజశేఖర, గంగానంద, ధోయీ, విశ్వనాథు'లలో నెవ్వరును 'రాఘవపాండవీయ కవిరాజు' వలెఁ గేవల బిరుదనామములచే వ్యవహరింపఁబడుట లేదు. ధోయీకవియైనను బూర్వోదాహృతశ్లోకములం దక్క మఱెక్కడను గవిరాజ ని వ్యవహరింపఁబడుట లేదు. అందుచే వ్యస్తముగాఁ గవిరాజనినచో 'రాఘవపాండవీయకారుఁడే' సూచితుఁడు.

ఇంతదనుక కవిరాజ కాలనిర్ణయమునకు విమర్శనవిచారణము చేయఁబడెను. ఇఁకఁ గవిరాజ కాలసమాలోచనమునకుఁ గడంగుదము: —

(1) క్రీ. శ. 8 వ శతాబ్దోత్తరభాగమునఁ గాశ్మీరదేశాధీశుఁ డగుజయాపీడుని యాస్థానమున నుండిన "వామనపండితుఁడు" గన "కావ్యాలఙ్కారసూత్రవృత్తి"లోఁ గవిరాజనామముగల శ్లోకము నుదాహరించెను.

"పాదానుప్రాసః పాదయమకవత్ యే పాదయమకస్య భేదా స్తే పాదానుప్రాసస్యాపి ద్రష్టవ్యాః, తేషా ముదాహరణాని యథా 'శ్లో. కవిరాజ మవిజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః కవిరాజం చ విజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః."

IV అధి । అ 10 సూ.

అందుచేఁ గవిరాజు సప్తమశతకోత్తరభాగమున నష్టమశతాబ్దప్రథమపాదమున (క్రీ. శ. 650 — 725) జీవించియుండె నని నిశ్చయింపనగును.

(2) 'రాజశేఖరమహాకవి' "బాలరామాయణ" ప్రస్తావనలోఁ గవిరాజును సూచించియున్నాఁడు.

"శ్లో॥ సమూర్తో యత్రాసీ ద్గుణగణ ఇవా కాలజలదః
స్సురానన్దః సోఽపి శ్రవణపుటపేయేన వచసా ।
న చాన్యే గణ్యన్తే తరళకవిరాజప్రభృతయో
మహాభాగ స్తస్మి న్నయ మజని యాయావరకులే."

బాలరామా I అఙ్కము 13 శ్లో.

ఈశ్లోకమున 'రాఘవపాండవీయ' ప్రణేతయే కవిరాజ శబ్దసూచితుఁడు. రాజశేఖరుఁడు "కావ్యమీమాంస" యందు (9 వ పుట) దశవిధకవుల నిర్వచించుచు— "దశచ కవేరవస్థాభవన్తి. తత్రచ బుద్ధిమదాహార్యబుద్ధ్యో స్సప్తతిప్రశ్చ ఔపదేశికస్య తద్యథా: 1 కావ్యవిద్యాస్నాతకః 2 హృదయకవి: 3 అన్యాపదేశీ 4 సేవితా 5 ఘటమానః 6 మహాకవిః 7 కవిరాజః 8 ఆవేశిక: 9 అవిచ్ఛేదీ 10 సంక్రామయితాచ .... యోఽన్యతరప్రబన్ధే ప్రవీణః స మహాకవిః యస్తు తత్ర తత్ర భాషావిశేషే. తేషు ప్రబన్ధేషు తస్మిం స్తస్మిం శ్చరసే స్వతంత్రః సకవిరాజః" అని వ్రాసెను. ఇందు దశవిధకవులలో నాఱవవాఁడు మహాకవి, ఏడవవాఁడు కవిరాజు నానాభాషాప్రవీణుఁడు, నానావిధప్రబన్ధప్రణేత రసభావనిరంతరకవితాదక్షుఁ డే కవిరాజ బిరుదార్హుఁడు. కవిరాజు మహాకవికంటె నధికతరుఁడు.

రాజశేఖరుఁడు 880—920 నడుమ జీవించియుండుటచేఁ గవిరాజు, నవమశతకమునకుఁ బూర్వుఁ డని తేలుచున్నది. పూర్వోక్త వామనపండితుని సూచనచేఁ గవిరాజు 650—725 నడుమ నుండినట్లు నిర్ణిత మగుచున్నది.

(౩) ఇఁక గ్రంథస్థ నిదర్శనముల విమర్శితము.

"ఇతి శ్రీహాలధరణీప్రసూత కాదమ్బకులతిలకచక్రవర్తి వీరశ్రీ కామదేవప్రోత్సాహిత కవిరాజపండిత విరచితే రాఘవపాండవీయే మహాకావ్యే కామదేవాఙ్కే రావణదుర్యోధనవధ, శ్రీరామయుధిష్ఠిరాభిషేకో నామ త్రయోదశ స్సర్గః." ఇది రాఘవపాండవీయాంతిమగద్య. దీనివలనఁ గాదంబకులతిలకుఁ డగువీరకామదేవుని ప్రోత్సాహముచేఁ గవిరాజు, రాఘవపాండవీయమును నిర్మించె నని తెలియుచున్నది. ఈవీరకామదేవుని దేశకాలము లవిదితము లగుటంజేసి, మనకవిరాజు దేశకాలములుగూడ నజ్ఞాతము లయ్యె.

"శ్లో॥ సుబన్ధు ర్బాణభట్ట శ్చ కవిరాజ ఇతి త్రయః।
వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో విద్యతే నవా." రా. పాం. I-41

అనునీశ్లోకమునఁ గవిరాజు సుబంధుభట్టబాణులును దానును వక్రోక్తికవితారచనమున దక్షు లనియు, నిఁక నట్టివక్రోక్తి కవితానిర్మాణనిపుణులు లేరనియు ఘంటాఘోషమున నుద్ఘోషించెను. ఈశ్లోకమువలన భట్టబాణుఁడు (590—650 A. D.) కవిరాజుకంటెఁ బూర్వుఁ డని తెలియుచున్నది. కవిరాజు పూర్వోక్తకవిత్రయముకంటె శ్లేషకవితానిపుణులు లే రని కంఠోక్తిగా వక్కాణించుటంజేసి, శ్లేషకవితానిర్మాణమున సిద్ధహస్తుఁడును, రాఘవపాండవీయాపరనామముగల "ద్విసంధాన మహాకావ్య" రచయితయు నగు ధనంజయమహాకవికంటెఁ గవిరాజు పూర్వుఁ డని స్పష్ట మగుచున్నది. 'ద్విసంధానమహాకావ్య' నిర్మాత యగుధనంజయుఁడు (దశరూపకకారుఁ డగుధనంజయునికంటె భిన్నుఁడుఁ బూర్వుఁడు) రాజశేఖరమహాకవికంటెఁ బూర్వుఁ డని యీక్రింది 'ద్విసంధాన'పీఠికాకరమువలనఁ దెలియఁగలదు.

"884 క్రిస్తాబ్దపర్యన్తం కాశ్మీరా న్పాలయతు రవన్తివర్మణ స్సమకాలీనయో 'ర్ధ్వన్యాలోక' నిర్మాయ కానన్దవర్ధన 'హరచరిత' మహాకావ్యరచయితృ రత్నాకరయోః స్తావకస్య, 959 క్రిస్తాబ్దరచిత 'యశస్తిలకచంపూ' నిర్మాతృ జైనసోమదేవేన స్తుతస్య, 'బాలరామాయణా' ద్యనేకనిర్మాతృ రాజశేఖ

రస్య నామ్నా జల్హణాతిసంగృహీత "సూక్తిముక్తావళ్యా"దిషు లిఖితేషు ప్రాచీనకవివర్ణనశ్లోకేషు (సూక్తిముక్తావళి- సుభాషితహారావళ్యోః)

'శ్లో॥ ద్విసన్ధానే నిపుణతాం సతాం చక్రే ధనంజయః
యయా జాతం ఫలం తస్య సతాం చక్రే ధనంజయః'

ఇత్యుపలభ్యమానత్వేన '<u>రాజశేఖరకవేః ప్రాచీనో ధనంజయకవిరాసీత్</u>' ఇతి."

'కవిరాజు, శ్లేషకవితానిపుణులను మాత్రమే యుదాహరించెఁ గాని, సామాన్యు లగుశ్లేషకవుల నుదాహరింపలేదు. అందుచేఁ బూర్వోక్తరాఘవపాండవీయశ్లోకము (I- 4) కవిరాజధనంజయపౌర్వాపర్యద్యోతకము కాఁజాల' దని కొందఱి యభిమతము కాని యిది సత్యబద్ధము కాదు. ధనంజయమహాకవి కవిరాజుకంటె నేవిషయమునను దీసిపోవువాఁడు కాఁడు.

"శ్లో॥ ప్రమాణ మకలంకస్య పూజ్యపాదస్య లక్షణం
ద్విసంధానకవేః కావ్యం రత్నత్రయ మపశ్చిమమ్."

ధనంజయనిఘంటువు. II. పరి 48

అకలంకభట్టారకుని న్యాయశాస్త్రమును, బూజ్యపాదుఁ డనుదేవనన్దియొక్క వ్యాకరణమును, ద్విసంధానకవి యగుధనంజయుని "రాఘవపాండవీయము"ను (ద్విసంధానమహాకావ్యము) ననదృశరత్నత్రయ మని యీశ్లోకభావము.

"శ్లో॥ జాతే జగతి వాల్మీకౌ శబ్దః కవి రితి స్మృతః
కవీ ఇతి తతో వ్యాసే కవయ శ్చేతి దణ్డిని॥
కవయః కవయ శ్చేతి బహుత్వం దూర మాగతం
వినివృత్తం చిరా దేత న్మతా జాతే ధనంజయే."

— ధన. II. 49; 50

ఈశ్లోకములవలన ధనంజయుఁ డుత్తమకవిశిరోమణి యనియు, (6 వ శతాబ్దిలో నుండిన) ఆచార్యదండి మహాకవికిఁ జాలకాలమునకుఁ బిమ్మట నుండినవాఁ డనియుఁ దెలియుచున్నది. 'ఇవి ధనంజయుఁడు స్వకుచమర్దనప్రియత్వముచేఁ జెప్పినశ్లోకములు గాని, యితరకవు లెవ్వరును ధనంజయు నిట్లు నుతింపలే' దని కొందఱు పురోభాగు లీశ్లోకముల నిరసించిన నిరసింతురుగాక. 'ద్విసన్ధాన' కావ్యరత్నము నవలోకించిన ధనంజయకవి యసదృశప్రజ్ఞావైభము

గోచరించును. 'ద్విసంధానము' లో ధనఞ్జయుఁడు పూర్వకవిస్మరణము చేయమించేఁ దనకుఁ బూర్వుఁడైనను గవిరాజును, స్మరించుటకుఁ బ్రసక్తి కలుగ లేదు. ఏరితివురకు విశేషకాలవ్యత్యాసము లేమిచే ధనంజయునకుఁ గవిరాజవృత్తాంతము తెలియలే దనుటకు నవకాశము లేకపోలేదు. (Prof. A B. Keith opines in his "Classical Skt. Literature) P. 56 Footnote: "A work of the same title (ie. Rághava-Pandaviya) by Dhanamjaya is mentioned by a Rájasekhara, and the date of it is dubious. అని "బెరిడేల్ కీత్" పండితుఁడు వ్రాసియున్నాఁడు; కాని పూర్వవిమర్శితాంశములం బట్టి ధనంజయుని నితనిరాఘవపాండవీయమును సూచించిన రాజశేఖరుఁడు 'బాలరామాయ' ణాదిగ్రంథరచయితయే యని యు, నీధనంజయుఁడు కవిరాజునకుఁ బరమునను, రాజశేఖరునకుఁ బూర్వమున నుండినవాఁ డని స్పష్ట మగుచున్నది, కనుక ధనంజయుఁ డష్టమశతకోత్తరార్ధమున (750—800 A. D) నుండిన ట్లూహింపనగు. క్రీ. శ. 750 కిఁ బూర్వుఁడును, వామనస్తుత్యుఁడు నగుననకవిరాజ క్రీ. శ. 650—725 నడుమ నుండె ననుట సత్యసంబద్ధము. అందుచేఁ గవిరాజ క్రీ. శ. 725 వ వత్సరమునకుఁ బరమున నుండె నని "కీత్" మొదలగు విద్వాంసుల యభిప్రాయము లన్నియు నలీకవాదము లగుటచే నిరస్తము లని సత్యాన్వేషణతత్పరుఁడనై మనవి చేయుచున్నాను. శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులవారు, "కావ్యమీమాంస" యనెడి శీర్షికతోఁ బ్రచురించినవ్యాసములో రాజశేఖరునిచే స్మరింపబడిన "కవిరాజును గురించి యేమియుఁ దెలియ"దని వ్రాసియున్నారు.

Vilde 'The Maha Rajah's College, Magazine'—Vizianagaram—(Vo. VI. No. 4 July 1927. Page) అట్టికవిరాజుంగూర్చి యీమాత్రవ్యాసమునైనను వ్రాయఁ గలిగినందులకు సంతోషించుచున్నాఁడను. కాలాంతరమున 'రాఘవపాండవీయవిమర్శనారవిన్దము' సూర్యాలోకమున వికసించి రసికామోదదాయకము కాఁగల దని విన్నవించుచున్నాఁడను.

కవిసమయము.

(విద్వాన్ కప్పగల్లుమఠం కరిబసవశాస్త్రిగారు)

చ. మనమునఁగొన్న నెవ్వగలు మాన్పి ఘటింతు రఖండసమ్మదం
బనఘకథాముఖంబున హితాహితబోధ మొనర్తు రింపుగాఁ
గనుఁగొనుకంటె నద్భుతముగా నెఱిఁగింతు రతీంద్రియార్థముల్
ఘనమతు లెల్లవారికి నకారణబంధులు గారె సత్కవుల్.

కవికులావతంసములారా! విద్వచ్ఛిరోరత్నములారా!

రసజ్ఞులకుఁ గావ్య మమృతతుల్యము. కావ్యజ్ఞానము సుఖైకసాధనము. కావ్యము శ్లేషప్రసాదాదిగుణసంయుతము. కైశిక్యాదివృత్తిసంయుతము. నవరససంభరితము. భావపరిప్లుతము. రీతిసమ్మిళితము. వ్యంగ్యప్రధానము. అలంకారాలంకృతము. దోషరహితము. నాయికానాయకవిభాసితము. జాతి, ద్రవ్య గుణ క్రియాదిసల్లక్షణసంజాతము. శబ్దచిత్ర, అర్థచిత్రాదివర్ణనాదీపకము. కథాసందర్భరచనౌచిత్యగుంఫనము.

ఏవంవిధసురుచిరలక్షణాన్విత మగుకావ్యకలనము రసికజనమనోహ్లాద మనుటకు సందియముఁ గలదా! ప్రపంచస్థితిని గనుఁగొనుటకు, పారమార్థికసిద్ధిని బొందుటకు, పురాణేతిహాసములు గలవు. పద్యగద్యాది గ్రంథములు గలవు. వీని కన్నిటికిని గావ్య మనుపేరు గలదా? యనినఁ గల దనియే చెప్పవచ్చును. కావ్యప్రభేదము లనంతములు. "కవేః కర్మ కావ్యం" అనెడు వ్యుత్పత్తిచేఁ బురాణేతిహాసనాటకపద్యగద్యాదిగ్రంథములు కావ్యశబ్దవాచ్యములు. పురాణేతిహాసములను రచియించినవారు కవులు. ఇతిహాసశిరోరత్న మగుశ్రీమద్రామాయణము "ఆదికావ్య" మని ప్రసిద్ధి. కాన పురాణేతిహాసములు కావ్యగోష్ఠియందుఁ జేరఁదగినవి.

శాస్త్రము లుండఁగా నీకావ్యములవలనఁ బ్రయోజన మెట్టిది యన శాస్త్రములు దురవగాహములు. నీరసము లయి యుండుటఁ బట్టి కావ్యసృష్టి చేయవలసివచ్చె నని పలువురు పండితుల యభిప్రాయము. దీనివలనఁ గావ్యము సరస, మాధుర్యాదిగుణముల కాకరమై సర్వజనాంగీకృత మాయెను.

సుఖము మానవుని మూలోద్దేశము. అట్టిసుఖము నింద్రియములమూలమునఁ బొందుచున్నాము. సుఖమును బ్రత్యక్షముగాఁ జేసికొనుటకంటెను

గావ్యమూలకముగా లభింపఁజేసికొనుటలో సౌకర్యము గలదు. ఆనందము గలదు. కావ్యరసాస్వాదనమువలనఁ గలుగునట్టి సౌఖ్యము తదితర గ్రంథపఠనమువలనఁ గలుగదు. ఈసుఖమును, అజ్ఞులు, ప్రాజ్ఞులు, ధనికులు, దరిద్రులు సమముగా ననుభవింపవచ్చును. ఆ కావ్యజ్ఞానము మాత్రము గలిగిన ట్లాయెనా తక్కినజ్ఞానము లనంతఁ దానే కరతలామలక మగును. కావునఁ గావ్యజ్ఞానము మానవున కత్యంతాదరణీయము. విద్యార్థులకుఁ దంగెటిజున్ను, సాహిత్యజ్ఞానమునకు భాండాగారము.

ఆ కావ్యజ్ఞానమున కనేకసాధనము లున్నవి. అట్టిసాధనములయందు "కవిసమయ" జ్ఞాన మొకటి. రసాలంకారాదులను దెలిసికొన్నను గవిసమయజ్ఞానము లేనియెడలఁ గావ్యరసమును సంపూర్ణముగా నాస్వాదించుటకుఁ గొదవ యగును.

కావ్యజ్ఞానమునకుఁ బ్రబలాంగము లగురసాలంకారాదులను జక్కగా నెఱిఁగినచోఁ గవిసమయజ్ఞానము తప్పక గ్రాహ్యమగుచుండును గాన నీవిషయమునందు గ్రంథములు విశేషముగాఁ బుట్టలేదని తోఁచుచున్నది.

ఇట్టివిషయమును గుఱించి పండితులసన్నిధియందు నివేదించుటవలనఁ గావ్యజ్ఞానమునకుఁ గొంత మెఱుఁగిడిన ట్లగునేగాని తఱుఁగ దని నానమ్మకము.

"కవిసమయ" మనఁగా? కవు లనేకవిధములుగా వర్ణనావైఖరిచే లోకవృత్తమును వెలిఁబుచ్చుచున్నారు. ఇట్లు చేయునప్పుడు పాఠకులయాహ్లాదాతిశయమునకై ప్రతినిత్యము మేము చూచుచున్న పదార్థములందు సాదృశ్యము లగుపదార్థములనే పోల్చునట్టి కొన్నికొన్ని సంకేతముల నుంచుకొనుచున్నారు. ఆసంకేతములకే "కవిసమయ" మని పేరు.

ఈసంకేతములకు నియమ మెట్టిది యనిన—కవులు నిరంకుశులు గానఁ దమకుఁ దోఁచినసంకేతముల నుంచుకొనెదరు.

ఆసంకేతములలో, నిజముగా నుండుదానిని లే దనియు, లేనిదాని నున్న దనియు, భిన్నవస్తువు లభిన్నవస్తువు లనియు, కార్యమునకు సిద్ధమైన కారణమును లే దనియు, దానికి వేఱొక కారణము గల దనియు, ఇత్యాద్యనేకసంకేతముల నేర్పాటు చేసికొనుటవలన నీసంకేతములకు "కవిసమయ" మనుపేరు వచ్చినది. ఇయ్యది కవిపరంపరాప్రాప్తముగా వచ్చియుండుటవలనఁ "గవిసంప్రదాయ" మను పేర వ్యవహరింపఁబడుచున్నది. ఈకవిసమయము

లోకానుభవముచేత నిరూపింపఁదగినది గాదు. ఆగమపురాణేతిహాసములయందు సిద్ధమైనవిషయమును గాదు. కాని, కవిజనపరిగృహీతమై కేవలము రూఢివశమున వచ్చిన దయి యుండవచ్చును.

కవిసమయస్వరూపముఁ దెలిసికొనినఁ గాని కవులు తమతమగ్రంథముల యందు విస్తరించు చమత్కారము హృదయంగమము గానేరదు. వారియుద్దేశమునకు భంగము గలుగును. రసవంత మగుసత్కవులవాక్యము లున్మత్తప్రలాపములా యేమి యనుశంక జనించును. దీనికి మనగ్రంథములలోని కొన్నియుదాహరణముల నొసఁగెదను ; అది యెట్లన ? వసుచరిత్రమునందు—

సీ. వలుదగుబ్బలు ప్రసేవకవృత్తిఁ దగుగుబ్బకాయల కపరంజిచాయ లొసఁగ
 లలితాంగుళీదళంబులు సమేళనములైన సారెలపై రాగసరవఁ దెలుపఁ
 బాణికంకణమతుల్ప్రాణానుబంధంబు గలతాళగతి కనుగ్రహము లీన
 నాలాపభంగి యభివ్యక్తసంపాది సమస్వరంబులకు గ్రామంబు లునుపఁ
 బ్రచురతానామృతముల మూర్ఛనలచేన, చేతనంబులు చేతనరీతిఁ దనరఁ
 జేతనంబు లచేతనభాతి నొనర, వీణవాయించు నొకయలివేణిఁ గంటి.

ఈపద్యమునందు గవి వసురాజేంద్రునకుఁ దనకేళీసచివుఁడు వీణావాదనలాలస యైనయొకయలివేణినిఁ గంటి నని చెప్పుటలో గానమహిమచేత నచేతనము లైనరాళ్లు గరఁగుట, మోళ్లు చిగుర్చుటయును, సచేతనము లైననరపశుమృగాదులు పరవశతను బొంది నిశ్చేష్టితము లగుటయును గవిసంకేతసిద్ధము. ఇదియే " కవిసమయము "

గిరికావర్ణనయందు, కంఠము నుత్ప్రేక్షించి వ్రాయుటలో శంఖగతదక్షిణావర్తత్వమును బ్రదక్షిణగమనముగా నుత్ప్రేక్షించుట నిజముగా నుండు దానిని లే దని చెప్పుట కవిసమయము.

చ. విలసితహారమౌక్తికంబులు స విభ్రమరేఖలు నున్నని సాటిరాఁ
 దలఁచి మహోద్ధతిఁ గెరసి తన్మృదునాదవిలాసకౌశలం
 బలవడమిఁ గ్రుడింగి దరమై తనలో వివరం బెఱింగి యా
 వలమురి దాఁ బ్రదక్షిణము వచ్చెనొ యాసతికంఠలక్ష్మికిన్.

గిరికావనవిహారవర్ణనలో—

బాల బాలరసాలమిది పికపాలిపాలిటి యమరసాలము, [illegible] గేలిడి గ్రుచ్చఁ గడు రాగిల్లు గిల్లుము తత్ప్రవాళము—

అనువృషభగతిరగడలోను, సఖులు పరస్పరము విలాససంభాషణఁ
జేయుచు విరులను సంగ్రహించుసమయమందు-

సీ. కలికి నీచేపట్టు గలది మాకందంబు సతి నీవ్ర గనునది సరసతిలక

యను పద్యములోను కరస్పర్శాదిదోహదక్రియలు జరిగించి రసాలాది వృక్షముల పుష్పములను గ్రహింపు మని చెప్పుట స్త్రీలపదతాడనతో నశోకము, వారిదృష్టిపాతముచేతఁ జంపకము, గండూషసంపర్కముచేత వకుళము (పొగడచెట్టు) నందు, పల్లవకుసుమోత్పత్తి యకాల మందైనను గలుగు నని వర్ణించుటయే "కవిసమయము".

ఇట్టికవిసమయమును జక్కగాఁ దెలిసికొనినఁ గాని యీవర్ణనావైభవము హృదయంగమము కానేరదు. ఔచిత్యము బయల్పడదు.

పైఁజెప్పిన యుదాహరణములచేతఁ గవిసమయ మిట్టి దని కొంతవట్టు కుఁ దెలిసికొనవచ్చును. ఇప్పుడు "కవిసమయము" లోకానుభవముచేత నిరూపింపఁదగినది గాదు. ఆగమపురాణేతిహాసచోదితము గాదు. మఱి యేమ న? జాతి, ద్రవ్య, క్రియాగుణాశ్రయ మై, అలంకారాశ్రయ మై, రసాశ్ర మై వ్యంగ్యాశ్రయ మై యలరారు చుండునది యని చెప్పనగును.

ఈకవిసమయము పరంపరాప్రాప్త మైనదిగా నుండవచ్చు ననుటకుఁ జాలినన్ని దృష్టాంతములు గలవు. అ దెట్టు లన? పరంపరాప్రాప్తము గానియె డల, ఔచిత్యహాని, రసభంగము, కావ్యోత్కర్షప్రతిబంధకములు పుట్టును గనుక యొకకవిసంకేతమును మఱియొకఁ డనుమోదింపక వేఱుగాఁ బ్రవర్తిం చినచోఁ గీర్త్యపకీర్తులు దృశ్యపదార్థములు గావు గాన కీర్తికి ధావళ్యమును, అపకీర్తికిఁ గార్ష్ణ్యము నిచ్చి వర్ణించుట కవిసంప్రదాయము. ఆసంప్రదాయ ము నుల్లఘించి యొకకవి కీర్తికి నల్లనివన్నెను, అపకీర్తికిఁ దెల్లనివన్నెను నిచ్చి వర్ణించినాఁ డనుకొందము. అప్పు డేమగును?

ప్రాచీనకాలమునుండియుఁ బలుగ్రంథములయందు వచ్చెడుసంప్రదాయ ము విపరీత మైనట్లు గానవచ్చును. చిరకాలమునుండి వచ్చినసంకేతము మాఱుపా టగును. రసభంగమగును గాన నిది పరంపరాప్రాప్త మైనవిషయము.

కవితనభావమును స్పష్టముగాఁ దెలుపక వర్ణనచేఁ బాఠకు లూహిం చుకొనునట్లు చేయవలెను. అప్పుడు గదా కవీశ్వరునిభావమునం దౌచిత్యము ప్రకట మగును. అందువలనఁ గవిసమయము పరంపరాప్రాప్తము గాకుండ

నుండినమొదలఁ గవిభావము వ్యక్త మగుట కష్టము. ఔచిత్యహాని సంభవించును.

ఇదిగాక కవులప్రతిభావికాసమునకు స్పర్ధయే కారణము. స్పర్ధయే యభివృద్ధికిఁ గారణ మని లోకమునందు వెల్లడియగుచుండుటవలన గావ్యాభివృద్ధికి స్పర్ధ యవసరము. ఒకకవి యిట్లు వర్ణించియున్నాఁడు. దానికంటెను నే నతిశయ మగునట్లు వర్ణింపవలెను అనుస్పర్ధ జనించుట ముఖ్యము. ఒక కవి తనకుఁ దోఁచినట్లు వర్ణించినచో వానిమార్గము వేఱే యగును. ఉత్సాహము పుట్టఁజాలదు.

పాఠశాలయందు, పలువురిజతలోఁ జదువువానికిని, ఒంటరిగాఁ జదువువానికి నుండు తారతమ్య మీవిషయమునందుఁ గలుగును. అందఱు నడచిన త్రోవనే తానునడచినఁ దనకు నితరులకు నుండువ్యత్యాసము వెల్లడియగును.

ఇట్లుండుటవలన దారతమ్యజ్ఞానము గలిగి కవులయందు నేను ముందు నేను ముం దనుస్పర్ధ పుట్టుటకుఁ బ్రాచీనకవిసంకేతము ననుకరించుచు రావలెను. కవులస్పర్ధను జూడుఁడు.

సీ. నలినసంభవువాహనము వారువంబులు కులముసాములు మాకుఁ గువల
యాక్షి-యని శ్రీనాథుఁడు

చిన్నివెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధిఁ బొడమినచెలువ తోఁబుట్టుమాకు
-అనియల్లసాని పెద్దన

ఒకరిని మించి యొకరు వర్ణనాచమత్కృతిఁ జూపినట్లు స్పష్ట మగుచున్నది.

కవిసమయముల నీరీతిగానే చెప్పవలె ననుట కేమి ప్రమాణము? కీర్తిని దెల్లగాను, అపకీర్తిని నల్లగాను నెందుకు వర్ణింపవలెను. ప్రతాపానురాగముల కరుణవర్ణము నెందు కీయవలెను? హిమవన్నగమందు భూర్జవృక్షము, మలయపర్వతమునందు చందనవృక్షము, పుట్టుచున్నవి గాని యితరస్థలములయందుఁ బుట్టినను బుట్టవని నియమ మెందుకుఁ జేయవలెను? చందనవృక్షమునందుఁ బుష్పఫలము లున్నను లేవని యెందుకుఁ జెప్పవలెను? హస్తమును జిగురుటాకులతోఁ బోల్పవలయు ననునిర్బంధ మెందుకు? ఈ మొదలగునవి —

ఇట్లే కవిసమయములు పుట్టుటకుఁ గారణ మే మైనను గలదా? లేక వట్టిసంకేతమా? అను ప్రశ్నలు గలుగవచ్చును. కవిసమయనిబంధనల కన్ని

టికిని గారణములను నిరూపించుటకు సాధ్యము గాకపోయినను బలువితముల గు నిదర్శనములు చూపింపవచ్చును ? ఎట్లన :—

సమస్తప్రవృత్తి నివృత్తులు సుఖదుఃఖముల నిబంధనరూపములై యు న్నవనుట స్పష్టము. కీర్త్యపకీర్తులు, సుఖదుఃఖనిమిత్తములు, దృష్టిగోచరము గానివి. వీనిని గంటితోఁ జూచినవానివలెఁ గవి స్పష్టముగాఁ దెల్పవలసి వచ్చును.

సుఖము గల్గువిషయములో శ్రోత్రేంద్రియముతో నాస్వాదించుటకంటె ను ఒకవస్తువు చక్షురింద్రియప్రత్యక్షమైనయెడల దానిసంస్కారము చిరస్థాయి యై, యెక్కువసౌఖ్యము నొసఁగఁగలదు. కావున నమూర్తద్రవ్య మగుకీర్తికి ధావళ్యమును నపకీర్తికిఁ గార్ష్ణ్యమును నారోపించి చెప్పుటయం దౌచిత్యము గలదు.

ఎచ్చట నేది యెక్కువగా నుండునో యచ్చట నన్నియు నున్నవని చెప్పుట స్వభావము. ఒకనియం దనేకసద్గుణము లుండి యొకటిరెండు దుర్గు ణము లున్నను వానిని సద్గుణి యనియే చెప్పెదరు. అట్లే మలయపర్వతము నందు శ్రీగంధవృక్షము లెక్కువగాఁ బెరుఁగుటవలనను హిమవత్పర్వతమందు భూర్జమే యధికముగాఁ బెరుఁగుటవలనను మలయగిరియందే శ్రీగంధము పుట్టుచున్న దనియు, హిమవన్నగమందే భూర్జము పుట్టుచున్న దనియుఁ జెప్పుట యనెడు కవిసమయము పుట్టి యుండవచ్చును. ఇట్లే వసంతమునందే కోకిల రుతము, వర్షర్తువునందే మయూరనృత్యము- ఇత్యాది కవిసమయములు పుట్టి యుండుటకుఁ గారణము లూహించుకొనవచ్చును.

శుక్లపక్షమునం దంధకారమే లేదనుట యొకకవిసమయము. కృష్ణపక్ష మునందు వెన్నెల బొత్తిగా లేదనుటయుఁ గవిసమయము.

కవుల వర్ణన సుఖోత్పత్తికి సాధనముగాన నీవిధమగుకవిసమయమునం దౌచిత్య మున్నది.

గుణసామ్యము గలరెండువస్తువులయం దొకవస్తువును జూచిన మఱి యొకవస్తువు స్మరణకువచ్చును. ఆహ్లాదవిషయమునందుఁ జంద్రుఁడు, ముఖము నొక్కతరగతియందే యున్నవి. వైశాల్యచాంచల్యములయందు హరిణనేత్ర ములకు, ఉత్తమస్త్రీనేత్రములకు సాదృశ్యము గలదు. వేణికిని సర్పమున కును జాల పోలికలు గలవు. వీనియం దొక్కటి మనోదృష్టికి గోచరమైనయె

డల సమానధర్మము గలమఱియొకవస్తువు స్మరణకు వచ్చుట నైజము. తలంపునకువచ్చిన మాత్రాన పోల్చియే చెప్పవలె ననునియమ మెందుకు? అట్లు పోల్చిచెప్పుటలో రెండుప్రయోజనములు గలవు. ఒకవస్తువు విషయమై యనూనాతిరిక్తమైనజ్ఞానము గలుగవలసినయెడల దానితోఁ బోల్పఁదగిన, అనఁగా నేభాగమునం దైననుసమానగుణము గలిగియుండు మఱియొకవస్తువుతోఁ బోల్పవలెను. మఱియు వానికుండుపరస్పరవ్యత్యాసమును గూడఁ దెల్పవలయును. ఒకవస్తువువిషయమునందు మనకిట్లు చెప్పినఁగాని వేఱువిధముగా స్పష్టముగాఁజాలదు. ఇంతియగాక మనకుఁ బరిచితమైనవస్తువునకే పోలికను జేయవలయును. అపరిచిత మగువస్తువునందు సంపూర్ణ మగుపోలిక యున్నను దానిపోలికచేతఁ బ్రయోజనము లేదు. ఇట్లు కవిసమయనిబంధనలకుఁ గారణ మూహింపసాధ్యము. ముఖ్యముగా నాహ్లాదాదులే కవిసమయనిబంధనకు హేతువని చెప్పక తప్పదు. ఇటులుండ సమయము నుల్లంఘించినచో నాభాసము గల్గు ననుటకు సందియము లేదు.

కాఁబట్టి కవిసమయముల యేర్పాటునందు సౌకర్య మెక్కువ గలదు. ఆనందము గలదు. "మహాజనో యేనగత స్స పంథా" అనెడు మర్యాదచొప్పునఁ బెద్దలు నడచినమార్గముననే నడచుట యుత్తమ మని తోఁచుచున్నది. అయిన సహృదయహృదయాహ్లాదకముగాను, ప్రాచీనకవులను మించునట్టుగాను నవీనమార్గమునందు బ్రవర్తించుశక్తి గలవారికి మాత్రము, ఈసమయనిబంధనల నింకను హెచ్చించుటలోఁ బ్రయోజన మగును. వారు సర్వస్వతంత్రులు. మున్ముందు లోకమే వారిననుసరించుచు వచ్చి వారిపథమే సుపథమగును—

అయిన నున్నదానిని లేదనియు, లేనిదాని నున్నదనియు, సాధ్యము నసాధ్యమనియు, నసాధ్యమును సాధ్యమనియు, నొకసంకేతము నేర్పఱుచుకొని, అనఁగా, నొకసమయనిబంధనము నాశ్రయించి, కావ్యమును వ్రాయుటకంటె నున్న దున్నట్టుగా వ్రాసినఁ జాలదా? లోకస్థితి కనుకూలము గానేరదా? ఆహ్లాదాదులు జనింపవా? స్వభావోక్తి లేక లోకమును యథావస్థితముగా నిరూపించుట హృదయంగమము గానేరదా? ఇంపు పుట్టింపదా? "సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షా మటతి దుర్మతిః" అనునట్లు సంకేతముపై నాధారపడియుండుట మతిలేని చొరవ. విరోధప్రవృత్తి యెంతమాత్రము సుఖదాయకము గాదని కొందఱాక్షేపింపవచ్చును.

ఈయాక్షేపణ కవిహృదయజ్ఞానముఁ దెలిసినవారిమాట గాఁజాలదు. కావ్యజ్ఞానము, లోకజ్ఞానము పొందినవారు నిట్లున్నటికిని జెప్పఁజాలరు. స్వభావోక్తియే ముఖ్య మని యంగీకరించువారు సయితము కవిసంకేతమును సర్వథా త్యాజ్య మని చెప్పరు. దాని నెక్కువగా నుపయోగింపఁ గూడ దని వారి యభిప్రాయము. స్వభావోక్తిచేత సాధ్యముగాని యనేకసంగతులు కావ్యజ్ఞానమునకు ముఖ్యావలంబనములై యున్నవి. దానికిఁ గవిసంకేత మవసరము— కవిసంకేతములను జాఱవిడిచినఁ గావ్యానంద మఱుఁగొఱయగును. సమయాశ్రితము లగువర్ణనలు కావ్యశోభాకరములు. అయ్యవి కావ్యరసము నాస్వాదింపఁజేయును. మధురపదార్థముల నారగించునపుడు నడుమనడుమ నితరరసములగు, ఉప్పు, కారము, పులుసులపై నెట్లాశ సహజముగాఁ బుట్టునో వాని నాస్వాదింపకపోయిన నామధురపదార్థముల రుచి యెట్లు విసుగుఁబుట్టించునో, అట్లే యలంకార జాతి ద్రవ్య క్రియాగుణాత్మక మగువర్ణనలసాహాయ్యము స్వభావోక్తికి నత్యవశ్యకము. వానిచేతనే స్వభావోక్తికి రంగువచ్చును. ఇట్లుండుటవలన స్వభావోక్తిపక్షపాతులు సయితము కవిసమయప్రాశస్త్యమును బొగడక విడువఁజాలరు.

దీనిచే స్వభావోక్తియొక్కఁటే యుత్తమ మనియు దానిచేతనే కావ్యరసాస్వాదన గల్గు ననియు నాయభిప్రాయము గాదు. కేవల ముపమోత్ప్రేక్షాదు లున్నను రుచింపదు. కేవలము స్వభావోక్తిమాత్రమే చవిఁ బుట్టింపదు. అన్నియు యథాయోగ్యముగాఁ గావ్యమునందుఁ బ్రవేశింపఁజేయవలెను. చవులను బుట్టించువిషయమునందు క్లుప్తమగుసూత్రము నొక్కదానిని జెప్పుట యసాధ్యము గాన సందర్భానుగుణముగా వానియం దెచ్చుతక్కువలు గలుగవలెను. అట్లుండిననే సొగసు, సుఖము.

ఇట్టిసుఖమును లోకమునకు దానముచేయుచుండు కవిపుంగవులే యీవిషయము నిదమిత్థ మని నిర్ణయింప నర్హులు. ఇతరులకు సాధ్యము గాదు.

నానావిధంబు లగుసంకేతనిబద్ధంబు లగువర్ణనావైఖరిని మనోరంజక మగునట్లు చేయుట కీక్రిందియుదాహరణమును బఠింపుఁడు.

ఉ. ఎంతతపంబు సేసి జనియించినవారొకొ మర్త్యభామినుల్
కాంతుఁ డవజ్ఞసేసినను గాయము వాయుదురే నమర్త్యనై

చింతలవంతలం జివికి సిగ్గతిశీఘ్రమృతిలేని వాఁడు చె
ల్వింతయు శూన్యగేహమున కెత్తినదీపిక యయ్యె నక్కటా.

(మనుచరిత్రము)

ఈపద్యమునందు, కవి ఉత్ప్రేక్ష, లేశ, పరికరాంకుర, నిదర్శనాదుల నెట్లు చిత్రించి హృదయంగమము నొనరించి యున్నవాఁడో చూడుఁడు.

ఇఁక రససంకేతమును గుఱించి కొంకింత విచారింతము. కారణము లేక యేకార్యము జనింపదు. ఒకకార్యము సిద్ధించిన దానికొకకారణ ముండియే తీరవలెను. ఇయ్యది లోకానుభవసిద్ధము. రసజ్ఞులు:—"విభావై రనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః ఆనీయమానస్స్వాదుత్వం స్థాయీభావో రసః స్మృతః" అని చెప్పుచున్నారు. వారియభిప్రాయము మేరకు రసము జనించుటకు స్థానము మానస మాయెను. ఎవరి మనస్సునందు? ప్రేక్షకుల మనస్సునందా? లేక నాయికానాయకులమనసునందా? యనువిచారమునందు భిన్నాభిప్రాయములు గలవు. (అది యిచ్చట నప్రస్తుతము) అది యెట్లుండినను రసాభివ్యక్తస్థానము మన స్సనునది నిజము, దీనియుత్పత్తికి వేఱుకారణములు గూడఁ గలవు. రసమనువృక్షమునకుఁ గొన్ని బీజములై యున్నవి. కొన్ని యెరువు, నీళ్లవంటివై యున్నవి. కొన్ని వృక్షరూపమును జూపించుచున్నవి. వీనిని విభావ, అనుభావ, సాత్త్వికసంచారీభావము లని పేర్కొని యున్నారు. కారణము లనేకమున్నను ఫలమొక్కరీతిగాఁ గనఁబడదు. ఫలించుచోటులందును దారతమ్యములు గానవచ్చుచున్నవి. ఇట్లుండుటవలన రసవిషయమునందు స్పష్టమైన కార్యకారణభావమును నిరూపింప వలవిగా దని తోఁచుచున్నది. అయినప్పటికిని గవులు రసవిషయమునందు, కార్యకారణభావములు నియమముగా నుండునట్లు సంకేతము నేర్పఱుచుకొని యున్నట్లు దెలియుచున్నది. చూడుఁడు? శృంగారరసమున కుద్దీపనవిభావములగు గిరి, వనము, చంద్రోదయము, కోకిలాలాపము మున్నగునవి కొందఱిహృదయములయందు శృంగారరసమును బుట్టించుచున్నవి. కొందఱియందుఁ బుట్టింపవు. కొందఱియం దెక్కువగాను కొందఱియందుఁ దక్కువగాను బుట్టించుచున్నవి. ఇట్లు కార్యమునందుఁ దారతమ్య సద్భావమునకు స్త్రీపురుషుల యవస్థాభేదమే కారణ మని కొందఱు తలంచుచున్నారు. అది సమ్మతము గాదు. ఎందుకన? కవులవర్ణనావైఖరి యీయభిప్రాయమునకు భిన్నమై యున్నది.

గిరికాదేవికార్యావస్థను వర్ణించుచు "రామరాజభూషణుఁడు" గిరికాదేవికి వసురాజవిషయమైన విరహాతిశయముచేత నిట్టూర్పు లుదయించె ననియు, స్తనములు తామరతూండ్లచేతఁ గప్పఁబడియె ననియు, శరీర మంతయుఁ జెమట పుట్టె ననియు, తాపముచేత హారసంబంధములైన ముత్యములు పెటిలిపోయెననియు, మూర్ఛ గ్రమ్మి కన్ను లరగన్నులుపడియె ననియు వర్ణించియుండుటఁ జూడ రసప్రాదుర్భావ మగుచున్న దని దెలియుచున్నది. దీని నతిశయోక్తి యనిచెప్పుటకు వలనుపడదు. కవు లందఱు, కొంచె మెచ్చుతక్కువలుగా నిట్లే వర్ణించుచున్నారు. ఇది లోకానుభవమునందుఁ గలదా యనినఁ గొన్నియంశములయందు నిజమైనను నింతటిస్థితి సంభవింపదు. రసోద్రేకమే యగుట లేదని చెప్ప వీలులేదు. ఇప్పటికిని గొంతకొంత యనుభవమునందున్నది.

రౌద్రరసమునందు మాత్రము కవులు నిరూపించినట్లిప్పటికిని దద్రసజన్యము లగు కార్యములు యథారీతిగా నున్నవి. ఆలకింపుఁడు. భా- ఆరణ్యపర్వమునందు—

మ. ఘనపత్త్రాహతులం బ్రకాండపరిఘాఘాతంబులం దీవ్రశా
తనభోచ్ఛేదములం బ్రకీర్ణశరవేధక్రీడలం బ్రాసచం
చునిపాతంబులఁ బ్రాఘకుంతముఖవిస్ఫోటంబులం దర్పగం
ద్రనిశాటేంద్రులపోరు సాధనసమశ్వస్ఫూర్తి నొప్పెం గడున్.

ఇందారథటివృత్తిచే ద్వంద్వయుద్ధము వీరరసోద్రేకముగా వర్ణింపఁబడినది. కరుణారసమున కుదాహరణమును జూడుఁడు ?

చ. అడవికి నేగునాఁడు మనువంపఁగ నెంతయు దప్పి వచ్చిన
ప్పుడు దనమోము దైన్యమునఁ బొందెను నశ్రులుమూఁచి చూఁది య
ట్లోడఁబడి డించిపోవలసె నమ్మలికంబున గొంతి యింతకున్
బదుగయి పాలలోఁబడినబల్లివిధంబున నుండకుందునే.

ఇం దుపమానాలంకారంబుచేఁ బోషింపఁబడిన కరుణారస మెంతయు జాలిపుట్టించుచున్నది. రౌద్రరసమున కుదాహరణము—

మ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవు లనేకుల్ చూచుచుండంగ మదో
ద్ధురుఁడై ద్రౌపది నిట్లు సేసినఖలున్ దుశ్శాసనున్ లోకభీ
కరలీలన్ వధియించి తద్విపులవక్షశ్శైలరక్తౌఘని
ర్ఝరర మూర్వీపతి చూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్.

దీనియందు, కవి భీమునియమితకోపమును, అతనిబద్ధప్రతిజ్ఞను నెంతటి రౌద్రరసావిర్భావ మగునట్లు చిత్రించియున్నాఁడో చూడుఁడు?

ఇట్లుండఁ నొక్కొక రసమునందుమాత్రము లోకానుభవమునకుఁ గొంచెమైనను వ్యత్యాసము లేకుండఁ గొన్నియంశములయందైన నుండుటను జూచుచున్నారము. ఒక్కొకదానియందుఁ గనఁబడదు. కాని, రసమును వర్ణించుపట్ల ప్రతిరసమునకు నాలంబనవిభావులైన స్త్రీపురుషులస్థితిని గమనింపక యొకటే రీతినైన కల్పితసంకేతము చేతనే కవులు వర్ణించునట్లు తోఁచుచున్నది. అందువలన రసవిషయమునందుఁ గూడఁ గవిసమయము నంగీకరింపవలయును.

కాని లోకానుభవ మిందులకు విరోధముగా నున్నది. పూర్వికుల కుండినట్టి శక్తిసామర్థ్యాదు లిప్పటిజనుల కేకరీతిగా లేవు. అందువలన రసకార్యములు కావ్యములయందుఁ జెప్పినరీతిగాఁ గనఁబడవు. కొన్నిచోట్లఁ గొంత కనఁబడియు, కొన్నిచోట్లఁ గానఁబడకయు, నుండుటయే దీనికిఁ గారణము, గాని, రసవిషయమునందు సంకేత మున్నదనిఁ జెప్పుటకు వలనుపడదని కొందఱాక్షేపించుచున్నారు. వీరు చెప్పునది సమంజసముగా నున్నది గాని సిద్ధాంత మని చెప్పుటకు వీలులేదు. ఎందుకన ? జనులయందు శక్త్యాదులు తక్కువ యైనను భూతములవ్యాపార మింకను నొక్కరీతిగానే యుండుటఁ బట్టి మానవునిస్థితి మార్పుఁ జెందలేదనునమ్మకము విశేషముగా బాధించుచున్నది. గాన నీశృంగారరసోత్కర్ష విషయము స్వానుభవైకవేద్యము.

ఇట్లు వ్యంగ్యవిచారమునందును, ఆనందవిచారమునందును సంకేతములు గలవు. వాని కన్నిటికి నుదాహరణ మిచ్చుటకు వ్యాసవిస్తరభీతి విరమించితిని.

ఇంకఁ గథావిషయమునందు లోకానుభవమునకుఁ గవిస్థితికిని వ్యత్యాసమును జూపింప నుద్దేశించి శాకుంతలనాటకకథను విమర్శించుచు, మహాభారతకథకు, నాటకకథకు, భేదమును జూపుచు, రసవిచారమునం దట్టివ్యత్యాసములకుఁ గారణమును నిరూపించుచుఁ గవిసమయశక్తి నుదాహరించెదను.

కథ యనఁగా ఒకని, లేక, యనేకుల జీవితకాలమందు జరిగినవిషయములను సంగ్రహించిచెప్పుట. నిజముగాఁ నొకనిజీవితకాలమందు జరిగినవిషయమునకు, కవు లాజీవితమును వర్ణించుస్థితికిఁ జాల భేదము గలదు. ఉద్గ్రంథములయందు నిరూపితమైన మహాపురుషులచరిత్రముచేత నీభేదమును దెలిసి

కానవచ్చును. గొప్పకార్యమునకుఁ జిన్నకారణము నమ్మకమును బుట్టింపదు. కార్యకారణములకుఁ దగినట్లు నమ్మకము గల్గించుటకుఁ దగినసంగతులను గల్గించుటకుఁదగినసంగతులను గల్పింపవలసివచ్చును, గానఁ గవులు క్రొత్తసంగతులను గల్పించిరో, జరిగినసంగతులనుగాలవ్యత్క్రమమును లక్ష్యమునకుఁ దేక జతఁగూర్చిరో నిరూపింతురు. ఒకపురుషుని వర్ణించునప్పుడు వానిసహజస్థితిని బ్రాయికముగాఁ దెలుపుదురు. అట్లు దెల్పుట కవులయుద్దేశ మని తోఁపదు. మహాపురుషులను వర్ణించుపట్ల లోకము వారినడతల ననుకరింపవలె ననుటయే కవులవర్ణనకుఁ దాత్పర్యము. లోకకంటకులవర్ణనమందు వారిదుర్గుణముల నందఱుఁ బరిత్యజింపవలె ననుటయే కవులయుద్దేశము.

కథ, ఐతిహాసిక మనియు, కల్పిత మనియు మిశ్ర మనియు మూఁడు తెఱఁగులు. రామాయణ, భారతములయందుఁ జెప్పఁబడిన మహాపురుషుల చరిత్రమైతిహాసికము. కవి బుద్ధికల్పితము కల్పితము; ఉభయాత్మక మైనది మిశ్రము. కాదంబరి, మాలతీమాధవము మున్నగునవి కల్పితములు శాకుంతలము ఉత్తరరామచరిత్రము మున్నగునవి మిశ్రములు.

లోకమునందుఁ బ్రతియత్నమునందు నేదో యొకయుద్దేశము ప్రధానమై యుండునుగదా ? అట్లే కవికృతికిఁ గూడ నొక్కయుద్దేశము లేకయుండదు. కావ్యమందు సంతోషజననము, కృత్యాకృత్యవివేచనము, ధర్మోపదేశము మున్నగునవి యుద్దేశములేకదా ? చిత్రలేఖకునకు భిత్తి యాశ్రయమై యుండినట్లు కవుల కొకకథాశ్రయ ముండవలెను.

వెనుకఁ జెప్పిన యీ కావ్యోద్దేశములు ఫలింపవలయునన్న-కవి యేర్పఱచుకొన్నకథ యతనియుద్దేశమును బ్రకాశపఱుచునదిగా నుండవలెను. కథ యనుభిత్తి నాశ్రయించుకొని హృద్య మగుచిత్రమును రచింపవలెను. కథ జనుల విశ్వాసమును జనులమనోరంజనమును జేయునదిగా నుండవలెను. రామకృష్ణాదిమహాపురుషుల చరిత్రము లిందులకు నిదర్శనములు, తక్కినకథలు వీరి చరిత్రములవలె జనులయనురాగమును జూఱగొనుట లేదు. ఇటులే గ్రీక్, ల్యాటిన్, జర్మన్, ఇంగ్లీషు మొదలగు ప్రసిద్ధమైన పరభాషలయందుఁగూడ సద్గ్రంథము లాయాదేశముల నైతిహాసికపురుషుల చరిత్రము నాశ్రయించుకొని యున్నవి.

కావ్యోద్దేశములను దెలిసికొనుటకు శాకుంతలనాటకకథను విమర్శించి చూతము.

దుర్వాసశ్శాపము, అంగుళీయకప్రదానము, శక్రతీర్థమునందు దాని భ్రంశము, మేనక శకుంతలను బిలుచుకొని పోవుటయు, అంగుళీయకదర్శనముచేత దుష్యంతునకు శకుంతలాస్మరణము, ఇంద్రలోకగమనము, వచ్చుమార్గమందుఁ బుత్రదర్శనపూర్వకశకుంతలాసంగమము, కవిచేతఁ గల్పింపఁబడిన ముఖ్యభేదములు.

ఇవి కవిసామర్థ్యమును జూపుచున్నవి. ఈనాటకమునందు ధర్మము, లోకవ్యవహారము, వీనిఁ దెల్పుచు మానవసుఖమునకుఁ గారణభూతమైన యనురాగప్రపంచము వెల్లడిచేయుటయే ముఖ్యోద్దేశమై యుండవచ్చును. కాఁబట్టి యీనాటకము శృంగారరసప్రధాన మైనది. మహాభారతకథాప్రకార మనుసరించియుండిన కరుణారసము ప్రధాన మగుచుండెను. శకుంతలాదర్శనమువలన నాకస్మికముగా శృంగారరస మంకురితమైనను, పరిపక్వదశఁ జెందుట కచ్చటి కథయం దేయాధారమును లేదు. అందువలనఁ గవిబ్రహ్మకథకు నూతనమైన సందర్భములనుఁ సృజించి విస్తరింపఁజేసి శృంగారరసము వెల్లివిరిసి నలిక్కులయందు వ్యాపించునట్లు చేసియున్నాఁడు. ఎట్లనఁగా ? దుష్యంతుని, కణ్వాశ్రమమును బ్రవేశింపఁజేయునప్పుడు శృంగారరస మనెడువిత్తనము ను బ్రేక్షకులహృదయమునందు నాటెను. కాళిదాసమహాకవి దుష్యంతుని వారియొద్దకుఁ బంపుటకుఁ జేసినచమత్కారము ప్రేక్షకులను నిమీలితనేత్రులగునట్లొనర్చెను. అనురాగాభివృద్ధికిఁ బరస్పరవియోగము కారణ మని యూహించి సైనికుల యార్భటముచేత నరణ్యగజ మాశ్రమమును బ్రవేశించె ననెడుసంవిధానమును గల్పించి శకుంతలాదుష్యంతులకు వియోగమును గావించెను.

దుర్వాసుని శాపకల్పన, అంగుళీయకప్రదానము మున్నగుకల్పన లత్యపూర్వములు. శకుంతల గర్భవతియై పతిసాన్నిధ్యముఁ బొంది తిరస్కృతురాలై మేనకను జేరువఱకును గల్పించినసందర్భసామర్థ్యమును వెల్లడించుటకుఁ గాళిదాసునివంటివాఁడే గావలెను. లేక యామహాకవియే యవతరింపవలెను.

మారీచాశ్రమమునందు శకుంతలాసమాగమమునకు భరతునిపాత్రఁ దెచ్చియుండుట కవిసామర్థ్యము వెల్లడియగుచున్నది. దానియందును దుష్యంతుఁ డున్నచోటికి శకుంతలనే వచ్చునట్లు చేసిన చమత్కారరహస్యము కాళిదాసునికే తెలియును.

ఇట్లు కవిసమాగమసందర్భము శృంగారరసప్రధానమై పుట్టినరస మనెడువిత్తనము వలన జనించిన ఫలము నాస్వాదించుసమయము.

కాన నీకల్పనయందు వ్యాసునిశకుంతలకుఁ గాళిదాసుని శకుంతలకుఁ జాల భేదముగలదు.

ఇట్లు కవి కల్పితోద్దేశములు లోకానుభవమును వెల్లడిపఱచి నీతిని బోధించుచున్నవి.

ఇంత విచారించినను గవిసమయ మనఁగా నేమి యని మరల నడుగవచ్చును. కావ్యము కళలసముదాయమునందుఁ జేర్పఁ దగినదియై యున్నది. కళలకు సౌందర్యము ప్రధానము, ఏది మనుష్యుని మోహితుఁ డగునట్లు చేయునో దానినే కళ యందురు. సంగీత, నృత్య, శిల్ప, చిత్రాదులు కళావిదుల నైపుణ్యముచేతనే జనమనోరంజనము నొసఁగుచున్నవి. ఆనైపుణ్య మయ్యేకళలయందు యుక్త మగుసందర్భములను యోజించి సౌందర్యమును బుట్టించు కార్యమైయున్నది. ఆకార్యముచేతనే యాయాకళలు జనులమనస్సు నపహరించునవి యగును. కావ్యకళయందును సౌందర్యోత్పాదక మగునైపుణ్యము గలదు. అదే కవిసమయము. ఈసంకేతము నాశ్రయించుకొని జాతి, ద్రవ్య, గుణ క్రియాదులు, ఉపమాద్యలంకారములు, రసోత్పత్తినిరూపకములైన విభావాదులు, కథాసంవిధానములు, పాత్రౌచిత్యగుణవర్ణనములు, వెలయుచుండును. కావ్యజ్ఞానమునకుఁ గవిసమయ మత్యవసరము, కవిసమయజ్ఞానము కావ్యకళాభిజ్ఞులకు సుఖదాయకము.

ఇట్లుండుటవలన గావ్యరసాస్వాదనమునకుఁ గారణమైన యుక్తసమ్మేళనమం దౌచిత్యజ్ఞానము లభించుటకుఁ దదాశ్రయమైన కవిసమయజ్ఞాన మత్యావశ్యక మని వేఱుగాఁ జెప్ప నక్కఱలేదు. దీనిని సక్రమముగా నభ్యసించినఁ గావ్యరసాస్వాదనసౌఖ్యము ననుభవించుటకు వీలగును.

విస్మృతదత్తమండలకవులు.

— పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు. —

"నమ ఋషిభ్యో మంత్రకృద్భ్యో మంత్రపతిభ్యః"—అరుణమ్.

తా॥ మంత్రములఁ జేసినట్టియు మంత్రములను సంప్రదాయములతోఁ గాపాడినట్టియు ఋషులకు నమస్కారము.

శ్లో॥ "నా ఋషిః కురుతే కావ్యమ్"

తా॥ ఋషికానివాఁడు కావ్యముఁ జేయలేఁడు.

నేనీదత్తమండలము లనఁబడు "కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురము" మండలములలో శ్రీపిఠాపురపు మహారాజావారి యానతిని బ్రాచీనగ్రంథములను సంపాదించుటకయి రెండుమూఁడుసారులు సంచరించి కొన్నిగ్రంథములను సంపాదించితిని. ప్రాచీనకాలమున "విద్యారణ్య" ముద్భవించినట్టియు, ఆంధ్రభోజాదివిద్వత్ప్రభువులును, ఆంధ్రకవితాపితామహాది మహాకవులు సంచరించిన యీమండల మిపుడు, బెజవాడ మొదలనంతపురమువఱకు విద్యకు సహారాయెడారి సదృశముగా నున్న దని కొందఱనుచున్నను శోధించినకొలఁది సహారాలోని సీటిపట్టులు (ఒయాసీస్) వలెను దక్షిణాఫ్రికాలో నరణ్యమయమై శోధించుటచే "కింబర్లీ, జొహానస్‌బర్గు" ప్రాంతములలోని, వజ్రసువర్ణాదిఖనిజములవలెఁ గొన్నియుద్గ్రంథములు లభించుచున్నవి. ఆగ్రంథములవలనఁ బ్రాచీనమహాకవుల చరిత్రములు కొన్ని తెలియవచ్చుచున్నవి. ఇప్పటివారి దృష్టి నీప్రదేశములు సహారాగానున్నను బ్రాచీనకాలమున నివి సహారాగా లేవని నాతలంపు. మనభాషకుఁ బ్రథమమున నాంధ్రకవులచరిత్రమునువ్రాసి మహాదుపకృతిం జేసిన మహానుభావులు మహారాజశ్రీ గురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారును, రావుబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారు నై యున్నారు. అందువీరేశలింగముపంతులుగారి గ్రంథము విపులమైయున్నది. ఇప్పటివలె నాధారములు విశేషముగా లేనిసమయమున రచించిన మొదటిగ్రంథమును విపులముగాఁ జేయ నెంచి వీరేశలింగముపంతులుగారు ప్రథమభాగమును విపులముచేసి తక్కినరెండుభాగములు వ్రాయకముందే యాంధ్రలోకము యొక్క దురదృష్టవశమునఁ బరలోకగతులైరి. ఆకవులచరిత్ర కెక్కనికవుల

ను "విస్మృతకవులు" అని వ్రాసితిని. క్రింద తాకవులచరిత్ర కెక్కినను జరిత్రలో మార్పుండుటచేఁ గూడఁ దిరిగి వ్రాసినందులకు మన్నింతురుగాక.

(1) వెలుతుర్ల వడ్డాయ్యకవి.

ఈతఁడు "శృంగారరసాలవాల" మనుశృంగారరసప్రధానగ్రంథముఁ జేసెననియు, కవిత్వము మంచిదనియు నితనిని వీరేశలింగముపంతులుగారు ధునాతనకవులలోఁ జేర్చిరి. ఈతని "బాలగోపాలవిలాసము" అను మఱి యొక గ్రంథము నాకు లభించినది. అది నందవరీకబ్రాహ్మణుఁడును "విశ్వామిత్ర గోత్రికుఁడు నగు ఎనుగోలు శేషమంత్రి" కంకితముగా నీయఁబడిన మూఁడాశ్వాసముల శృంగారరసప్రబంధము. గాథ కూచిమంచి తిమ్మకవియొక్క "నీలాసుందరీపరిణయ" గాథయే. తిమ్మకవికంటె నీకవి రెండుశతాబ్దములకుముందుండినవాఁడై కృష్ణదేవరాయలకాలపువాఁడై యుండె నని కృతిపతింగూర్చి చెప్పినయీ క్రిందిపద్యముచే స్పష్ట మగుచున్నది.

శా. శ్రీరామప్రతిముం ద్వదగ్రజు యశశ్శ్రీకృష్ణభూపాలభూ
　భారాశేషవిశేషపాలనకళాపారీణు సత్యవ్రతో
　దారారంభవిచారుని హరిపదధ్యానైక నిష్ఠాగరి
　ష్ఠారూఢాత్ముని రామమంత్రివరు నెంచన్ శక్యమే యిద్ధరన్.

శేషమంత్రి యన్న రామమంత్రి శ్రీకృష్ణభూపాలుని భూభారాశేష విశేషపాలనకళాపారీణుఁడు" అనుటచే నేదేని శ్రీకృష్ణభూపాలునికడ నుద్యోగమునుఁ జేసియుండు నని తోఁచుచున్నది. నంద్యాలప్రభు వగు కృష్ణరాజొకఁడు కలఁ డని వింటిము. కాని కవిస్తుతిలోఁ గూడఁ బెద్దనాదులను నుతింపకపోవుటచే నీతఁడు పెద్దనాదులకు సమకాలీనుఁ డనియే స్పష్ట మగుచున్నది. కవిస్తుతి నిటులఁ జేసియున్నాఁడు.

చ. వరరచనప్రదారచన వన్నెక గాంచిన నన్నయార్యునిం
　బరమకవిత్వసద్రఢిమ బట్టగు తిక్కనఁ దోషితక్రియా
　భరితపదాభిరాము లగు భాస్కరసోముల సన్నుతించి యి
　ద్ధర మఱి గల్గునాంధ్రకవితావిదితాత్ముల నాత్మ నెంచెదన్.

ఆశ్వాసాంతగద్య మిట్లుండెను.

"ఇది శ్రీమద్రామభద్రవరప్రసాదలబ్ధకవితావిచిత్ర కౌండిన్యసగోత్ర వేంగనామాత్యపౌత్ర సత్యచారిత్ర మంగళగిరిపుత్ర వినయగుణవిధేయ వడ్డాయ్య

నామధేయ ప్రణీతంబైన "బాలగోపాలవిలాసంబ"నుమహాప్రబంధంబునందు" —ఆశ్వాసము. అని కలదు. కృష్ణదేవరాయలకాలమున నింకొకమహాకవి కలఁడనుట యొకవిశేషము. ఈతఁడుదత్తమండలవాసియగుట మఱియొకవిశేషము. గ్రంథవిస్తరభీతిచేఁ గవిత్వపుసొంపుఁ దెలుపుపద్యములను వ్రాయలేదు.

(౭) చిదంబరకవి—అంగదరాయభారము.

మహారాష్ట్రీ లీదత్తమండలములలోఁ గొంతభాగమునఁ గొంతకాలమధికారమును వహించి యున్నారు. లార్డు క్లైవు ఆర్కాడును ముట్టడించినపుడు "మురారిరావు" అను మహారాష్ట్రపీయుఁడు "గుత్తి"ని బాలించుచున్నటులఁ దెలియనగుచున్నది. ఆమహారాష్ట్రులలో నాంధ్రభాషాభిమానము కలవారు కొందఱుండిరి. అందు, చిదంబరుఁ డొకఁడు. ఈతఁడు, అంగదరాయభార మను నేకాశ్వాసగ్రంథమును రచించెను. కవిత్వ మెటు లుండినను, ఆంధ్రేతరుఁ డాంధ్రభాషలో గ్రంథముఁ జేసెననుట మనకు ముదావహము కాదా ? చిదంబరునకు బమ్మెర పోతనామాత్యునిపై నభిమానము మెండు. ప్రసిద్ధ సంస్కృతాంధ్రకవులను రెండుపద్యములలో నుతించి పోతనామాత్యుని బ్రత్యేకమొక పద్యములో నిటులు నుతించియున్నాఁడు.

మ. పదలాలిత్యము పాకశుద్ధి భగవద్భక్తాగ్రసంశ్రేయమున్
బదమత్యున్నతమై మహాశుభదమున్ బద్మోద్భవానందమున్
జిదచిద్రూపవిభాగభాగవతమున్ జెప్పెంతు నాంధ్రంబుగా
సదయుం జెప్పిన పోతరాజపదముల్ సత్ప్రేమ నే మ్రొక్కెదన్.

పోతరాజునం దత్యాదర ముండుటచేఁ దన గ్రంథములోఁ బెక్కుచోటుల నాతని ననుకరించి యున్నాఁడు. ఒకపద్యమును మాత్ర మిట నుదాహరించుచున్నాఁడను.

సీ. తాటకి మర్దించి తపసిజన్నము గాచి రాతిని బణఁతిగా రంగుపఱిచి
భూతేశువిలుద్రుంచి సీతను బెండ్లియై తండ్రిపంపున ఘోర తపసియగుచు
దండకాటవిఁజేరి దైత్యులఁ బొరిగొని వైదేహి వెదకుచుఁ బంపయందు
హనుమంతుఁబొడగని యాదిత్యసుతుఁగూడిశక్రసూనునిజంపివిక్రమమున
గీ. సీత వెదకంగఁ బావనిఁ జేరి పనిపి, సకలవానరసేనతో శంకలేక
లోయనిధిఁజేరి యవ్వల ప్రోవఁగోరి, రాముఁ డుండెను రాతిసభీముఁడగుచు.

ఈపద్యము భాగవతమష్టస్కంధములోని "తాటకమర్దించి" యను సీసపద్యమునకు సంపూర్ణానుకరణము. గ్రంథాంతగద్య మిటులుండెను.

"ఇది శ్రీనందనందనకరుణాకటాక్షవీక్షణాసాదిత సంస్కృతాంధ్ర కవితాధౌరేయ ప్రజ్ఞాధురంధర వినయగుణబంధుర మహారాష్ట్రదేశీయ సులక్షణ లక్ష్మణాచార్యసుపుత్ర వసిష్ఠగోత్రపవిత్ర బుధారాధన సుకవివర చిదంబరాఖ్య ప్రణీతంబయిన యంగదరాయభారంబునందు సర్వంబు నేకాశ్వాసము.

(3) భారతుల వేంకటరామభట్టకవి (వంధ్యాచలమాహాత్మ్యము.)

ఈకవి నూఱేండ్లకుముందు కర్నూలుమండలములోని మార్కాపురమున నుండువాఁడు. ఈకవి "త్రిపురాంతకమాహాత్మ్యము, "చిరహానిపుర మహిమ" యనుకథలనుద్విపద కావ్యముగాను, "వంధ్యాచలమాహాత్మ్యము" అను స్థలపురాణమును బద్యకావ్యమునుగాను రచించియున్నాఁడు. వంధ్యాచలమాహాత్మ్యముమాత్రము నాకు లభించియున్నది. కవి యిటులు గ్రంథాదినిఁ జెప్పియున్నాఁడు.

గీ. అందుత్రిపురాంతకస్థలంబుదుఁగల్గు, మహిమకొంతయుఘనచిరహానిపురము
మహిమకొంతయునీరెంకుమహిమలొక్క, ద్విపద కావ్యంబు చేసితాదేవృకృపను.

గీ. మరలనిప్పుడు వంధ్యాద్రిమహిమ భక్తి, మీఱఁజెప్పఁగఁబూనియానీరజాక్షు
వేఁడినను హరి మునుపటి విధముగాను, జెప్పి చనినను సంతస ముప్పతిల్ల.

ఈవంధ్యాచలము శ్రీశైలపర్వతశాఖ- రామభట్టకవికవిత్వము మృదుమధురము. గ్రంథవిస్తరభీతిచేఁ బద్యముల నుదాహరింపలేను.

(4) హాసూరు అన్నయ్య.

ఈకవి "లక్షణలక్షణము" అను నొకగ్రంథమును రచియించెను. అన్నయిభట్టీయ మను వ్యాకరణగ్రంథమును "చౌడేశ్వరీవిలాస" మను స్థానికపురాణమునుఁ జేసెననియు నవి రెండును నన్నయకృతము లని కాలాంతరమున శబ్దసామ్యముచే వాడుకొనఁబడె ననియుఁ బ్రతీతి కలిగియున్నది. ఎలకూచి బాలసరస్వతి కాంధ్రశబ్దచింతామణి లభించుట "మతంగగిరి" దగ్గఱఁగదా! ఈమతంగగిరి "హంపి" సమీపమున నున్నది. హాసూరుకూడ, కర్ణాటాంధ్రమధ్యస్థదేశమున నొక్కచోటున నుండెను. బాలసరస్వతి కూడ దత్తమండలకవియే. ఈతని కేసన్న్యాసియో యన్నయకృత మగు "నాంధ్రశబ్దచింతామణి" నీయఁగా దాని కాతఁడు చిలువలు పలువలు పెంచి గ్రంథము నల్లి యుండును. లేక సన్న్యాసియే యన్నయదీ నన్నయ దని చెప్పినను జెప్పియుండును. ఈయంశమును బండితులు చర్చింతురుగాక. అన్నయకృత మగుజ్యోతిషగ్రంథము మఱియొకటి కాన్పించుచున్నది.

(5) హెబ్బాసూరు వీరభద్రకవి—(వీరభద్రీయము)

ఈకవి యాంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యగాఁ బద్యగ్రంథము నొకదానిఁ జేసియున్నాఁడు. వీరభద్రీయ మని దానిపేరు. అన్నయ, వీరభద్రకవు లొక యూరు పేరు కలవా రగుటయు, వీరభద్రకవి తనగ్రంథమునకు "వీరభద్రీయము" అని పేరుంచుట యు నది యాంధ్రశబ్దచింతామణి కాంధ్రపద్యరూప మగువ్యాఖ్యాన మగుటయుఁ జూడఁగా, అన్నయభట్టు అన్నయభట్టీయ మను టచేఁ దాను వీరభద్రీయ మని యేకగ్రామనాము లగుటచేఁ జేసి యుండిరే మో యని మఱి యొకసందియము కూడఁ గలుగుచున్నది. వీరభద్రీయము యొక్క పీఠిక లేనిగ్రంథమే నాకు లభించుటచే నింతకంటె నుడువ లేవందులకుఁ జింతించుచున్నాను.

(6) నాదెండ్ల గోపప్రధాని *

ఈతఁడు ప్రసిద్ధికెక్కిన మంత్రి తిమ్మరుసునకు మేనల్లుఁడు. నాదెండ్ల యప్పామాత్యునిసోదరుఁడు. కొండవీటిప్రాంతములలో రాజప్రతినిధిగా నుండు వాఁడు. "గయోపాఖ్యాన" గాథను మొదట నాంధ్రమునఁ "కృష్ణార్జునచరిత్రము" అని రచించినవాఁ డీగోపప్రధానియే యని తలఁతును. గోపప్రధాని సంస్కృతమునఁ బ్రబోధచంద్రోదయనాటకమునకు వ్యాఖ్యానముఁ గూడఁ జేసి యున్నాఁడు.

(7) రత్నాకరము † గోపాలకవి.

ఈతఁడు క్షత్త్రియుఁడు. ఏప్రదేశమునకో ప్రభువుగాఁ గూడ నుండె నని యాతనివర్ణనముచేఁ దెలియఁగలదు. భాగవతములోని దశమస్కంధపూర్వభాగమును మాత్రము "ద్విపద" గా రచించెను.

(8) ఓరుగంటి రామయామాత్యుఁడు.

ఈతనివంశజు లిప్పుడు కల్యాణదుర్గముతాలూకా గన్నవరమున నున్నారు. కవి నూతేండ్లకు ముందువాఁడు. ఈతఁడు పెక్కు గ్రంథములను రచించెను.

కొన్నిసంవత్సరములకు ముందు మహామారి (ప్లేగు) యాగ్రామమున నుద్భవించినపుడు పోలీసువా రాగ్రామములోని తుక్కుతోపాటు ఓరుగంటివారి తాళపత్త్రగ్రంథములఁ గూడ నగ్నిపాలు సేయుటచే నెన్నియో గ్రంథములు హుతాశనార్పితము లయ్యెను. హుతశేషగ్రంథములలో నాకు లభించినవి—

* ఈతఁడు దత్తమండలమువాఁడు కాఁడు. † ఈయింటిపేరుగలబట్టురాజులు కాళహస్తి ప్రాంతమున నున్నారు. ప. అ.

(1)సుభద్రాపరిణయము. (2)శకుంతలాభ్యుదయము. (3)కవితాలక్షణ సారఛందస్సు. (4) తపతీసంవరణోపాఖ్యానము. 2 శతకములు.

(9) బొమ్మగంటి శ్రీకృష్ణకవి.

ఈతఁడు "ధర్మాంగదచరిత్రము"ను ద్విపదగా రచించెను. బాణాల శంభుదాసు మొదలగువారీధర్మాంగదచరిత్రనే ద్విపదగా రచించుట నీతియుక్తముగా నాగాథయుండుటయే కారణమై యుండును. శ్రీకృష్ణకవి యెప్పటివాఁడో తెలియదు.

(10) పుట్టపాక ఓబయకవి.

అహోబలశబ్దము "ఓబయ" గాఁ బరిణమించినది. ఈతఁడు గయోపాఖ్యానపుకథను "కృష్ణార్జునసంవాదము" అనుద్విపదగ్రంథముగా రచియించెను. ఈతఁ డెప్పటివాఁడో యేకాలపువాఁడో పీఠిక లేనిగ్రంథము నాకు లభించుటచే నిర్ణయింపలేను, కాని, యీతని నామాదికముచేతను, ఈతని కృష్ణార్జునసంవాదముల రెండుప్రతులును దత్తమండలములలోనె లభించుటచేతను, ఈతఁడును దత్తమండలపువాఁడె యని నాతలంపు కవిత్వ మింపుగా నుండును.

(11) వేదపెకలి వేంకటకవి.

ఈతఁడు "రామభీష్మసంవాద" మను వీరరసప్రధానగ్రంథమును రచించెను. ఈతఁడు కృష్ణార్జునసంవాదముయొక్క గాథంబోలెఁ దనగ్రంథమును బెంచి పరశురామభీష్ములగాథను బద్యకావ్యముగా రచించియున్నాఁడు.

(12) శ్రీనిధి.

ఈమహాపండితుఁడు అనంతపురముజిల్లాలో "తాడిపత్రి" ప్రాంతవాసి. ఈతఁ డించుమించు కృష్ణదేవరాయల కాలఁపువాఁడుగాఁ దద్వంశీకుల చరితముచే నూహింపఁబడుచున్నది. ఆంధ్రమున నీతఁడు "సుదంతాపరిణయము" అను ప్రౌఢప్రబంధమును వ్రాసియున్నాఁడు. గ్రంథముయొక్క శిథిలపు ప్రతిమాత్రము నాకు లభించియున్నది. మఱియు నీతఁడు "సిద్ధాంతచింతామణి" యనునొక వేదాంతశాస్త్రగ్రంథము (విశిష్టాద్వైతప్రతిపాదక మయినది) కూడ రచించియున్నాఁడు. అందీతనిపాండిత్యము ప్రస్ఫుటమగును. ఈతనివంశీకులు తాడిపత్రి ప్రాంతమునను, గిద్దలూరుతాలూకాలోను గలరు.

(13) కుండ గోపాలకవి.

ఈకవి బళ్లారిజిల్లాలోని రాయదుర్గప్రాంతపువాఁడుగా నాకు గ్రంథము నిచ్చినవారు చెప్పియున్నారు.

ఈతఁడు “సౌగంధికాపహరణము” అను ద్విపదకావ్యముఁ జేసియున్నాఁడు. సౌగంధికాపహరణమున ద్రౌపదీభీములు కథానాయకులు. మహాభారతములోని యారణ్యపర్వాంతర్గత మగు సౌగంధికాపహరణమే యితివృత్తము.

మఱియు “గాడపురాణము”ను రచించిన మల్లికార్జున శివయోగి “కుముద్వతీపరిణయము” ను రచించిన బొమ్మిడి వీరయ్య “ప్రభులింగలీల”ను రచించిన బసవకవి మొదలగు పెక్కండ్రు కవు లాంధ్రకవులచరిత్రమున కెక్కక విస్మృతులుగాఁ బరిగణింపఁబడుచున్నారు. పామరజనులలో మిగుల వ్యాపించిన చరిత్రము, కవిత్వముం గలయొకమహానుభావుని గుఱించిమాత్ర మిట సూచించి విరమింతును.

ఆంధ్రదేశమునఁ బండితపామరులచే సమానగౌరవము నొందిన మహాకవి పోతనామాత్యుఁడు. గాయకులచే నతిగౌరవము నొందిన మొదటియాంధ్రగాయకుఁడు, త్యాగరాజు. పాండిత్యవిశేషముచేఁ గాక భక్త్యుద్బోధకముగా స్త్రీపురుషులచే సమానముగా గానముసేయఁబడు గీతావళి గల గాయకకవి “రామదాసు.” ఈతని కవిత్వము సమస్తవర్ణముల వారిలోను వ్యాపించి యేయున్నది. ఈతనిచరితము నాటకరూపముగా వ్యాపించుట ప్రశంసనీయముగాదా? ఇపు డిపుడు శ్రీనాథునిచరితము రచింపఁబడెనే గాని యేకవి చరితము నిటులు నాటకరూపముగా వ్యాపించి యుండలేదు. సిద్ధయోగి రామదాసువలె విశేషవ్యాప్తి నొందలేదు గాని “దూదేకుల సిద్దప్ప” యను నొకయోగి యొక్క వేదాంతగీతికలు పామరజనులలో వ్యాప్తి నొందియుండుటఁ గనుచున్నాము. ఆసిద్దప్ప “దూదేకులసాయబు” అని జనసామాన్యము తలఁతురు. కాని యాతఁడు దూదేకులసాయబు కాఁడు. లింగాయతమతస్థుఁడు. తప్పుల కుప్పలుగాఁ బాటలను మాత్రమే రచించినవాఁడు కాఁడు. “యోగీశ్వరవిలాసము” అనుమూఁడాశ్వాసముల ద్విపదకావ్యముఁ జేసినవాఁడు. మృదుమధురమైనపదములతో నాంధ్రభాషను బాగుగాఁ దెలియని తురుష్కునకు శైవమతము, బోధించుటకై యోగీశ్వరవిలాసము రచింపఁబడెను. వీరశైవమతమున జాతిమతవివక్షత యుండదు. “భాజత్ఖాను” అను మహమ్మదీయునకు శైవమతదీక్షత నిచ్చి యాశిష్యునితో సహపంక్తి భోజనాదికముఁ జేయుటచే నీసిద్ధయోగిని బామరులు సిద్దప్ప యనియు, స్థూలదృష్టిని భ్రష్టుఁడుగాఁ గాన్పిం

టచే దూదేకులవాఁడనియుఁ జెప్పుచుందురు. మఱియు సిద్ధయోగి బమ్మెర పోతనవలెఁ బూర్వాశ్రమమున వ్యవసాయకుఁడై ప్రత్తిపండించువాఁ డగుటచే దూదేకుల సిద్దప్ప యని యాతని కన్వర్థాభిధానము కలిగినది. అంతియ గాని యాతఁడు నిజముగ దూదేకులకులస్థుఁడు కాఁడు. ఈతఁడు కర్నూలుమండలాంతర్గత మగు "నందికొట్కూరు" నివాసి. ఈకవిబంధుకులమున నచట "నీలకంఠశాస్త్రి" యను పండితుఁడిప్పుడును గలఁడు. సిద్ధయోగి రమారమి రెండు శతాబ్దములకు మున్ముందువాఁడు. "ఖాజఖాను" అను కర్నూలునవాబు సరదారు వానికిని బ్రహ్మేశలింగమున కంకితముగాఁ దనగ్రంథ మిచ్చెను. "తపతీసంవరణోపాఖ్యానము, యయాతిచరిత్రము" అనునాంధ్రగ్రంథములే కాక "యోగీశ్వరవిలాసము" కూడ మహన్మదీయనామాంకితముగా నుండుట మఱి యొకవిశేషము. గ్రంథారంభమున నిట్లుండెను.

ద్విపద — శ్రీమానిచిత్తరాజీవద్విరేఫ । మై మహానందవిద్యాప్రౌఢిఁ బేర్చి
నీలతోయదములో నిల్చినమెఱుపు । లీలఁ గన్గొనలమేలిమి నటియించి
స్ఫటికభాండంబులో వలఁ బెట్టినట్టి । చటులప్రభాజ్యోతి సరణి గాత్రమున
నేవేళ వెలుఁగు బ్రహ్మేశుని హరుని । దేవదేవుని మహాదేవుని భవుని
శ్రీసదాశివుని సంచితభక్తిఁ దలఁచి... శ్రీగురుండైనట్టి చిక్కయ్యఁ గొలిచి
యోగీశ్వరవిలాస మొప్పంగ నేను । సిద్ధయోగీశ్వరస్థిరనామ మొంది
సిద్ధసత్కీర్తి "ఖాజిఖానమియ్య"యనుమతి ద్విపదకావ్యంబుగాఁ గూర్చి
ఘనతబ్రహ్మేశలింగమునకంకితము । గానొనరించిమోక్షపుఁ ద్రోవ గాంచి
ధీనిధుల్ యోగప్రదీపిక యనఁగ । నూతనవాక్ప్రౌఢి నుడివెదఁ దెనుఁగు
రీతి వర్ణించి శ్రోత్రియులు మెచ్చంగ॥ అని చెప్పియున్నాఁడు.

దత్తమండలసోదరులారా? మొదట నాంధ్రగ్రంథశోధనము మాయుత్తరాంధ్రమునను నెల్లూరు మండలముననే విస్తారముగా జరిగియుండుటచే నచటికవులచరితమే ప్రసిద్ధివడసినది గాని దత్తమండలముననే మహాకవులు పెక్కండ్రు కల రని మూఁడుసారులు మాత్రమె స్వల్పకాలము సంచరించిన నాస్వల్పానుభవముచేఁ జెప్ప సాహసించుచున్నాఁడను. గవర్నమెంటు ఓరియంటల్ లైబ్రరీవారు కాని, ఆంధ్రసాహిత్యపరిషత్తువారు గాని, మఱియొకరు గాని యీదత్తమండలములలోఁ బ్రాచీనగ్రంథాన్వేషణమునకై, కడంగ లేదు. ఈదత్తమండలములు రోగభూయిష్ఠములని మావారి తలఁపు. ఇచట సంచరించిన యీశా

నాంధ్రులు రక్షితు లగుదు రని నాయనుభవముచేఁ జెప్పఁగలను. ఇచటి వారే ప్రాచీనగ్రంథాన్వేషణమునకై, కడంగినచో సోమునివసంతవిలాసము, పెద్దన్న హరికథాసారము, తిమ్మన్నవాణీవిలాసము, సూరన్నగరుడపురాణము మొదలగు ననర్ఘగ్రంథములు లభించుటయే గాక కొన్నిపదులు విస్మృతకవుల గ్రంథములు కూడ లభింపఁగలవు. కుందుప్పి, బెలూం, పెద్దచిగుళ్ళరేవు మొదలగుచోటులనుండిన లిఖితగ్రంథములలో నే కొన్నినూరుమణిసదృశగ్రంథములు కలవో వానిని బైటకుఁ దెచ్చుభారము మీఁదిత్తమండలములవారిపై నున్నదని విన్నవించుచు విరమించుచున్నాను.

సూక్ష్మతనువిద్యావిలాసము–తత్కర్త

—: జనమంచి శేషాద్రిశర్మగారు :—

ఏతద్గ్రంథకర్త కొమ్మద్ది సుబ్బరాయకవి. ఇతఁడు కౌండిన్యసగోత్రుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. ఈయనఁ దన్నుఁగుఱించి యిట్లుచెప్పుకొన్నవాఁడు.

మ. పటుకౌండిన్యసగోత్రసంభవుఁడు నాపస్తంబసూత్రుండు ది
క్తటవిభ్రాజితకీర్తివర్ధనుఁడు మేధాసత్త్వధర్మక్రియా
ఘటితుం డార్యజనాంఘ్రిపూజితుఁడు సంగ్రామైకపారీణస
ద్భటకొమ్మద్దిపురీనివేశుఁ డగుసుబ్బారాయఁ డూహింపఁగన్.

దీనింబట్టి యీగ్రంథకర్త కవిత్వము మొదలగు వానియం దాఱితేఱి కీర్తి గడించినవాఁ డనియు మేధాసత్త్వసంపన్నుఁ డనియు ధర్మక్రియాతత్పరుం డనియుఁ బెద్దలయందు భక్తిగలవాఁ డనియుఁ దేటపడుచున్నది. యుద్ధశూరులు గల కొమ్మద్దిపురవాసి యనియుఁ దెలును.

మఱియు నీగ్రంథమును బరికింప నీమహాకవి జ్ఞానప్రసూనాంబికా పాదభక్తుఁ డనియుఁ జిదానందయోగీంద్రుని శిష్యుఁ డనియుఁ దెల్లంబగు.

మ. వరయోగోజ్జ్వలలీలఁ బెంపొదవు దివ్యజ్ఞానసన్ముద్రచేఁ
బరమానందమరందకందళిత హృత్పంకేజ చిత్కర్ణికాం
తరసీమం గళ లంటి యంటి విమలాంతర్లక్ష్యభావక్రియో
పరతిం గన్నగురూత్తముం గొలుతు సద్భక్తిం జిదానందునిన్.

అని చెప్పుకొన్నందునఁ జిదానందయోగీంద్రుని యనుగ్రహమునకుం బాత్రుఁడనియుఁ దోఁచును. ఈసత్కవి భాగవతమును దెనిఁగించిన బమ్మెర పోతనామాత్యకవిచంద్రు నిట్లు పొగడెను.

ఉ. సమ్మతమైన భాగవతసారవియద్ధుని సంస్కృతాంతరి
క్షమ్మున నుండఁ దన్నదిని జయ్యన భూమికిఁ దెచ్చి ఘోరపా
పమ్ము లడంపఁగాఁ బెలుఁగుఁబల్కిన *మత్కులపావనుండు నా
బమ్మెర పోతనార్యుఁడను భవ్యభగీరథు నాశ్రయించెదన్.

ఈపద్యమునుబట్టి నెట్టన నెమకఁగా బమ్మెరవారు కొమ్మద్దిపురమునఁ గాఁపురంబుండి కొంతకాలమున కందుండి మఱియొకగ్రామమునకుఁ గాఁపురము

---

* మత్కులకర్తయైన యా- పా.

సేయుచుఁ బోవఁగాఁ గొమ్మర్తివారు గా మాఱి రనియు మఱికొంతకాలమునకు మరల నాకొమ్మర్తిగ్రామమునకే యరుదెంచి యట గ్రామోద్యోగము సంపాదించుకొని రనియు స్పష్టమవు. ఇంటిపేరు లిట్లే మార్పు నొందుట లోకమున స్వభావమే గాని విపరీతము కాదు. ఆవంశమున జనించిన యీసుబ్బరాయకవి యోగాభ్యాసనిరతుఁడై యొంటిమిట్టప్రాంతముల నున్న తమబంధువ్రలగృహములకుం బోయి యుండుఁగాఁ బూర్వజన్మపుణ్యపరిపాకమునఁ జిదానంద యోగీంద్రుఁడు దర్శన మొసంగి యోగవిద్య నుపదేశించె ననియు దాన నితఁడు యోగియై సూక్ష్మతనువిద్యావిలాసమును సకలవిద్యాస్థానసంభవ మనునామాంతరముగల యీగ్రంథమును నాలుగాశ్వాసములుగా రచించె ననియు నొక సిద్ధాంతము పొడసూపును. చిదానందయోగి బమ్మెర పోతనామాత్యునకు గురువను నానుడి యుండెనుఁగదా. కావున బమ్మెరవారును గొమ్మర్తివారు నొక్కయింటిపేరు గలవా రనియు సదానసే మద్వంశపవిత్రుం డగుపోతనామాత్యుని దలంచెద నని చెప్పుకొన్నాఁ డనియుఁ గులాభిమానము లేనిచో నట్లు మర్త్యులపావనుఁ డని చెప్పుకొనఁ డనియు విస్పష్ట మగును. దీనింబట్టి యొకను నూహింపఁగా నొంటిమిట్ట యందు బమ్మెరవా రుండి రనియుఁ బోతనామాత్యుఁ డటఁ దెలుఁగుభాగవతమును రచించె ననియుఁ దోఁచకమానదు.

ఓరుగల్లు పోతనామాత్యునకు భాగవతరచనయందు నివాసమను నూత్నసిద్ధాంతమును బట్టి యాలోచించిన నచ్చటివా రెవ్వరో కడపమండలమునకు నరుదెంచి కొమ్మర్తివా రైరని చెప్పినను జెప్పవచ్చును. ఈవాదము నద్దువా రెవ్వరునుండరు. కాని యీసిద్ధాంతము ద్రావిడప్రాణాయామము వంటిది. చిదానందయోగి యుపదేశమునకుఁ బాత్రుఁడు పోతన యనునానుడి దీనిచే నెగిరిపోవును. ఈనానుడి యేశాసనమునుబట్టి పుట్టుకం గాంచె నన్నఁ బలుకనేరను గాని యోరుగల్లు నివాస మని యేశిలాతామ్రశాసనమును బట్టి తెలిసెనదయ్యా యనిమాత్రము ప్రశ్నింపఁగలను. ఇట్టి ప్రశ్నోత్తరముల కేమి గాని బమ్మెరవారు కొమ్మర్తివారుగ మాఱి రనుట చలింపనిసిద్ధాంతము.

కొమ్మర్తి యనుగ్రామ మోరుగల్లు ప్రాంతమున వెదకిన నెందైనఁ దేలకుండునా యని ప్రశ్నింపవచ్చును. కాని దానికి సమాధాన మొసంగుట కష్టముగాదు. ఏలయనఁ జిదానందయోగి తనకుఁ దత్త్వ ముపదేశించి దీనిని "భాగీరథీసమానభాసమాన బాహుదానదీతీరం బగుతిమ్మసాగరాభిధానగ్రామంబున

నాలూరివంశజుఁ డగుసుబ్రహ్మణ్యబ్రహ్మచారి కుపదేశింపు మనిమో"నని చెప్పుకొన్నాఁడు. అంతియుగాక పినాకినీతీరవిరాజమాన శ్రీపుష్పగిరిక్షేత్రమును వర్ణించెను. ఈ రెండు నోరుగల్లుచెంతనుండఁగూడదా, అందొకచోట నున్నవాఁగునకుఁ బినాకిని యనుపే రుండెనఁట యన్న ననవచ్చును. కాని, పుష్పగిరిపీఠాధిపతు లగు శ్రీమదభినవోద్దండవిద్యానృసింహభారతీస్వాములను వర్ణించియుండుటచే నాయుక్తి పొసఁగదు. ప్రొద్దటూరుచెంత నున్నముక్తిరామేశ్వరక్షేత్రమహిమమువర్ణింపఁబడుటయునొకయాధారముగాఁగడపమండలముననే యున్నయట్లు నిశ్చయింపవలయును. అభినవోద్దండ విద్యానృసింహ భారతీస్వాములే యీగ్రంథరచనకుఁదన్నుఁ బురికొల్పి రనియును గవియే చెప్పుకొన్నవాఁడు. వీని నన్నింటిని బట్టి పరికింప నీకొమ్మద్ది కడపమండలమున నున్నదే యనియు బమ్మెర పోతనామాత్యకవికులతిలకుని వంశజనితుఁ డగునీసుబ్బరాయకవి పూర్వు లెవ్వరో కొమ్మద్దియను నింటిపేరు గలవారుగా నుండి రనియుఁ దనవంశగౌరవమును జెప్పుకొనుచుఁ బోతనకవిచంద్రుని వర్ణించి కృతార్థుఁ డయ్యెనని యుఁ దేటపడకమానదు.

ఈగ్రంథము నాలుగాశ్వాసములుగా భాగింపఁబడినది. ప్రథమాశ్వాసమున ముక్తిరామేశ్వరమహిమము, పుష్పగిరిపీఠము, తన్మహిమము లోనగువిషయములు గలవు. ద్వితీయాశ్వాసమున భక్తియోగము విస్తరింపఁజేయఁబడినది. తృతీయాశ్వాసమున జ్ఞానయోగము కర్మయోగము వర్ణింపఁబడినవి. చతుర్థాశ్వాసమున వైరాగ్యపద్ధతి ప్రధానముగాఁ గీర్తింపఁబడినది. ఈగ్రంథమునఁ బద్యసంఖ్య యేడువందలకు మించియుండును. మచ్చునకై యొకటిరెండుపద్యాంబుల వ్రాయుచున్నవాఁడను.

క. ముద్రాలక్ష్యవిచక్షణ, నిద్రారంభంబునందు నిల్కడఁగనినన్
క్షుద్ర మగువిషయవాసన, ఛిద్రంబై యాత్మసౌఖ్యసిద్ధి వహించున్. ౧౦

క. ఈనిద్రామహిమంబున, నానందము నొంది యుండు టది మే లనుచున్
ధ్యానించు తత్త్వయోగులు, మానసములఁ గర్మభక్తి మతమెన్నుదురే.

గీ. సూక్ష్మవిద్యావిశేషతశూరుఁడైన, యోగిసంసారజలధిలో భోగియగుచు
నిహపరంబుల విహరించు సహజలీల, నీతనేర్చినవానికి లోఁతుగునమె.

తాఁటియాకులప్రతియందును వ్రాఁతప్రతియందును నందందుఁ దప్పులు గలవు. ఇంకను దాఁటియాకులప్రతులు గలవు. వానినెమకి శుద్ధముచేసి ముద్రింపనెంచితి నని విన్నవించువాఁడను.

పరిషత్స్వాగతపద్యములు.

—: ౧ కే. సంజీవమూర్తిరావుగారు. :—

శా. శ్రీరామామణి భార్యయై ప్రజలకుం జేకూర్చ సౌభాగ్యముల్
నీరేజాసనురాణితోడ లయి సంధింపంగ విజ్ఞానముం
గారామొప్ప జగంబులన్ మనుచు శ్రీనారాయణుం డాశ్రితా
ధారుం డీపరిషత్సభన్ గురుకృపాధారేయతం బ్రోచుతన్. 1

గీ. ఓసుధీమణులార విశ్వాస మెంచి, మాపిలుపుగాంచి పూర్ణాభిమానముంచి
యమితదూరప్రయాణకష్టముసహించి, యరుగుదెంచినమీకుసుస్వాగతంబు

సీ. శ్రీరామపదసరసీరుహాంకితరజోభూతిచేధన్య మా పుణ్యభూమి
శబరియెంగిలిపండ్లఁ జవిచూచి రాముండు పరితృప్తి గనిన పావనతలంబు
మారుతి మోదాశ్రుపూరితాక్షుల మున్ను రాముఁ గాంచిన పవిత్రస్థలంబు
చెలఁగి మైపులకింప సీతాశిరోరత్నమును రామచంద్రుండు గనినతావు
ధాత్రి దక్షిణకాశికాక్షేత్రమనఁగఁ, జనువిరూపాక్షుసుక్షేత్రమునువహించి
భూమిపుణ్యప్రదేశమై పేరుగన్న, మండలము గాదె బళ్లారిమండలంబు. 3

సీ. నిరుపమపాండిత్యగరిమచే వలరారు మహితవిద్వచ్ఛిఖామణులతోడ
సకలదిగంతవిశ్రాంతసత్కీర్తిచే వలయుసత్కవిపితామహులతోడ
రాజ్యప్రజావనక్రమముచేఁ బెఱల కాచార్యులౌ ధరణీశ్వరులతోడఁ
బహువీరహృదయభీకరపరాక్రమముచేఁ బరఁగెడుసద్వీరవరులతోడ
రాజ్యతంత్రసూత్రములగరంబులఁ గొని, జగమునాడించుసచివతంసములతోడ
మహిమ గనె నంచు బళ్లారిమండలంబు, పెక్కుగతులఁ జరిత్రలకెక్కలేదె.

చ. అమృతపుసోనవోలె హృదయంగమమౌ తనదివ్యవాక్ప్రపూ
రములను దుంగభద్రయె నిరర్గళతం బ్రవహింపఁజేయఁ ద
ద్విమలజలంబు ద్రావిన కవిప్రవరుల్ మురళీస్వనంబుతోఁ
దమకవితామనోహరసుధం బ్రవహింపఁగఁజేసి రిస్థలిన్. 5

సీ. పలుగ్రంథములపటిత్వము గాంచి యలరారుఘనునాంధ్రభోజుని గన్నచోటు
తొలుతఁ బ్రబంధబంధురతనించినయాంధ్రకవితాపితామహుఁ గన్నచోటు
ప్రతిపద్యమతిరసాస్పద మన్ననుతిగన్న ఘటికాశతగ్రంథుఁ గన్నచోటు

బలుముద్దుముద్దుపల్కులనాంధ్రభామకుఁ గఱపినకవివర్యుఁ గన్నచోటు
మఱియునాంధ్రనాటకపితామహులనియశేము, గనినచరితనాటకకర్తగనినచోటు
నాటికిని నేఁటి కాంధ్రరత్నముల గనికి, నెలవు గాదె బలారిమండలము ధళిరె.

ఉ. మానితపాండితీయుతుల మంజులసత్కవితావిహారులన్
జానగు నీసభన్ విబుధసన్నుతుఁ డీనృపుఁ డగ్రపీఠినేఁ
డానుట యష్టదిగ్గజసమావృతుఁడై తగుకృష్ణభూపునా
స్థానము చెల్వు మాస్మృతిపథంబులఁ బాఱఁగఁ జేసె జిత్రమై. 7

ఉ. శ్రీయును వాణియున్ సహజసిద్ధవిరోధము మాని ప్రీతిమై
రాయలకాలమం దెచట రాజిలి రట్టిబలారిమండలం
బోయనఘాత్ములార తవమోపినయంత సభక్తికంబుగా
నీయఁగ నేర్చు స్వాగత మిదే కరుణించి పరిగ్రహింపరే. 8

మ. గురుకారుణ్యవిలాసభాసురత మాకున్ దర్శనం బిచ్చి యీ
కరణిన్ ధన్యులఁజేసినారలు నమస్కారంబు లర్పింతు మీ
పరిషత్కార్యములెల్ల సాంగములు గా వర్ధిల్ల నేతత్సభల్
చిరకాలంబు జనోపకారపరతం జెల్వొందెడుం గావుతన్. 9

—: శ్రీ దోమా వెంకటస్వామి గుప్తగారు :—

ఉ. శ్రీకరమౌ త్రిలింగములఁ జెన్నలరారు పవిత్రభూమిలో
వాకొనఁబొల్చి, దైవతపుబాసకు బాసటగా నెసంగుచుం
జీకును జింత నాఁపి, రహిఁజేకొనఁజేయు తెలుంగుఁబాసకున్
నీఁక నిరంతరంబు శుభనిస్తులతాప్తి చెలంగుఁ గావుతన్. ౧

సీ. ఏభాష మహనీయహృద్యగీర్వాణభాషామతల్లికకు గారాముబిడ్డ ?
"దేశభాషలయందుఁదెలుఁగులెస్స"యనంగభాషమెయ్యదికృష్ణపతినిదనిపె
ఎడ "నిటాలియ నాప్టి యీాష్ట"నఁ బరఖండపండితులను దన్పె భాషమెద్ది?
అరవదేశమునందుఁ ద్యాగరాజు కృతులకేభాష మెచ్చి వరించినాఁడు?
అట్టి తెలుఁగుభాషపయి దీవ్య న్మహాధి, కారమెసఁగిన ధీరు లఖండపండి
తు లిటఁ జేరిన వారికిఁ దోరమయిన, స్వాగత మ్మిది పరఁగు సుస్వాగతమ్ము

ఉ. గ్రామ్యమె హెచ్చొ? గ్రాంథికమె గణ్యమొ? యింక మఱొక్కఁ డేదియో
సౌమ్యమొ? నిర్ణయించుటకుఁ జయ్యనఁ బెద్దలు మీారలెల్లఁ దీ

గమ్యుల రిందుఁ జేరితి; యిఁకందగ మీఁదగు చర్చ యెంతయున్
నవ్యముగా వుతన్ జగమునందలి పండితమండలింగడున్. 3

ఉ. బాసకు మించినట్టి దెది పర్వదు దేశహితైకసాధనం
బీసడి పెద్దలార యనిదే? కనుకన్ మన తెల్గుబాసకున్
భాసురరీతిఁ దొంటివలె భవ్యసుగౌరవ మొప్పునట్లుగా
వాసిగఁ బండితోత్తమసభాంతర మిద్ది యొనర్చుఁ గావుతన్. ౪

సీ. బమ్మెరపోతన భక్తశిఖామణి రహి నట్టిఁ డయ్యలరాజు రామ
భద్రుఁడు; పెద్దన్న భవ్యాంధ్రకవితాపితామహుఁ; డింకను, రామరాజ
భూషణుఁడు చతురముఖ్యుఁడు; నంది తిమ్మన మృదువాగ్వైభవనిపుణుండు
కృష్ణరాట్కవిమణి కృష్ణమార్యుం డాంధ్రనాటకబ్రహ్మయుం; దర్కశాస్త్ర
సాగర శ్రీనివాసాఖ్యబుధేంద్రుండు; నాంధ్రవాల్మీకి సుబ్బాభిధుండు
నభినవవాల్మీకి యయిన శేషాద్రిశర్మాభిధానుం డిట్టి యనఘు లెంద
తేనిఁ బ్రోదిఁ జెంచిరి, పెంతురింకఁ; గానఁ, దెలుఁగు బాసకు దత్తమండలము మిగుల
నెలమిఁ గూర్చునందులకీవు లలినిఁ గొలువ, వలయు నోయాంధ్రసాహిత్యపరిషదంబ.

సీ. ఏమండలిం దొల్లి నెసఁగినపండితకవు లాంధ్రభాషకు గరిమ మీఱు
దోహద మొసఁగి? రా తోరపు దత్తమండలిమించు పురమణి బలరిపుపుర
మున నిటఁ జేరిన బుద్ధిబృహస్పతు లందఱ్ త్రిలింగభాషాఖ్యకల్ప
లత వృద్ధినందెడి లలిఁ గూర్తురనుటకు నెందేని సందేహ మెసఁగు నొక్కొ?
అందులకు నబ్జభవురాణి యమలసత్కృప, పాకటాక్షపాతముతోడు పరఁగఁ గాత
తగఁ గవీంద్రావృతిశుభమ్ము తనరి మిగుల, మెఱయుమీ యాంధ్రసాహిత్యపరిషదంబ.

మ. సౌరిదిం గంజములెల్లఁ జెల్వునుగనన్ సూర్యప్రసాదాప్తి నా
సరణిం బండితమానసాంబుజములుం జక్కన్ వికాసంబు మిం
చరిచిం జాలఁగఁ గాంచు నేఁ డధిపుఁడా సూర్యప్రసాదేశుఁడిం
దురహీన్నించుటఁ జేసి యం చనఁగ నొదు న్నందియుంబుందునే.

గ్రంథవిమర్శన పద్ధతి.

—: కేతవరపు వేంకటశాస్త్రిగారు :—

(గతసంచిక శేషము.)

ఇందువచ్చు ముఖ్యపాత్రలు.

ప్రవరుఁడు—ఇతఁడు వైదికబ్రాహ్మణుఁడు. సోమయాజి. కర్మాసక్తుఁడు. నిరతాగ్నిహోత్రి. జ్ఞాని. ధీరుఁడు. అతిథిసత్కారశీలుఁడు. అప్రతిగ్రహీత. తీర్థసేవాతత్పరుఁడు. ఈ మొద లగు సద్గుణము లతనియం దనేకములు గలవు. అట్టిసద్గుణముల నాయాతావుల వర్ణించి కవి యీపాత్రమును జక్కఁగఁ బోషించెను. తనయిల్లు చేరినసిద్ధు నాదరించుపట్టున నతిథిసత్కారప్రియత్వమును నతనితోఁ జేసినప్రసంగమువలనఁ దీర్థసేవాపరత్వమును వరూథినితో నతఁ డొనర్చిన సంభాషణమువలన జ్ఞానవైరాగ్యకర్మనిష్ఠలును రూపొందినసౌందర్యము వలె నున్న వరూథిని యతనిని బలిమిని గౌఁగిలించినప్పు డతనిధైర్య శాంతగుణములును హవ్యవాహనప్రసాదమువలన నతఁ డిల్లుచేర ననుటచే నతనిసతతాగ్నిపూజాప్రభావమును గవిచే బాగుగా వెల్లడిసేయఁబడినవి. పెద్దనకవి ప్రవరుని రూపొందిన సత్కర్మపుంజముగాను మూర్తిమంత మగుశాంతగుణముగాను దన గ్రంథమునఁ జిత్రించినాఁడు. ఈపాత్రమువలన శాంతగుణము పూర్తిగాఁ బోషింపఁబడినది. ఈవిషయమున శ్రీబ్రహ్మయశాస్త్రిగారు మారనగ్రంథమందువలె మనుచరిత్రమునందు నిక్క మగుశాంతము వెల్లడికాలే దనిరి. కాని మారనకంటెఁ బెద్దనయే ప్రవరుని సంభాషణాదులవలన శాంతరసము నెక్కుడుగాఁ బ్రవహింపఁజేసి యుండ వారలేల వ్రాసిరో తెలియకున్నది.

సిద్ధుఁడు—ఇతనిగుఱించి విశేషముగాఁ జెప్పవలసినది లేదు. కాని, పెద్దన యొనర్చినయితనివర్ణన మత్యంతసహజముగా నున్నది. ఆపద్యము చదివిన సిద్ధుఁడు కన్నులకుఁ గట్టినట్లుగా నుండును.

వరూథిని—ఈమె యువతి. అచ్చర. మిక్కిలి సౌందర్యవతి. ఎందఱో గంధర్వకుమారులు వచ్చి తన్నుఁ బ్రేమించినను నిరసించిన సౌందర్యాభిమానిని. సామాన్యముగాఁ గామినిహాత లగు వెలకాంతలు పురుషులను లోఁబఱుచుకొను విలాసములును శృంగారచేష్టలను జక్కఁగా వర్ణించి కవి యీపాత్రము

ను బాగుగాఁ బోషించినాఁడు. మఱియు నామె ప్రవరునితో సంభాషించు సందర్భమునఁ దదీయవాక్చమత్కృతులును, యుక్తులును, బాగుగాఁ జూపఁబడినవి. ఈపాత్రయందు పీసమంతయును లోపము గానరాదు.

మాయాప్రవరుఁడు—ఇతఁడు కలి యనుగంధర్వుఁడు. ఇతఁడు కాముకుఁడు, స్త్రీలోలుఁడు, చిరకాలమునుండి వరూథినిని బ్రేమించి యామెచే నిరాకృతుఁ డయినవాఁడు. కలి యట్లు తిరస్కరింపఁబడియు నిరాశుఁడు కాక "స్త్రీలు చపలచిత్తలు గాన వా రొకమాఱు పురుషులను దిరస్కరింతురు, మఱొకమా ఱాదరింతురు. ఆమె యొనర్చిన తిరస్కారమును మది నెంచుకొనరాదు. కాన, ప్రవరవేషమను నుపాయముచే నామెను వశపఱుచుకొందు" నని తలఁచి వరూథిని యారామమునకు వచ్చి కామరూపి యగుటచేఁ బ్రవరరూపమును దాల్చి యిష్టసిద్ధిని బడసినవాఁడు. సాధారణముగాఁ గాముకులకు వంచనములు ననృతములు స్వభావసిద్ధములు. మఱియు వారలకు వాక్చమత్కారము మెండుగా నుండును. పెద్దనగారు మాయాప్రవరునిపాత్రము నుండవలసినట్లు చిత్రించినారు. ఆగంధర్వుఁడు మంచివాఁడా చెడ్డవాఁడా యనువిషయముతో మనకుఁ బనిలేదు. వాఁడు కాముకుఁడు గాన పెద్దనగారు వానికిఁ గాముకలక్షణములను గూర్చినారా లేదా? యనునంశము మాత్రమే మన మాలోచింపవలెను. కలి వరూథినిని దనరూపముచేతను సంభాషణములచేతను, వంచించినాఁడు. మఱియు మాయాప్రవరుఁడు తుదను వరూథినిని నొప్పించి వెడలిపోవ నిశ్చయించి,

సీ. శైవరామరికఁ బొప్పడమిఁ బక్వముదప్పి, పండఁ బాఱినపోల మెండఁ బాఱె...

అని యిట్లు చెప్పించుట "ఏభూపాలుఁ డీవచ్చినన్ సాలగ్రామము మున్నుగాఁ గొనఁ"డనుదానికి విరుద్ధముగా నున్న దని కొంద అనిరి. కాని యట్లసత్యము చెప్పించుటయే కలిపాత్రకుఁ బోషకముగా నున్నది. కలి దివ్యజ్ఞానముచేఁ బ్రవరునియథార్థవృత్తాంతమును దెలిసికొనఁగల్గినను దానిని మఱుఁగుపఱిచి తనయింటియొద్దఁ బెక్కుచిక్కులు సంభవించె నని చెప్పి యామెహృదయమును గరఁగింప నిట్టియసత్యములు చెప్పియున్నాఁడు. అట్లు చెప్పకపోయిన నతఁ డంతసులభముగా నంతనిరపాయముగా వరూథినిచేతనుండి తప్పించుకొనఁగల్గునా? కవి మాయాప్రవరునికిఁ దగిన ట్లిచ్చటఁ జెప్పినాఁడు. ప్రవరుని యుత్తమత్వమునకుఁ దగువిధమున "ఏభూపాలుఁ"డని యచ్చటఁ జెప్పినాఁడు. పద్యార్థమంతయును మాయాప్రవరుఁడు కల్పించి చెప్పినదే. ఇందు సత్య మే

మిఁయును లేదేలేదు. అంతయు ననత్యమై యుండఁగా "గ్రహణసంక్రమణాదుల" ననునది మాత్రము సత్య మెట్లగును? అది సత్యము కానిచో వెనుకటి దానితో నెట్లు విరోధించును? కావున విరోధము లే దనియే నానిశ్చయము.

స్వరోచి—ఉత్తమనాయకునియం దుండవలసినయుత్తమగుణము లన్నియు—అనఁగా ధీరత్వము, పరాక్రమము, పరదుఃఖాసహిష్ణుత, పరోపకారము, స్వార్థత్యాగము, సాహసము, యుద్ధచాతుర్యము మొదలగునవి—కవి చక్కఁగా వర్ణించెను. స్వరోచి కిరాతసైన్యమును దోడుచేసికొని రాక్షసునిఁ జంపె నని చెప్పుటకంటె ననహాయుఁడై రాక్షసునిఁ జంపె నన్నమూలకథయే మిక్కిలి సమంజసముగా నున్న దని శ్రీ బ్రహ్మయశాస్త్రిగారు సమర్థించిరి. కాని యీ యాక్షేపణము సరిగా దని నాయభిప్రాయము. వేఁటనిమిత్తము వచ్చిన కిరాతసైన్యము స్వరోచికిఁ దో డున్నట్లు పెద్దన వర్ణించుట సత్యమే కాని యీ సైన్య మారాక్షసునిఁజూచి పాఱిపోవుచుండెను. ఆసైనికులు సామాన్యు లందమా? కారు. వీరు స్వరోచివెనుక వచ్చునప్పుడు వల్లినవంతములు చూడఁగా మంచిశూరులవలె నున్నారు. వారు రాక్షసునిభయంకరాకృతిని గాంచి బెదరి పాఱిపోవుచుండిరి. స్వరోచి వారికిఁ బ్రోత్సాహము గల్గించి రాక్షసునిపైకి మరల్చుట సత్యమే. కాని యేమి లాభము? వారు రాక్షసు నేమియుఁ జేయఁజాలక పోవుటయే కాక యతని కాహార మైరి. తుదకు స్వరోచి యొక్కఁడే రాక్షసునితో యుద్ధమొనర్చి జయించెను. ఇందువలన స్వరోచిపరాక్రమాదులకు లోపము గలుగునా? వీరు లఘుసైనికు లెందఱో కలిసి జయింపఁ జాలని రాక్షసుని నొక్కఁడే చంపె ననుటచే స్వరోచిశౌర్యాదులకు మఱింతయుత్కర్ష మే కలుగునుగాదా?

మనోరమ—ఈమె యిందీవరాక్షుని కుమారిక. సద్గుణవంతురాలయ్యును, బాల్యచాపలంబున నొకతపసిని ధిక్కరించి రాక్షసానుధావిత యగునట్లు శాప మందెను. ఈమె యార్తురా లయి స్వరోచికి శరణుసొచ్చి యతనివలన బాధను దొలఁగించుకొనియెను. ఈమె స్వరోచిని బెండ్లియాడెను. ఈమె తన చెలికత్తెలకుఁ దనవలన సంభవించినయాపదకు మనసులోఁ గుందుచు నాయుర్వేదాభిజ్ఞుం డగుస్వరోచిచే వారిదుఃఖములను బాపఁ దలంచి సమయమునకు వేచి యుండె. వివాహ మైన పిమ్మటఁ దన్నుఁ బతిచెంతకుఁ బంపినపుడు తనయం దధికానురాగము గలతనపతికిఁ దనకోర్కెని దెలిపి తనచెలికత్తెలకు శా

పవిముక్తి గల్గించెను. “స్వయం తీర్ణః పరాన్ తారయే” త్తనున ట్లీమె తాను దుఃఖవిముక్తురా లై తనచెలుల దుఃఖములను గూడఁ బాపెను. తనకు సంప్రాప్త మగుచున్న సుఖమును సరకుగొనక తనచెలులదుఃఖనివృత్తియే ముఖ్యముగా నెంచుకొనుట మనోరమపాత్ర కెంతయుఁ బోషక మగుచున్నది.

ఇట్లే కళావతీప్రముఖపాత్రములును జక్కగా నడిపింపఁబడినవి.

రసము—మనుచరిత్రమునందుఁ బ్రధానరసము శృంగారము. వీర కరుణాహాస్యశాంతాదు లంగములు. అంగి యగుశృంగారము సర్వవిధముల సమగ్రముగఁ బోషింపఁబడినది. కాని కొందఱుపండితు లీప్రబంధమందు శృంగారరసాభాసము కాని సిక్కపుశృంగారము లే దనిరి. వారిలో శ్రీబ్రహ్మయశాస్త్రిగారు రసవిషయమున మనుచరిత్ర మధమాధమగ్రంథ మని కొన్నికారణముల నిరూపించి నిశ్చయించిరి. ఆకారణము లేవో పరిశీలించెదను. వారు వ్రాసినదాని సారాంశ మిది.

“కావ్యమునకు రసము జీవితము. మనుచరిత్రమున శృంగార మంగి, తక్కినరసము లంగములు. పెద్దనకవి తనకావ్యమును శృంగారమయము చేయఁ దలంచి శృంగారాభాసము గావించియున్నాఁడు. వరూథినీప్రవరులలో వరూథినికే యనురాగముకలదు. కాని ప్రవరునికి లేదు. కలివరూథినులలోఁ గలికే కాని వరూథినికి లేదు. ఇట్లేకత్రానురాగ మగుటచే నిందున్నది రసాభాసము కాని రసముకాదు. అట్లే మనోరమాస్వరోచులవృత్తాంత మన్ననో స్వరోచికి బహునాయికలుండుటచే నిదియు రసాభాసమే కాని రసము కాదు. మఱియు నాయికను, గర్భాధానపుగదిలో నేడ్పించుటచే నది మఱింత రసాభాసమైనది. కవి శృంగారరసాభిమానిగాఁ గన్పించుచు దానినే విశేషముగాఁ బాడుచేసినాఁడు. ఉత్తమకావ్యములం దుండవలసిన యుత్తమశృంగార మిందు లేదు.”

ఈవిషయ మాలోచింప మనుచరిత్రమందుఁ బ్రధాన మగుశృంగారము చక్కగాఁ బోషింపఁబడినది యనియే నాతలంపు. నాయికానాయకులు వీరే యని నిర్ణయింప వీలులేకున్నను నాయాతావుల శృంగారరసస్ఫురణము సముచితముగానే యున్నది. అంతియకాని శ్రీశాస్త్రిగారు సెలవిచ్చినట్టు లీగ్రంథమున నున్నది శృంగారరసాభాసముకాదు. వారు చూపిన “ఏకత్రైవానురాగశ్చే త్త”నులక్షణమున కీగ్రంథము విషయము కాలేదు. వరూథినికిఁ బ్రవరునియందును నతనిరూప మనుకరించిన మాయాప్రవరునియందును నిష్కప

టానురాగమే కలదు. వరూథినియందుఁ బ్రవరునికి, లేకపోయినను మాయా ప్రవరునకు దృఢానురాగమే కలదు. కావున వరూథినీమాయాప్రవరుల యను రాగము పరిపూర్ణ మయిన దని చెప్పుటకు సందియము లేదు. మఱియు వీరల యనురాగమున కెందును భంగము గలుగలేదు. మాయాప్రవరుఁడు తననే ర్పుచే నామెను సమ్మతింపఁజేసి వెడలిపోయెను. ఆ వెడలిపోవునపు డయినను వారికి విరుద్ధాభిప్రాయము లున్నట్లు కనఁబడదు. వరూథిని మూఢత్వమే కా నిందు మాయాప్రవరుని వంచనలే కానిండు. ఏమైనను సజప్రవరునికి వరూ థినియం దనురాగ ముండి యామెను జేపట్టినప్పుడు శృంగార మెట్లుండునో యిప్పుడు నట్లే యైనది. ఇఁక నిందు రసాభాసమునకుఁ దావెట్లు ?

మఱియు శ్రీ వెన్నేటి రామచంద్రరావుపంతులుగారు వరూథినీమా యాప్రవరుల యనురాగము సీతారావణుల యనురాగమువంటి దనిరి. కాని యదియు సమంజసముగాఁ జూపట్టదు. సీతకు రావణునియం దనురాగ మెప్పు డును లేదు కాని రావణునికి సీతయందుఁ గలదు. ఈగ్రంథమునం దట్లు కా లేదు. ప్రవరరూపము దాల్చినకలికి వరూథినియం దనురాగము గలదు. వరూ థినికిఁ గలియందు లేకున్నను బ్రవరరూపము దాల్చిన యతనియందు దృఢా నురాగమే కలదు. ఇట్లు వారియనురాగము దృఢమగుటచేతను సఫల మగు టచేతను నిది సీతారావణుల యనురాగసామ్య మెన్నఁటికిని జెంద నేరదు.

కావున మనుచరిత్రమునందు శృంగార మంగి, భక్తివకరుణాద్భుతహాస్య శాంతాదు లంగములు; కావ్యమునం దంతట నాయారసములు చక్కఁగాఁ బో షింపఁబడినవి; వాని నన్నింటిని సోదాహరణముగాఁ జర్చింప మిగులఁ బెద్దవ్యా స మగునను భయంబున దిఙ్మాత్రముగా నిందుఁ జూపెదను.

కరుణరసము—ప్రవరతిరస్కృత యగువరూథినీప్రవర్తనమువలన సు వ్యక్త మగుచున్నది. పరిపూర్ణానురాగమున కాస్పదుఁ డగుప్రవరుఁ డగ్నిసా యమున నంతర్ధానము చెందఁగనే వరూథినికి శోక మావేశించినది. కావున దైవనిందాదులగు ననుభావములతోను నిర్వేదమోహాదు లగువ్యభిచారిభా వములతోను శోకము స్థాయిగాఁగల కరుణము పోషింపఁబడినది. మను ౩ ఆ ౫ వ పద్యము మొదలుకొని చూడఁదగును.

అద్భుతము—విస్మయము స్థాయిభావముగాఁ గలదియు, లోకాతివర్తి లగుచేష్ట లాలంబనముగాఁ గలదియు నగునద్భుతము స్వారోచియావనచేష్టలను

వర్ణించు "గ్రుద్దున్ గోత్రాచలంబు" లనెడి పద్యములందు వ్యక్తీకరింపఁబడినది.

హాస్యము—హాసము స్థాయిభావము గల యీరసము మాయాప్రవరునిఁ బ్రవరుఁ డనుకొని వరూథినీసఖులగు రంభాదులమాటలవలన వెల్లడియగుచున్నది. మఱియు "ఊసరవెల్లి చందనము" నను పద్యమునఁ జేసిన జీర్ణముని వేషమువలనఁగూడ హాస్యము వ్యక్త మగుచున్నది.

శాంతము—ఈగ్రంథమున శృంగారము తరువాత నంతగాఁ బోషింపఁబడిన దీరసమే యని చెప్పనొప్పును. పరస్పరవిరుద్ధము లగుశాంతశృంగారరసములకు ద్వంద్వయుద్ధమును గల్పించి తుదకు శాంతమునకే గెలుపు నొసంగి దానిని జక్కగాఁ బోషించెను. వరూథినీప్రవరులసంభాషణమునందుఁ బ్రవరపాత్రముచేఁ బాగుగ వ్యక్తీకరింపఁబడినది. అట్లే యిది స్వారోచిషుని తపోభక్తివైరాగ్యములవలనఁ గూడ బాగుగ వర్ధింపఁబడినది.

వీరము—దీనికి స్థాయిభావ ముత్సాహము. ఆస్యనేత్రారుణ్యాదులం దుండునరుణిమ యుద్ధవీరత్వమునకుఁ బ్రధానలక్షణము. ఇట్టివీరము మనోరమాసంరక్షణపరాయణుఁడై రాక్షసునిపైఁ గవయుచున్నస్వారోచిపాత్రమువలన స్ఫుటమగుచున్నది.

రౌద్రము—దీనికిఁ గ్రోధము స్థాయి. దానికి శత్రువు, ఆలంబనము. తదీయచేష్ట లుద్దీపనము. ఇట్టిరౌద్రము రాక్షసునితో యుద్ధమొనర్చు స్వారోచిపాత్రమువలన వ్యక్త మగుచున్నది.

భయానకము—దీనికి భయము స్థాయి, భీకరవ్యక్తి దీనికాలంబనము. దానిచేష్ట లుద్దీపనము. వైవర్ణ్యగద్గదస్వరాదు లనుభావములు. శరీరకంపాదులు వ్యభిచారిభావములు. ఇట్టిభయానకము రాక్షసానుధావిత యగు మనోరమాపాత్రమువలనఁ బరిస్ఫుట మగుచున్నది.

బీభత్సము—దీనికి జుగుప్స స్థాయి. మాంసరుధిరాదు లాలంబనము. క్రిమిపాతాదు లుద్దీపనము. నిష్ఠీవనాదు లనుభావములు. అపస్మారమరణాదులు వ్యభిచారములు. ఇట్టిబీభత్సము వేటయందును రాక్షసవేషవర్ణనమందును రాక్షసవధయందును వ్యక్తీకరింపఁబడినది.

ఈవిధముగఁ బెద్దన తనకావ్యమును నవరసభరితముగఁ జేసియు నందు శృంగార మంగిగాఁ జేసి సరసజనహృదయాహ్లాదిగా నొనరించెను. ఇట్లు కావ్యము సలక్షణమును రసవంతమును నగుటచేతనే యిప్పటిపండితులే కాక పెద్దనస

మకాలికు లగుపండితులుగూడ దాని కగ్రస్థానము నిచ్చిరి. కావ్యము మిక్కిలి గుణభూయిష్ఠము కాక పోయినచో సమకాలికు లగుకవీశ్వరు లంతగాఁ బొగడియుండరు. పొగడుటయే కాదు. అతని పద్ధతి ననుకరించినారు.

ఇంకఁగావ్యగుణదోషములను సోదాహరణముగాఁ జర్చించినఁ బెద్దవ్యాస మగును. కావున వానిని నేను ప్రత్యేకముగా వ్రాయుచున్న "పెద్దన్నకావ్యరచనానైపుణి" యనువ్యాసమునందుఁ బూర్తిగావివరింపఁదలంచుటచేనిం దావిషయము విడిచి మఱికొన్నియంశములు చర్చించి వ్యాసమును ముగించెదను.

పూర్వరచనానుకరణము—తమకంటెఁ బూర్వకవుల గ్రంథములను బఠించి యందలిసరసరచనముల ననుకరించుట సంస్కృతకవులలోను దెనుఁగుకవులలోనుగూడఁ గలదు. ఇది గ్రంథచౌర్య మని కొంద అభిప్రాయపడుచున్నారు. కాని యది సమంజసముకాదు. పూర్వకవుల కవిత్వమందలి యభిమానముచే నట్లనుకరించుటకవుల స్వభావము. ఇంతియకాక కొన్నిశబ్దములు కొన్నిసమాసములును మన ముపయోగించినప్పు డవిపూర్వకవుల కవితకు ఛాయలవలెఁ గన్పించును. అందులకు మనభాషలోని వృత్తములును యతిప్రాసములును గొంతవఱకుఁ గారణము లగుచున్నవి. అఘమర్షణస్నాన మనుపదమొకటి పూర్వకవులు వాడియున్నారు. ఆపదము నొకపద్యములోఁ జేర్పవలెనన్నచో సీసములోమాత్రమే యిముడును. అందు యతిచెడకుండ వ్రాయవలెనన్నచో నఘమర్షణస్నానపదమునకుఁ దోడుగా నాచరించు ననుపదము కూడ నుండకతీఱదు. అట్లు వ్రాసినచో నదికేవల మనుకరణముగా నుండక తీఱదు.

" త్ర్యంబికాచలకన్యకాంబుపూరంబున నఘమర్షణస్నాన మాచరించి- కాశీ"
"సచ్ఛాత్రుఁడగుచునిచ్చలు నేగియయ్యేట నఘమర్షణస్నాన మాచరించి-మను.

మఱియు నఘమర్షణస్నాన మనుసమాసమున మూఁడుపదములున్నవి. ఆపదములలోఁ గొన్నింటిని మార్పు చేయవలసినచో "పాపమర్షణ, పాతకమర్షణ" యని కాని స్నానపదము తీసివైచి యభిషేకపదమును జేర్చి పాపమర్షణాభిషేక మని కాని వ్రాయవలయును. కాని యది మిక్కిలి విరసముగా నుండును. ఇట్లే యేకవిషయమును వర్ణించినప్పుడు పోలిక లుండుట సహజము. మఱియు లోకోక్తులను బద్యములలో వాడవలసినప్పుడు కూడ నిట్టిదిక్కు సంభవించును. ఇట్టివి గ్రంథచౌర్య మనరా దని నాతలంపు.

శ్రీబ్రహ్మయశాస్త్రిగారీవిషయమును జర్చించుచుఁ బూర్వరచనాను

కరణమందుఁ బెద్దన కున్నంత నేర్పు మఱియొకరికి లేదని చెప్పుచు నది గ్రంథ చౌర్యముగా వక్కాణించిరి. మఱియుఁ గొందఱుకవులు పరులకావ్యములలోని పదములను మాత్రమే దొంగిలించిరి కాని పెద్దనకవి పద్యములే యపహరించె నని వ్రాయుచు "నీలమేఘముడాలు డీలుచేయు" ననుపద్యము నుదాహరించిరి. అది కృష్ణరాయల యాముక్తమాల్యదయందును మనుచరిత్రమునందును గూడఁ గన్పడుచున్నది. మనుచరిత్రముకంటె నాముక్తమాల్యదారచనము ముందు గావున, పెద్దన రాయలగ్రంథములోని పద్యమును దొంగిలించె నని వ్రాసిరి. కాని యది సమంజసముకా దని నామతము. ఆలోచింపఁ బెద్దనకును రాయలకును గలయనుబంధము తక్కినకవులకును, రాజులకును, గలయనుబంధమువంటిది కాదు. వారల కొకరియం దింకొకరి కమితగౌరవము. అట్టిచో నాపద్య మెవ్వరి దెవ్వరు స్వీకరించినను నది రెండవవారియందలి గౌరవాదరములచేతనె యని గ్రహింపవలయును గాని యది గ్రంథచౌర్య మనరాదు. పెద్దనది దొంగతనమే యైనచో నతఁడు దొంగవస్తువును దదధికారులకే యిచ్చుట హాస్యాస్పదము. ఇంతటి వెఱ్ఱిదొంగ యెచ్చటనైన నుండునా? మఱియుఁ బెద్దప్రబంధము వ్రాసినమహాకవి పెద్దన యొక్కసీసమునకుఁ గక్కుఱితి పడె ననుట శోచనీయముగాదా?

మఱియు శ్రీశాస్త్రిగా రనుకరణవిషయమును జర్చించుచు శ్రీనాథుని "కమలేందీవరషండమండిత" యనుపద్యము ననుకరింపఁ దలఁచి పెద్దన మూలములో వరూథిని ప్రవరునిఁ జూచె నని యుండఁగా దానిని మార్చి ప్రవరుఁడే వరూథినిని జూచినట్లు వ్రాసి యున్నాఁడు. ఇతఁ డనుకరించుటకై మూలమును గూడ మార్చివేసియున్నాఁ డని వ్రాసి లోపమును నిరూపించినారు. కాని యది యనుకరణాసక్తితోఁ జేసినది కా దని నాయభిప్రాయము. ఇట వరూథిని ప్రవరునిఁ జూచిన దనుటకంటెఁ బ్రవరుఁడే వరూథినిని జూచె నని చెప్పుటయే మిక్కిలి సమంజస మని భావించి కవి యట్టిమార్పు చేయవలె నని యే చేసియుండును. అం దెంతో యౌచిత్యమున్నది. ప్రవరుఁడు కర్మఠుఁడు, హిమాలయమున నిర్జనారణ్యమునఁ జిక్కుకొనెను. తనగ్రామమునకుఁ బోవ దారి తెలియకున్నది. సూర్యుఁ డస్తమింపనున్నాఁడు. తనకర్మలోపమంతయుఁ జెడనున్నది. ఇట్లాతురుఁ డయినవాఁడు చుట్టుపట్ల నెచ్చట నైనను మనుష్యు లుందురేమో యనియు నున్నచో వారినడిగి మార్గము తెలిసికొని

యిలుచేరవచ్చు ననియు నెంచి పలుతావులు వెదకుట యుక్తము కదా ? అట్టిచోఁ బ్రవరుఁడే వరూథినిని జూచె ననుట యుచితము కాదా ? ప్రవరునివలె వరూథిని యొరులకై వెదక నవసరము లేదే ? అప్పటికి వరూథినికిఁ బ్రవరుఁడను వాఁ డొకఁడున్నాఁ డనియు నచ్చటి కతఁడు వచ్చెననియుఁ దెలియనే తెలియదు. కావునఁ బ్రవరునియాతురత చూపుటకై కవి యిట్లు మార్చె ననుటయే సుసంగతము.

మనుచరిత్రములోని వర్ణనము లత్యంత సమంజసములు. సరసములు. నైసర్గికములు. ఆవర్ణనములు చదివినచో వర్ణ్యము చిత్తరువున లిఖింపఁబడినట్లు కన్నులకుఁ గట్టుచుండును. ఆవిషయ మందఱు విమర్శకులుఁ గూడ నంగీకరించినదియే. ఒకటిరెం డుదాహరణములు పొందుపఱిచెదను.

చ. అటు చని కాంచె భూమిసురుఁ డంబరచుంబిశిరస్సరజ్ఝరీ
పటలముహుర్ముహుర్లుఠదభంగతరంగమృదంగనిస్వన
స్ఫుటనటనానురూపపరిఫుల్లకలాపకలాపిజాలముం
గటకచరత్కరేణుకరకంపితసాలము శీతశైలమున్.

ఇందు మూఁడుపాదములకుఁ జాలిన దీర్ఘసమాస మున్నను, నందలి పదము లన్నియును, సులభములు. మఱియు వాడుకలోనివి. అం దొకటియుఁ గ్లిష్టపదము లేదు. ఇట్లుండ నిట్టిసమాసములను బట్టి మనుచరిత్రకవిత్వము క్లిష్టపదభూయిష్ఠ మనియు, నారికేళపాక మనియుఁ గొందఱు పండితులు చెప్పినయంశము సత్యమునకు దూర మని నాతలంపు. మఱియుఁ బాకవిషయమున వ్రాయుచు శ్రీబ్రహ్మయశాస్త్రిగారు మనుచరిత్ర యిక్షుపాకమునఁ బడినదని వ్రాసిరి. అనఁగా నారికేళపాకముకంటెను గఠినతర మనునభిప్రాయమును దెల్పిరి. అది వారికే గోచరము కావలెను. పెద్దనచేసిన వర్ణనము లన్నియు దీర్ఘసమాసభూయిష్ఠములు గావు. ఈవర్ణనము చూడుఁడు.

సీ. నిడుదపెన్నెఱిగుంపు జడగట్ట సగరుమున్మనుమండు తపము కైకొనినచోటు
జరఠకచ్ఛపకులేశ్వరు వెన్ను గానరా జగతికి మిన్నేఱు దిగినచోటు
పుచ్చడీకతనంబు పోఁబెట్టి గిరికన్య పతిఁగోల్వ నాయాసపడినచోటు
వలరాచరాచవాఁ డలికాక్షుకనువెచ్చఁ గరఁగిన యలకనికరపుఁజోటు
గీ. తపసియిల్లాండ్ర చెలువంబు తలఁచితలఁచ
మున్ను ముచ్చిచ్చును విరాళి గొన్నచోటు

కనుపపులు వేల్పుపడవాలుఁ గన్నచోటు
హర్షమునఁ జూచి ప్రవరాఖ్యుఁ డాత్మలోన.

ఇందలి పదములకూర్పెంత హృద్యముగా నున్నదో గమనింపుఁడు! ఇందొకపదమును దీయుటకుఁ గాని వేయుటకుఁగాని యవకాశమింతేనియు లేదుకదా ?

శ్రీబ్రహ్మయశాస్త్రిగారీపద్యరాజమునందుఁ గూడ దోషారోపణమును గావించిరి. ఎట్లనఁగా:-

"కర్మఠుఁడగుప్రవరుఁడు పర్వతవిలోకనముఁ జేయుటలో "వలరాచరాచవాఁడు.........కనికరపుఁజోటు" మున్నగునవి చూచె ననుటలో సారస్యము లేదు. కవిశృంగారరసైకప్రియుఁ డగుటచే నిట్టివర్ణనములఁ జేసినాఁడు. ఔచిత్యము చూచుకొనలేదు. ఈపద్యము మతప్రధానము లగుపవిత్రస్థలముల విశేషములను జూపునదిగా లేక విరసముగా నున్నది. మఱియు "పుచ్ఛడీకతనంబు పోఁబెట్టి గిరికన్య పతిఁగోర్వ నాయాసపడినచోటు"

ఇది స్థలవిశేషమును దెల్పుటకుఁ జెప్పినదో పరిహసించుటకుఁ జెప్పినదో తెలియవచ్చుటలేదు. సతి పతికై తపస్సుచేసినచోటనినఁ జాలదా? ఆయాసపడినచో టెందుకు ?.....................పవిత్రమగుతపశ్శబ్దము తీసివేసి యాయాసపడినచో టనుటచే సారస్యము చెడినది. బాలపై ప్రేమాతిశయము గలతల్లిదండ్రులు మున్నగువారు తప స్సొనరించు కూతుఁ గని యాయాయాసపడుచున్నదనిన ననవచ్చును. కవిదాని నాయాసమాత్రముగాఁ జెప్పరాదు. పతిని గోరి యొకయువిద తపంబునొనరించుటకై పుచ్ఛడీకతనంబు వహింపవలసి యుండునా? ఇది పెద్దవింత! తపస్సుచేసె ననుటకు బదులుగా నాయాసపడె నని యెట్లు వ్రాసెనో, పెద్దన్నకుఁ దపస్సులు గిపస్సులు కిట్టవు గాఁబోలు ననవలసివచ్చుచున్నది"

శ్రీబ్రహ్మయశాస్త్రిగారు వ్రాసినయంశములు సముచితములుగా లేవని నాయభిప్రాయము. వలరాచరాచవాఁ డని వ్రాసినంతమాత్రమున శృంగారమగునా ? ఈశ్వరుని కంటిమంటలచే శృంగారరసనిధాన మగుమన్మథుఁడు భస్మమయినచోటనుటచేఁ గరుణరస మిప్పతిల్లును గాని శృంగారము గల్గునా? ఇందుఁ బెద్దనగారి శృంగారప్రియత్వ మేమియో తెలియరాకున్నది. ఇట్లు చెప్పుటలో సారస్యము లేదఁట ! ఏమో ? పవిత్రస్థలములఁ జూపలే దన్నారు.

ఇది పవిత్రస్థల మైనను గావచ్చును గదా ! మనకుఁ బ్రధానదేవత యగునీశ్వరుఁడు కామమును జయించినచో టనుటవలనఁ బవిత్రత వెల్లడి కాకపో లేదే, అరిషడ్వర్గములో మొదటి దగు కామమును దహించె ననుటచేఁ బరమపవిత్రస్థల మని యెంచఁదగును గదా ?

అట్లే దీనిపై రెండవయాక్షేపణము గూడ సరిగా లేదు. ఇట శ్రీశాస్త్రిగారు చక్కగా నాలోచింపలే దనుట స్పష్ట మగుచున్నది. పార్వతి మొదటఁ బరమేశ్వరునికిఁ బరిచర్య చేసినది. మన్మథదహన మైనతర్వాతఁ దనసౌందర్యము శంకరుని మెప్పింపఁ జాలకపోయె నని వగచి తల్లిదండ్రు లెంతచెప్పినను వినక పార్వతి తపస్సుచే శంకరుని వశపఱుచుకొనఁ దలఁచి తపస్సు చేసినది. పెద్దన పార్వతి యీశ్వరునికిఁ బరిచర్యను జేసి యాయాసపడిన చోటును వర్ణించెను గాని పార్వతి తపస్సుచేసినచోటును వర్ణింపలేదు. ఈవిషయమున శ్రీశాస్త్రిగారు పొరపడి పెద్దనకవిని నిందించినారు. ఇ దెంతబాగున్నదో పండితు లూహింతురుగాక.

విమర్శనసారాంశము.

మనుచరిత్ర భాషావిషయములో నుత్తమగ్రంథము. సలక్షణము. రచనయం దుత్తమస్థానమున కర్హము. నిష్ఠాగరిష్ఠుఁ డగుప్రవరుని ప్రవర్తనమును గాపాడుటచే నిది యెంతయు నీతిదాయకము. కాని తారాశశాంకమువలె దుర్నీతిదాయకము కాదు. ఆయాతావుల రీతులును వృత్తులును జక్కగా గమనింపఁబడినవి. వర్ణనములయం దిది యుత్తమము. శృంగారాదిరసములు చక్కగాఁ బోషింపఁబడినవి. కావ రసవిషయమున నిది ప్రథమస్థాన మలంకరింపఁ దగినది. ఇప్పటి నవనాగరకులు గంటగించుకొనునట్టి సంభోగాదివర్ణనము లున్నంతమాత్రమున గ్రంథ మధమ మనవీలు లేదు. పదునాఱవశతాబ్దమునందలి కవులయుఁ, బ్రభువులయుఁ, బ్రజలయు నభిరుచి యట్లుండెనేమో? ఎవ రెఱుంగుదురు ? అచ్చటచ్చట దీర్ఘసమాసము లున్నంతమాత్రమున నిది నారికేళపాక మనియు నిక్షుపాక మనియుఁ జెప్పరాదు. ద్రాక్షాపాకమున కర్హ మైనది. ఈవిషయము మఱియొకవ్యాసములో వివరించెదను. కథ చక్కగా నడుపఁబడినది. అందు చేసినమార్పులు మూలకథకంటె సముచితముగా నున్న వని నా యభిప్రాయము.

పెద్దనార్యుని మనుచరిత్రమునందలి మెఱుంగులు

—: సోమంచి సూర్యనారాయణశాస్త్రిగారు :—

మనుచరిత్ర మనుక్షీరవారాశిని జ్ఞాన మను మందరమునకు విమర్శక శక్తి యనువాసుకిం జుట్టి మథింపఁగా నుద్భవించిన యనేకామూల్యసుగుణ విశేషము లోకవిమర్శనమునందు సువ్యక్తము చేయఁబడి పెద్దనార్యుని ప్రతిభాధికము ప్రశంసింపఁబడినది. అందుండి యాయాభాగముల నెత్తి చూపుచున్నాఁడను.

పెద్దనప్రసిద్ధి :—ఆంధ్రకవితాపితామహుం డని పేరందినట్టియుఁ గవిరాజును రాజకవియు నగుకృష్ణదేవరాయనిచే మిగుల మన్ననఁ బడసినట్టియు నాంధ్రమహాకవి యగుపెద్దనార్యుఁ డాంధ్రలోకమునఁ జాల సుప్రసిద్ధమహాకవిగా నున్నాఁడు.

క. పెద్దనవలెఁ గవిచెప్పినఁ, బెద్దనవలె నల్పకవిని బెద్దనవలెనా
యెద్దనవలె మొద్దనవలె, గ్రద్దనవలెఁ గుందవరపు కవిచౌడప్పా.

ఉ. ఇద్దఱు జోడు నన్నకవి యెఱ్ఱన తిక్కనసోమయాజి దా
నుద్దగు వారికిన్ ముగురి కొక్కఁడె దీటగు నల్లసాని మా
పెద్దన" కణాదపెద్దన.

అనుపద్యము లీతని ప్రసిద్ధిని వెల్లడింపఁగలవు. ఈత డిట్లు ప్రసిద్ధకవిగా నగుటనే నీతని గ్రంథవిమర్శనమునకుఁ గడంగితిని. పాలసముద్రముం దఱచి నప్పుడు గదా యమృత మైనను హాలాహల మైనను బుట్టుట!

* * * * *

పెద్దనార్యుని కవితాపుత్త్రికయొక్క మూర్తి :—శబ్దార్థంబులు కావ్యకన్యకు మూర్తి యని లాక్షణికులు వచించియున్నారు. "శబ్దార్థౌ మూర్తిరాఖ్యాతౌ" అని విద్యానాథుఁడు వచించె. "తను వగుశబ్దార్థంబులు" అని మూర్తి పలికె. కావునఁ బెద్దనార్యుని కవితాకన్యయొక్క మూర్తి యెట్లున్నదో యనఁగా రచన యెట్లున్నదో ముందుగా విచారింతము. పదములకూర్పులోఁ బెద్దనార్యుఁడు చాల నేర్పు కలవాఁడు. అపార మగునుభయభాషాజ్ఞాన మీతనికిఁ గలదు. శబ్దజాల మంతయు నీతని జిహ్వాగ్రమున నటించుచుండె. అయా

కృతముల జేర్చి కూర్చుటలోఁ గూడ నీతనికి మంచి సామర్థ్యము కలదు. ఈవైశద్యమే యీతనికిఁ జాలఁ బ్రఖ్యాతిని దెచ్చినది. ఆయాకవుల వైదగ్ధ్యమును వర్ణించుటలోఁ బాంచాలీపరిణయకర్త యగు కాకమాని మూర్తికవి :—

“ గీ. అల్లసానివానియల్లిక జిగిసొంపు, ముక్కుతిమ్మనార్యుముద్దుపలుకుఁ
బాండురంగవిభుని పద్యంబుహరువును, గాకమానిరాయ నీకె గలదు ”

అని యల్లసానివాని నల్లికను మెచ్చుకొనియున్నాఁడు. గణపవరపు వేంకటకవియును బూర్వకవులవిశేషముల వర్ణించుటలో :—

గీ. “ఆంధ్రకవితాపితామహు నల్లికబిగి......అప్పయవేంకటసుకవిచంద్ర.”

అని యల్లిక నే మెచ్చుకొనియున్నాఁడు. ఇతరమునం దీతనికిఁ బ్రజ్ఞ లేదనుభావము కాదు గాని యీతనిముఖ్యప్రజ్ఞ యల్లికబిగి యని సూచింపుచున్నది. ఇందులో నీతనిని మొదటితరపుకవి యని చెప్పవచ్చును.

ఈతని రచనమునందుఁ గొన్నిదోషముల నెంచెదరు. ఆముక్తమాల్యదయందు నెంచఁబడిన విసంధిదోషాదు లిందును గొంతవఱకుఁ గలవు గాని యవి నెరసులు. అంతగాఁ బాటింపఁదగినవి కావు ”

ఇందలిభాష :—“ఇందలిభాష చాల సలక్షణమైన గ్రాంథికభాష. లక్షణవిరుద్ధము లగుప్రయోగము లతివిరళములు. ఈతఁడు చమత్కారమునకై యొకకొన్ని నియతస్థలముల నన్యభాషాపదములఁ బ్రయోగించె. ఈక్రిందిపద్య మందుల కుదాహరణ మంద్రు.

“ సీ. పచ్చసిహురుముంజిపనివాగెకచ్చార...................సైంధవంబు ”

ఇది యన్యభాషాపదప్రయోగమున కుదాహరణము కా నేరదు. ఇందితరదేశనామములు మాత్ర మున్నవి.

ఇందలి “ పారసి ” మున్నగుపదముల ప్రయోగ మన్యభాషాపదముల స్వభాషలో వాడవలె ననునభిలాషచే వచ్చినది కాదు. ఇం దున్నవిదేశనామములు పెద్దనార్యునినాఁటి కాయాదేశముల వస్తువులయందుఁ దమి హెచ్చుగా నుండుటచే నాయాదేశసంబంధవస్తువులు వాడుకలో నున్న వని తెల్పుటకై కవి యీపద్యమును సరసముగాఁ జెప్పినాఁడు. ఈతఁడు తనకుఁ బూర్వమునం దున్ననన్నెచోడుఁడు సమకాలమున నున్న రాయలవారు, ధూర్జటి మున్నగువారివలె మనుచరిత్రములోఁ గర్ణాటభాషాపదములు లోనగువానిని వాడియుండలేదు. ఇప్పటివారివలె భాషాసాంకర్యము చేయ నిచ్చఁగలవాఁడు కాఁడు."

వీరరసము :— ఈ మహాకవి వీరమునకుఁ దావు నీయకపోలేదు. మహాకావ్యలక్షణమునందు యుద్ధము, వేఁటమున్నగువాని వర్ణన ముండవలయు ననియున్నది. కేవలశృంగారమునే పట్టుకొని ప్రాకులాడు మని లేదు. పెద్దనార్యుఁడు మహాకావ్యలక్షణముల నన్నిటిని జెప్ప ననువగు కథాసమూహమును దీసికొని తనగ్రంథమును వ్రాసినాఁడు. మనుచరిత్రకథలో యుద్ధవీరమున కవకాశము కలదు గాన, కవి దానిని సంగ్రహముగా వర్ణించియున్నాఁడు. అది యెంత సంగ్రహమైనను వీరాగ్రేసరుం డగుకృష్ణదేవరాయని యాస్థానకవి యెట్లు వర్ణింపఁ దగినదో యట్లే వర్ణించియున్నాఁడు. మానవుని మానవంతునిగాఁ జేయునది వీరము. ఇది రసరాట్టు. మహాకవి ధైర్యగుణము నీరీతిఁ జక్కఁగా వర్ణించినాఁడు కనుఁడు—

సీ. "బుద్ధీంద్రియక్షోభములకుఁ బెట్టనికోట విపదంబురాశి కుర్వీకృతి కోడ
ఖలదురాలాపమార్గణవజ్రకవచంబు రణమహీస్థలికి శ్రీరామరక్ష
శాత్రవదుర్గర్వసంస్తంభనౌషధి యొనయుచింతాశ్రేణి మాఁకవిత్తు
యోగాదిసంసిద్ధు లొనగూర్పుపెన్నిధి యాలునేకాకులతోడునీడ
సకలసుగుణప్రధానంబు సకలకార్య, జాలసాఫల్యకరణైకసాధనంబు
ధైర్యగుణ మట్టిధైర్యంబు దక్కి పోరఁ, దత్తరింతురె యకట మీతరము వారు"

పూర్వ మీదేశ మిట్టిధైర్యలక్ష్మి కాలవాలమై యుండెడిది. కావుననే సకలలక్ష్ములు నిచటఁ దాండవమాడుచుండెడివి. పిఱికితన మిట్లు చక్కఁగా నిరసింపఁబడియున్నది.

ఉ. "కైదువు లున్న పూజ్యములు కంకటఖేటశిరస్థలత్రముల్
లే దరదంబు లత్తడి హుళక్కి సహాయము సర్వమంగళం
బీకసుజాంచు చిక్కె భయమేటికి లుబ్ధకులార! యాత్మకుం
బేదరనంబు మేలె మఱి మృత్యువు డాగెడిచోట లేదొకో!"

హిందూవీరు లెట్టి యుత్సాహాలఁ గలిగి యుండెడివారో కనుఁగొనుఁడు. పిఱికితనమును బూనెడివాఁడు మానవశబ్దవాచ్యతకర్హుఁడు కాఁడు. చావు వచ్చునను భయమునఁ బిఱికిపందలై యుండినను జావు దప్పదు. మఱేమి, సంప్రాప్తమగునవ దుర్మరణము సంభవించును. ధైర్యలక్ష్మీసమేతులై చావునకుఁ గూడఁ జంకక ధైర్యస్థైర్యములతోఁ బూనిన పూన్కి నెఱవేర్చుకొనఁ బ్రయత్నిం

చువారో దైవకటాక్షమునకుఁ బాత్రులై బాగుపడుదురు. ఆయంశ మిట్లు తెలుపఁబడినది:—

కం. "చావుఁ దలపోసి మానవుఁ, డేవగ దుష్కీర్తిఁ బొరయకే దినములుపొం
దై వెడలు నట్లు నడవఁగ, దైవం బటుమీఁద మేలు తాన ఘటించున్."

అతిస్వల్పమైనను వీరరస మిందు నున్నంతవఱకు నుచితముగానే యున్నది."

వర్ణనములు:—"వర్ణనములు కావ్యకర్తయొక్క వాక్చాతుర్యము లనవచ్చును. ఆచాతుర్యము లిం దెట్లున్నవో విచారింతము. ఏదే నొకవిషయమును దీసికొని వర్ణింపు మనిన మనకవి మిగుల నిపుణముగా వర్ణించును. వస్తువివరణము చేయుచు వర్ణించుటలో నితని కున్న నేర్పు మిక్కిలి వర్ణనీయము. ప్రతిబింబకట మొకవస్తువుయొక్క రూపము నెట్లు సరిగఁ బొడకట్టఁ జేయునో యీతని వర్ణనాచాతుర్య మట్లు పొడకట్టఁజేయును. ప్రవరవర్ణనముఁ గనుఁడు. అవయవవర్ణనమును జేయుచు ముక్కుపై మూఁడుపద్యములు, నాస్యముపై నైదుపద్యములు, పదములపైఁ బదిపద్యములు, తొడలపైఁ దొమ్మిదిపద్యములు చెప్పి చదువరులకు విసువు పుట్టించి యుండలేదు."

ప్రవరవర్ణనము:—"అర్ధచంద్రుని తేట నవఘళించు లలాటపట్టిఁ దీర్చిన గంగమట్టితోఁడ" అనుపద్యరాజమునందునఁ గవి శృంగారనాయకుఁ డగువిప్రవర్ణనమును నెట్లు చిత్రించెనో యిదివఱకుఁ జూపితిని. ఆవిప్రునియందముం దెలుపుపద్య మింక నొకదాని నిం దుదాహరించెదను:—

సీ. "వదనప్రభూతలావణ్యాంబుసంభూతకమలంబు లన వీనికన్నులొప్పె
నిక్కి వీనులతోడ నెక్కసక్కెములాడు కరణినున్నవి వీనిఘనభుజములు
సంకల్పసంభవాస్థానపీఠికవోలె వెడఁదయై కనుపట్టు వీనియురము
ప్రతిఘటించు చిగుళ్లపై నెఱ్ఱవారిన రీతినున్నవి వీనిమృదుపదములు
గీ. నేరకేటియన దెచ్చి నీరజాప్తు, సానఁబట్టిన రాపాడిఁ జల్లి మెదపి
పదను సుధనిడి చేసెనో పద్మభవుఁడు, వీనిఁగాకున్నఁగలదె యీమేనికాంతి"

ఇందలి యెత్తుగీతమునందు నతిశయోక్తి యతిశయముగానుండినను మొత్తముమీఁద సౌందర్యవర్ణనము సరసముగ నున్నది. ఇట్టి వర్ణనాచాతుర్యము రామరాజభూషణాదులయందుఁ గానరాదు. రామరాజభూషణుండు తనకథా

నాయకుని వర్ణించుచు నలరాజు వలరా జని చెప్పినపద్యము రసహీనముగా నున్నది."

ఔషధసిద్ధవర్ణనము:— సీ. "ముడిచినయొంటికెంజడ మూయ మువ్వన్నెమెగములతోలుకిరీటముగధరించి... చేరెఁ దద్గేహ మూషధసిద్ధుఁ డొకఁడు."

—। రక్కసుని వర్ణనము ।—

సీ. "విసమానములు గాఁగ వసతోడఁ బెనవెట్టి నెట్టెంబుగాఁ బ్రేవుఁజుట్టినాఁడు
......................, ...ఉసుఱుఁగొన వెంటఁ దిరిగెడు నసురయొకఁడు"

ఇట్లు వివిధరూపవర్ణనములు చక్కగాఁ గావింపఁబడినవి.

—। హిమాచలవర్ణనము ।—

కవి హిమాచలవర్ణన యీక్రిందిరీతిగాఁ బ్రారంభించినాఁడు:—

చ. "అట నని కాంచె భూమిసురుఁ డంబరచుంబిశిరస్సరజ్ఝరీ
పటల................................శీతశైలమున్."

ఈపద్యము చాల మనోహరముగా నున్నది. ఇందలి దీర్ఘసమాసము శీతశైలముయొక్క యౌన్నత్యమును జెప్పకయే చెప్పుచున్నది. ఇట్టితావులనే దీర్ఘసమాసము లుండఁదగినవి."

—। లోయవర్ణనము ।—

"లోయవర్ణనము బహుసరసముగా నున్నది. అది చదువునప్పుడు పాఠకులకు హిమవన్నగమునందలి హృదయంగమ మగు లోయలో నున్నట్లే తోఁచును.

సీ. కులిశధారాహతి పోలుపునఁ బైనుండి యుఱుకుచుండఁగ జేగురైనతటుల.

చం. నికటమహీధరాగ్రతట నిర్గతనిర్ఝరధారఁ బాసిలో......

శా. తావుల్ క్రేవలఁ జల్లు చెంగలువ కేదారంబు తీరంబునన్......

ఈవర్ణనము చాల హృద్యముగా నున్నది. ఇట్టియాహ్లాదదాయకము లగు వర్ణనము లనేకములు గలవు. ప్రకృతిని వర్ణించుటలోఁ గవి కున్ననేర్పు వర్ణనాతీతము. కవి యుద్ధసైంధవవర్ణనమును "పచ్చనిహురుముంజిపని వాగెపక్కెర" యనుపద్యములోఁ జక్కఁగాఁ జేసియున్నాఁడు.

సూర్యోదయ సూర్యాస్తమయాది వర్ణనములు చేయునప్పుడు కవి చాల ప్రౌఢతను జూపినాఁడు. కథానుకూలము లగునంశము లావర్ణనములందు ధ్వనించుచుండునట్లు చేసినాఁడు. ధ్వని కావ్యజీవిత మని మనపెద్దలు చెప్పియుండిరి. అట్టిధ్వనులం గనుఁడు:—

గృహస్థాశ్రమముయొక్క ఘనతను గవి యెట్లు వర్ణించినాఁడో కనుఁడు. మనకవి గృహస్థాశ్రమ మెందుల కని చెప్పినాఁడు? పరోపకారార్థ మని చెప్పినాఁడు. ఈపద్యరాజము చాల రమణీయముగా నున్నది. మఱియు నేమి చెప్పుచున్నాఁడో "వానిది భాగ్యవైభవము" అను పద్యముం గనుండు.

ప్రవరగృహిణి యెట్టిదిగా వర్ణింపఁబడినదో చిత్తగింపుఁడు.

గీ. "వండవలయదు వేవురు వచ్చిరేని, నన్నపూర్ణకు నుద్దియా నతనిగృహిణి
యతిథు లేతేర నడికిరే యైనఁబెట్టు, వలయుభోజ్యంబు లింటనవ్వారిగాఁగ."

రాజధర్మములు:— సూర్యాస్తమయవర్ణన మిషమీఁద రాజధర్మమును గవి యిట్లు "వికసిల్లం బ్రజ" యనుచుం జక్కఁగా వ్యక్తపఱిచినాఁడు.

ప్రభువుయొక్క ప్రధానలక్షణము ప్రజారంజన మని పలుతావులఁ గవి వ్యక్తపఱిచినాఁడు. ఇది క్రొత్తవిషయము కాదు. మనగ్రంథము లన్నియు నట్లే చెప్పుచున్నవి. దానినే మనకవియు వ్యక్తపఱిచినాఁడు. శత్రువులపై శరపరంపర, ప్రజలపైఁ గటాక్షపరంపర వినియోగించువాఁ డెవ్వఁడో వర్ణాశ్రమధర్మరక్షణము చేయువాఁ డెవ్వఁడో వాఁడు నిక్క మగురా జని మనకవి వ్యక్తపఱిచినాఁడు. సత్ప్రభుపరిపాలనకాల మెట్లుండునో గ్రంథాంతమున నిట్లు సువ్యక్తము కావించినాఁడు.

సీ. "వానలుసరవితోఁ వర్షించె సస్యముల్ వేళ్ళఁగోల్చుగ విఱ్ఱవీఁగఁపండె
నారోగ్యపుత్రపౌత్త్రైశ్వర్యవంతులై బ్రతికిరి నూఱేండ్లు పంచజనులు
పూవుఁబోఁడులు పతిదేవతలై రగ్నిభయతస్కరవ్యాధిభయము లడఁగె
ఫలపయఃకుసుమాదిబహుపదార్థంబులు రసగంధసామగ్రి నెసకమెసఁగె
గీ. నీత్యుపద్రవమృత్యురాహిత్యయుక్తి, ధర ప్రజావృద్ధి తామరతంపరయ్యె
న్యాయపథమునస్వారోచిషాఖ్యమనువు, శ్రీలఁబెంపొందిపాలించుకాలమందు."

కృష్ణదేవరాయపరిపాలనము పైరీతి నుండెనిది కాఁబోలు! ఇట్టి స్తవనీయాంశము లీకవి బాగుగా వ్యక్తపఱిచినాఁడు.

పైదానింబట్టి యీవిమర్శనమునం దనేకవిషయము లెత్తికొని వానిలోఁ బెద్దనార్యుని ప్రతిభావిశేష మెట్లు ప్రకాశించినదో చక్కగఁ జూపఁబడియున్న సంగతి విదితముకాఁగలదు.

ఇది బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారిచేఁ జేయఁబడిన విమర్శనము. ఇందు మనుచరిత్రమునందలి గుణము లనేకము లుద్ఘాటింపఁబడియున్న

వి. ఇట్టి దీనినే బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు పెద్దనార్యునియందలి ద్వేషముచే వ్రాయఁబడిన విమర్శనమని నిందించిరి. ద్వేషభావ మెవ్వరికిఁ గలదో యాలోచింపవలయును. వేంకటశాస్త్రిగారు విమర్శనములు పక్షపాతరహితములుగ నుండవలె నని తలంచినట్లుగా విమర్శనవిమర్శనములుఁ బక్షపాతరహితములుగా నుండవలె నని గ్రహించుకొనినటులఁ గాన్పింపదు. ఏమన, గుణదోషముల రెంటిని సువ్యక్తముచేసిన బ్రహ్మయ్యశాస్త్రిగారివిమర్శనము నెత్తికొని యందుఁ జేయఁబడియున్నపై గుణోద్ఘాటనమును కప్పిపెట్టి యం దెన్నఁబడినవి దోషములుమాత్రమే యని లోకమునకుఁ దోఁపఁజేయఁ బ్రయత్నించిరి. గుణగణనముమాట నెచ్చటను దలఁపరైరి. ఇది యుచితమా ?

—। పెద్దనార్యుని సమర్థించుట. ।—

శ్రీబ్రహ్మయ్యశాస్త్రిగారు మనుచరిత్రమునందలి గుణములఁ గొనియాడుటయే గాక దానిపై నితరులు గావించిన యాక్షేపణములను సాధ్యమగునంతవఱకు ఖండించి పెద్దనార్యుని తమవిమర్శనములో సమర్థించియుండిరి. చూడుఁడు :—

1. “ పెద్దన ప్రవరునిఁగూర్చి వర్ణించుటలో మొదట “ ఏభూపాలుఁడీ వచ్చినన్ సాలగ్రామము మున్నగాఁగొనఁడు ” అని వ్రాసినపిమ్మటఁ గపటవిప్రునిచేఁ దద్వృత్తాంతముఁ జెప్పించుటలో “ గ్రహణసంక్రమణాదుల రాచనగరఁ గాసుపీసంబు వెడలమి గ్రాసమునకు వాధివెట్టిరి క్షేత్రంబులందుఁ గొన్ని” అని పలికించుట పరస్పరవిరుద్ధ మని కొందఱు తలంచుచున్నారు. లోకములో వేషధారులు సందర్భము లన్నియు వివరించుటలోఁ దప్పిపోవుట సహజమే. కాని మనకవి దివ్యజ్ఞానము నొకదానిని దెచ్చి దానిద్వారముగా గంధర్వుఁడు ప్రవరవృత్తాంతమును నెఱిఁగె ననుటచే నిటఁ దేలిపోవుట దివ్యజ్ఞానపాటవంబునకు భంగమును గలిగించుచున్న దందురు. అయినను దివ్యదృష్టివిషయములోఁ గూడ స్థూలదృష్టిచే విశేషము లన్నియు సరిగా గ్రహింపలే రనియు మాఱువేష మెంతటివానినైన నొక్కచోఁ దప్పిపోవునట్లు చేయు ననియు నిది సూచించుచున్నది. కాన దోషము లేదు. ”

ఈసందర్భమునఁ బరులు దోషారోపణము చేసియుండఁగా నాయారోపణము తప్పని బ్రహ్మయ్యశాస్త్రిగారు పెద్దనార్యునిపక్షమూని వానిని ఖండించిరి గదా ! ద్వేషభావము గలవా రిట్లొనర్తురా ?

2. “ పచ్చనివిల్తుమ్ముఁజి ” అనుపద్యములోఁ బెద్దనార్యుఁ డన్యభాషాపదములఁ బ్రయోగించె నని విమర్శకు లధిక్షేపించుట కలదు. దీనిని సమర్థించుట నిదివఱకే తెలిపియున్నాను. ద్వేషబుద్ధి యట్టిదై యుండునా? “ విమర్శనపద్ధతి ” తెలిపినవారి కది యేల బోధము కాదో !

3. పెద్దనను సమర్థించినయంశముల విమర్శనపద్ధతికారులు తెలిసికొనకపోవుటయే కాక యాయంశమునే దోషారోపణకరణముగాఁ గూడ నొనర్ప సాహసించిరి.

గ్రంథచౌర్యము :— విమర్శకులు కొందఱు పెద్దనార్యుఁడు శ్రీనాథాదుల గ్రంథములనుండి చౌర్య మొనరించె నని వ్రాసియుండ నవి గ్రంథచౌర్యములు కావనియు ననుకరణములే యనియు నట్టియనుకరణములను కాళిదాసాదులును గావించి రనియు బ్రహ్మయ్యశాస్త్రిగారు క్రిందిరీతిని సమర్థించిరి.

“ ఈతనియందు గ్రంథచౌర్యదోష మొకటి మోపఁబడియున్నది. ఈమహాకవి శ్రీనాథుని గ్రంథములనుండి యు, మారనకబ్బమునుండి యుఁ బినవీరన్న పొత్తములనుండి యుఁ గృష్ణదేవరాయని పుస్తకమునుండి యు మఱికొన్ని యితరగ్రంథముల నుండి యుఁ గొంతపదార్థసంగ్రహము చేసినమాట నిజము. తుదకు గోపాలునిరామకవి కవిత్వమునుండి కూడఁ బెద్దనార్యుఁడు పదార్థసంగ్రహణము చేసినట్లు మనవారు వ్రాయుచున్నారు. ఇది చౌర్యమని కొందఱును, గాదని కొందఱును వాదించుచున్నారు. గ్రంథచౌర్యము గాదు కాని పెద్దయనుకరణము. ఇది మనసారస్వతముయొక్క గమనికను దెలుపునది. దీనిం గూర్చికొంత యిచ్చట వ్రాయవలసియున్నది.

మనవాఙ్మయము భాషాంతరీకరణముతోఁ బ్రారంభమైనది. నన్నయాదు లీభాషాంతరీకరణమును గావించిరి. ఒక సంస్కృతగ్రంథమును బుచ్చుకొని దానిని దెలుంగులోనికి దింపుచువచ్చిరి. తరువాత ననుకరణము ప్రారంభమైనది. అది పెద్దనాదులనాఁడు కలిగినది. వీరు పూర్వులవలె నొకసంస్కృతగ్రంథమును దీసికొని తెలుఁగులోనికి వరుసగా దింపక యాయాపూర్వకవుల వ్రాతల ననుసరించి తమగ్రంథములఁ బూరించుకొనుచు వచ్చిరి. కొన్నియెడల సందర్భానుసారముగాఁ బూర్వసంస్కృతగ్రంథములలోని శ్లోకములఁ దెనిఁగించి తమగ్రంథములలోఁ బెట్టుకొనుచు వచ్చిరి. కొన్నియెడలఁ బూర్వపుటాంధ్రకవుల వ్రాతల ననుకరించుచు వచ్చిరి. పెద్దన యిట్టి యనుకరణము చాలఁ జేసినాఁడు.

ఇట్టి యనుకరణములను గాళిదాసాదులును గావించిరి. వాల్మీకిప్రాఁతలఁ గాళిదా సనుకరించెను. షేక్సుపియరు నట్లె పూర్వుల ననుకరించెను.

పరికించి చూడ నితరుల గమనికల ననుసరించుటయే కాక పరులపద్యముల నున్నవి యున్నట్లే మనకవి తన గ్రంథమునఁ గొన్నితావుల నెక్కించియున్నాఁ డని కూడఁ జెప్పవలసివచ్చుచున్నది. ఈతఁడు కృష్ణదేవరాయల యాముక్తమాల్యదనుండి పయిరీతి సంగ్రహము చేసినాఁడు. ఇందుల కొకయుదాహరణముం దీసికొందము :—

సీ. "నీలమేఘముడాలు..............................కౌస్తుభముతోడ."

రాజన కానందము గలుగుటకై యాతనిపద్యములనే స్వీకరించి తన మనుచరిత్రములో వేసికొనెనె ననుటయే యుచితము.

పైవాక్యములలో బ్రహ్మయ్యశాస్త్రిగారు పెద్దనార్యుఁ డొనర్చినది కాళిదాసాదులు చేసినట్టి యనుకరణము గాని గ్రంథచౌర్యము గా దని నొక్కిచెప్పియున్నారు. చౌర్యముకాదు. అనుకరణము అని వ్రాసిరి. లోకులు దీనిని గ్రంథచౌర్య మనుచుండఁగా నిది చౌర్యము కా దని బ్రహ్మయ్యగారు పెద్దన పక్షమున నిలిచి వాదించినవారగుచున్నారు గాని యామహాకవియందు, చౌర్యదోషారోపణము గావించినవా రగుచున్నారా ? అట్లెంచవలసినదా ? ఎవరైన, పెద్దనార్యునియందు చౌర్యారోపణము చేసినవా రున్నారా యందురేని పలువురు కలరు. గ్రంథవిస్తరభీతిచే నొక్క చిన్నియుదాహరణము.

"గీ. మారనకథావిధానముఁ జూఱలాడి, కోరి శ్రీనాథు తెరువులఁ గొల్లఁగొట్టి,
కొఱఁతఁబడు నని కుకవిని గొనరి తిట్టి, పెద్దనయొనర్చినట్టితప్పిదమునిదియె."

ఇట్లు పెద్దనను లోకము నిందించుచుండ దాని నుండి యాకవిని దప్పించుటకై బ్రహ్మయ్యశాస్త్రిగారు పైవిధమున నొనర్చినప్రయత్నము నంతను మన వేంకటశాస్త్రిగారు విపరీతార్థముపాల్పేసి యెవఁడైన తా నెవని సొత్తు దొంగిలించెనో వానికే దానిని సమర్పించునా యని గేలిసేసిరి. ఇది వేంకటశాస్త్రిగారికిఁ దగదు. బ్రహ్మయ్యగారు పెద్దనది చౌర్యమని నిర్ణయింతురేని తా మట్లు పరిహసించిన బాగుండును. రాయలవారి పద్యమును పెద్దనార్యుఁడు తద్గౌరవబుద్ధితోఁ దనపొత్తమునఁ జేర్చికొన్నట్లు బ్రహ్మయ్యశాస్త్రిగారు స్పష్టముగా వ్రాసిరి. అది సరికాదనునెడ 'నీలమేఘముడాలు' అనుపద్యమును బెద్దనార్యునిగ్రంథమునుండి రాయలు హరించె ననఁగలమా? ఎంత నీచప్రభుఁడైనఁ దనసభాస్థలి

యందు బహిరంగముగా నుంచఁబడిన పరులకోశమునుండి చౌర్యముసేయుటకు సాహసింపఁజాలఁడుగదా! రాయలంతటివాఁ డట్టిపని నొనర్చె ననుట పొసఁగునా? పెద్దనయందలి గౌరవముచే రాయ లాపద్యమును దీసికొనె నన్నను ననవచ్చును. కాని, పెద్దనార్యుఁడు చేసినది చౌర్యము కాదనియుఁ దొలుతటికవులు సలిపినరీతి యనుసరణ మనియు మాత్రమే బ్రహ్మయ్యశాస్త్రిగారు వ్రాసియుండఁగా వారు చౌర్యారోపణముగావించినట్లు గా లోకమునకుఁ దట్టఁజేయ యత్నించుట పద్ధతికారులకుఁ బాడిగాదు. అదిగాక వారు సమయము వచ్చినపుడెల్లను పెద్దనార్యుని కవితాప్రతిభను గొండాడుచున్నటులు వారు వ్రాసిన "పెద్దనవలె నేఁడు పెదలోయతోఁటలో నింపారు వనితఁ జిత్రింపఁగలమె" అను మొదలగు పద్యమువలనఁ దెల్లమగుచునే యున్నది. బ్రహ్మయ్యశాస్త్రిగారు ప్రయోగించిన అనుకరణ, అనుసరణ శబ్దములే పనికిరా వనియు నట్లు చెప్పుటే చౌర్యమను టగుననియు వీరెంతురా, పెద్దనయందు తామును చౌర్యదోష మాపాదించినవా రగుదురు.

ఏమన, పెద్దన శ్రీనాథుననుసరించి నట్టుగా తమ శృంగారనైషధోపోద్ఘాతములో మన కేశవరపు వేంకటశాస్త్రిగారే యిట్లు వ్రాసిరి:—

"పెద్దనాదికవు లితని కవితాధోరణి ననుసరించినట్లు పూర్వకవుల ననుసరించినట్టు కనుపట్టదు."

తుదకుఁ దమవిమర్శనపద్ధతింబట్టి తామే నిందార్హు లగుచున్నా రనవలసివచ్చుచున్నది. ఏమన, తాముచేసినపనినే బ్రహ్మయ్యశాస్త్రిగారును చేసియున్నను, దానిని తప్పని తెగడఁదొడఁగిరి. పక్షపాతబుద్ధి వహించి లేనిదోషముల నారోపింప మొదలిడిరి. బ్రహ్మయ్యశాస్త్రిగారు పెద్దనదోషము లని కొన్నిటి నుద్ఘాటింపలేదా యందు లేని యుద్ఘాటించిరి. ఆయూహలను విపులముగాఁ దమకుఁ దోఁచినన్నిటిని వెల్లడించిరి. గుణదోషముల రెండిటిని జూపుపని గదా విమర్శకునిది. గుణముల విడిచి దోషముల నెన్ను టెట్లు పక్షపాతమో దోషములను విడిచి గుణములను మాత్రమే గణించుటయుఁ బక్షపాతమే యనిపించుకొనదా? కాననే యట్లు ధారాళముగాఁ దమయభిప్రాయములెల్ల వెలువరించి రని తెలియనగుచున్నది.

గ్రంథస్వీకారము.

1. సాహిత్యమీమాంస.

ఇది రాజమహేంద్రవరములో స్థాపింపఁబడిన "అభినవాంధ్రగ్రంథమాల"లో వెలువడిన విమర్శగుచ్ఛము మొదటిసుమము. మొదట శ్రీయుత పూర్ణచంద్రవసుగారిచే "సాహిత్యచింత" యనుపేర వంగభాషలో వ్రాయఁబడిన దానిని శ్రీమాన్ కావ్యతీర్థ పండితరామదహినమిశ్రగారు హిందీభాషలో నిం కొంత కుదించి మఱికొంత పెంచియు వ్రాసిరి. దానిని శ్రీయుత శ్రీపాద కామేశ్వరరావుగారు తెనిఁగించిరి. వీరు కొంత పెంచిరి. ముగ్గురు పండితులు పని బూని విశేషములఁ గూర్చి వ్రాసిన యీసాహిత్యమీమాంస సాహిత్యాభిలాషులు చదువఁ దగి యున్నది. ఇం దేడు ప్రకరణములు గలవు. ఉపోద్ఘాతము. 1. సాహిత్యాదర్శము, 2. సాహిత్యమున రక్తపాతము, 3. సాహిత్యమున దివ్యప్రేమ, 4. సాహిత్యమున పాశవప్రేమ, 5. సాహిత్యమున మానవప్రేమ, 6. సాహిత్యమున వీరత్వము, 7. సాహిత్యమున దేవత్వము ననునవి. ఈ యభినవాంధ్రగ్రంథమాలయొక్క యుద్దేశము మంచిది. ఇం దుత్తరాయణమున మూఁడు గ్రంథములు దక్షిణాయనమున మూఁడు గ్రంథములును వివిధభాషలలోనుండి తెనిఁగించి ప్రకటింపఁ దలఁచినారు. ఆయాసాహిత్యవిషయముల నిందాంగ్లగ్రంథములయందలి విషయములతోఁ బోల్చి చూపఁబడుచున్నవి. ఉభయభాషలయందుఁ బ్రవేశముగలవారికి మఱికొంత యుత్సాహజనక మగుచున్నది. చందా సంవత్సరమునకు రు 6-0-0.

2. నాటకవిమర్శ.

ఇదియునుఁ బైయభినవాంధ్రగ్రంథమాలలో వెలువడినదియే. రెండవసుమము. ద్విజేంద్రలాలుగారి మూలమునకు బ్రః శ్రీపాద కామేశ్వరరావుగారి యాంధ్రీకరణము. పీఠికలో వివరింపఁబడిన మాటలు కొన్ని యిచటఁ జూపిన నీగ్రంథముయొక్క యుపయోగము దెలియవచ్చు నని వివరించుచున్నారము.

"ఈవిమర్శకు సంస్కృతమున అలంకారశాస్త్ర మని పేరు. దీని నభ్యసించేవారిసంఖ్య ప్రస్తుతమున చాలాతక్కువ......నాటకాంతం హి సాహిత్యమ్ అనేవాక్యమువల్ల నాటకరచన సాహిత్యమున కుత్కృష్టఫల మని తేలినది. కాబట్టి నాటకవిమర్శకూడా విమర్శకళకు చరమసీమ......సంస్కృతవాఙ్మయ

మెరిగినవారికి అభిజ్ఞానశాకుంతలము ఉత్తరరామచరితమున్నూ సుపరిచితము లైనా ఆనాటకములగొప్ప ఏమని ప్రశ్నిస్తే పండితు లందలి కవిత్వ ముత్తమ మనీ భావములు హృద్యము లనీ చెప్పుదురు......నాటకము నాడెము నెంచేటప్పు డేయే విషయములు పరీక్షించవలె నని వారినడిగితే దశరూపకము ప్రతాపరుద్రీయము చదువు మందురు......ఆంగ్లేయనాటకములపై విమర్శ విపులముగా సలుపబడినది పట్టపరీక్ష నిచ్చినవారందరూ అదిచదివితీరవలెను. ఇట్టివారు సంస్కృతవిమర్శనియమములనెరిగి రెండింటికీ కల తారతమ్యము తెలుగునవిరూపించ యత్నించకపోవడ మతిశోచనీయము......ఆంధ్రభాషాభ్యాసకులకు విమర్శనియమము లన్నీ తెలియవు. ఏమి ప్రారబ్ధమో కాని ఆంగ్లవిద్య నభ్యసించినవారిలో చాలామందికి తెలుగుపుస్తకములు చదువడమంటే తలనొప్పి ఆంధ్రపండితులు వీటిని అసలే చదువరు......కావున మంచిగ్రంథములు తగినన్ని ప్రచురింపబడలేదు." కాఁబట్టి యీలోపమును గొంతవరకు సవరించవలెనని వ్రాయుచున్న వీరియుద్యమము కొనియాడఁదగినది. దీనివెల మేలు ప్రతి రు 2-8-0. సాదా ప్రతి రు 2-0-0.

"ఈగ్రంథమున కొన్ని వ్యావహారిక పదములు యథేచ్ఛముగా వాడినాము. అవి సత్కవులు వాడినవి కావున ప్రయోగార్హము లని అచిరకాలమున రుజువుకాగలదు." అని సాహిత్యమీమాంసలో వ్రాసినారు. ఏసత్కవులు వాడినవో అచిరకాల మెప్పుడు వచ్చునో తెలిసికొనుట ముఖ్యము.

3. వసురాయచాటుప్రబంధము.

ఇది రాజమహేంద్రవరములో నున్న విఖ్యాతపండితు లగు శ్రీ వడ్డాది సుబ్బారాయకవిగారిచే సుమా రొకయర్ధశతాబ్దమునుండి యప్పుడపుడు వివిధప్రస్తావముల రచించుచువచ్చినట్టివి...బహుజనులకుఁ గంఠస్థము లైనట్టివియు సహస్రాధిక మైనపద్యములుగల యొకకోశము. ఇందు 1 ప్రశంసాప్రకరణము 2 ప్రకృతిప్రకరణము 3 ప్రాస్తావికప్రకరణము 4 ప్రకీర్ణప్రకరణము 5 స్వవిషయప్రకరణమును గలవు. ఈయైదు ప్రకరణములను నించుమించునూఱు విషయములంగూర్చిన పద్యము లున్నవి. మచ్చునకుఁ గొన్నిపద్యములు:—

మ. సరసాగ్రేసర! రామచం॥ సబురిజిస్ట్రార్ రామలింగేశ్వరా!
పురబాహ్యంబున గున్నసేరెడులు నీహోల్లిన్ సదా నమ్రతం
బరమాతిథ్యము సత్ఫలాదులనిడుం బాంథాళికిం జేరరా;
గురులో, శిష్యులో, నీకు నవ్వి తెలియం గోరెద వ. సుం. దానతీ.

ఉ. ఈయసమానసౌరభము నెవ్వఁడొసంగెనొ నీకు వాఁడహో
పోయక పోయె నేమి యొకొ పూర్ణశమం బగునట్టియాయు వా
హా యెఱుఁగంగనయ్యె; భవదల్పతమప్రణయంబె లోకముం
బాయఁగరాని నెవ్వగల పాల్పఱచుం జిరమేల మల్లికా.

శా. నూయీ ! నేజయనామకాబ్దమున నిన్నుం ద్రవ్వఁగాఁ బూని పెం
కాయల్ గొట్టితి వానితోయములె తత్కాలప్రభావంబుచే
నాయెం గావలె నక్షయంబు లిట నీయందుం ద్వదర్థంబు రూ
పాయల్ నూర్వ్యయపెట్ట నీవమృతకుంభం బైతి మాపాలికిన్.

304 పుటలుగల యీపుస్తకము వెల రు 1-8-0. ఇదిగాక వీరు మొదటినుండి రచించిన వేణీసంహారాదులగు 21 గ్రంథములు వీరియొద్ద విక్రయమునకు దొరకును. గ్రంథములపట్టిక అణాబిల్లపంపి తెప్పించుకొనవచ్చును.

(4) శ్రీమద్యోగానందాంధ్రరామాయణము.

తూర్పుగోదావరిజిల్లా రాజోలు బోర్డుహైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు,మధ్వశ్రీచిల్లరిగి యోగానందయ్యపంతులుగారిచేరచియింపఁబడినది. ప్రథమసంపుటము బాలాయోధ్యాకాండములు. ఇందెచ్చుతక్కువ 2700 పద్యములున్నవి. కవిగారికిఁ గలభక్త్యతిశయముచే రామచరితము స్వకపోలకల్పనమున బహుశ్రమపడి రచియించినారు. వారిచేతిలోని పని వారు కావించిరి. ప్రకటించుట రామభక్తు లగునాంధ్రజనులలో నున్నది. శ్రీరామప్రసాదమునఁ గొందఱు మహాత్ములకుఁ బుట్టినసద్బుద్ధివలన నీభాగము బైటఁబడినది. తక్కినవి పడనున్నవి. ఈరామకథ నెందఱుకవు లెన్నివిధముల రచించిన భక్తపాళికిఁ జదువుట కంతె యానందము గల్గుచుండును. కావునఁ బదింబదిగఁ గవిగారి కన్నివిధములఁ బ్రోత్సాహము గావింపఁ గోరుచున్నారము. నిర్దుష్టములు మృదుపదభూయిష్ఠములు నగుచక్కనిపద్యములు, కథలోఁ గల్పనలు మనోహరముగా నున్నవి. కొన్నిపద్యములువినుఁడు.

ఉ. మేరువు నేని దోఁకముఁడి మీఁటఁగలారు వనాటతల్లజుల్
వారిధి నొక్క హజ్జన జవంబున దాఁటఁగలార లుద్ధతిన్
ధారణి నింగినిం గలిపి తాళము వేయఁగలార లుగ్రతన్
గోరికఁ గామరూపు లయి క్రమ్మరశక్తి గలార లెయ్యెడన్ — బాల- 374

మ. దితి మేల్కాంచిన వజ్రపాణి యొకఁడై దీవ్యత్కృపాంభోనిధీ
నతియున్న న్నభయస్థ మామె యిడి యన్నా దేవతానాథ నా

వ్రతభంగ మ్మొనరించితే యపును దుర్మాలిన్యసై యుండుటన్
హితబుద్ధిం దగు శిక్షఁ జేసితివి నె నింకేల చింతిల్లుటల్—బాల. 781

చ. ఎవరికి నెట్టిశిక్ష విధియింపు మటందువొ యట్లొనర్తుఁ గా
నెవరికి నెట్టికోర్కి వెలయింపు మటందువొ దానిఁ గూర్తుఁ గా
కవమతి సేవ చేయునెడ నగ్నవిధిన్ మదియుంచ వేఁడుదున్
భవదనురక్తి దీర్చుటకుఁ బ్రాణములన్ విడుదున్ నిజమ్ముగా—అయో. 259

ఈసంపుటము వెల రు ౫.

(౫) ఐరావతి—ప్రతిబుధవారమును శనివారమును రంగూనులో మ. శ్రీ. వి. వి. రెడ్డిగారివలనఁ బ్రకటింపఁబడుచున్నది. ఇతరదేశములం దుండియు నాంధ్రులు స్వభాషాభిమానమును బోషించుకొనుటకై చేయు నట్టియుద్యమమున కాంధ్రదేశస్థు లెల్లరుఁ బ్రోత్సాహము చేయవలయును. ఇందు విశేషముగా బర్మాదేశవృత్తాంతములు మనకుఁ దెల్పఁబడుచున్నవి. చందా సంవత్సరమునకుఁ బోష్టుకర్చులతోఁ గూడ రు 6.8.0. కావలసినవారు రంగూన్ 37.37 వ వీథిలోనున్న పత్రికాధిపులకు వ్రాయవలెను.

(౬) వచనాంధ్రకాదంబరి:—(ఉత్తరభాగము.) ఇది కీ॥ శే॥ సత్యవోలు సోమసుందరకవిగారిచే నాంధ్రీకరింపఁబడినది. సకలానందగ్రంథమాలికలో 7 వ పుష్పముగాఁ బ్రకటింపఁబడినది. ఈకవిగా రింతకుఁబూర్వ మనేకగ్రంథములు రచియించియుండిరి. దీనిపూర్వభాగమునుగూడఁ దెనిఁగించిరి. భాషాంతరీకరణము మూలమునకు సరిగానుండును. తెనిఁగింపు భాషకుఁ దగినట్లున్నది. శైలి మనోహరముగానున్నది. 250 ప్రతులే ముద్రించినట్లు ముఖపత్రము తెల్పుచున్నది. పాఠకులాలస్యముచేసినఁ బ్రతులు దొరకకపోవచ్చును. వెల రు 1.0.0. ఈగ్రంథము కవిగారి కుమారుఁడగు సత్యవోలు రాధామాధవరావుగారియొద్దఁ గాకినాడలో దొరకును.

ద్రావిడభాషాతత్త్వవిమర్శనము.

(ధా తు వు లు.)

—: కోరాడ రామకృష్ణయ్యగారు ఎం. ఏ :—

"శ్రీలక్ష్మీరమణం నౌమి గౌరీరమణరూపిణమ్
స్ఫోటరూపం యత స్సర్వం జగదేత ద్వివర్తతే"

భిన్నము లగు వస్తువులం దభేదమును జూపుటయే తత్త్వనిర్ణయము నకు మార్గము. శాస్త్రము లెల్లపుడు భేదమునం దభేదమును జూపుటకే యత్నించుచుండును. లోకమున భిన్నములై పరిదృశ్యమానము లగు బాహ్య ప్రపంచవస్తువులయం దభేదబుద్ధి గలిగి, వానియం దాత్మస్వరూపమును గాంచఁగలుగుటయే పరమపురుషార్థముగ నెన్నఁబడుచున్నది గదా! సమస్తశాస్త్రములయొక్కయు ముఖ్యలక్షణ మిదియై కన్పట్టు వానికన్నిటి కిది యె పరమ ప్రాప్యంబు. రసాయనశాస్త్రమును దీసికొందము. ప్రాపంచికస్థూలవస్తువు లన్నియుఁ గొన్నిమూలవస్తువుల సంయోగముచే నేర్పడిన వనియు, "సంయోగా విప్రయోగాంతాః" అన్నట్లు సంయోగముచే నేర్పడినవస్తువులు మరల వియోగమును బొంది మూలవస్తువులుగా మాఱుట సహజమే, కావున, నేవస్తువు లేయేమూలవస్తువులసంయోగముచే నేర్పడినవో కనుఁగొని, యామూలవస్తువులయొక్క నైజస్వభావమును దత్త్వమును గనిపెట్టుటయే రాసాయనికశాస్త్రముయొక్క పరమలక్షణమై యున్నది. ఇంతవఱకు సుమారు తొంబదిమూఁడు మూలవస్తువులు (Elements) కల వనియు నావస్తువులయొక్క సమ్మేళనమే యీప్రపంచమునందలి బాహ్యవస్తువుల కన్నిటికిఁ గారణ మనియు నాశాస్త్రము చెప్పుచున్నది. కాని యీశాస్త్రముయొక్క పరమలక్షణ మింకను బ్రాప్తము కాలేదు. దానికొఱకై యింకను ననవరతోద్యోగము సలుపఁబడుచున్నది. అణువులు పరమాణువులై- ప్రస్తుతము "ఎలెక్ట్రాన్స" Electrons లోనికి దిగినవి. ఏవస్తువునుండి తక్కినమూలవస్తువు లని యిప్పుడు తలంపఁబడునవి యేర్పడియుండునో- ఆపరమమూలవస్తువు- ఆమూలప్రకృతి కనిపెట్టఁబడిన చో, నీరసాయనశాస్త్రముయొక్క పరమలక్ష్యము సిద్ధించిన దగును. ఇట్లే (Physics) పదార్థవిజ్ఞానశాస్త్ర మనఁబడునది పదార్థముల స్వరూపముయొక్కయు, వానియందు లీనమైయున్న యంతశ్శక్తుల యొక్కయు మూలతత్త్వ

మును గనిపెట్టుటకై యత్నించుచున్నది. ఆయాదిశక్తుల (Energy) స్వరూప పరిణామములను గ్రహించి యవి యేమూలశక్తినుండి బయలుదేఱినవో నిశ్చయింపఁగలిగినచో నీశాస్త్రముయొక్క లక్ష్యము సిద్ధించినట్లే. జీవశాస్త్రము (Biology) జీవతత్త్వమును దెలిసికొనుటకై యత్నించుచు, ప్రపంచమునందలి జీవరాసులలోఁ గలభేదములను సామ్యములను విమర్శించి, జీవపరిణామసూత్రములను గనిపెట్ట యత్నించుచున్నది. సాక్షాచ్చైతన్యము నగపడుచు వానపురుగు మొదలుకొని యుత్తమపురుషునివఱకుఁ గలజంగమములందే గాక స్థావరములలోఁ జేరినవిగాఁ దలంపఁబడు వృక్షలతాదులు గూడ జీవసహితములే యనియుఁ దక్కిన జంగమములందువలె వానియందును జీవచైతన్యము పరిస్ఫుటంబై యున్న దనియు శాస్త్రప్రయోగపద్ధతిని గనిపెట్టఁబడుచుండుటచే, నిప్పటికి జీవశాస్త్ర మొకముందంజ వేసిన దైన దని చెప్పవచ్చును.

"చేతనంబులనే గా దచేతనముల, జీవకలఁజూపి బ్రహ్మాండసృష్టి యెల్లఁ
బరమపురుషుని ప్రతిబింబభావ మగుటఁ, జాటుచుండఁడె జగదీంద్రచంద్రబోసు"

ఇఁక ముందు వృక్షలతాదులందువలెనే, వానికంటె స్థావరతరము లని తలంపఁబడు పర్వతపాషాణాదులయందుఁగూడ సూక్ష్మచైతన్యము కల దనియు స్థావరజంగమాత్మక మగునీప్రపంచము నంతను సూక్ష్మస్థూలరూపముల నావరించియున్న దంతయు నావిశ్వచైతన్యరూపమే యనియు, నీజీవశాస్త్రము కనిపెట్టఁగల్గినచో "ఈశావాస్య మిదం సర్వం యత్కించ జగత్యాం జగత్" అని చెప్పిన ప్రాచీనమహర్షుల యుపనిషద్విజ్ఞానము ప్రయోగమూలమున సార్థకము గాఁగలదు. అదియే జీవశాస్త్రముయొక్క పరమప్రాప్యము.

ఇట్లు ప్రకృతిశాస్త్రముల ప్రయోగపద్ధతిని (Experimental method) ప్రకృతియొక్క మూలస్వరూపమును, లేదా, మూలప్రకృతియొక్క నిజస్వరూపమును, తెలిసికొనుటకుఁ బ్రయత్నములు సలుపుచుండ, ప్రపంచమునందలి మతములు, అనుభవపద్ధతి నాప్రకృతిపురుషులకుఁ గలసంబంధమును గూర్చియు, వానితోఁ దమకుఁ గలసంబంధమును గూర్చియు, విమర్శించుచు విశ్వచైతన్యమును (Universal Consciousness) ప్రతివ్యక్తియుఁ దనయందు సాక్షాత్కరింపఁజేసికొనుటకుఁ దగినసాధనముల నారయుచున్నవి. ఇఁక సంగీతశాస్త్రము భిన్నము లగుస్వరములసమ్మేళనముమూలమున నాదబ్రహ్మస్వరూపమును దెల్పి, తదనుభవమువలనఁ గలుగువానందము మూలముగా బ్రహ్మానం

దానుభవము నిందుకఁ దగఁ గొలుపుచున్నది. శబ్దశాస్త్ర మన్ననో సుశబ్దాపశబ్దజ్ఞానమూలమున శబ్దస్వరూప మగు స్ఫోటబ్రహ్మతో సాయుజ్యమును గలుగఁజేయ యత్నించుచున్నది. ఈవిషయమునె-

"సక్తుమివ తితఉనా పునన్తో, యత్ర ధీరా మనసా వాచ మక్రత
అత్రాసఖా యస్స ఖ్యానిజానతే, భద్రైషాం లక్ష్మీర్నిహితాధివాచి."

అని శ్రుతి తెలుపుచున్నది.

ధీరులైన యేశబ్దశాస్త్రవేత్తలు జల్లెడచేఁ బిండిని జల్లించినట్లు, తమ మనస్సులచే నేక బుద్ధిచే నపశబ్దములనుండి సుశబ్దములను వేఱుపఱచి, శబ్దతత్త్వమును దెలిసికొనుచున్నారో యట్టిపండితులు శబ్దరూపబ్రహ్మతో సాయుజ్యమును బొందుచున్నారు. వీరివాక్కునందు శుభప్రదురా లగుశబ్దలక్ష్మి నివసించియుండును, అని దీనితాత్పర్యం బై యున్నది. అనఁగా సుశబ్దాపశబ్దవివేచనము, తజ్జ్ఞానపూర్వకప్రయోగము నివియే శబ్దబ్రహ్మతోడి సాయుజ్యమునకు సహాయకారు లని తెలియుచున్నది. ఈవిషయమునే "ఏకశ్శబ్దస్సుప్రయుక్తస్సమ్యగ్జ్ఞాతః స్వర్గే లోకే కామధుగ్భవతి" అనుశ్రుతికూడ ననువదించుచున్నయది. ఇది శాస్త్రపూర్వకముగా నర్థజ్ఞానపూర్వకము నగుశబ్దప్రయోగమును సాధించుటకుఁగాఁ జేయఁబడినధర్మనియమము, "లోకతః అర్థప్రయుక్తే శబ్దప్రయోగే శాస్త్రేణ ధర్మనియమః క్రియతే" అని భాష్యకారుఁడు పతంజలి చెప్పినారు. శబ్దప్రయోగము శాస్త్రపూర్వకము గాని యర్థజ్ఞానపూర్వకము గాని కాకున్నచో-అనఁగా- లోకమున సర్వాంగీకారము- లేదా పలువురయంగీకారము నైనను బడయనిచో నాశబ్ద మితరుల కంగీకారము కాకుండును. భాష కనవస్థ వాటిల్లును. కావుననే ప్రతిభాషకు నేకాలమం దైనను సర్వజనాంగీకారముఁ బడసిన ప్రామాణికస్వరూప మొకటి (Standard Form) యుండి యుండును. ఉండక తప్పదు. మనచే గుర్తింపఁ బడకున్నను అనుదినము మాఱిపోవుచుండుటచే భాష కనవస్థ కాకుండఁ గొంతకాలమునకై నను నొకకాలమందలి దాని ప్రామాణికస్వరూపమును నిలువఁబెట్టి గుర్తుకొఱకే యీధర్మనియమము చేయఁబడినట్లు తెలంపఁదగి యున్నది. ఇదియే ధర్మనియమముయొక్క ప్రయోజనము. కాని, యీప్రామాణికరూప మెల్లపుడు నిలుచునది కాదు. ఒకకాలమున నేర్పడిన యీప్రామాణికమును(Standard) వారుమాత్ర మతిక్రమించిరి, అట్ల

తిక్రమించిన రూపము లా వెనుకటిప్రమాణమును బట్టి చూచినచో సా
ము లగుచుండును. జీవజంతువులకు వలెనే జీవద్భాషలకును మార్పు సం
భవించుటచే శబ్దములరూపము లెల్లపుడు మార్పునకు లోనగుచునే యుండు
గావున, నొకకాలమున సుశబ్ద మని యంగీకరింపఁబడిన వాని కాకాలము
భిన్నదేశముల భిన్నరూపములు గలుగుచుండుటయు నీరూపములు సామా
వ్యవహారమున నర్థబోధ కలవై యుండినను శిష్టజనాంగీకారము సర్వజనా
ణము వాఙ్మయావలంబనము నుబడసినఁగాని ప్రామాణికరూపములుగా గ్ర
హింపఁబడవు; గావున నట్టివి యుక్తప్రామాణ్యమును బొందువఱకుఁ గలయావ
కాలములో నివి యపశబ్దము లని యపభ్రంశము లని వ్యవహరింపఁబడుచుం
యుఁ దటస్థించుచుండును. అత్తవలనిచో ట్లుండినకోదలును మఱికొంతకా
నకుఁ దాను స్వతంత్రమై సర్వాధికారమును నెఱపునట్లే, యొకకాలమున
భ్రంశములుగాఁ బరిగణింపఁబడిన పదములే మఱికొంతకాలమునకుఁ బ్రా
ణికత్వమును బడసి సుశబ్దములై స్వర్గలోకమున కామధుక్కులే యగుచు
ను. దీనినిబట్టి సుశబ్దాపశబ్దముల స్వరూపనిర్ణయమునందు కాలమునకుఁ గ
కొంతప్రాధాన్య మున్నట్లగపడుచున్నది. "సర్వాధారః కాలః" అను
సర్వమునకు నాధారము కాలము. కాలమే మంచి వస్తువును జెడ్డదిగ ను
వస్తువును మంచిదిగాను, ఒకవస్తువునే యొకమాఱు మంచిదిగను మఱొక
మాఱు చెడ్డదిగను జేయుచున్నది గదా! కావునఁ దృశ్యప్రపంచికవస్తుజా
విషయమునవలె, నీశబ్దజాలము విషయమునఁగూడ మంచిచెడ్డలను నిర్ణయి
టలోఁ గాలమే ముఖ్యసాధన మగుచున్నదని తలంపఁదగి యున్నది. బా
ప్రపంచమునందలి ప్రతివస్తువునందు నీశ్వరచైతన్యమును నీశ్వరస్వరూపమ
గాంచఁగలిగిన వానికి మంచిచెడ్డలభేద మేమియు లేక యది యేకరూపమ
నెట్లు భాసించుచుండునో, అట్లు శబ్దజాల మంతయు స్ఫోటబ్రహ్మస్వరూ
యని తలంచినవానికిఁ దాత్కాలిక మగుసుశబ్దాపశబ్దవిభాగము కల్పని
గాని వాస్తవము గా దనువిషయము పొడకట్టకమానదు. కావున, కేవల
కాలమం దొకభాషలోని శబ్దములసాధుత్వాసాధుత్వజ్ఞానమే గాక శబ్దార్థ
గూర్చిన తత్త్వజ్ఞానముగలవారే, అనఁగా శబ్దార్థములసంబంధము నిత్య
యు నీశబ్దార్థములు రెండు నాయనాదిబ్రహ్మయొక్క భిన్నస్వరూపములె
యు నిశ్చయజ్ఞానము కలవారే యాశబ్దబ్రహ్మతోడి సాయుజ్యమును బ

రుడు. అని చెప్పుటయే "అగ్రానఘాయ స్వభ్యాని జానతే" అనుదాని కర్థము
గాఁ దెలిసికొనఁదగియున్నది. శబ్దార్థము లోకవస్తువులయొక్క భిన్నస్వరూపము
లే యనువిషయము-

"అనాదినిధనం బ్రహ్మ శబ్దతత్త్వం ప్రచక్షతే
వివర్తతేఽర్థభావేన ప్రక్రియా జగతో యతః."

అను వాక్యమువలనఁ గూడ వ్యక్తమగుచున్నది. లోకమున, పేరు లేని, యనఁగా శబ్దముచేఁ జెప్పఁడగని వస్తువు లేదు. అర్థప్రతిపాదకముగాని, అనఁగా ఏ యర్థమును సూచింపని శబ్దమును లేదు. శబ్దమునకును, శబ్ద మనిపించుకొనదాని కెల్లను, అర్థమును ప్రతియర్థమును జెప్పుట కొకశబ్దము నుండకతీరదు. ప్రతిశబ్దము నొకయర్థమును జెప్పును. ప్రతియర్థము నొకశబ్దముచేఁ జెప్పఁబడును. మనకుఁ గనఁబడువస్తువు లన్నియు నీశ్వరస్వరూపములే యైనపు డా వస్తువులను జెప్పెడిశబ్దము లన్నియుం గూడ నాయీశ్వరస్వరూపములే కావలయును. ఇట్లు శబ్దార్థములు రెండును గూడ ననాదినిధనుం డగు పరమపురుషునియొక్క భిన్నరూపములే యగుచున్నవి. ప్రపంచికార్థము లన్నియు విరాట్పురుషునందు లీనమైనట్లే తద్వాచకములు శబ్దము లన్నియు శబ్దబ్రహ్మయందు లీనమగుచున్నవి. కావుననే వాగర్థముల కభేదమును, ఏకత్వమును గూడ సిద్ధించుచున్నది. కావుననే మహాకవి కాళిదాసు పార్వతీపరమేశ్వరులకు-లేదా ప్రకృతిపురుషులకు గలసంబంధమును వాగర్థములకు గలసంబంధమువంటిదే యని తెలుపుచు, అతని సంకల్పరూప మగుపరబ్రహ్మసృష్టివంటిదే కవిబ్రహ్మయగు తనవాగ్రూపసృష్టియు నని సూచించువాడువలెనే గ్రంథాదిని-

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే
జగతః పితరౌ వందే పార్వతీపరమేశ్వరౌ."

అని యాపురాణదంపతుల సంబంధస్వరూపమును స్మరించియున్నాఁడు. ట్లు శబ్దశాస్త్రమును భిన్నము లగుశబ్దములకును భాషలకును గూడ నేకత్వమును సాధించుటకే యత్నించుచున్న దానివలె నున్నది.

మొట్టమొదట నేకమై నియమభిన్నమైన శబ్దబ్రహ్మరూప మగువాక్కు, ఖండమై యుండఁగాఁ గాలక్రమమున నీయఖండవాక్కు భేదములను బొంది, దములై వ్యాకృతమైనట్లు ఋగ్వేద మిట్లు చెప్పుచున్నది.

"వాగ్వై పరాచీ అవ్యాకృతా అవదత్తే దేవా ఇంద్ర మబ్రువన్.

ఇమాం వో వాచం వ్యాకురు తాం ఇంద్రో మధ్యేఽవక్రమ్య వ్యాకరోత్. తస్మాదియం వ్యాకృతా వాగుద్యతా॥ దీనికే సాయనాచార్యులిట్లు వ్యాఖ్య చెప్పినారు. "అగ్నిమీళే ఇత్యాది వాక్ పూర్వస్మిన్ కాలే పరాచీ, సముద్రాది ధ్వనివదేకాత్మికా సతీ (అవ్యాకృతా) ప్రకృతిః ప్రత్యయః పదం వాక్యం ఇత్యాది విభాగరహితా ఆసీత్ తాం వాచం (మధ్యేఽవక్రమ్య) ప్రకృత్యాదిరూపేణ విభజ్య (వ్యాకరోత్) ఇతి॥ ఏవంచ అసత్యారుంధతీదర్శనేన సత్యారుంధతీదర్శనవత్ పంచకోశాదివ్యుత్పాదనన్యాయేన మిథ్యావస్తుపరిహారేణ అఖండసచ్చిదానందప్రతిబోధనవచ్చ, అసత్యభూతప్రకృతిప్రత్యయార్థనిరూపణేన సత్యభూతాఖండవాక్యార్థబోధనం వ్యాకరణాదినా క్రియత ఇతి బోధ్యం."

దీనినిబట్టి యొకకాలమున నవ్యాకృత మగు నఖండవాక్య ముండఁగా నది మఱికొంతకాలమునకు వ్యాకృతమై భేదింపఁబడుటచే "నామాఖ్యాతోపసర్గనిపాత" లనియు, ప్రకృతిప్రత్యయము లనియు విభాగము లేర్పడినట్లు కనఁబడుచున్నది.

ప్రస్తుతము చీనాదేశస్థుల భాష యీయఖండ భాషా స్వరూపము యొక్క ఛాయను గొంతవఱకైన సూచింపఁగలదేమో-ఏలయనఁగా-నాభాష యిప్పటికి నవ్యాకృతమై యున్నట్లు చెప్పఁబడుచున్నది. తక్కినభాషలలోవలె దానియందు నొకవాక్యములోని భిన్నపదముల విభాగము గాని పదమునందు ప్రకృతిప్రత్యయవిభాగనిరూపణము గాని చేయుట కవకాశము లేదు. ప్రతి పదము సంపూర్ణార్థద్యోతక మగు నొకసంపూర్ణవాక్యమే. వాక్యమే భాషావయవము గాని పదములు కావు. వాక్యమునందుఁ బదవిభాగము, అన్వయము, ఆకాంక్ష మొదలగునవి లేనట్లే పదమునందు, ప్రకృతిప్రత్యయవిభాగము విభక్తి నిరూపణము మొదలగునవి లేవు. కావుననే దీనిని (Monosyllabic or radical language) ధాతురూప పదభాష యని చెప్పుచున్నారు. ఒక కాలమందు తక్కినభాషలు కూడ నీయవస్థయందే యుండెడి వనియుఁ గాలక్రమమున పై ఋక్కునందుఁ జెప్పఁబడినట్లుగా నీయఖండ వాక్యములు వ్యాకృతము లగుటచే నామాఖ్యాతోపసర్గనిపాత లనెడి భిన్నపదములజ్ఞానము, ఆపదముల నింకను విడఁగొట్టుటచే భిన్నపదసంయోగముయొక్క గాని ప్రకృతిప్రత్యయముల యొక్క గాని జ్ఞానమును గలుగుచు వచ్చిన దనియుఁ దలంపఁబడుచున్నది. ఇట్లు భాషలు వ్యాకరింపఁబడఁగా వచ్చిన మూలరూపములే ధాతువు లని

(Roots) చెప్పఁబడుచున్నవి. భాషయందలి యఖండవాక్యములను విడఁగొట్టి యొకవాక్యమునందలి భిన్నఖండములకుఁ గల పరస్పరసంబంధమును, అఖండ రూపము లగు పదములలోని భిన్నధ్వనులకుఁ గల సంబంధమును, వేర్పఱిచి చెప్పునదే వ్యాకరణము. "వ్యాక్రియన్తే వివిచ్య ప్రదర్శ్యన్తే అనేనశబ్దాః" ఇతి వ్యాకరణమ్. అని భాష్యకారుం డగు పతంజలి నిర్వచించినాఁడు. భాషను వ్యాకరించి (Analyse) శబ్దముల రూపనిష్పత్తిక్రమమును గూర్చి పరిశీలన చేయుసందర్భమున నీపదజాల మంతయుఁ గొన్ని మూలధ్వనిరూపములనుండి (Elemental Phonetic forms) యేర్పడి పెరుఁగుచు వచ్చిన దని ప్రాచీన హైందవవైయాకరణులు, ఇప్పటికి సుమారు రెండువేలు నేనూఱుసంవత్సరములకుఁ బూర్వమే కనిపెట్టియున్నారు. ఆమూలరూపములకు (Elemental forms) ధాతువు లనుపేరు పెట్టఁబడుటయే కాక యివి భావప్రధానము లనియుఁ గ్రియార్థద్యోతకము లనియుఁ జెప్పఁబడియున్నవి.

"భావప్రధాన మాఖ్యాతం సత్త్వప్రధానాని నామాని" అని యాస్కాచార్యులు చెప్పియున్నాఁడు. "భావో భావనా ఉత్పాదనా సాచ అసత్త్వభూతో ధాత్వర్థత్వేన గృహ్యతే. ఇయ మేవ చ సాధ్యత్వేనాభిధీయమానా క్రియే త్యుచ్యతే.

"ధాత్వర్థో భావనా సైవోత్పాదనా సైవచ క్రియా" సాధ్యత్వం చ క్రియాన్తరాకాంక్షానుత్థాపకతావచ్ఛేదకో ధర్మః తద్రూపత్వమేవ అసత్త్వభూతత్వం లింగాద్యనన్వితత్వం తు ప్రవృత్తినిమిత్తమాత్రం అన్యదేవ హి శబ్దానాం వ్యుత్పత్తినిమిత్తం అన్యచ్చ ప్రవృత్తినిమిత్తం (యథా గోః గమనకర్తృత్వం- గచ్ఛతీతి గౌరితి వ్యుత్పత్తేః ద్వితీయం తు సాస్నాదిమత్త్వం.)

దీనినిబట్టి లింగాద్యనన్వితంబై స్వతంత్రం బగుభావమే ధాత్వర్థం బగుచున్న దని స్పష్టము. ఈ యుక్త కారుని యభిప్రాయమే వైయాకరణభూషణసారమున ధాత్వర్థనిర్ణయసందర్భమున నిట్లు చెప్పఁబడినది.

"భావప్రధాన మాఖ్యాతం సత్త్వప్రధానాని నామానీతి నిరుక్తాత్ భూవాదిసూత్రాదిస్థక్రియాప్రాధాన్యబోధకభాష్యాచ్చ ధాత్వర్థభావనా ప్రాధాన్య మధ్యవసీయతే భావకాలకారకసంఖ్యా శ్చత్వారోఽర్థాః అఖ్యాతస్య తత్ర భావః ప్రాధాన్య మితి."

అనఁగా లింగము కాలము, కారకము, సంఖ్య, మొదలగు భేదములకు లోనుగాక దేనిని బొందక, ప్రత్యేకించి స్వతంత్రవ్యవహారమున కనుపడక, భాషయం దనేకపదములకు మూలభూతమై, కేవలము మనోవీథిని మాత్రమే భాసించుచుండెడి భావమాత్రమే ధాత్వర్థ మని తేలుచున్నది. భాషలో వీనికి స్వతంత్రప్రయోగము లేదు. ఒకభాషలోఁ గాని భిన్నభాషలలోఁ గాని సమానరూపార్థములుగల (Cognate words) పదములను వ్యాకరింపఁగా (Analyse) మిగిలిన సామాన్యమూలరూపములు- ఈధాతువులు.

"They are the last result of linguistic analysis, the elements out of which the material of speach is formed, like the elementary substances of the chemist. Roots as Professor Max Mullor called them are phonetic types; the moulds into which we pour a group of words allied in sound and meaning. Such a root could not, of course, have found any actual expression in speach; it was an unexpressed, unconsciously felt type which floated before the mind of the speaker, and determined him in the choice of the words he formed."

ఈధాతువు లేకాలములో నైన వ్యవహారములో నుండి యున్నవా, ఈ ధాతువులతో నెప్పుడైన నెవరైన మాటలాడుకొని యుందురా, అనఁగా "ధాతురూపభాష"—(The language of roots) అనెడి దొకటి యుండియుండెనా యన్నవిషయము వివాదగ్రస్తమై యున్నది. ధాతువులకు ప్రత్యయములం జేర్చినంగాని, వానికి స్వతంత్రముగఁ బ్రయోగార్హత లేదని కొందఱనుచుండ, ఏకాలమునను, ఈధాతువులకుఁ బ్రయోగార్హత లేనిచో—అనఁగా నీరూపములే యొకకాలమున నాదిజనులచే వ్యవహరింపఁబడక పోయినచో, ఈమూలరూపమున కాయర్థము, దీనినుండి తక్కినపదము లనేకములు బయలుదేఱుట యెట్లు సంభవించు నని మఱికొందఱనుచున్నారు. మొత్తముమీఁద నివి భాషాపదములను వ్యాకరించుటచే నేర్పడినవి గావునను, సామాన్యముగా ననాగరకజాతులభాషలలోఁ బ్రత్యేకవస్తువులను దెలుపుపదములే విశేషముగ గనఁబడుచు, ఆయావస్తువుల సామాన్యధర్మమును దెలుపుపదములు తక్కువలై యుండుటచేతను, సామాన్యభావమును దెలుపునట్టి యీధాతువులు వ్యవహారమున నుండె ననుట సమంజసముగా లేదని పలువురు తలంచుచున్నారు. మఱియు నీధాతువులే మానవుని వ్యక్తధ్వనిరూప మగు భాషను

తక్కిన జంతుజాలముయొక్క యవ్యక్తధ్వనులనుండి వెలువడుచున్నవి. ఎల
యనఁగా జంతువుల ధ్వనులకు మూలరూపముల నన్వేషించుట వ్యర్థప్రయా
సము. కాని, భూభాగమున నేప్రదేశమందలి జనులభాషల నైనను వ్యాకరిం
చి పరిశీలించినచో నందలి పదజాల మంతయుఁ గొన్ని మూలరూపములు-
లేక ధాతువులనుండి యేర్పడుచున్నట్లు తెలియ వచ్చుచున్నది. ఈమూలధా
తువులు భిన్నదేశముల భిన్నజాతులభాషలలో భిన్నరూపములఁ జెందియుండ
వచ్చును. ఆర్యభాషలలో నివి చాలవఱకు ఏకాక్షరధాతువులుగా నున్నవి. మఱి
కొన్నిభాషలలో నివి, ద్వ్యక్షరములు గాని త్ర్యక్షరములు గాని కావచ్చును.
మఱికొన్నిటిలో ధాతువులు హల్సముదాయమాత్రకము లై యుండి యాహ
ల్లులమధ్యమునఁ జొనుపఁబడెడి స్వరములభేదమును బట్టి భిన్నపదము లై యర్థ
భేదమును దెల్పుచుండుటయుఁ గలదు. సెమిటిక్ (Semitic) భాషలలో, అనఁ
గా, బాబిలోనియన్, హీబ్రూ, అరబిక్, మొదలగు వానిలోని ధాతువులు
మూఁడు హల్లులతోఁ గూడినవై మధ్యఁ జేర్పఁబడు నచ్చులమూలమున భిన్నా
ర్థములు గలభిన్నపదము లగుచున్నవి. ఉదాహరణము. Katal. అనఁగా వాఁ
డు చంపెను. 'కొటేల్'-చంపుట; కాటూల్-చంపఁబడెను. ఇట్టిపదముల
నుండి ధాతువులను విడఁదీసినచో 'k-t-l'అనున దేర్పడుచున్నది. చీనాభాషల
లోఁ గూడ ధాతువులలో నచ్చులు లేక కేవల హల్సముదాయ రూపములై
యున్నవి. పోలినీషియన్ కుటుంబములో ప్రతి హల్లుతరువాత నొక యచ్చు
వచ్చి తీరవలయును. ఆర్యకుటుంబము, లేదా ఇండోయూరోపియన్ కుటుంబము
లోని ధాతువులు సామాన్యముగా నేకాచ్ధాతువు లై యున్నవి. కావున,
భిన్నకుటుంబములకుఁ జెందిన యాయాభాషలకుఁ గలవ్యాకరణపద్ధతులు
వాక్యరచనారీతులు, నెట్లుభిన్నము లై యొకకుటుంబమునకుఁ జెందిన భాషలను
దక్కినవానినుండి వేఱుపఱుచుచుండునో, యట్లే యీధాతువులు భిన్నకుటుం
బములందు భిన్నరూపములను జెందియుండి, యాయాభాషలను వ్యవహరిం
చిన జాతులయొక్క మనస్తత్వమును, భావవైఖరులను సూచించుచుండు నని
శబ్దశాస్త్రవేత్తలమత మై యున్నది. అనఁగా నేభాషాకుటుంబమునకుఁ జెం
దినధాతువు లాభాషాలక్షణములను గలిగియుండు ననుట. సెమిటిక్ ధాతువులు
మూఁడుహల్లులతోఁ గూడియుండ, ఫిన్నో ఉగ్రియన్ భాషలలోని ధాతువు
లలోఁగూడ నాభాషలకు విలక్షణ మగుస్వరసామ్యము (Vowel Harmony)

గనఁబడుచుండె నని చెప్పుచున్నారు. ఆర్యభాషలలోని ధాతువులు, ఇగ్-గతౌ, యు, భూ, వద్ మొదలగునవి యేకాచ్ధాతువులుగనే యున్నవి. కాని, యుధ్, అను నది, యు, ధా, అను రెండుధాతువులచేరికచే నేర్పడినను, ఒకధాతువుగనే గ్రహింపఁబడినది. అనఁగా 'యుధ్' అనుధాతువునకు సంగ్రామార్థము రాకపూర్వము చాలకాలము యు, ధా, అనుధాతువులు ప్రత్యేకముగా నుండెడి వనియు, నాధాతువులు రెండు నీప్రత్యేకార్థముఁ గలిసి యొక్క ధాతువుగా నెన్నఁబడుట కొంతకాలము తరువాత జరిగియుండు నని యూఁహింపఁదగియున్నది. ఇంకను ద్వ్యచ్కధాతువులు దీధీఙ్ దీప్తిదేవనయోః వేవీఙ్ వేతినాతుల్యే దరిద్రా-దుర్గతౌ జాగృ- నిద్రాక్షయే. ఈ మొదలగునవి యనేకములు కలవు గాని, యివి ద్విర్భావమును (Reduplications) బొందిన ధీ, వే, దృ, గృ మొదలగు నేకాచ్ధాతువులై యుండు నని తోఁచుచున్నది.

మొత్తముమీఁద నిప్పటికి శబ్దశాస్త్రజ్ఞులచేఁ గనిపెట్టఁబడిన భిన్నభాషాకుటుంబములు భిన్నము లగువ్యాకరణపద్ధతులతో, వాక్యసంఘటనరీతులతో నెట్లు బయలుదేరెనో, అట్లే భిన్నరీతులు గలధాతువులతోఁగూడ బయలుదేరినట్లు కనఁబడుచున్నది. వాక్యసంఘటనము విషయమున ఆయాజాతుల మనోవృత్తులకుఁ దద్భాషావ్యాకరణపద్ధతులకు నెట్టిసంబంధమో, ధాతువులకు నందలి పదజాలస్వరూపములో నట్టిసంబంధమే కలదు. కావున సన్నిహితసంబంధము కలభాషలకు వ్యాకరణ పద్ధతులయందే గాక ధాతువులవిషయమునఁ గూడఁ బోలిక యుండవలయును. దీనినిబట్టి యొకభాషలోని పదముల కన్నిటికిని దానికి సంబంధించిన మఱియొకభాషలో సజాతీయపదములు గాని ధాతువులు గాని దొరికి తీరవలయు నని లేదు. ఏల యనఁగా భాషలు విడిపోయిన పిదప నొకదానిలోని పదములు రూపములు వ్యవహారములో మాఱిపోవుట జాఱిపోవుటయుఁ గూడఁ దటస్థించుచుండును. ఆంధ్ర తమిళ కన్నడములలోని విభక్తిప్రత్యయములను బోల్చి చూచినచోఁ గొన్నిటిలో సామ్య మేమియుఁ గనఁబడదు. తమిళమున తృతీయాప్రత్యయమగు ఆల్—'మరత్తాల్' అను దానికిని తెనుఁగు చేత అనుదానికి కన్నడం 'ఇంద' మరం దింద" అను దానికి సంబంధము కనఁబడదు. తమిళమున షష్ఠీవిభక్తిప్రత్యయములుగా సుమారు ౨౦ పదములు వాడఁబడుచున్నవి. తెలుఁగున అందున కన్నడమున అల్లి మరదల్లి అని రెండు మూఁడుమాత్రమే కలవు. తెలుఁ

గున రా రమ్ము, రాడు రాక అనురూపము లున్నవి. దీనికి ధాతు వేది యనఁగా 'వచ్చు' యనునది చెప్పుచున్నాము. వచ్చు ధాతువునకు 'రా'యను దానికి సంబంధ మేమిరా యని సందేహమును నాశ్చర్యమును గలుగవచ్చును. కాని మన కట్టిసందేహము సామాన్యముగాఁ గలుగదు. మన వృద్ధానిని బరి శీలింపము గనుక అలవాటైనది గనుక వ్యాకరణాదులు తిరుగవేసినచోఁ దె చ్చునకు తేతేరు లగునట్లు గానే వచ్చునకు 'రా రమ్ము.' అని సూత్ర ముం డును. ఈసూత్ర మున్నదానిని దెలుపునదే గాని సంబంధమును గూర్చి తెలు పునది కాదు. కావున దీనిమూలధాతు వేదో తెలిసికొనుట కితరసన్నిహిత భాషారూపములను గ్రహింపవలయును. తమిళమున "ఇంగవా" "అంగపో" అని యనుట విని 'వా' అనునది వచ్చు ధాతువుతో సంబంధించిన దేమో యని తలంపవచ్చును, గాని, ఆభాషలోని "వా" ఇక్కడ 'రా' ఎందు కయి నది యనుసందేహము విడువ లేదు. ఆభాషలో వ్యతిరేకార్థమయిన రూప మొకటి వరాదు అనుదానిని జూచినచో దీనియందు "వ" "రా" లు రెండు నుండుటచే వీనిని మన "వచ్చు" 'రాము' లతో సమన్వయించి చూచుకొనిన చో 'వర్' అను ధాతు వొకటి మూలధాతువై యుండవచ్చు ననియు వందు లో మొదటి 'వ' కారమును తమిళులు చివర రేఫను తెలుఁగువారును లాగు కొని పంచుకొన్నారనియు వర్ అనుదానికే మఱియొక 'చు' అను ప్రత్యయ మును చేర్చి వర్ + చు వచ్చు ధాతువ నొకదానిని వీరు కల్పించుకొన్నా రనియుఁ దెలిసికొనవలసి వచ్చుచున్నది. ఒకధాతువుయొక్క రూపమే మాఱి భిన్నధాతువులై మూలరూపములతోఁ గుర్తుపట్టలేనట్టి నూతనరూపములు గలుగుచుండుటచే వీనిసంబంధముఁ గనిపెట్టుట యంతసుసాధ్యము కాకున్నది. ఈవర్ + చు=వచ్చుధాతు వైనట్లే చూర్ + చు=చొచ్చు, తెర్ + చు = తెచ్చు, ఏర్ + చు= ఎచ్చు (Cf తమి. ఏరుఁగు అప్పా) పుర్ + చు=పుచ్చు Cf పుకువు (గు) అయియుండును. ఇట్టి వింక ననేకధాతువులు భిన్నభాషల భిన్నరూపములను బొందినవి. కావున వానిమూలరూపముల నారసి పోల్చి చూడవలయును.

ఇట్లే యీభాషలయందలి పదజాల మంతయుఁ గొన్ని మూలధాతువుల నుండి యేర్పడిన దని చూపుట కవకాశ ముండునో యట్టిభాష లన్నియు- వాని లోని వ్యాకరణరీతులు కూడ సరిపోయినచో— నొక్కకుటుంబమునకే చెందిన

వని నిర్ధారణ చేయఁబడుచున్నది. ఇంతేగాక, ఆయాభాషలలో నేభాషలోని పదములు మూలధాతువులకుఁ జేరికగాఁ గనఁబడుచున్నవో యాభాష మూలభాషకుఁ దక్కినవానికంటె దగ్గఱసంబంధము కలదని చెప్పుదు నిట్లే యుండిన పదములు పొందిన మార్పులను బట్టి వానిపౌర్వాపర్యమును వీనిమూలమున నాభాషల పౌర్వాపర్యమును—అనఁగా జన్యజనకభావసంబంధము లేదా సోదరభావసంబంధమును నిర్ణయించి యొకకుటుంబములోని భాషలవంశవృక్షమును తయారుచేయఁగలుగుచున్నారు. మానవకుటుంబములకుఁ గలసంబంధమునుబట్టి వంశవృక్షములు వ్రాసినట్లే యీభాషాకుటుంబములలో వానికిఁ గలసంబంధమును బట్టి వంశవృక్షములు వ్రాయుట కవకాశ మున్నదను భావము సూచించుటకే భాషాకుటుంబము లని కుటుంబపదమును జేర్చి చెప్పుచున్నారు. ఇట్లిదివఱ కేర్పఱుపఁబడిన కుటుంబములలో ఇండోయురోపియన్ సెమిటిక్ యూరల్ ఆల్టాయిక్ మలయా పాలినీషియన్ మొదలగు కుటుంబములు కలవు. దక్షిణహిందూదేశమందలి భాషలుకూడ నొకకుటుంబమే యను విషయము చెప్పఁబడుచున్నది ఇండోయురోపియన్ కుటుంబమునందలి భాషలకువలె వీనిపరస్పరసంబంధమును గూర్చియు మూలభాషకు వీనికిఁ గలసంబంధమును గూర్చియు నిశ్చయజ్ఞాన మింకను గలిగినట్లు లేదు.

ఈద్రావిడ భాషలలోని ధాతుస్వభావముయొక్క విశేషలక్షణముల నించుక పరిశీలింతము- చీనాభాషలో నీధాతువులు వాక్యమున నెట్టిమార్పును బొందక అనఁగా నర్థభేదమును సూచించుటకుఁ గాను పూర్వమందుఁ గాని పరమందుఁ గాని యెట్టిపదములును లేదా ప్రత్యయములను గ్రహింపక స్వతంత్రముగాఁ బ్రయోగింపఁబడుచున్నందున నట్టివి ధాతురూపపదభాషలని చెప్పఁబడుచున్నవి. సెమిటిక్ భాషలలో హల్సముదాయరూపకధాతువులలో చేర్పఁబడెడి యచ్చులనుబట్టి యర్థభేదము సూచింపఁబడుచున్నది. ఇఁక ఇండోయురోపియన్ సిథియన్ భాషలలో ధాతువులకుఁ జేర్పఁబడెడి ప్రత్యయములు లేక పదములే యాయర్థభేదమును సూచించుచున్నవి. వీనిలో గలభేద మేమనఁగా సంస్కృతము మొదలగు నిండోయురోపియన్ భాషలలో ధాతువులకుఁ జేర్పఁబడెడి ప్రత్యయములు స్వాతంత్ర్యార్థబోధకములు స్వతంత్రవ్యవహారయోగ్యములును గాక కేవల లింగవచనవిభక్త్యాది సంజ్ఞాబోధకంబులై యర్థరహితములై ప్రత్యయావస్థను బొంది ధాతువుతో సమ్మేళ

నము బొందునవై యుండ సిథియన్ భాషలలోను, ద్రావిడభాషలలోఁ గూడ నీధాతువులకుఁ జేర్పఁబడునవి, చాలవఱకు నర్థరహితములగు ప్రత్యయముల వంటివి గాక స్వతంత్రార్థబోధకంబు లగుపదంబులే యయ్యును, వాక్యము నందు విశేషార్థబోధకములై ధాతువునకుఁగాని దానిపై నొకటి చేర్పఁబడుచుండును. ఇట్టిపదములలోఁ గొన్ని వాని మూలార్థమును గోలుపోయి ప్రత్యయావస్థను బొందుచున్నవి కూడఁ గలవు. కావుననే వీనిని సంశ్లిష్టపదరూపభాషలనుట తటస్థించినది. (Agglutinative languages.)

సంస్కృతాదిభాషలలోని ధాతువులకు స్వతంత్రప్రయోగము లే దని చెప్పఁబడియెఁ గదా! ద్రావిడభాషలలో ధాతువు లట్లు గాక క్రియారూపములుగను నామరూపములుగను వ్యవహరింపఁదగి యున్నవి. అనఁగా ధాతు వని వ్యవహరింపఁబడుచున్న రూపమే యొకవాక్యమునఁ బ్రత్యయాదుల జేర్చియు గ్రహింపకయే యొకప్పుడు క్రియగాను మఱియొకప్పుడు నామవాచకముగను వ్యవహరింపఁబడుచున్నది. కావున నిట్టినామములు ధాత్వర్థముతో సంబంధించియే యుండినను ధాతువులనుండి యేర్పడినవి యని చెప్పుట కవకాశము లేదు. 'ఒప్పు' అను ధాతు వొకటి కలదు. ఇది క్రియారూపముగను నామరూపముగను గూడఁ బ్రయోగింపఁబడుచున్నది. 'ఒప్పుగనో తప్పుగనో యిప్పటికిం దోఁచు కార్యమిది- భార- అరణ్య- నీవాపని చేయుట యొప్పు- ఒప్పును- దగును అను నర్థములో వాడుచున్నాము. ఇట్లే తప్పు- క్రియార్థమున నిప్పను సామాన్యముగాఁ దప్పకొను అగును. తప్పు- నామము క్రియయను రెండువిధములను వాడుచున్నాము. కట్టు- కట్టుట యని క్రియార్థము కట్టుట కుపయోగించు సాధనము, త్రాడు మొదలైనవి. నామవాచక మైనపు డర్థము, cf 'ఒకకట్టుకట్టు'. పట్టుపట్టు, చుట్టుచుట్టు, తట్టుతట్టు etc. ఇంకను, తట్టు, చుట్టు, పట్టు, (ఒకపట్టుపట్టు) నెట్టు, పుట్టు మొదలైనవి ధాతువు లనేకములు గలవు. తమిళమున 'శొల్' అనుదానికి మాటాడుట మాట అను రెండర్థములును గలవు. 'తటి' యను తమిళధాతువునకు, తట్టుకొను, ఖండించుట అనియె యర్థము. కొయ్యదుగ్గము అనునర్థము కూడఁ గలదట. ఆర్థమునఁ గూడ నీధాతువు క్రియానామార్థముల రెంటను వ్యవహరింపఁబడుచునే యున్నది. కూరతఱుగుట, చేతిలో తఱుగొంత వచ్చినది. అన్నప్పుడు నామవాచకార్థము. ఇంతే గాక యీధాతువుల ప్రయోగము

లవిషయమున మఱియొకవిశేషణ మేమనఁగా ద్రావిడభాషలలో నామమునకు ను విశేషణమునకును స్థానభేదము దక్క విశేషభేద మేమియు లేదు. అనఁగా రెండుపదములు లేదా ధాతువులు నొకదాని తరువాత నొకటి చేర్చినచో రెండవదానికి మొదటిదివిశేషణ మగుచుండును. వెండిచెంబు- వెండి చెంబునకు విశేషణ మైనది. పదములను మార్చి చెంబువెండి యనినచో చెంబు, వెండికి విశేషణ మైనది. కాని రెండును నామవాచకములు. ఇఁక నొకధాతువే క్రియ గాను నామముగాను వ్యవహరింపఁబడుట కవకాశ మున్నప్పు డానామవాచక ముగుధాతువు విశేషణముగాఁ గూడ నుండవచ్చును, గాన, ఒకధాతువె యెట్టి వైరూప్యమును చెందకుండఁగాఁ క్రియగాను నామముగాను విశేషణముగాను కూడ వ్యవహరింపఁబడుట కవకాశము గలుగుచున్నది. తఱుగు- వెండి తఱిగి పోయినది. (క్రియ) తఱుగువెండి ఎంత (విశేషణము) ఆవెండితఱుగు నేనో ర్చను. (నామము) 'ఒప్పు' అనునది యిచ్చట- క్రియ. నీవొప్పుకొనుము- ఒప్పు కొనుము అనునది క్రియగా వాడఁబడుచున్నను, ఒప్పును- అనఁగా ఒప్పుదలను- నీవుకొనుము- గ్రహించుము. అని దాని యర్థముగావున 'ఒప్పు' నిజముగా నచ్చ ట నామమే. మఱియు 'ఒప్పులకుప్ప' ఇక్కడ విశేషణము గదా!—కుప్ప లకొప్పు- ఒప్పువిశేష్య మైనది. ఒప్పుట- ఒప్పిదము- ఏది మనమున కొప్పి దమై యుండునో యది యందమైనది గావున- ఒప్పునకు అందము అనునర్థము వచ్చినది. తమిళమున కసునద్దై- చురుకైనదగ. కరువాయి అనఁగా పెద్దపులి. కరుడుముకుగా నుండు; ఇచ్చట క్రియ (verb) దీనిని బట్టి తెలిసికొనవలసిన విషయ మే మనఁగా- ద్రావిడభాషలలో ధాతువులకుఁ గ్రియావాచకములు గను విశేషణవిశేష్యవాచకములుగను వ్యవహరింపఁబడుటకుఁ దగినశక్తి గల దను విషయమే స్పష్టమగుచున్నది. అనఁగా, ప్రాచీనద్రావిడభాషలో మాటలాడుకొ నినవారు, ఈధాతువులతోనే మాటలాడికొనియుండవచ్చు ననియు, భావభేద ములను దెలియఁజేయుటకు వారొకధాతువు తరువాత మఱియొక ధాతువును, ఇంక మఱియొకధాతువును ఇట్లు చేర్చుచుండెడి వారే గాని ఇది యంగము, ఇది ప్రత్యయము, ఇదివిశేషణము, ఇదివిశేష్యము, ఇది క్రియ అనుభేదబుద్ధితో వానిని బ్రయోగించెడివారు కారనియు నొకధాతువే క్రియావిశేష్యవిశేషణ రూపముల నభేదరూపమును బొందియుండఁ గొంతకాలమునకు విశేషణవిశే ష్యభావసంబంధము తెలియవచ్చుటయు; నింకఁ గాలక్రమమున నీవిశేషణమూ

పములకు సర్వనామములను చేర్చుటచేఁ గ్రియారూపము లిటీవలి కాలమున నేర్పడిన వనియు మన మూహించుట కవకాశము గలుగుచున్నది. ఒప్పు అను ధాతువు, దీనికి కొను చేర్చినారంభము; కొనుధాతువు తెనుఁగున నేర్పడినను తమిళమున 'కొళ్' కనఁబడు చుండుటచే 'కొళ్' ఏ దీనిప్రాచీనరూపముగాఁ దలంపవచ్చును. 'ఒప్పుకు' కొళ్' చేర్పఁగా 'ఒప్పుకొళ్' అయినది. ఈ రెండు ధాతువులను విడివిడిగా గ్రహించినచో దేని కది క్రియ, నామము, విశేషణము కావచ్చునుగదా. రెంటిని నామములుగా గ్రహించినచో 'ఒప్పు' యొక్క 'కొనుట' అనునర్థములుగా గ్రహించినచో 'ఒప్పు' యొక్క 'కొనుట' అను నర్థము వచ్చును. ఆపదము నంతను నామముగా గ్రహించినప్పటిరూపమునుండియే ఇప్పటి 'ఒప్పుకోలు' వచ్చినది. ఈ 'ఒప్పుకొళ్' అనునది క్రియగా గ్రహింపఁబడిన సంప్రదాయమునుండియే తెనుఁగులో ఒప్పుకొను అనుక్రియ యేర్పడియుండును. 'ఒప్పుకోలు' అని లాంతముగా నున్నరూపము నామవాచకముగనే గాని క్రియారూపముగఁ దెనుఁగున వాడుకలో లేకుండుటఁబట్టి యాంధ్రము తక్కినద్రావిడభాషలనుండి విడివడిన తరువాత నాభాషలో లాంత రూపము గూడ క్రియావాచకముగా వ్యవహరింపఁబడు నలవాటు పోయిన దని తలంపవలసియున్నది. ఈభాషలో 'ఒప్పుకోలు' అనునది మూలభాషనుండి వచ్చిన నామవాచకరూపము 'ఒప్పుకొను' అనునది యిది స్వతంత్రభాషయైన తరువాత 'ల' కారము 'న' కారముగా మారి యేర్పడినరూపము. కాని యిదినామమా లేదా, క్రియయా అని విచారింపఁగా మొదటిరెండుధాతువులను చేర్చుటచే నేర్పడినదే కావున, ధాతుసముదాయమే కావున నిదియు ధాతువే. 'ఒప్పుకొను' ధాతువు. కాని మొదటినుండియు నిది క్రియాభావముతో వచ్చినది గావున దీనికిఁ గ్రియాసంబంధం మెక్కువైనది. కావుననే దీనికి సర్వనామములను చేర్చినప్పుడు- అనఁగా ఒప్పుకొను + వాఁడు; ఒప్పుకొను + వారు;ఒప్పుకొను + అది, ఒప్పుకొనునట్టివాఁడు, ఒప్పుకొనునట్టిది, ఒప్పుకొను నేను- ఒప్పుకొన్నాను, ఒప్పుకొన్నాఁడు, ఒప్పుకొన్నది- అని యిట్లు క్రియారూపము లిటీవల నేర్పడినవి. మొత్తముమీఁద ఒప్పు' నకు 'కొళ్' చేర్చినప్పుడును, ఒప్పుకొను' నకు వాఁడు, వారు మొదలగు పదములు చేర్చినప్పుడుఁ గూడ నీపదములకుఁ గలసంబంధము విశేష్యవిశేషణభావ సంబంధమే కాఁబట్టి మూలభాషయంతయు అనఁగా, ప్రాచీనద్రావిడభాష యొక్క ధాతువులకు

మఱియొక ధాతువును జేర్చుటవలన నేర్పడినరూపము గలవై యున్న దనియు, నాధాతువులలో నేరెంటికైనను స్థానమునుబట్టి విశేషణవిశేష్యభావసంబంధమే కలిగియుండె ననియుఁ, గాలక్రమమున నీధాతుసంయోగముచేఁ దక్కిన రూపము లన్నియు నేర్పడియున్న వనియుఁ దెల్లంబగుచున్నది. ఇట్టివిషయమునే-అనఁగా ద్రావిడభాషలలోని వాక్యములయందలి భిన్నావయవములకు లేదా పదములకుఁ గలసంబంధ మంతయు విశేషణవిశేష్యభావముమీఁద నాధారపడియున్న దనియు విభక్తిప్రత్యయముల స్వరూపమును గూర్చి విమర్శించుచు "విభక్తినిరూపణము' అనునావ్యాసమున నింతకుఁబూర్వ మొక పరిషత్సభయందు నిరూపించి యున్నాఁడను. ఈధాతుస్వరూపవిమర్శనయు నావిషయమునే బలపఱచుచున్నది. దీనినిబట్టి ప్రాచీనద్రావిడభాషాస్వరూపముయొక్క ముఖ్యలక్షణ మొకటి మనకుఁ దెలియవచ్చిన దని తలంపనగును. అనఁగా నామూలభాష స్వతంత్రార్థబోధకము లగుధాతువుల సంయోగముచేతనే యేర్పడిన దనియు, నాధాతువుల నొకదానిప్రక్క నొకటిఁ జేర్చి వాక్యములను నిర్మాణముచేసినపు డాభిన్నభాగములకుఁ గలసంబంధము విశేషణవిశేష్యభావరూపమై యుండె ననియు, నాభాషలోని ధాతురూపపదములకుఁ బ్రకృతిప్రత్యయభేదవిభాగము గాని వాక్యమునందలి యవయవముల కాకాంక్ష గాని లేకుండె ననియు నూహించుట కవకాశము కలుగుచున్నది. ఇట్లు లింగభేదవిషయమును గూడ విమర్శించినచో నీద్రావిడభాషలయందు లింగవివక్ష కాలక్రమమున నేర్పడి పెరుఁగుచు వచ్చినది గాఁ గనఁబడుచుండుటచే, మూలభాషలో లింగభేదముకూడ నంతగా లేదేమో యనుసందేహము కలుగకమానదు. కావున భాషాతత్త్వజిజ్ఞాసువు లగువారీద్రావిడభాషల విశేషలక్షణములను బరిశీలించి వీనికన్నిటికిని మూలమగు ప్రాచీనభాషయొక్క స్వరూపలక్షణములను గుర్తింపఁ బ్రయత్నింతురుగాక యని పండితప్రకాండులను వేఁడుకొనుచు నింతటితో విరమించుచున్నవాఁడ.

౬౫.

జీవితనాటకము.

—: అత్తిలి సూర్యనారాయణగారు :—

సాహిత్యసంపన్ను లయిన సకలదేశకవిశిఖామణులును జీవితము నెల్ల విశ్వరూపకముగా, (జగన్నాటకముగా), గ్రహించి, దానిని యథారూపమునఁ జిత్రింపఁ గడంగుచుండు రసవిషయము మనలోఁ జెక్కండ్రకుఁ దెలియనిది కాదు. అయినను, మనము ప్రాయికముగాఁ బృథగ్భావముతోనే ప్రకృతిని సందర్శించి దాని నభివర్ణింప నలవడియుండినందున, మొత్తమువిూఁద ఖండకావ్యములే మెండుగా బయలువెడలుచు సామాన్యాదరమునే పడయఁ గలుగుచుండుట చూచుచున్నాము కాని, సమగ్రజీవిత పరివర్తనమున కవి తోడ్పడుచుండుట కనఁ జాలకున్నాము. పగలును రాత్రియుఁ గలసియే నిజముగా నొక్క దిన మగుచుండు టారయ నేరనివారు తత్సంశ్లిష్టతను దర్శించి, రూపింప నేర్తురా? చిరనూతన విలాసములతో, గంభీరరసభావములతో, సంయోగవియోగములతో, విషామృతములతో, నమోఘశక్తిప్రేరణమున, సంతతసూత్రధారణమున నీనాటకము సాగిపోవుచున్నదో యద్దానిని హృదయనేత్రముతో నీక్షించి, బహురూపములఁ బ్రదర్శించి గానము చేయనోపుట సుకవిత్వఫలము కదా!

మన గృహములలో శిశూదయముతో భగవంతుఁడు సహిత మవతరించుచున్నాఁ డనుపరమసత్యమును దొలుదొల్త గ్రహింప వలెను. ఆదివ్యసౌందర్యము, అనన్యసౌకుమార్యము, పిదప లోనంగినవి కావు. ఈశరీరముతో మన మేయల్పభాగము నెఱవేర్చినను, విశేషముగాఁ బ్రకృతికిని కారకత్వము కలదు. మనము చే యెత్తుదుము; ఈ యల్పకార్యమునకు మనకందరముల కట్టిశక్తి నొసంగఁ దోడుపడు సూర్యశక్తికే యధికతర ప్రమేయమున్నట్టు సామాన్యప్రకృతిశాస్త్రజ్ఞానముచేతనే గ్రహింప వచ్చును; మన యాహారపదార్థములును, తజ్జనితశక్తులును, తన్మూలముననె సంభవము లగుచున్నవి. ఒక్కయడుగు పెట్టుదుమేని, ముందునకు దేహమును నడుపుకార్యమున మరల సూర్యశక్తియు గోళాకర్షణమునే, మనశక్తిని మించియే యధికముగాఁ బాల్గొనుచున్నవి. ఒక్క పల్కు పలుకునప్పుడైనను, ధ్వనియొనర్చుటకై మనచేయు ప్రయత్నమున కంటె నెంతో యెక్కువగానే యందునకు వలయు

గాలిని సమకూర్చియు, కంపనములఁ గలిగించియు, మఱి ప్రకృతియె విశేష ముగా శాసక యగుచున్నది. ఇట్లు మనము సాధారణముగా జరగుచుండఁ జూచిన యే చిన్నపనియుం దైవము, కర్తృత్వము మనదె యని చెప్పికొను నట్టి యే యింతవ్యవహారమునం దైవము, జీవాత్మను మించి పరమాత్మయు నుత్తర వాదిత్వము వహించుచున్నాఁడు. ఈ క్రియాకలాపములో విశేషముగా వార్భ లము చేయువాఁడు జీవుఁ డగుటచేత, సకలవిషయములయందును బ్రాయికము గాఁ దనదే కర్తృత్వ మని యతఁడు తలపోయుచున్నాఁడు. కేవల స్థూలశరీర విషయమున నెట్లో యాత్మవిషయములయందు నట్లు జీవాత్మపరమాత్మల నిరం తర సాహచర్యముతో జీవితము వర్తిల్లిపోవుచున్నది. ఇది గ్రహింప నేర్చిననె కాని జీవితరూపకమును నిర్దుష్టముగా, నిపుణముగాఁ జిత్రింపనేరము.

ఈ జీవితనాటకమును బరికింపవలయునన్న, మహాపురుషుల జీవనచరిత ములనే మనము పరిశీలింపఁ బనిలేదు; మఱి, యద్భుతము లైన యసామాన్య సంకటావస్థలనే విమర్శచేయ నవసరములేదు. వసంతోదయమున వన సౌంద ర్యస్ఫురణమునకు ముఖ్యహేతు వైన మహాశక్తియే, ప్రచండము లయిన బలుతుపానుల భయానకప్రేంఖణములందును, భీష్మగ్రీష్మాతపోల్బణములందు ను, సుప్రకాశిత మగుచున్నది; మఱి, విశేషరూపమున, వర్షాగమవేళ 'లోయకుఁ దలక్రిందుగా మలఁకలై దిగుకాలువల వెంటఁ' బ్రస్ఫురిత మగు చున్నది; యుపత్యకా ప్రదేశములఁ బచ్చపచ్చ నైన తరుగుల్మలతాదులతోఁ బ్రకృష్టరాగమున గొబ్బిళ్ళు గూనిసి యాడుచున్నది; సకల గహనసీమలఁ గ్రొన్ననలతోఁ బులకించుచున్నది; తులకించుచున్నది; ఈచందముననె మన మానవ సమస్తజీవితానుభవములయందును, విశ్వశక్తి నిగూఢ మయ్యును నెయ్యము వీడక విస్తారక మై నిఖిలమును నివ్వటిల్లఁ జేయుచున్నది. అనురాగ మూలమున, తల్లిపిల్లలను, అన్నచెల్లెండ్రను, ఆలుమగలను, సకలబంధుమిత్రు లను, మఱియును పొరుగులవారిని, విశ్వశక్తియే బంధించుచున్నది; బహు విధాత్మాభివృద్ధిసాధక మగుచున్నది. జడతను, స్వార్థపరత్వమును, దూరము చేయుచున్నది, సేవాభిరతిప్రేరక మగుచున్నది. మఱి, వింతలో వింత, తొల్త స్వార్థముగా, సంకుచితముగాఁ దోఁచుప్రవృత్తియై పదపడి యాత్మవికాసహేతు వగుచున్నది! సమష్టిధర్మమును గాపాడుచునె యెయ్యెయ్యొ వ్యక్తిసంపోషణ మొనరించుచున్నది.

అంతరాత్మవిషయము నాలోచించినను జీవితనాటకము సహితము ప్రకటముగాఁ బ్రదర్శితమగును. శైశవమున నంతరాత్మ మాయమరకలు లేక యెంతో నిర్మలముగా వర్తిల్లుచున్నది! తల్లిపొత్తిళ్లలోని యాపసికందునకు, ఆజొత్తుపాపకు ఆనూత్నకిశోరమునకు ఒకయేఁడు గడచిపోవును. రెండేండ్లు కడచనిపోవును. మూఁడేండ్లు దాఁటిపోవును; అంత జీవితవిపులార్థస్ఫూర్తి నిట్టవోవుచును.

క. ఇట నథ యిట భూవలయం,బిట బలిసద్మంబునుండు నిరవు లివి యనన్
బటువులగు వలులచేఁబువునఁ, బటుపుటనై యున్న చిన్నిబొజ్జ గదలఁగా.

(పాండురంగమాహాత్మ్యము)

గంతులు వేయఁజొచ్చును. అట్టి వారియమాయికత్వము, సరళహాసము చూపఱకర్కశహృదయములకుఁ గోమలత్వ మొనఁగూర్చు దివ్యౌషధమగును. బుసబుస పాలబుగ్గల నిగ్గులతో మూఁడునాలుగేండ్లు వెనుకఁబట్టి పోవును. దివాతేండ్లు పైఁబడును. ఆనునఁజెక్కిళ్లపై నరుణకాంతు లెందుండియొ యవతరించును. మంచిసెబ్బరల నెఱుతెలుఁగ నబ్బును. సిగ్గున బెదరున సింగార మొదవును. తప్పు చూపట్టును; తోడన యాహాంగారుబుగ్గల నరుణిమ తలసూపును. అదెటులోడవె? నీకిది విధియని శాసింతుము. విధిశబ్దార్థ మాబిడ్డ యెటు గ్రహింపఁగల్గు? నిషేధమును నిజమే యని యెటు లామోదింపఁగల్గును? తనయమాయకన్న మున్న పరమాత్మ ధీవివేచన మానసికోత్తేజన తంతువులతో జీవితపటము నల్లుచునె యున్నాఁడు. పంచాబ్దంబులనుండి ద్వాదశవర్షంబులవఱకును బాలబాలికలె మనకన్నఁమిన్నగా గుణదోష విమర్శచేయనోపుచున్నారు; చాలసాధువులై ధర్మాధర్మవిచారము చేయనేర్చుచున్నారు; గృహపవిత్రతను గాపాడఁగల్గుచున్నారు.

మఱి పెద్దలయిన యనంతరము చిరపరిచితమైన పాపానుభవము జీవితనాటకమున సమగ్రముగాఁ బ్రదర్శితమగుచున్నది. ఈపాపానుభవము పూర్ణముగా నేకాంకముల నాటకము. ఇది లోకసామాన్యమైనది. ఈనాటకరచనము నం దందఱును గాళిదాసులే; షేక్స్పియరులే. ఇందే యంకమందైన నభినయించునవి రెండే ప్రధానపాత్రములు. భవరంగస్థలమున జీవాత్మతోఁగూడి పరమాత్మయు సదా పుణ్యపాపకర్మముల నభినయించుచుండును. మనకృత్యముచే ద్రోహము పాలైనవారును, మనదుష్కార్యమునల్లఁ గనుమంపు లోకులును,

వీనే యాత్మవిషాదనాటకశీలనమునఁ బ్రేక్షకులు. ఈనాటకస్వార్థప్రస్తావనలో, ప్రథమాంకములో జీవితాదర్శములు భగవత్ప్రేరణమున హృదయమునఁ బ్రవేశించును. పరమోత్కృష్టము లైన యాయాదర్శములను జీవితలక్ష్యములుగా గ్రహింతుము.

అంత, ద్వితీయాంకము మొదలుపెట్టును. స్వగృహమో, యేవీథియో, యేకార్యస్థానమో, యిప్పుడు రంగస్థల మగును. ఇందు మనము ముందు గ్రహించియుండిన యాదర్శము (జీవితలక్ష్యము) "ఇదిగో! తరుణము. న న్ననుసరింతువా? యనుసరింపవా? యని ఖండితముగా నిలువఁబెట్టి యడుగును. లో దనే యనుష్ఠింపుము! తప్ప దని దివ్యవాణి వినవచ్చును. అవిధివాక్యము ననుసరింప మనము వెనుదీసి నిరాకరింతుము. దానిఁ బోకడఁబెట్టుదుము. ఈ నిరాకరణమే మనపతనమున కారంభము. ఇది యుత్కృష్టము, ఇది నికృష్టము, అని రెండుకథము లుండఁగా, నవి యట్టివె యని మనము లెస్సగా విశ్వసించియుండియు బుద్ధిపూర్వకముగా మన మాదివ్యవిధిని పాటింపక యుత్తమమార్గము నొత్తిగిలఁజేసి యధమమార్గమునే యనుసరింతుము. పాప మనఁగా నిదే. అభిమతిలో మనమీరెంట నేదివరించి చరించినను వివేచింపఁదగుశక్తియె మనకు మానవత్వసిద్ధిస్ఫూరక మగుచున్నది. యథేచ్ఛాస్వాతంత్ర్యమన, నిదే. ఈ పాపాచరణప్రవృత్తియే మనకు లేకయుండెనా, మనము పశుసములమే; యంతకన్న హీనముగా యంత్రతుల్యులమే!

తృతీయాంకము. లజ్జామయము. ఇట స్వీయజనితమనోవేదన బయల్వెడలును. ఇదియె మనకుఁ దారకచిహ్నము. ఈవికి వినాశము లేదు. పరిత్రాణము కలదు. అని సూచనచేయు ఘంటికయే లజ్జ యనఁగా. త్రప మొప్పి దండయించునో యప్పుడు భగవానుఁడు దర్శనమిచ్చుచున్నాఁడన్న మాటయే. పరలోకమున మన మత్తుమిల్లియున్నను, ప్రబోధచంద్రోదయము చేరువనెయున్నదని తెల్లడిచేయుటకై మనతోడనే రక్షకుఁ డున్నాఁ డని యాశలవంపులె సూచనచేయును. పాపాచరణ మన్నతోడనే పాపచింత యున్నతోడనే సిగ్గుపాటు తగ్గినవెంటనే యపాయము మతిశయించుచున్నదన్న చిన్నె బయలువడును.

అంత, మందగతిలో, మిక్కిలి పెద్దదగు చతుర్థాంకము ప్రారంభమగును. సుశిక్షాప్రదమై, యంకములలో నెల్ల దీర్ఘమైనయది యిదే. పశ్చాత్తాపముతో, అడుగడుగునను పెనఁగులాటతోఁ బెంపొందెడిదే యిది. ఈశ్వరసాన్ని

ధ్యమునకు, వెనువెనుక మరల్చుకొని పోవునట్లు యుండి, యున్నతపదవినే లభ్యముచేయునది. పాపకూపమునుండి యుద్ధరించి, నవజీవన మొసగూర్చునది. సకలవైభవప్రక్షేపణ మొనర్చి, సుందరసందర్శనము ప్రాపింపఁజేయునది.

చ. దురితముచేసి తాపమునఁ దూలిన, నింకిటుసేయనన్నతిఁ
బూరసిన, ధర్మసంచరణబుద్ధియె మేలని యూఁదినన్, కృపా
పరుఁ డము మేలుచేసినను, బాదము పాదముగాఁ గ్రమంబుగా
విరియు సమస్తముం దదభివిష్టశశాంకము నిర్భయంబుగన్.

(శాంతిపర్వము.)

అనంతరము, పంచమాంకము. సంపూర్ణమైన యాత్మార్పణము; స్థిరసంకల్పజనితశాంతి.

“త్వయా హృషీకేశ హృదిస్థితేన యథా నియుక్తోఽస్మి తథా కరోమి.”

(సకలేంద్రియప్రవర్తకుఁడవైన మోహరమాత్మా! నీవు నాహృదయమందే నిల్చినట్లుపనిచిన, నటు చేయఁగలను.)

ఇట్టి యీశ్వరాధీనతతో నాత్మశాంతి యుపలభ్యమౌను, భక్తవర్గములఁడు క్షమించినాఁడన, స్వాగత మొసఁగినాఁడని యర్థము. పశ్చాత్తప్తులకెల్ల నీశ్వరకారుణ్యమునది లభించితీఱును. మానసమున జనించెడి యీయార్ద్రవత్వావస్థ యాయామానవుల యాత్మావస్థలను బట్టి శీఘ్రముగానో యాలస్యముగానో కల్గుచునేయుండును.

‘కనక కాంస్య లోహావత్ మానసిక పరివర్తనమ్ భవతి’ కొందఱిమానసములు స్వల్పపాపసంతాపమునకే ద్రవత్వ మందుచుండును. మఱికొన్ని ఘనపాపతాపములవలనఁగాని ద్రవీభావమందనేరవు. అన్యము లన్ననో, క్రూరాతితపాపానల జ్వాలలచేఁగాని ద్రవతనందనేరవు.

పశ్చాత్తాపమునఁ బరిశుద్ధుఁడగు మానవుఁడు దివ్యతేజస్సుతో నొప్పి, వినీతభావముతోఁ బరమమందిరద్వారమున కరుదెంచును. అంత, షష్ఠాంకము. పరమాద్భుతము. ఎన్నన్ని యవస్థలో యనుభవించిన వెనుకఁగాని, క్రమానుగవాభివృద్ధు లంది యుండినని కాని, యీయవస్థయె పరమసత్యము, ఫలితార్థము, నని మనము తెలిసికోనేరము. అపుడు, అప్పుడు, నిట్టూర్పుతో- నిండారు కృతజ్ఞతతో నిజముగా నొకింత యాత్మాభివృద్ధి నందఁజూచి, శాంతాగారమున

పిలుఁగుఁగలిగి, 'హా! పరిత్రాణమా!' యని ప్రత్యాహ్వానము చేయనోపుదుము. శ్రేయోమార్గమున, నాస్తికవిశ్వాసముతో, నాత్మగౌరవముతో, నుద్భృతరపదవు లొందఁదగు చిరనూతనపదములఁ బట్టి పోవఁగడంగుదుము.

'నాయమాత్మా బలహీనేన లభ్యః' యను ఋషివాక్యమున కర్థము గ్రహింతుము.

త్రుంచు పని తెగడించిన పాపమే యహో! మెట్టిపెట్టు లెక్కించినది! జ్ఞానదృష్టితోఁ జూచిన, నీవిశ్వమున నేది యాత్మాభివృద్ధిసాధనము కాకయుండును? ధన్యుఁడు, పరమేశ్వరుఁడు! కృతార్థులము, మనము, పాపులము!

అంతే, నవంతమైనయంతమున నష్టమాంకము.

ఇంతవట్టును గల్గినయాత్మపరిత్రాణమును మనము పరమాదరముతో స్వీకరించునది కేవల స్వప్రయోజనమునకే యగునెడల, నది యచిరకాలమున నుచ్చింకులపాలై పోవును. పాపసాధనమున మనమిట్లు పరివర్తనమంది, ప్రభావమొంది, వినీతభావముతో విశ్వహితసాధన చేయనోపుదుము. మానవులమై జనియింపనైతిమి; గాని, మానవత్వసిద్ధినందుట దుర్లభముగదా! విశ్వజనీన ప్రేమయు, విశ్వహితసాధనయు, నెవఁగోని, మూలమైన భక్తికి శక్తిపరిణతులఁ బ్రసాదింపనేర్చును, పూర్వాంకమున సూచించిన చిరనూతనపథములఁ, జిర కళ్యాణమయుని యనుగ్రహమున, నిటు చెంగలించుచు, సీమసీమల సేవాభిరతితో, నవంతజీవయాత్ర గావింప లభించును.

'మృత్యోర్మా అమృతం గమయ' యను సంప్రార్థనమునకు సముచిత సంసిద్ధిరూపమైన యమృతమయజీవనమె యాత్మగతి మాను.

మన సాహిత్యసేవవలన, నట్టియమృతఫల మాంధ్రదేశమునకే కాక, సకలమహీజనులకుఁ గలుగుటొ గని, నారదవచనానుసారము.-

'మోదంతిపితరో, నృత్యంతిదేవతా, స్సనాథాచేయం భూర్భవతి'

చ. అరయఁగఁ గామితం బొకటి నైనను గానక యాచకత్వ మై
బరఁగెడు నాటిభిక్షుకుని బంధువు నేఁడు గాన లుబ్ధతా
పరు నలకాపతిం గుమతిభావముఁ బొందును మమ్ము నందఱం
దుహితరవర్ధితాఖిలజనోదయ లౌదురు వైశ్యు లప్పురిన్.

సీ. నగరాజు నైనఁ బన్నగరాజు నైనను ధైర్యవాక్పటిమలం దలఁపఁగలరు
దస్రుని నైన సముద్రుని నైనను శౌర్యగాంభీర్యాప్తిఁ జయింపఁగలరు
ఇంద్రుతో నైన మహేంద్రుతో నైనను భోగభాగ్యస్ఫూర్తిఁ బోరఁగలరు
అజునితో నైనఁ జిత్తజునితో నైనను నిర్మాణరూపము న్నెంచఁగలరు
ఘనులు నిర్వక్రవిక్రమక్రమమహార్హి, చక్రదళనక్రియావక్రజయపరాక్ర
మక్రమోద్ధుర నిస్తంద్రతంద్రయశులు, శూద్రు లప్పురిఁ గలరు విశుద్ధమతులు.

ఉ. ఏటికిలమిన్న సత్యమున నేసున భేదన మాచరించెఁ దా
నేసున దున్ని భూమి ఫలియింపఁగఁ జేయఁగ సీరపాణియు
న్నేరఁ డటంచుఁ గోరికొని నేర్పలరం గృషి చేసి ధాన్యము
ల్మేరకు మించఁగా ధర ఫలింప నొనర్తురు శూద్రు లప్పురిన్.

క. బ్రహ్మపదజనన మొనరుచు, బ్రహ్మనిరూపకపురాణపరత నెలఁగు ద్విజ
బ్రహ్మారాధ్యతి వెడసియు, బ్రహ్మారాధ్యతి ఘటిల్లఁ బరఁగిరి శూద్రుల్.

క. మాతోఁ బుట్టిన గంగయు, ఖ్యాతిన్ జనములకు ముక్తి గలిగించెను మా
చేతను భుక్తియుఁ గలదని, ప్రీతిం జెలఁగుదురు దత్పురింగల శూద్రుల్.

మ. సిరి విద్యుల్లత చంచలత్వ ముడిగెం జెన్నార నేవేళలం
గర మింద్రోపలనీలకాంతులు నిజాకారంబునన్ మా(మహీ)
ధరణిం గావలె నంచుఁ గృష్ణఘనముం గాంక్షించి సేవించు న
య్యురభుంగాదుఘనంబులో యనఁగ నొప్పుం బ్రోల మత్తేభముల్.

చ. జగములు రెంట విష్ణుపదసంగతి గాంచె నిజాధినాథుతో
గగనము నాఁక యుద్ధము గాంచకపోవుట గాదటంచు వే
గగనధునీజలంబు కరకాండములం గొని తెచ్చి నించి పె
ద్దగ లగు నేటిలోన జలనిధిం గనఁజేసె గజంబు లప్పురిన్.

చ. సురధుని నోలలాడు సురశోభనగాత్రులయాయుధోష్మవం
బరమగఁ జూచి లజ్జపడి యాత్మకఠోరకరంబు లెల్లని
ర్భరముగ శాక్యతం దగెనఁ దరం బగునే గ్రహియింపఁ దత్పురీ
కరులకు నట్టి గాని యెడఁ గైకొనవే యని సీర మంటియున్.

ఉ. వాచకశబ్దము ల్వరనిపాతముచే విలసిల్లు వాచ్యరే
ఖోచిలు మాఱుఁ దాదృశత రుచ్యముగా కవితార్థరీతిగా
నోచితి గా దటంచు మది నారసిరో పరపాలిన క్రియ
ల్గోచి వసించు నప్పురి నమోఘబలాన్వితము ల్యరీంద్రముల్.
శా. పీటం బాటిలు ఘోటకావళుల యుద్ధి న్నాంఘ్రివేగంబులో
నాటం జొడఁగ వచ్చి వాయుమనము ల్సత్త్వంబులే కయ్యెడ
న్నీటు ల్వోవఁగఁ దర్పదాహతరజోనీకంబుచే సుళ్లఁ జే
ర్పాటుం జెందె నవేసుమీ భ్రమరజప్రాబల్యము ల్వానికిన్.
క. ఏకకచక్రభ్రుఁబక్రిన, నేకత గాంచియు వహింప నేరక పుడమిన్
జోకటి పదుఘని నగు నగు, లోకాప్తనిహారుల ఫేనరుచుల హయంబుల్.
చ. సుదుచిరరాజకన్యకల సోఁకుట నిత్యము రూపభావముం
బొరయుట జన్మసంశ్రయుఁడు బూనుట నిక్కముగాఁ బిశాచమై
పరఁగకుగాద్య వేగమునఁ బొల్పదునే పరిగాఁగ మారు నం
చుపగతివేగసంభవల నొప్పు నదుష్టములై పురిన్ హరుల్.
క. అనయుఁగ నెప్పుమసత్త్వము, ధరియింపదుమనను లక్ష్యపదమాయుఁబవే
నని యెట్టు లౌ నటంచు, న్ననరు లప్పురి మెలఁగుచుండు సతిసత్త్వమునన్.
సీ. క్లిప్తకల్పన లేక కష్టశాబ్దార నైపు యసమర్థత నెటుఁగ క్రపతిత
తను మాని యప్రయుక్తతను రోసి పత్రిక్తకర్ణసారార్థకథ్భుటపగపక
దృభపదబంధసంధిస్థిత నై సుప్రసాదకాంత్యోజ్జ్వలత్వపటుత లలర
వస్త్వలంకృత్యభివ్యక్తులు పొసఁగంగఁ జరివిన్యాసంబు చెలువు గనఁగ
నతులకవిరాజరచితకావ్యములనంగఁ, దెన్నునైవాటిచూత్కీక చెలువుమీఱఁ
బుద్య్యర్థము లసంఖ్యము ల్పొలుపు మిగులఁ
బురవతంసము ద్వారకాపురముకోన.
క. అచలత నవరత్నరుచి, ప్రచురత చిత్రప్రకారబహుసురభుసన
ప్రచనతఁ బురిలో సరదము, లచలాధీశ్వరులసూర్యా నలరుం జాలన్.
సీ. వెలఁది నీకై దండవెల యెంత చెప్పవే యలరునా కైదండవెల సులభమె
చను బంతు లీరెండుఁ గొనవచ్చు చెలువరో చనుబంతు లీరెండు గొనఁగ లేవు
అకాశసుమ మిది దెం త బ్రమే కసనీయు వాకాశసుమవృష్టి యబ్రమగద
వలుకొల్కు లకుఁ బొలుపడఁగ జే చిగురుల్లు వలుకొల్కు లిడఁగ నీపాటివార

వింతతావులు గనఁగ నువ్విళ్లు మారు, వింతతావులు గనఁగ నీ వెంటవాఁడ
వనుచువిటులకుఁ దనరుసద్యావనము మర, విక్రయించురుపుష్పలావికలువిరులు

సీ. వలపులీనఁగ నాఁగుఁ జెలువ నీకై పండవెల చెప్పరాదట వలయుమూఁడు
వనిత భుంక్తికేళీలాస్వాదితం బీనన రుచి చూడనీఁగదే రుచిరగాత్రి
పోలఁతి మాటఁగ నేల పోన్నపువ్విదిమాకుఁ జెన్నారు వన్నె చేమిన్న మున్నె
వలువలో దాఁచెదు వలుదపూఁబంతులు పుట్టినయదిగానఁ బట్ట మనసు
అనుచు నాగరవిటులు సరసానుబంధ, బంధురంబుగఁ బల్కెడుపల్కులాని
గోముదీఁటిన సప్వల మోము లలర, నమ్ముదురు పువ్వులప్పాటసలరుఁబోండ్లు

ఉ. పోయినవారిఁ జేవసము పుత్తడిబొమ్మ లనైన మారు చూ
చాయల చాయదేఁ దనిన చక్కెరవిల్తుని చాయ నన్నికం
బాయఁగఁజేతు లతుఁగాతుఁ జొల్పడు మాయుబలాశ్రవదా బనా
జాయు విటాళి లోఁగొనుచుఁ జక్కని వేశ్యలు పొల్తు రప్పురిన్.

చ. పలితగిరీశభావమున పమ్మలితశ్రద్ధక భావదాఖ్యసం
గలితవమూర్తులైన నధికస్ఫురదక్షికటాక్షవీక్షణా
చలితగలిమాత్ర నే రతివిశిష్టపరంపర లీను నిక్కవం
బలితవమూర్తు లందు విరులందఁగ వేశ్యలు పొల్తురప్పురిన్.

సీ. చందనాలయమహాచలరాజరాజత్సుగంధచందనగంధకలన మీఱి
నానామహీరుహసూనసవ్యామోదసుమగుచ్ఛపరిమళస్ఫూర్తిఁ దనరి
రసరమ్యపద్మినీ*రాగసంగమపరిప్రాప్తంబు మధుసేవఁ బరిఢవిల్లి
సకలవధూటికాసముదయాశ్రయకామసంతతాధారతాపరత నలరి
మెలఁగుచుండెడు మేనును మేను నెపము, నతులభక్తిని బలె మందగతులు సాగి యు
సప్పురంబు వేఁజరియించు సహారహంబు, బహ్ముగా నిమ్మదుమరుత్ప్రశస్తవార్తి

సీ. శక్తిత్రయజ్ఞానసంపత్తి నలరారి పంచాంగనిర్ణయప్రాప్తి మెలసి
‡మాహావ్యలంకార శాస్త్రతత్త్వము గాంచి వృద్ధిక్షయంబులవిధము తెలిసి
చతురుపాయవిచారచాతుర్య మిరవొంది షడ్గుణప్రజ్ఞాప్రశస్తి నెరసి
రాజ్యాంగసప్తకరక్షకస్థితు లాని ద్వాదశరూపవిభేద మరసి
మతిబలస్ఫూర్తి నలబృహస్పతిగమించి, యుక్తిలవిద్యల నెచట †సామ్యంబు లేక
యున్నరంబున నలరుమరనుసమాన, మానగుణవిత్తనులు ప్రధానమణులు

§ షడంగము—మూ. *రాజసంగ—మూ ‡ తవాన్వి—మూ. † నాద్యంబు—మూ.

క. ప్రథమానిర్దిష్టతఁ బ్రా, గ్వ్యథగణ ముపసర్గసత్వబోధకు నమనుం
బ్రథమానిర్దిష్టత నగు, ప్రథ నలరెధన్యత్వ మొనరఁ బరఁగి రమాత్మల్.

వ. ఇట్లు సకలపురలక్షణలక్షితం బై నిఖిలలోకవిష్టాపేక్షానేచనకం బగునప్పు
రంబును ధరానుకూలవల్లరీనాయకరత్నం బెవ్వ రనిన.

చ. కలఁగనివాఁ డదెన్నఁటికిఁ గానివాఁడు జగద్ధితార్థిమై
కలఁగనిమానవప్రకృతిఁ గాంచినవాఁడు నిజాశ్రితాఖిదా (?)
గలశనిద్రైనఁ గావనను కట్టడిమాటకుఁ గానివాఁడు మే
ల్కలఁగనివాఁడు నవ్వఁగనుగల్గిన నిద్దపుమోమువాఁ డొగిన్.

ఉ. తప్పనివాలువాఁ *డనిని దప్పనిమాటలవాఁ డొకప్పుడుం
దప్పనివాఁడు సత్క్రియలు దప్పనిబంతి మెలంగువానివి
ద్దప్పనివాఁడు తప్పులకుఁ దప్పనివారలఁ బ్రోవనన్నవా
తప్పనివాఁడు ద్వారవతిఁ దప్పనిసిరిగ నేలు నెప్పుడున్.

సీ. సచ్చిదానందలక్షణలక్షితుం డౌచు వేదాంతతత్త్వత వెలుఁగు నెవఁడు
జగదుద్భవస్థితిసంక్షయహేతుత సర్వజ్ఞతాతిప్రశస్తిఁ జెలఁగు నెవఁడు
మాయానుబింబితమహాహేయతేజుఁ డై క్షేత్రజ్ఞవృత్తిచేఁ జెలఁగు నెవఁడు
సేవకాభీష్టార్థసిద్ధ్యర్థమై బహురూపనామముల నిరూఢిఁ దవ్వఁ
దతఁడు పరముండు సకలలోకానుశాస, నార్థమయుధార్థమనుజవేషార్థియగుచు
గృష్ణుఁ డనునామ మధువనకేలి గాఁగ, నతిముదంబున ద్వారకనధివసించు.

సీ. ప్రాకిన్కఁగమితవిల్లపట్టంపు టగునంచ దయించ తేజీకసఁ గాంచు వేల్పు
వేల్పుశాఖాచాయ వెలయు చక్కనితండ్రి తండ్రి నెఱుంగక తనరుప్రోడ
ప్రోడ మెరువకాంద్రఁ బ్రోచుమిఁదటిగిద్దీ గిద్దీమందలనుంచు దొడ్డబంతి
బంతిరక్కసిశానదొంతు తేర్పడుచిచ్చు చిచ్చుక న్గలవాని నచ్చుజోడు
జోడుకన్నుల సెకఁ జల్వఁ జూపు మేటి, మేటినుడివాలుఁ బాల్పనమేలుబంతి
బంతివాలె వ్రేల బలుకొండఁ బట్టుదిట్ట, దిట్టముగ నేలు నప్పురిఁ దెలివిమీఱి.

సీ. తనసుదర్శనలీల తనసుదర్శనలీలకరణిచేఁ బరదానగరిమ మెఱయఁ
దనవిక్రమస్ఫూర్తి తనవిక్రమస్ఫూర్తియనువున జగముల నాక్రమింపఁ
దనసేత్రమహిమంబు తనసేత్రమహిమంబుపగిదిఁ జిత్రాలోకపటిమ నెఱపఁ
దనకరాంభోజంబు తనకరాంభోజంబుపోల్కి నసాధ్వసామోదము లిడ

---

*మనిన.

ద్వారకాపురి నేలును దారమహిమ, మహిమలయు భారమును మహాగామమున బలీల
నతిపరాయత్తసంరక్షణాక్రియాప, రాయణుం డగునట్టి నారాయణుండు.

సీ. నిగమశిఖావద్మినీచారుహంసంబు నిరవద్యసద్గుణనీరరాశి
నిజదాసఖేదాగ్ని నిరసన†నాంభోదంబు నిర్మలకీర్తిధునీమహాద్రి
నిఖిలార్థదాననిర్నిద్రభూమిజంబు నిరుపమవైభవనిత్యవసతి
నిరవధికానందనిరుపమనివాసంబు నిటలదృగ్బ్రహ్మసురనికరనేత
యలరు ద్వారక సర్వలోకాతిశాయి, చాతురీరేఖ(హిత)బహుళాతతాయి
(సాధు)చేతనమానసపాత్రసవిధాయి, మాయిజనమాయివిబుధసన్మానదాయి

సీ. సైంధవజలమధ్యసంచార మందుట గిరిధారణోదీర్ణకీర్తిఁ గనుట
భూదారభావంబుఁ బొందుగాఁ బడయుట నరసింహవేషంబు నలువఁ గొనుట
బలిదైత్యగర్వసంపత్తి హరించుట రక్తైకతర్పణారతి నెనయుట
ఖరదూషణోద్వృత్తి కలిమి వారించుట నిజకామపాలత నెఱీ వెలుఁగుట
యుతివరస్తుతిగతుల సన్నుతిగలుగుట, నతులితంపుఁ బ్రసాదిత్వమానినునటుఁ
బూర్వపరలీలలప్పుడ పూనికొనుచుఁ, గృష్ణుఁడలరారు నధికరోచిష్ణుఁడగుచు

సీ. నెనరుఁజూపులవాఁడు గొనువానిఁగనువానిఁగనువానిఁగని నరూపొనరువాఁడు
పొసరునవ్వులవాఁడు మొనమించు మొనమించు మొనమించు జగినవల్వ నెన
[యునాఁడు
భంగ మందనివాఁడు రంగారు బంగారు బంగారుఁజాఁడి చేపడినవాఁడు
కడలినం జెడివాఁడు కడపల్లు కడపల్లు కడపల్లు మహిమంబు గాంచువాఁడు
కలఁడు లేఁడను రెండుమాటలకు మించి, వింత యగుకల్మిచే విఱ్ఱవీఁగువాఁడు
కృష్ణుఁ డనుపేర నఘు మణఁగించువాఁడు, పురుషుఁ డాద్యుండు ద్వారకాపు
[రి నేఁడు.

వ. వెండియు జగజ్జన్మాదికారణం బైన యప్పురుషోత్తముండు నిఖిల*విశ్వం
భరాభరోపసంహారార్థంబుగా దేవకీవసుదేవులకుఁ బుత్త్రభావంబున
మాయామానవశరీరం బవలంబించి యుతం డునుప నందయశోదానందకం
దం బై నందునిపల్లియందు యశోదాతల్పతల్పాయమాన నిజశిశుశరీర
పోషణుం డై నసియించుచుఁ దశ్శ్యాలంబునఁ బూతన విగతచేతనం గా
వించి శకటాసురు హరించి తృణావర్తు నడంచి నిజైశ్వర్యజ్ఞాపక విశ్వరూ

†వాఁళోదంబు—మూ. *విశ్వంభరాభరా భరోపసం—మూ.

పప్రదగ్ధనాద్యత్యద్భుతంబుల యశోద సవిస్మయానందంబుల నందించి యమ ళార్జునంబుల భంజించి బృందావనంబున గోపాలబాలకబలరామసహా యుండై గోవత్సపరిపాలనం బత్యుత్సవంగ విచారించి వత్సాసురు విదారించి బకదై త్యు మర్దించి యఘాసురు ఖండించి చతుర్ముఖమాయావినిర్మిత గోగోపవ త్సాపహరణనిమిత్తంబునం దాన గోగోపవత్సరూపంబులు ధరించి విహరిం చి ధేనుకు నుగ్గించి యమునాహ్రదంబున నుండు కాళీయోరగంబు వెడలిం చి దవానలంబుం గబళించి ప్రలంబునకు బలునిచే లయంబు ఘటింపించి గో పకన్యాసహస్రక్రీడనం బంగీకరించి విప్రభామలం గరుణించి గోవర్ధనాచ లం బుద్ధరించి సుదర్శను శాపవిముక్తుం గా వినియమించి శంఖచూడు జనుం జూడం బంచి వృషభాసురు మాయించి కేశిదైత్యు* మాయించి వ్యోమాసురు నిర్జించి మధురాపురంబునం గువలయాపీడమహాగజంబుం ద్రుంచి కుబ్జావక్రతానివారణాద్యద్భుతకృత్యంబులు నిర్వర్తించి బలరామ సహితుండై ముష్టికచాణూరుల నిగ్రహించి కంసన్యగ్రోధాది నృశంసుల హింసించి యుగ్రసేనుం బట్టాభిషిక్తుం గా ననుగ్రహించి † బ్రహ్మచారిత్వోరరీ కరణపూర్వకంబుగా సాందీపుని సమీపవర్తిత్వం బనుసరించి పంచజనుం గీటడంచి తద్దేహగతశంఖంబు ధరియించి జమునివలనం దెచ్చి గురునకుం బుత్త్రు నర్పించి యక్రూరముఖంబున గోపికల ననునయించి జరాసంధుం గాందిశీకుంగా ఘటియించి కాలయవనపరిత్రస్తమధురాపురజనావనార్థంబు వార్ధిమధ్యంబున ద్వారకానగరంబు విశ్వకర్మనిర్మాతచే నిర్మింపించి యందుం దన యోగమాయాబలంబున మధురానివాసుల నందఱం బ్రవేశింపించి ముచికుందుచేం గాలయవనుసమయుసంకల్పించి ముచికుందుం గృతార్థసార్థ వాహుంగా నభిమతించి జరాసంధుం బునర్దండయాత్రానిమిత్తక ప్రవర్షణప ర్వతారోహణానంతరంబ తద్గిరిదాహంబు గావించి బలరామ సహాచరుం డై ద్వారవతియందు నివేశించి తదనుసమయంబున రుక్మిణీనామంబున మానుషీవేషంబున దీపించు మహాలక్ష్మి లక్షణావతిం బరిగ్రహించి యాభా గ్యవతియందుం బ్రద్యుమ్నకుమారు నుత్పాదించి జాంబవతి వరియించి సత్య భామం బరిణయించి శతధన్వుని సమయించి దీపించుచు మఱియు ననేక భావసన్నుండై యుపమాలంకారంబు ననుకరించుచు ద్వితీయప్రతిభటరహి తుండై యనన్వయంబు ననుసరించుచు, నేకధర్మాశ్రయుండై యుపమేయో

* ఇచట మాయించ యనిచోఁ జంపుట. † బ్రహ్మచారికర్మోకృత్యాంగభావాజ్య-మూ.

పహ్నవాలంకారంబు హసించుచు భేదాభేదవాదవిధానంబై స్మరణాలంకారం
బు నిరసించుచుఁ బ్రకృతోపరంజకంబై రూపకాలంకారంబు ననుగ్రహిం
చుచుఁ బ్రకృతోపయోగిక్రియార్థాప్రాకృతస్వరూపంబై పరిణామంబు నా
దరించుచు రసికజనప్రతిభావిలాసగృహీతానుభవంబై భ్రాంత్యలంకారంబు
లోఁగొనుచు నిషేధవచనప్రతియోగి యై యపహ్నవాలంకారంబుఁ గా
దనుచు బహుజనపరికల్పితబహూల్లేఖంబై యుల్లేఖంబుఁ జైకొనుచుఁ
ద్విప్రకారమనోహరంబై యుత్ప్రేక్షాలంకారంబు మార్కొనుచు ననిశ్చ
యాంతంబై సందేహాలంకారంబుఁ దోడుకొనుచు మహావాక్యప్రతిపాది
తైకత్వంబై నిదర్శనాలంకారంబు విడంబించుచుఁ గవిప్రౌఢోక్తివిషయం
బై యతిశయోక్త్యలంకారంబుఁ దిరస్కరించుచు సవర్ణ్య‡తవర్ణ్యంబై
ప్రతీపాలంకారంబు నిందించుచు బింబప్రతిబింబభావాపేతంబై దృష్టాంతా
లంకారంబుఁ బరీక్షించుచు హితాహితతుల్యవృత్తికంబై తుల్యయోగితా
లంకారంబు నాక్షసేయుచుఁ బ్రసిద్ధాధిక్యవిలసితంబై వ్యతిరేకాలంకారంబు
వంక లెన్నుచు సమాహితసార్థముక్తినిలయంబై సహోక్త్యలంకారం
బు నాక్షేపించుచుఁ దత్ప్రతిభటశబ్దార్థసంసేవితంబై వినోక్త్యలంకారంబు
ననుగమించుచు వర్ణ్యాంతర†సమాక్షేపాధిష్ఠానంబై సమాసోక్త్యలంకా
రంబు నుల్లసం బాడుచు సద్భావరమ్యంబై పరికరంబుఁ గినియుచు నా
నార్థనిధానంబై శ్లేషాలంకారంబుఁ జౌకసేయుచుఁ బ్రస్తుతకార్యప్ర
త్యాయనసమర్థంబై యప్రస్తుతప్రశంసాలంకారంబుఁ జౌకళించుచుం
గార్యానుమేయకారణభావంబై ప్రస్తుతాంకురాలంకారంబు నవఘళించు
చు వ్యాప్తిసముల్లసితంబై యనుమానాలంకారంబు బెదరించుచు విశేష
భావగమ్యంబై పర్యాయోక్త్యలంకారంబు విదళించుచు *విధినిషేధవచ
సమూలంబై నిషేధాలంకారంబుఁ బ్రతిషేధించుచుఁ బరిహృతవిరోధం
బై విరోధాభాసాలంకారంబు విరోధించుచు నకార్యసంబంధంబై విశేషో
క్త్యలంకారంబు నవమానించుచు నకారణకార్యసంగతంబై విభావనా
లంకారంబు నిరోధించుచు విలక్షణకార్యోత్పత్తిమంతంబై విషమాలంకా
రంబు బహూకరించుచు విచిత్రప్రయత్నసంబంధి యై విచిత్రాలంకారం
బుఁ బోనాడుచు సూక్ష్మోదారంబై సూక్ష్మాలంకారంబు మన్నించుచుం

‡ తావర్ణ్యంబై-మూ. † సమాధ్యాపాధిష్ఠాన-మూ.

* విధ్యలంకారవిషయ మిందుఁ లోపించినదేమో.

‡గారణమాలాలంబం బై గుంఫాలంకారంబు ఘటించుచు గృహీతముక్తిం బై యేకావళ్యలంకారంబుం గనుచు దీపకై కావళీయోగం బై మాలాదీపకంబుఁ గైకొనుచు నుత్తరోత్తరగుణోత్కర్షం బై సారంబు వెలయించుచు మఱియు సుపాదానలక్షణలక్షితం బై జహదజహల్లక్షణావ్యాపారద్వయంబు జయించుచు వృద్ధి*నిష్ఠాపదసర్వనామస్థానం బై సంస్కృతశబ్దానుశాసనంబు ననుశాసించుచుఁ జతుస్సాధనాధిగమ్యం బై ప్రమాణదర్శనంబుఁ జుంబించుచు, నిశ్చితవేదార్థం బై వాక్యశాస్త్రంబుఁ గేలిసేయుచు సద్విత్వం బై ప్రాకృతవ్యాకరణంబుఁ గారించుచుఁ బ్రత్యయసులభం బై ఛందంబు నపలపించుచు స్థిరప్రాణ్యుపకృతిపదం బై వికృతివ్యాకరణంబు నపహ్నవించుచుఁ బ్రకృతివికృతిసంశ్రయం బై మహానాటకంబు నదరించుచు నమితం బై గద్యకావ్యంబుఁ గాకుపఱుచుచు సువృత్తావృతం బై చంపూప్రబంధంబు ననుబంధించుచుఁ గళాస్వరసహితం బై గాంధర్వవిద్యం గంపించుచు నస్తోకహస్తలక్షణమధురం బై భరతంబు గనికరించుచుఁ దనరూపంబు మిగుల వెలుంగ ననముండేని సముం బై యుదరుం డయ్యు నదరుం బై యురిభరణప్రవీణుం డయ్యు నరిహరణప్రవీణుం బై నవిశేషుం డయ్యు నవిశేషుం బై యుమానుం డయ్యు సమానుం బై యుగదుం డయ్యు నగదుం బై వనవిహారశీలుం డయ్యు ననవిహారశీలుం బై సోదయుం డయ్యు ననుదయుం బై శేషి యయ్యు నశేషి యై యహీననిద్రాముద్రుం డయ్యు నిద్రావేశరహితుం బై యసన్నుం డయ్యును సన్నాధారత నెఱయుచు లోకబాంధవుండు గావునఁ గమలాలయామోదఘటకత్వంబునం దమోహరణపాటవంబునఁ జాటిల్లుచు స్వర్ణవిధుండు గావునజగదాహ్లాదకరత నమలినతారావళీమనోహరతం బ్రవర్తిల్లుచు నమవర్తిగావునం బ్రియాప్రియతుల్యయోగదండధరత ధర్మనిర్వహణధురంధరత నాలంబించుచుఁ గాలుష్యంబు విస్థానపరిత్సరజ్జలకుపితాంగనాహృదయంబులయంద పదనియమాభావవర్ణ శైథిల్యంబులు ప్రాకృతవ్యాకరణంబునంద యసృష్టాలంకారత సురతవ్యతిరిక్తముదితాధ్వనికావ్యంబులయంద విరాగత చుంబితకాంతాధరంబులయంద యసుందరత్వంబు మధ్యమకావ్యంబులంద నీరసత్వంబు వజ్రాదిమణిచిత్రకావ్యంబులంద నిరర్థకత్వం బపుష్టపదంబులంద యుకశావత్వంబుద్రుత ప్రకృతులయంద వక్రత కాంతాధాలాలక శరవిశే

‡ ఇందుఁ గారణమాలాసంధికబ్దములు కాఱుమా ఆయినవి. *శిష్టాంమా.

పార్థివపుత్త్రులయందఁ బిప్పలాహారవర్ణాశ్రమధర్మప్రవృత్తియందఁ గఠిన
తలలనాటకటకటిపటంబులయందఁ నీరసకావ్యతర్కోక్తివాదంబులయందఁ
ప్రదోషత రజనీముఖాసంస్కృతంబులందఁ దుర్గభేదంబు శ్లేషయందఁ వృ
త్తిభిద యలంకారశబ్దమునంబులందఁ నిర్దయత మదనకదనకదనంబులందఁ
స్వపక్షాభావంబు కేవలవ్యతిరేకహేతువునందఁ దారిద్ర్యంబు మృగతృష్ణా
మృగేక్షణామధ్యంబులందఁ గళంకంబు కళానిధియందఁ జాంచల్యంబు చం
చలాక్షీకటాక్షసైంధవఖురాంచలంబులందఁ దుర్వృత్తి దుస్సహ్యచాపంబు
లందఁ దుష్ప్రసాదంబు మేఘావృతదినంబులందఁ దుర్గుణాశ్రయంబు సురత
భిన్నహారంబులందఁ దుర్హితభయంబు పాతాళంబునందఁ దుర్ఘటత్వంబు వీణా
కలకలవాద్యభేదంబులందఁ మానభంగహేతుత నాయకకృతనాయికాచర
ణపాతంబునందఁ బరతంత్రత సముద్రతరంగంబులందఁ దుర్నిబంధ
నంబులందఁ దుపాత్రత యుపరతి నాట్యరంగస్థలంబులయందఁ మిథ్యావాది
త దుర్వ్యైతవాదులందఁ దుష్ప్రకాశత గుప్తనిక్షేపాగ్నులయందఁ విశ్వత
భావంబు ప్రాకృతాంగ్రభావలయందఁ సమాధి పదబంధయోగీంద్రమాన
సంబులయందఁ మెలంగ సకలజనులు నగ్నిహోత్రులు లయ్యుఁ
దాపకారిత్వ మెఱుంగక చంద్రముఖీనాథకరు లయ్యుఁ గళంకులు
గాక రవిధారి సాఖ్యదయు లయ్యు నస్తంగతిఁ గొనక మేరువులై వసి ను
స్నతు లయ్యుఁ గాఠిన్యంబు గనక పయోధిచెలువున గాంభీర్యరత్నాకరం
బులు గాంచియు భంగంబులు దెలియక కుబేరువమువున సర్వసంపన్ను ల
య్యుఁ బరాశ్రయంబు సేయక యింద్రువైఖరి నిరుపమభోగశాలు లయ్యు
దృష్టిభేదంబు లధిగమింపక యనుపన్నభేదు లై యనుగతమోదు లై
యప్రస్తావవాదు లై యాశ్రితసాధువాదు లై యనురసప్రసాదు లై యు
త్కృష్టయావాదు లై యతిశయితవినోదు లై చెలంగం బరిపాలనంబు సంభా
షుటించు సమయంబున.

—: కథాప్రారంభము :—

క. చక్కలదోరకళ కిది యక్కమ్మక్కనదే యుంత చెలువ మవ్వక్కఁ యనం
జక్కఁదనంబుల కుప్పగు, నొక్కవరారోహ్క్షి రవిరమాఖ్యన యలరున్.

క. అందముగల తలిరాస్త్రుల, మందానందమునఁ జెనుప మందిరమునఁ గా
ళిందీనాసుకఁ జెలఁగ న, నిందితయమునాతరంగిణీసోదరి యై.

వ. ఇట్లు పెరుఁగుచు నబ్బాల తనశైశవంబున.

సీ. చెలులతోఁ బరివేషములు మేలుతనబొమ్మరిండ్లుగా బొమ్మపెండ్లిండ్లు సేయుఁ
దారకాగ్రహావళితరుణులతోఁ గూడి యొప్పుగా వెన్నెలఁ బువ్వు లాడుఁ
దనదారి సయ్యంగ్రధనువులపై నెక్కి యింతులతోడ నుయ్యేల లూఁగుఁ
గూర్పుకన్నియలతోఁ గూడి కుంభంబునఁ గోమరొప్ప గుజ్జనగూళ్లు వండు
*మొగులుచాటున దాఁగిలిమూఁతలాడు, సప్తఋషిబాలికలతోడ సరసమాడు
నంచబోదల కెల్ల నాట్యములు గఱపు, బాల నవశైశవారంభవేళలందు.

ఉ. జలదముమాటునం బొలిచి చాన మెఱుంగయి మిన్నువాఁకయం
†చలమువదిల్చి యించయయి, చంద్రుబింబంద దదీయరేఖ నై
మలయమున బుప్పొడిఁ గేదులమాటునఁ గల్పకవల్లి లీల నై
లలిఁ గిఱుదించుఁ దోడిచెలుల న్నతి ‡దాఁగిలిమూఁతలాటచున్.

క. నీలాభగవత్యంశజ, బాలిక బాలారవిందపంక్తులు దిశలం
జాలం జాల రచించును, లీలాశ్రమపడుచుఁ? దనమునేఁజూపుగర్విన్.

క. దిన మొక్కచాయఁ బెరుఁగుచు, వనజాయతనయన చూడ వన్నెదనర్పన్
మనసిజుఁ దాకింపఁగ నవ్వినవనదీసిన పసిఁడిబొమ్మచందము మెఱయున్.

చ. మదవతి వాక్యపద్ధతి సమంచితరీతి ఘటిల్ల వర్ణముల్
పదులు గణింప నైదు నొకపట్టున నొక్కొకచోట నాలుగే
పదులు వసించు నొక్క యెడఁ బాయును నాల్గు లిపుల్ గ్రమాన్ క్రమం
గదిసి మెలంగెడుం దెలియఁగాఁ బదియు న్మతి నాల్గువర్ణముల్.

క. వైదర్భిరీతి నెచ్చెలి, వైదర్భీరీత్యుదీర్ణవైభవరసధా
రోదారకవిత యెట్లు ప్రమోదావహ గాదు రసికపురుషుల కెల్లన్.

క. పదచిత్ర శ్లాఘచిత్రత, లొదవినకవితయు విచిత్రమొగిఁ గనుపట్టం
బదగతుల సోపమం బై, యదినిరుపమ ముగుచు మెఱసె నల్రచుతురాస్యా.

సీ. సుప్తిఙ్వ్యాకరణసంశోభితత్రివిధశబ్దంబులు దోషసర్వస్వ మెడల
శయ్యా సముచ్చయ పర్యాకశుద్ధిగఁ ద్రివిధగుణంబుల రీతు లమర
వృత్తులు చెలువార వివిధరసాంగపదవర్ణసమాసవస్తు లొదవర
వ్యంగ్యంబు ముఖ్యమై యమర శబ్దార్థవైచిత్రివిశేషము లెన్నదగుల
వాగ్గులం గైవకవిత చెప్పంగ నేర్చెఁ, బ్రాతిచనుపులప్రౌఢగారాపుఁబట్టి
విమలతత్త్రివిహాధుపిన్న యయ్యును, కవినుతులు కవితనుభుతయుఁగాంచఁగలదె.

* కొంగుచుమాఁతలాడు-మా. † తెరచలనమునీర్చి-మా. ‡ దాగిలిమూఁతలాడుచున్.

సీ. సంతతసన్మార్గసంచారిణిగఁ జేసి పారసారసహంసవ్రజంబు
వీణాక్వణత్పాణి వాణి యంతర్వాణి వాణీవిశేషసర్వజ్ఞఁ జేసి
బంధురగాంధర్వపాండిత్యనిధిఁ జేసి విమలాశ్వవదనసాధ్వీజనంబు
సర్వభారతశాస్త్రగర్వితఁ జేసి రమితగీర్వాణపర్వాబ్జముఖులు
కల్పితానల్పసంకల్ప(కావ్య)కథల, లలితకీర్తులు మీఱఁ గల్పనలు చేసి
దిక్కై సద్విద్యమునిసతీతిలకకులము, వెలయఁ గాళింది సబ్బాల్యవేళయందు.
సీ. ఉదయవేళల వాణి యురుస్మృతిబహువృత్తిబోధకగ్రంథము లొప్పనఁగ నేర్పెఁ
దరువాతి యొక ధరాధరరాజనందన మహితాగమోక్తమంత్రములు దెలిపెఁ
దాఁ కిపిమ్మట రమాతరళాక్షి రత్యలంకారశాస్త్రములు ప్రౌఢముగ నేర్పె
నెనెనెడ రశ్మిత నెసఁగు పన్నగరాజు కన్దరహస్యంబు చక్కఁ దెలిపె
గౌతమవ్యాసకణచరకపిలకాశ్యపులు స్వనిర్మితదర్శనంబులు నొడివిరి
మూఁడుమూర్తులముద్దు యాప్రోడ తండ్రి
యూరకమునఁ బ్రోదిగాంచు నియ్యబ్జముఖికి.
క. చదువులగని కన్యామణి, చదువులు గ్రహియింప నేర్పు*సవిశ్రుతనుఁ జూడఁ
జదువులు సాకల్యంబుగఁ, జదివె ననుచు వక్కణంబు చలుపఁగవలెనా.
వ. అంత.
మ. గణుతింపన్ స్మరజీవనౌషధి యనంగ బ్రస్తూతంత్రాంకురా
ర్పణపర్వంబన హాళామద్రైవతసపర్యావాహనాకారణా
షణ మస్త్రజగత్త్రయీవివశకృత్సమ్మోహనాస్త్రంబు భూ
షణసాకల్యసమానవేష మయి యౌవనం బొప్పెడిన్.
క. ముంగురులరంగు లలనాకు, నంగనపాలిండ్లు మిట్టలై కనుపట్టెన్
అంగముల మెఱుఁగు లెక్కెను, శృంగారముతోడఁ జెలికి సిగ్గును గదిరెన్.
సీ. నానాఁట నవయౌవనంబుఁ బూఁదోఁటలో రహించు మదనాంకురంబనంగ
ననుపమనవయౌవనారంభజలరాశి లలిఁ జేరు పవడంపులతిక యనంగ
సరసలావణ్యవల్లీకాలఘునవాటి రంగుమీఱిన ప్రసూనము గనంగ
సలలితప్రాయంపుసానఁ దేటి లసించు ననమానుమధునవమోహనాస్త్రమనంగ
బాలశశిరేఖ దినదినంబు పోలి నెగడి, మెఱయఁ గళలంతకంతకు మిక్కుటముగ
వరుస సంపూర్ణభావము వహియించె రమణి, నవతరాగఁ గాళింది నవయౌవనాగమమున.

---

*పరిపతితము-మా.

మ. తెలుపై బాల్యము వోవ బాల యుటిదీప్తిం జూడఁగా నొప్పె వా
తెలుసొంపుం గటిపెంపు మేనుబగి యుద్రిక్తస్తనోన్నత్యము
న్నలినంబున్నదటీను పాదములరమ్యత్వంబు నాను లేమిం గనన్
౦బివాయన్ జళిపింప నమ్మరునిచే నొప్పారుభుగ్నం బనన్.

సీ. కుటిలప్రచారము ల్కుంతలంబులఁ జెందెఁ జపలభావము నేత్రసరణిఁ జేరెఁ
బంకజాంగత్వ మేర్పడ ఫాలమున నుండె నతిరాగవిలసనం బధర మందెఁ
గఠినత్వమెల్ల నొక్కటఁ గుచంబులఁ జెందెఁ బట్టుమీఁజమి నిలంబమునవిలిచె
కలుము తెలుఁగకుల్ గానఁడిఁగొ వసించె జాడ్యంబు పదవులజాడనమరె
ముటిప మెల్లను సిగ్గులో ముడిఁగికొనియె
*గుప్తిఁబొంగడు యులనాభిఁ గూడికొనియె
నెలంత తన బాల్యచేష్ట లన్నియుననఁ దన్ను
బాయకుండఁగ నొప్పె యౌవనమునందు.

చ. అలరువసంత మబ్బినపు డానొకకొన్నిదినంబు లింతె మా
కలుకులు నవ్వునున్నమణిగైకొనఁగా మని పల్లవంబు లా
జలజదళాక్షిపాదజలజంబులు గైకొని పూజనల్పు న
య్యలరు లనాఁగఁ బాదనఖరాంకురము ల్గనుపట్టు నింతికిన్.

క. జిగి దప్పి చుక్కఁగను రా,మగుడపడనఖాళితోడ మార్కొనలేమిం
బగ లుడిగి యుండుటం గద,గగనములో దాఁగి కేయు గననగుఁ బిల్లన్.

గీ. నిలుక దెలుఁగని చిగురాకునీట దెంత,జాపడిన పద్మరాగమ్ము రాణ యెంత
పొగనుఁగెంటావురలసొంపుచూ అక్కొన్న,వనితపదములతో సాటివచ్చునెట్లు.

చ. ఎడసినకాండసంపదల కెంతయు స్రుక్కుచు వాడు టంది తా
రుడుగని మేఁతకోతలకు నోర్చుదొన ల్కలమంపుగర్భముల్
జడిమ వహించెఁ గాన పతిజంఘులతో సరిగాఁగ నేర్చునే
జడమతు లైనవారలకుఁ జిక్కఁగఁ జిక్కనె సద్విచారముల్.

క. సరిసిజలోచనజంఘల, సరిపత్తు మటంచువచ్చి శరములపాలై
యురుగడలఁ గట్ల పాల్పై, శరధులు కడు నోగిలెఁ దగనిసాహస మగునే.

క. వ్యూహనపదమై మాఘుర్యా,స్పదమై చెలిజంఘు రసము చాలఁగఁ జలుకన్
వ్యూహసదమై మాఘురా్య,స్పదమై యులకాను రచనపడుపు దలిర్పన్.

*గు బెలుఁగమి—పా. †యమస్తోల్గామని—పా. సమకొన్నాఁడగా ?

క. పారశీక పరప లెపలక, పరపల్లవవితతితో డ*వర్తింపకె యు
ద్ధరపైఁ బడి తల్లక్రిందై, పఱఁగిన సరిరాదు రంభ పదఁతితొఁగులతోఁ.

చ. తలవిరియుంగఁ బోసికొని తద్దయు నాళులపాటు దోఁచఁగా
జలముల నెవ్వఁడు న్నిలిచి సర్వశరీరము భూతిలిప్తమై
వెలయఁగఁ బార్లఁ బాలుఁగొని వేసరకెవ్వఁడు మాచ దాఁ దపం
బలవడఁ జేయుచున్నయది యర్కసుతోరుతులాఁ ఫలార్థతఁ.

క. అతిమృదు వగుపతియూరుల, నతిక కినపుఁగరికరంబు లారసి చూడ
స్మృతి దాదమ్యోఁ బ్రతీపము,హింత మల్లా నుసమ నుదువ నిలఁబ్రాఙ్గులకున్.

గీ. పూర్వపరరూపమంజిమసూక్తిఁ గాంచి
చెలువకటి పాణిపయుంబుచెన్నుగాంచుఁ
బృథ్వి నిపులాతివ్యాప్యసద్వ్యాప్తి వగుచు
వేదపాదం బనా మది వేడ్కఁ జేయు.

క. నీల తానాల నయ్యాలి, నీలాలక పిలుచుచుచిన నిర్జించె నిలక
వేలాతిగసర్వాంగ,శ్రీలక శ్రీగలిచె నవతిచిట్టగ మమరక.

సీ. దిరదిరం దిరిగెఁ† గుమ్మరసారె రవిజాలిపిలువుచుతో మురిపంబుఁ జెఱఁగవచ్చి
సట్టెటఁ బడియె మానక సైకతంబులు చెలిజఘనంబుతోఁ జెనకవచ్చి
బలుగిరిదుర్గంబుపా లయ్యె ధారుణి పైదలికటి సరిపడఁగ వచ్చి
కాకాపిదులఁజొచ్చె దోరంపుటద్దముల్ పొలఁతిశ్రోణిశ్చాయఁ బూనవచ్చి
గండ్లఁబడిపోయె నరదంబుగండ్లు మొగుక
కాంచికాస్థానగరిమంబు గనఁగవచ్చి
పరుసనిమమత్వములు స్రూనుపాటు తమకు(?)
దలఁపనివి(లేవు) బాలానితంబమునకు.

క. అరుదైన చక్రవర్తిత,సరసుల నహావనతి గలదు చాలుదు మనిదాఁ
కరము భ్రమంపడి తిరిగెడు, దరుణీమణినాభిసదృశతకు సుళ్లెపుడున్.

క. లలనామణిపక్షంబునఁ, గలిమియు లేమియును నెఱుఁగఁగానినదుము దాఁ
గలదని తెలియఁగఁజేసెన్,బలునాథిగమ్యారంబు పరిస్ఫుటంబై.

క. గూఢాగూఢస్వార్గ్యము,రూపిం గనికనము లమరురుచులు దనర్పం
బ్రౌఢపయోధరమధ్యము,ప్రౌఢులమతి నమ్మదం బహార మొనర్పున్.

*వర్తింపక—మా. †ఖుఁగిరాక—మా. †కుమ్మరసానె—మా.

ఉ. ఆనమణీశిరోమణికి వాఙ్న్త్రియుగాంతరసీమఁ బుట్టె శృం
గారరసంపుజాలవడిఁ గానఁగవచ్చెను ముద్దుగుల్కు నూఁ
గారదవి నిల్వఁగా నయినయొప్పు దలిర్పఁ గనంగ నొప్పు చూ
ల్వారెడు నాభిగహ్వర మయూరత మృగేంద్రకరూపవైఖరిన్.

క. అరయంగ మనమునకుఁ దివియుం, బరమాణువుఁ గలదటంచుఁ బలికించిన వే
హారిమధ్యమమును సంశయ, పరమూల్పద మొంటనొప్పు పాటిలు సుషమన్.

గీ. చారుతర మైన నాభిశృంగారసరసి
రసము పెల్లుబ్బి కుచమహీధ్రములనంటి
పాఱుమార్గానుజాలు పైఁ బరఁగుచున్న
కరణి లసిల్లుచె మువ్వళులు కలముఖికి.

మ. లలితశృంగారరసప్రవాహ మొనరన్ లావణ్యవల్లాగమా
కలనోద్యాతవళీతరంగములు పీకం దాఁకి వెల్లుబ్బను
జ్జ్వలతేజోమయబుద్బుదద్వయము నోజన్నించె నయ్యింతి మే
ల్వలిచందోయి నెఱుంగు లుల్లసిలు భాస్వద్భావహారాంతమై.

చ. అరయఁ ద్రివేణికాజల మనంగఁ దనర్చగ జవ్వనంపు మే
ల్సిరి కను నించి దింప నొగి జెవ్వ(గు)పైఁడి పవంట్లు గుబ్బ లొ
నురవడి డించు నోఁ దొడరి నొప్పెసు జాలసంగాన నయ్యెడు
న్వరహారినీలముక్తికసువర్ణనిబద్ధవిభూషణప్రభల్.

క. అప్రకృతభూధరాదుల, కప్రకృతం బయ్యెఁ జెలువయుబ్బుపుగుబ్బల్
అప్రకృతతయునుబ్రకృతత, యాప్రకృతభుజమ్ము దోయి నెనయుఁ గ్రమమున్.

చ. కలయఁ బ్రసాద మొప్ప నధికస్ఫుట మై మధురత్వ మొందఁ గే
వలపరుషస్వభావకటుబంధము మీఱి పదస్థభూషణా
వలులు దలిర్ప సర్వరసవాసితఁ గావ్యమునాఁ జెలంగు న
చ్చెలిచనుదోయి క్లిష్టతనుఁ జేరని మానమునన్ విసంధితన్.

క. ఉనుకుచభూధరపతికిం, గరిఘటములు మిత్రమయ్యెఁ గవకగలకముల్
పరికింప సమతఁ గైకొ న్న, సరులును పక్షభావ మందె వరుడు తలంపన్.

క. అరిగజకటదారణమున, నురుసుకుమారకీర్తి పోషణోదారతచేఁ
బురణించు మొనలు సూపుచుఁ, దరుణీవక్షోజభూమిధరరాజ కముల్.

ఉ. శంక రయుకింత లేక చెలిచక్కని బాహువు సాటి కేగఁగాఁ
బంకముఁ జెంది కంటకులపాలయి లోఁ బలుతేమఁ జొచ్చె గాఁ

బంకేజనాళి లట్లగుట వాని హరించు శుచిత్వవృత్తిచేఁ
గొంకక సత్ఫలంబు గొను కూఁకిమిఁ గల్గినమాంసరాజియున్.

చ. వననిధిఁ బుట్టి సన్మణినివాసము నై హరికేలు పట్టి యా
ధనపతియిల్లు సొచ్చియు ముదంబున మంగళసూత్రవైభవం
బునఁ దనరార నైతి నని పూనిక శంఖము చామకంఠ నై
ఘనత వహించి కాంచు మణికాంచనమంగళసూత్రసంపదల్.

క. నిటలాక్షుఁడు మూలంబున, నట హరిపత్రంబుమీఁద నమరుటకతన
స్ఫుటఫలము ఫలము గాంచెను, బటుగతినియింతిచుబుకభావముఁగొనుచున్.

చ. సరసిరుహాక్షిదంతములసాటికి వత్తు మటన్నఁ గుందము
ల్విరియునుగా నిరంతరము వేసవి వీఁకటిబందిగంబులం
జొరఁబడి వాడుఁగా మిగులసూత్రముల న్వరిగట్ట నుక్కుఁగా
పోరిఁబోరిఁ గందుగా నెఱయ భూరికుచాంతరదుర్గసీమలన్.

సీ. *అక్షయంపుగుణస్ఫూర్తియు మరెవేని, ఛిద్రములులేనిగుంభంబుఁ జెందవేని
తరణినందనముక్తులదంతపంక్తి, యాభిరూప్యంబు గాంచు ముత్యాలబంతి.

ఉ. పంచము లంట మే నిది యపాత్ర మటంచు వనాగమాంతశా
ఖాంచలవృత్తి నై చివు రుపాశ్రితమాధవసంగతైకర
క్త్యంచిత నై వధూటిమధురాధరతం జని చెందుటం గదా
కాంచెను సద్విజస్మపరికల్పితసంతతసంగసౌఖ్యముల్.

సీ. జలవాసతపమై(న)జలజంబులకుఁ గళాధరునిరాకకుఁ బ్రమోదంబు లేమ
లలి నట్టితప ముత్పలంబున కగునేని మిత్రవైముఖ్యంబు మిగులుచుండఁ
గలదు భిక్షావృత్తి గండుఁదుమ్మెదలకుఁ బోయిన్వె మెన్నఁడుఁ బోయకుండు
గగనస్థితివ్రతం బగుచకోరంబున కెన్న దోషాకరునింపు గదురుఁ
గాన చక్కని కాళిందికన్నుఁగవకు, నెన్న నివి సామ్య మేగతి నెనయఁగలవు
ఎట్టికష్టంపుఁదపమైన నిలవిగుణత, గన్నఫలమిచ్చుననుమాటగలుగు టిల్లు.

గీ. విదులబంధవరాలోకనిప్రవిహార(?),లమలమాధుర్యరసవైభవాస్పదంబు
లగుచుఁ జెలువారుకాళిందిసోగనుఁగన్ను,లన్నలోతమ్మిలోయవిదమ్ములకు.

సీ. చానకన్నులతోడిసాటిఁబూనఁదలంచి బ్రమసి బేడిసలు గాలములఁబడియె
కలువయన్నులతోడిచెలిమి సేయఁగవచ్చి పొందమ్మిముత్తములుబ్బరదబడియె

* యక్షయ్యగుణస్ఫూర్తి — పా.

ముదితచక్షులతోఁడ మురువు సూపఁగవచ్చి కల్వలు నీళ్ల(లో) మున్గఁబడియె
మానిని నయనయుగ్మంబు జోకని లేటికొదమకన్నులు భీతి బెదరువడియె
రమణీరమణీయతరవీక్షణముల చేత, బూనఁబోవుచు మదిరంబులూఁగఁబడియె
పోలఁతి చూపుల చెలువమ్ము పెఱుఁగు లోలయఁ
గోరి తేఁటులు బికిరంపుఁగూడు గొనియె.

క. చన్నుకమునుపున్నఁబుప్పనుసరవిఁగూడ్చి, యింతిఘ్రాణంబునకు సాటి యెనయలేక
వనితనంతంతకునుదలవంపుగాఁగఁ, బంధుటలుచూడ మే ధరామండలమున.

ఉ. ఎకుట మెలంగువన్నె పోక యింపుక కన్పడనీని సైలతో
నవనునఁ బెట్టు తెల్పులకు నబ్బదు నిల్కడ లేమ మార్దవం
బిది కొలఁగొన్ను జన్మ మని యెంచి రతిప్రదదర్పణంబు ల
మ్మదవతిచెక్కు లై మెపుడు మానని చేట న్వృథుత్వముం గొనున్.

క. నవనవరోచిర్నిచయ, ప్రవణము లగుకుందరదన శ్రవణంబులకు
న్నవ తనుచుఁ బల్కుఁ దగునా, నవరసు సరిగాక మెలఁగునవసంఖ్యనిలన్.

చ. చెలి చెలువంపుఁగన్ఘములశ్రీ హరియింపఁగ నేల వచ్చె శ
ష్కులు లకటా వివేక మొనగూడక యయ్యపరాధ ముల్కటం
బిల నొనగూడె వాని కది హేతువుగా జను లెల్ల నిప్పుడున్
పలపలఁ గ్రాఁగునూనియులఁ జాలఁగఁ జాలఁగ ముంచి మెత్తుటల్.

క. కలకంఠిమృదుకటాక్షా, చలరమ్యద్యుతులు నిండు శ్రవణద్వయి రమ
ప్పులు నిండు*చీరసంబున, విలసిల్లెడుకూపయుగళివిధముం గొనుచున్(?)

చ. జలమునుపద్మనీలజలసంభవస్ఫటికరవఖండకీటవ
ద్భ్యలిహారిణాక్షిమీనహరిణాంకపతత్రుల దృష్టిమాత్రనే
తొలఁగఁగఁజేయుఁ గన్ను లని తోయజనాభి నవాభ్యసంఖ్యల
న్నిలిపెను బార్శ్వయుగ్మమున నేర్పున నా పతిపిను లింపగున్.

ఉ. తియ్యన కాని యొండు మతిలే రొకయింతయుఁ గానరాదు నే
నయ్యలివేణికన్నెమెలయుందముఁ జెందనటంచుఁ జప్పనై
దయుయ్యన బెండు గై కొనుచు నుండు మనోజునిచేతిసింగిణీ
మొయ్యెడఁ బిల్లపిల్లతెర ముంచుక రోనియుఁ జేగఁ జెందెనే.

క. కనఁ గన మిగిలెడుమధురిమ, గనఁ జెలికన్నెమలతీపు గావక మరుచే
వనవెజకుమ్లు ప్రాణము, గనఁజాలక కాదె నిలువుఁగన్నులుపడియెన్.

*చిరసంబున—పా.

క. పున్నమనాఁటినిశాపతి, కన్నియ నెమ్మోముసాటి గనలేక కదా
సన్నము నగుఁ దజ్జయంబును, మిన్నాఘాలంబు గాంచు మెఱుఁగులబలిమిన్.

ఉ. తమ్ములమేలు పూనమిని దక్కుల వెన్నెల మేనుసోఁకిన
న్నిమ్మపహీంకమిం గలుగునింద తొలంగఁగ నిందుఁ జందురుం
డెమ్మెలతెమ్మియుం జెలువయుంఘ్రులనెమ్మొగ మౌనుఁ బూనెఁ గా
తమ్ములమేలు మేల్వగనుఁ బాలుదు లేనగు లేఁతవెన్నెలన్.

గీ. నవతనుగ నఁడదమ్ముఁ బూర్ణదోషాకరుండు
బహుబుధాగ్రస్తజలజముల్ ప్రతిముకావు
పరిహృతాశేషదోషమై భవ్యకాంతి
వైభవము గాంచు నెచ్చెలివదనమునకు.

క. ఎన్నఁ బ్రతిబింబభావా, పన్నం బగు ముకురమునకుఁ బోటిలు నేలా
*గన్నన్న సమరిబింబత, గొన్న వికర్తనతనూజనాసబు మొగముతోన్.

గీ. కాంతివాహిని యగు భానుకన్యమోము
జిగి గొలుకించుక యుప్పుగాఁ జెంది దియుగ్గ
కేయి చెలువొందె యది దీర్ఘలేమిఁ బోదము
పాపము కళంకమై పిదపఁ బోయుచుండు.

గీ. బహుళపక్షపాతభావితుఁ డైనట్టి, చందమామ జముఁడు సాటి యగునె
సమతఁబూని శాస్త్రసర్వస్వవిదురత, మెలుచుండుచెల్వ వక్త్రమునకు.

చ. పగలిది కేయి నాక మతి పక్షవిశేషము గాంచ కెప్పుడుం
జగులు మాహాలాదయున్నరణిఁ దార్కొను నక్కనికార్యపట్టమే
ల్వగసులనెమ్మొగంబునకుఁ జొప్పడునే బరి యంచుఁ బల్కఁగాఁ
దోగచలికాని దోషములు దూఱఁగొనంబానిఁ గళంకభావితున్.

క. కనఁజనిమె ముకుర మిందుఁడు, గానసవ్యంజనిమె మాఱుకొన్నంజనిమెన్
పవళంబు గాని నెచ్చెలి, గొనబులనెమ్మోము సాటి గొన విశ్వగతిన్.

గీ. అమరు బింబానబింబైక్య మరసిచూడ, నరుసుబింబానుబింబైక్యవృత్తి
కంబుకంధరముఖదర్పణంబుతోడ, నైక్యమొనగూడెఁ బ్రద్యున కబ్బురంబు.

ఉ. సాటికి రాని నీలములు సానల రాపడెఁ బోఱుఁబోయినై
తేఁటులు పోదె మేసములు దినల మొల్లలు (పట్టెఁ) జామరల్
గాటపుఁదెల్లఁబో బావడెఁ గప్పడెఁ బల్వగఁ గేకిపింఛముల్
బాటలగంధికొప్పుసిరిప్రాభవ మెన్నఁ దరంబె చూడఁగన్.

*గంగన్న సమరిబింబి—యూ.

గీ. అఖిలసుమనఃకదంబకాభ్యర్హితంబు, సీరజాస్త్రతనూభవసేలకబరి
దానినవతంచు నేగతిఁబూనవచ్చు, జగముకై సీరములు మోయుజలవహంబు.

క. అమరెడుకీల్జడ స్రగ్ధర, కొమరుపుగులు పిఱుఁదు దలఁప గొనబగువిపులే
క్షమహీయతనువు చపలే, రమణీమణి యారవృత్తరత్నాకరమే.

క. చెలమా సుధ కధరము చం, చలమా కనుదోయి కుచము చాలితకనకా
చలమా వైపుల్యజితా, చలమా జఘనంబు ఘనము చానకు నెన్నన్.

క. రాకాచంద్రుని నగు నా, రా*కాంతముఖమ్ము కెంపు రాకావికి మే
రా కామినియధరము చిగు, రాకా పాదంబు సురుచిరాకారమునన్.

క. †నాకము నగుఁ గానన్మై, నాకము(జగి)గుబ్బ యలపినాకము బొమ యా
లోకముల నందతి హారిణా, లోకము నిందించు నౌర లోకము మెచ్చన్.

క. ధరమా కుచ మాబలుఘన, ధరమా నూఁగారు ‡నీరదాయకధారా
ధరమా కచంబు స్వర్ణవి, ధరమాధరమా మెఱుంగు ధరణిజఘనకున్.

సీ. ఇంపారుకీల్జడ యింద్రనీలముఁ జేయు మధురంపుమోము పద్మంబుఁ జేయు
ముత్యాలసరిఁ జేయు ముద్దురదశ్రేణి రుచిరంపుమోవి విద్రుమముఁ జేయు
శంఖంబుఁ జేయును జక్కనికంధర గుబ్బలు బంగారుకొండఁ జేయు
భూమిచక్రముఁ జేయుఁ బొందైన జఘనంబు తనరుమధ్య మ్మనంతంబుఁ జేయుఁ
గలికిపాదంబు పద్మరాగంబుఁ జేయుఁ, జానవిలువెల్లఁ దప్తకాంచనముఁ జేయు
వెలఁదిగాసియూనుమాటలు వేయు నేల, రమణిలావణ్యమొగి సముద్రంబుఁ జేయు

సీ. జలధరమాలిక జగజంపుకీల్జడ చంపకమాలిక సరసనాస
భ్రమరవిలసితంబు కొమరారుకనుదోయి మత్తకోకిల యగుమంజుగళము
శిఖరిణి నైమించుఁ జెలువౌ రదశ్రేణి స్రగ్ధరయగు గుబ్బచన్నుదోయి
యమరువిద్యున్మాల యగును దనూయష్టి మత్తేభగతియగు మంజుపదము
అలభుజంగప్రయాతమై యారు దనరు, బంధురంబయ్యె సర్వాంగభవ్యలక్ష్మి
యరసిచూడఁగఁ బంకేరుహాస్తనూతి, విశదలావణ్యమహిమ సద్వృత్తమయ్యె

సీ. రమణిలావణ్యంబు రాశిలోఁ గనుపట్టుఁ దేటులగుంపులు దలిపిమించు
ముద్దునెన్నెచందురుల్ ముద్దులమోసము ల్యుసికరము ల్సంపెంగ సౌరుపెంపు
ముక్తాఫలశ్రేణి మురువంపుఁబవడంబు శంఖంబు గుబ్బలు ల్సరసనాళ
లందంపుఁజగుసాలు పొందైనజలనీలి బలువైనహ్రదము నిబ్బరపుదీవి

---

*కాద్య మొగము—మూ. †నాకమునగాకో—మూ.
‡నీలధావళధారాధరము—మూ.

లబ్బురపువలపులీనెమునట్టిరంభ, లరిదిగావించు కామ్యంబు లధికమృదుల
పంకజాతంబు లసమానభాసమాన,కాంచనచ్ఛాయ నెపుడు *వొదవించులీవె.

వ. ఇట్లు వీడుజవ్వనంబున దేవాసురమనుష్యలోకకాంతామరాపకామనీయ కలక్ష్మీలీలాయతనంబును సర్వలక్షణలక్షితంబు నగునమ్మోహనాంగి నిఖిలవిద్యావిజ్ఞానవిమలాంతఃకరణ యని విశేషించి సకలజనపరమాహ్లాదైకకారణం బగుసంగీతశాస్త్రంబున మిగులఁ బ్రవీణ యగుట యారసి యారసి కనీలవేణీముఖ సఖీజనంబులు తద్విద్యాపాటవంబుఁ దలిదండ్రులగు ఛాయామార్యులకు డెందంబుల కమందానందంబుగాఁ దెలుపం దలంచి యొక్కనాఁడు.

సీ. మేటిమిన్నేటిపొన్నీట మజ్జనమార్చి చిన్నిపెన్నెలవన్నెచీరఁ గట్టి
పొంగుసిబ్బెపుఁజన్నుబొంగరంబులమీఁద సొగసుగ్రొంబట్టుకంచుకము దొడిగి
నెఱికప్పుసిరి నొప్పు నెఱికొప్పు చెలువంద నందంపుఁబూదండ లమరఁ జుట్టి
రిక్కరామొక్క కెన్నిక్కు చక్కఁగఁ జేసి చొక్కు సెన్నుదుటఁ జేర్చుక్కఁ బెట్టి
కలువగమి కౌఁగలించుకన్నుఁగవకుఁ, గలికి †కాటుకదిద్దుమిన్నులకాటుక యిడి
యలరు వాణిముత్తెపుసరులఁటురమునిలిపి, తీర్చి రీరీతి నెలఁదికిఁ గూర్చుచెలులు.

క. కాయమ్మునన్ నాభరణని, ‡కాయమ్ము సఖీజనంబు ఘటియించుచునన్
మాయమ్మ సాటియగు,న్నాయమ్మను మిగులు సవతు మాయమ్మనుచున్

వ. తదనంతరంబ.

క. ఇచ్చేయుము నీవిద్యను, నచ్చెరువడి నేఁడు సభ్యభావ్యతుఁ డగుచున్
స్వేచ్ఛనివేలుపు వినిచెను, ముచ్చటగా నీదుపాట మునిపముచూడన్.

వ. అని విన్నవించిన.

ఉ. వచ్చె సఖీప్రయత్నమున వారిజలోచన పెక్కు మిందటన్
హెచ్చు కచాటిభారమున నెమ్మెలుకా నొగిఁగుల్కఁ గొప్పుడా
లొచ్చెము లేనిచీఁకటుల నుప్పతిల న్వడి బెక్కుమోమునం
దచ్చపుమొల్కనవ్వు జిగి నందపువెన్నెలచాయ లొల్కఁగన్.

ఉ. కాంచెను గాంచనాంగి దనుఁగాంచినవుట్టు సమస్తవిష్టపో
దంచితచక్షు నాశ్రితజనావనదక్షుఁ గనిస్ఫురత్కృపా

---

* బొదవించిరీవె — మూ. † కలికి — మూ.
‡ కాయమ్మునకు భూషణంబు సంఘటియించెన్ — మూ.

సంచితవీక్షణ శ్రీగ్వదనసారసనూతనచిరుస్మితశ్రీ నా
కుంచితపద్మాక్షి త్రితయగోపనపక్షు హాసానవతమునీశా.
చ. కని కరమొప్ప బ్రొక్కినను గన్నియ నాదరణానుకృష్టి తోఁ
గనుఁగొని తన్ముఖాబ్జముఖకంజము రంజిల నక్కరంబుల
న్ననుఁదు కవుంగిలించుకొని యింపుగ మూర్కొని తచ్ఛిరోజము
ల్పనుపడమున్ను చిల్లను నపారకృపారసవార్ధిఁ దేలుచున్.
సీ. పవడంపుఁడీవె రా బంగారుబొమ్మ రా పొదలెడురాయంచబోద రావె
గుణరత్నరాశి రా గొనబుబూబంతి రా కోమనొప్పుముద్దులగుమ్మ రావె
యలివమొల్చంటి రా యందాలకుప్ప రా యొయ్యారిసర్లొక్కరూపమెలవ రావె
యప్పచిప్పకొంత రా యలతనువాలమ్మ రా సొగసైన చందురుసోగ రావె
క్రాంతి మైసట్టి నాలపక్షలమ రావె, లలిత మైనట్టినవకల్పలతిక రావె
రాణగాంచిననాయింటిలక్ష్మి రావె, తలఁపులోనయూర్చు నమఁగన్నతల్లి రావె.
ఉ. బంగరు లేనుచూపు గలబంగరుబోటికి సాటియైన మా
బంగరుకొండ వచ్చెఁ గులపావనసద్గుణవార్ధి వచ్చె నా
కొంగుపసిండి వచ్చె మటిఁ గోరినభాగ్యము వచ్చె వచ్చె మా
మ్ముంగిటికామధేను వని ముచ్చట దీరఁగఁ బల్కె నెండియున్.
క. తల్లివి గద కన్యామ, త్తల్లివిగద సొగసుఁగులుకుఁదనముల సిరిమే
ల్తల్లివి గద సురభూరుహ, వల్లివి గద మమ్ముఁ బ్రోవ వల్లినిభాంగీ.
క. ఒప్పులకుప్ప నినుఁగ, న్నప్పటినుండియుఁ బ్రమోద మనుజలరాశిం
దప్పక మునుంగు నాకుం, జెప్పదె నభ్యుదయమెన్నఁ జోద్యము జగతిన్.
గీ. అమ్మ నినుఁబట్టి మాకబ్బెఁ గాన, చాయచాయకు మిన్నాన

—(ఇక్కడఁ గొంత గ్రంథము లేదు)—

దముల్వాలఁ దనర
గేయమార్గ్రక్రి యనుపేరు గెలుకొనఁగ, వీణ వాయించె నన్వోకనేణనయన.
గీ. †తత్పదముఖ్యాతి మంగళార్థంబు గీతి, కది పరాత్మవచించుట నంచునెన్ను
శాస్త్ర మాగీత మగ్గీతశాస్త్రవేత్త, కబ్బ మే భావసత్వ(గర్వార్థ)మగుట.
క. రూపవతి గీతిభూమణి, దీపితమై పొద్దుగాంచుఁ దీవ్రం బుపమా
క్షేపములు వనముననిసభ, నాపాదించుమును మోదమందిరి విబుధుల్.

*దృష్టితో—మా. †తత్పాఖ్యాతి—మా.

ఉ. వాయలు వేము గల్గు నిజసామికిఁ జాయలు వేయి రెక్కరా
చాయలచాయ వెం   సారెపరఁగ ఘటిల్లె మే
ల్చాయలకెన్న మిక్కుటపుఁజాయఁ బ్రవర్తిలె ముద్దులాఁడి యా
చాయకుమారగీతి (గన) సంగతశీతలమాధురీస్ఫురిన్.

వ. అయ్యవసరంబున విశ్వంభరాసుర్భరభారాయమాణ దుష్టానకంసాదిపృశం సదు(ష్టసర్పగారుడ)మణి యగు శ్రీకృష్ణదేవకపటయాదవశిరోమణి ముఖ చంద్రబింబచంద్రికాడంబరంబున నిజనయనజీవంజీవంబులకు సంజీవనం బపేక్షించి విరించిపథావధి యగు ద్వారవతీపథంబు నాత్మకరణపూతచరణ (సరోరుహ) విన్యాసంబున ధన్యమూర్ధన్యంబు గాఁ గటాక్షించి తత్కటా క్షసమాక్షిప్తగౌరవ పరభాగసందానితమహాభాగవతదివ్యగుణకహానినామా నుసంధానబంధురరోమహర్షప్రకంచుకసముదంచితసర్వాంగనయును.

సందామృతధారాప్రవాహంబున సపగత మోహాదిదోషపంకాంతరిత శాలఘూర్ణితంబు నగుసరిమాణంబు సంతశరణంబు చేలివారి మగిడి సర్వలోకంబు స్వాలోకవిషయంబు చేయం దలంచిన (జగ)నంపుకూటజడ దారి గ్రహరాజగృహరాజంబు సమీపంబున సమీచీనతానత్రీచీనతరనూ పవీణాగానామృతంబు కర్ణకూపంబులనిండార నబ్బురపడి చేపడిన వినోయవదలి శదలక నైమజాది పరిచితహ (?)ంబునం దె(న)నిముంపపడి (?) నొదంబు పసంబు గాక మసల మెల్లమెల్లన జేర్చి కూర్చుండి శిరంబుఁ గంపంబుతోఁ గూర్చి తర్జని నాసికం జేర్చి లనలో ని ట్లని వితర్కించె.

ఉ. ఎక్కడిలోక మేఁ గనని చెక్కడిగానము (నాకుఁ గ్రొత్తగాఁ
దక్కిన)దిట్టగాన మొకతాఁపున నైన వినంగ మృగ్య మ
మ్మక్క యి చెంతచోద్య మహాహా వనఁ జొక్కఁగఁ జేసె నద్దిరా
యక్కమలాపకీర్తనమునందును నొందము డింద కుంపడిన్.

క. ఔరా మును వింటిఁ బయః, పారావారజకు పాటి(పద్మాక్షి, కుమా)
రీరత్న మద్యెనాద్యన, శారదాస్విగుణాఢ్య * నీలయుతులాంశం బై.

క. అక్కన్య సకలవిద్యల, దిక్కులఁ దనసాటి లేక దీపించును వెం
పెక్కు మిగుల గీతములన్, లెక్కింపఁగరాను మాధురీగుణ మనుచున్.

క. అతనుజో యిప్పుడు తంత్రికిఁ, జేసం (బిగునొత్తసేవసే)మంగఁ బోలుం
ద్రిబికి నెచ్చెలిఁ గనుఁగొన, కితతిఁ జన నారు నొంద నెనయ దలంచున్.

* నీలయుతులాం—మా.

వ. ఇట్లూహించి.

సీ. సంగతతత్త్వరుచమపదనిష్ఠానుస్యూతి వలరాయపాణినీయంబు బనంగ
సిద్ధసాధ్యవిశేషయుక్తస్వరూపతఁ బ్రాకృతవ్యాకృతి (శక్తియనఁగ)
జ్ఞాతాత్మకీర్తి దిక్తటాంతాంజనాత్మత సాధ్వలంకృతిరీతి సేమం బనంగ
పరశిక్షిరకళాప్రశస్తిసశ్యాపతి పరసాంధ్రశబ్దశాసన మనంగ
నరుగుదెంచెను నారాయణాభిధానుఁ, డాష్టవర్ణమనూత్తంసకాభిధాన
చతుః స్వరస్వరవిశేష, హరిమహాలికరుండు శుభాగరుండు.

సీ. చంద్రోపరిశిలాధజలవాహరేఖనాఁ దగు ఫాలగోపీచందనము దనర
సైరావతాలింగితాగ్రభాసగాత్రలతాలినాఁ బసిఁడిజందెములు మెఱయ
పద్మాక్షసరకింజల్క సముదయంబు జప జటావళితీ వెలుఁగఁ
గలధౌతనగమధ్యగతనీలవేదికఁ బోఁ గటిఁ గృష్ణాజినము దనర్పఁ
గల్పకస్కంధపరిణద్ధఘనలతమాల, వల్లి యనఁ బీన భుజమున వస్త్రవిపంచి
పలుదిశల మీను తెలుపు వెన్నెలలుగాయు,నచ్చె నారదుఁ డవ్విధానమునికడకు.

ఉ. దూరమునుండి రా మునికిఁ దూర్ణము బంగరుగద్దె డిగ్గి బ
ల్గారవ మొప్పఁగా నెదురుగాఁ జని భక్తిభయామ్యతంబు ల
వ్వారిగ సంగడించుమది వారిజబాంధుఁడు పోలి ప్రొక్కెఁ ద
చ్చారుపదాంబుజాతములు సాధుకరమ్ముగు లంటి రాజిలన్.

క. ప్రొక్కినఁ *జైవ్యులసాక్షిని, మక్కువఁ గౌగ్రుచ్చి యెత్తి మది ముదమలరన్
అక్కలహాశనమునిసను, మొక్కలునొక్కటయుగాఁగ మొగమున నమరన్.

క. దీవించె నీకు దుర్లభ, మేవస్తువు లేదు దీవ నిధికుండఁగ రా
దేవస్తు వశమయగు, నావస్తువు నీకుఁ బట్టమగు నిజ మనుచున్.

వ. ఇట్లు భావికర్థంబుఁ దెలుపు పలుకు పలుకు తొలిపలుకులగమికానిగాదిలి
కొండుకుం గడగనవేమక గడలుతోన ముందట నిడుకొని వచ్చి యచ్చె
రువులకు నెలవగు తన నెలవునకుం దెచ్చి దచ్చిదిక్కు లచ్చంబుఁ బచ్చివె
న్నెలలు సొగసు మునుంగు లోనంగు మగటామానికంబుల సిద్ధగద్దియ
నుంచి యవంచితభయభక్తి వినయాతిశయ ప్రగునాశయమ్మున నమ్మహాశ
యునకు స్వీకృతయమ్ముగా నిజకరకు శేషయమ్మున సదాశ దోచితంబు లగు
నుపచారంబులు చేసి యాశీర్భుజంబులచే నెలకొని తొర హెఱుంగని

* జైవ్యులసాక్షి. మా.

కొమ్ములకున్నం దనహాంతుం బిలిచి యప్పు యిప్పావనహింగునకు ప్రాక్తం
జక్కంబడని దొక్కటియుఁ జక్కడు నెయ్యక్కవలయు నని ప్రొక్కించిన
నక్కారుణీకపురుషమణి పురుషశిరోమణిపాణిగృహీతివి గమ్ము పొమ్మా
యని దీవించి యనుపం బిదపఁ దదనుమతి నప్పుహోమతి నిజానుగతసభా
జనంబుల యథాపూర్వోచితస్థానంబుల వసియింప నియమించి తాను
దర్పణమీపతలంబున దివ్యభవ్యనవ్యహేమమయముక్తాసనలామమ్ముక్త నిర్నిద్రభద్రాస
నంబునఁ గూర్చుండి యుండఁ దత్కాలంబున.

చ. *తొలుకటిపల్కుబల్కనులు దుష్టలమోహకరణాప్రవీణనూం
సలమహిమాన్వితుల్ల్మహితసత్యకవృత్తి నిరూఢభావ్య లా
కలితదిగంతరాళరుచిగాఢతనూరుచిరుల్ సభాస్థలిం
జెలువలరారి రిద్దఱును జేతనజాతము లబ్బురంపడన్.

క. అన్యోన్యశాంతి వైభవ, మన్యోన్యముఁ గప్పఁ జిహ్న లవిషయములుగా
నన్యనియం దన్యభ్రమ, మన్యాయత్తంబుగాక యులవడె సభకున్.

క. నిండునెలఁబోలు మునిమా, ర్తాండుని మార్తాండుఁ జూచి హర్షైకమున్సపి
రుండెదుపులుఁగులు భ్రమచే, నొండొండ మడుంగుబు జేసి మొందునుమిగుల్

సీ. అట్టియెడఁ దక్షిణదిమట్టుపట్టునిట్ట, పట్టి యుగుమాని కనియె నవ్వెట్లశేజ
గీటుకొనుహాసమున మోముసెలుగుల్ల, మాటమాటకునవ్యశంబు లేటలోలుక.

క. సీరాళ రాక నప్పుడ, సీరాళరమునకు సుగుణసీరాకర యా
సీరాళ గాక యా(వ, న్నీరా)కరమునకుఁ దేవ నేనెఱుఁగుదునే.

వ. ఓసుదర్శనకరశంభకరపదభక్తిమత్సుదర్శన నిదర్శనసమధిగత నిఖిలదర్శన
కాలత్రితయపవిత్ర శాన్యంగ్యవ్యంజకంబగుభవదీయదర్శనసముంజపసంజీవ
నౌషధంబున మదీయతాపత్రయంబపత్రపానీయంబయ్యెనూ మజ్జననంబు
పరార్థభావంబు నొందెను మత్తేజంబు వేలోల్లంఘనంబునవలారెదు మద
భ్యుదయం బనస్తమయంబై చెలువారెదు మదీయనివాసంబు విష్ణుపదంబు
నం జెన్నుగాంచెను మదధికారంబు గ్రహీతంబైయొప్పారెను మత్కళత్రం
బు కాంతిపర్యాయంబై వెలుఁగొందెను మత్సంతానంబు సమందగఁ గాంచి
యు సమంచితమైనాఁడెను సీరేమజగంబులఁ దేజోవంతులకు దృష్టాంతంబనై
మెలంగెను భాగ్యంబు నాకుఁ బొసంగెను సమాధిమత్కళానిధిదినపాధి

*తొలుకటిపల్కు-బల్కు-నమ.మా.

తత్కృపాపయోధి వగునీసన్నిధికి గమనంబు గమకం బగు మత్పూర్వార్జితనా గణ్యపుణ్యపరిపాకంబ యని యనిశ నిర్ణయించుకొని మొదల నధిగతపరమా ర్థులకు నవాప్తసర్వకాములకు గేవలపదంబైన భవాదృశులకు మాదృశ రాజన్యజనంబు ననుసరించి యుత్కృష్టవస్తుప్రదానంబునకు సంప్రదానత గొనుట గగనకుసుమంబు గనుటయె సిద్ధం బని సిద్ధాంతీకరించెదం గా దేని దేవరచిత్తంబు కుతుకలీలాయత్తం బై యుపకరణంబు విషయీకరించి పర్యా ప్తమనోరథాభిషిక్తంబు సేయ నవధరించెనేని దదర్థంబు భవత్సన్నిధాన వైభవ సమాసాదితసంకల్పానల్పకల్పకల్పం బగుభవజ్జననవిధంబున నస్తికాఖ్యా తంబు సందేహాగంబు గాని కారకత్వం బంగీకరించు నని నిస్సంశయంబుగా సంకల్పించెద భవాదృశస్వస్వాతంత్ర్యంబునం బ్రవర్తిల్లు సదోషందాచ నకు నెందేని స్వాతంత్ర్యం బత్యంతం బవుట చింతించి వాచావిమర్శన త త్ప్రకాశకక్రియం బ్రసరింపఁజేయ దయసేయవలయు నని పునఃపునారచిత ప్రణామంబులం బ్రార్థించిన.

సీ. ధన్యు* వేపాదములనాయియుంపునింపు, మధురభావలభాషింపమానివినుచు
హారికథాసుధయానినయవుడుగాంచు, మోద మందుచు సత్తమోహభేదికనిము.

ఉ. ఓయిసమస్తలోకనిచయోదయహేతునిజప్రకాశభ
వ్యాయతశక్తి నీవు నిటు లాడఁగఁ జెల్లును దయ్యునట్లు నీ
వాయతనంబ వైతివి చరాచరసంజననావనక్రియా
పాయనిదానమూర్తులకు భద్రకరాగమరూపవైభవా.

క. మిన్నా దేవత యనుచు, న్నిన్ను నుతింపం బనేమి నిగమావళులం
గన్నట్టి త్రికరణము నిను, సన్నుతి గావించుకొనుచు సార్థక మయ్యెన్.

క. నిన్ను నిఁ గన్నులఁ జూచుట, నిన్నుఁ గనుంగొనుట మాకు నిజ మొక్కటియే
యున్నతినాత్మఁ గనుంగొని, నిన్నుం గనవచ్చినాఁడ నీరజమిత్రా.

క. ఇంకొక్కటిఁ జెప్పెద నే, వంక న్నీవ నరిది గావవైఖరిచే నీ
పొంకపుఁగూఁతురు నను నీ, వంకకు రప్పించెఁ జుమ్మి వనజాతసఖా.

క. నీలాలక యిది నీలా, లీలావతియంశ నవతరించిన దగుటన్
నీలాపతికా ల్లాక్కుఁడు, †లీలాయమునాఖ్య ముద్దులేమం బ్రేమన్.

క. పురీతిఁ బల్కు వీణా, పారీణయుతీంద్రవచనబంధమధురిమా
సారములు చెవులు సోఁకిన, ఘోరాకారములనాయి పలికెం బ్రీతిన్.

---

* వేయుపాయములనాయి. మూ. † లీలాయమునా. మూ.

ఉ. హారిపదపద్మజాతయుగళాంచితభక్తిపరప్రవేక యా
హారి మనుజాకృతిం బుడమి నందుటకుం గతి యెద్ది యున్నదో
భూసురునిఁ జెందఁ జేయఁ దగుపుణ్యపుసాధన మెద్ది రూప మ
వ్వరమున కెట్టి దింతయు నపారకృపాబలరాశి తెల్పవే.

క. అన విని వీణాముని య,య్యనఘునిఁ గనుంగొనుచు నగుచు నిట్లను సారో
వనజాప్త నీదువినయము, విని కని మెఱుఁగము సమస్తవిబుధులలోఁ జా.

గీ. వేదమూర్తివి నీవు శ్రీవేదవేద్యు, నెఱుఁగఁ జాలవె యెట్టిన నెన్ని చూడఁ
బరహితజ్ఞానమార్గప్రవర్తకులకుఁ, బ్రష్టభావంబు భూమణాప్రవర మనకుఁ.

క. వనజాక్షుభక్తిభరవా, వనుఁడవు నీవంతభాగ్యవంతుఁడవు బళి
నినునుండి తత్కథాస్మృతి, నెనసితి *నిటునాదుపుణ్య మే మనవచ్చున్.

క. దిన మొక్కనిమిష మయిన, వ్వనజాక్షుస్మరణ మెలఁగ వానివ్రతీన మ
ద్దినకృతము సుకృతమగు న్వా, ర్నసవేధిస్పర్శ నినుము సౌవర్ణమౌ గా.

చ. తలఁచిన విష్ణు మానసము తద్దయునుంగు ముదంబురాశి యై
పులక †లెసంగుఁ గన్నులఁ బ్రమోదజలంబులు పొంగఁ బూర్ణతా
ఫలితమనస్కులౌ పరమపావనమానసులైన వద్దిరా
బళిబళి వాసుదేవుకథఁ బాటలుమాధురిపాట పెట్టిదో.

సీ. సౌశబ్దసంగతి సకలకావ్యముకీర్తి విజ్ఞానహీన మా విద్యమాత్ర-
సాధుదానము ‡లేనిసంపద కైవడి వరశాంతి నెడయు తపంబుభాతి
కంఠరక్తతమానుగానంబువసువుపఁ బాలనసేయుని ప్రభుతచాయ
శ్రద్ధావరుద్ధతో జాలుకర్మము క్రియ రాగంబు గాంచని రతిపనుహ
సిద్ధపాండిత్యనర్తిత సేవ§తీవ, భూరివరిమళ మందనివుష్పపోల్కి-
వాసుదేవునిపదభక్తి వదలువాని, జన్మము నిరర్థకం బగు జలజమిత్ర.

ఉ. అలపరతత్త్వ మెంతటిమహాత్మునికైనఁ దరంబుగాదు దాఁ
జెలియఁగ నిట్టిదిట్టలను జెప్పికిరాఁ జెలువొంగ శక్యమే
జలరుహమిత్ర యట్లయిన సంగ్రహసూక్తుల నాదుబుద్ధికిం
దెలిసినయంత దెల్పెద సుధీవర తప్పక యాలకింపుమీ.

*నిది నాదుపుణ్య—మూ. †బోసంగు—మూ. ‡దేయునపదన—మూ. §లకేవ—మూ.

గీ. ఈప్రపంచంబునకుఁ దొల్త నెసఁగుచుండు
సచ్చిదానందమయ మాత్మ(సంగ)రహిత
మనుపమగతరూప మవ్యవహార్య మఖిల
మానసవిచారశూన్యంబు భానుమంత.

గీ. అప్పరంబు స్వశక్తిచే నమరి త్రిగుణ, మాయ యై కొని సగుణత మరగి సర్వ
కారణవిచిత్ర కార్యసంభూతరూప, మగుచు నారాయణాఖ్యతి వలరుచుండు

సీ. తత్స్వరూపావాప్తి దనరు జ్ఞానంబున జ్ఞానంబు భక్తిచే సంభవించు
వేదాంతవిద్యచే వెలయును సద్భక్తి యవ్విద్య గురుసేవ నందవలయు
సద్గురుసేవ నిష్కామత్వమున నబ్బు నది చిత్తశుద్ధిచే నమరు నద్ది
కాలుష్య మణఁగినఁ గలుగుఁ దద్రాహిత్య మలవడుఁ బాపక్షయంబు గాఁగ
నట్టిపాపక్షయంబు మే లానసచ్ఛ,దాన యాగాదిసత్క్రియ లూనఁ గలుగు
నవియుఁ దన్నాశకరశక్తి దవులుటకిది, కర్తనిష్కామమానసుఁ గాంచకున్న

క. భక్తియె స్వతంత్రకరణము,ముక్తికి నని కొంద ఱంద్రు భూరివివేకుల్
*భక్తిసుసాధ్యజ్ఞానమె, ముక్తిద మని కొంద ఱంద్రు భూరివివేకుల్.

గీ. అఖిల మాత్మేష్టదేవత యనెడుబుద్ధి,నిరతిశయభక్తి బ్రహ్మము పరఁగు నంత
యనుపమీమయ జ్ఞానంబునగునుగాన,జ్ఞానభక్తులకైక్యనిశ్చయము మాకు.

గీ.కమలబాంధవజ్ఞానయోగమ్ము భక్తి, యోగమన రెండుబలునావలొప్పుచుండు
ఘోరసంసార వారిధిపారమంద,ననుచుమునిశ్రుతులొక్కకొన్ని యమరఁబలుకు.

గీ. అరయ శ్రవణాదికక్రమోత్తమమును, జ్ఞానయోగమ్ము తదితరజ్ఞానవిధవ
ఘుటకమవుచుండు భక్తియోగం బనంగ,భావమీగతిఁ బలుకు నిబంధనలకు.

వ. వినుమప్పరమేశ్వరుం డగునారాయణుండు లోకరక్షణపరాయణత్వంబు
నం దత్తత్కాలంబుల నానారూపంబులు దాల్చుచుండు నందువిశేషించి.

సీ. ప్రాబల్యగతిఁ దమ్మిపట్టితో [illegible] జగమంత వృథ దేశమునఁ బూన
ధరణిఁ గొమ్మునఁ బాల్ప దనుజుఁగొమ్మ నగుల్ప బలి సణోభువనంపుఁ బట్టు సేర్పఁ
గృతవీర్యజాదిభూపతుల విదారింప వనధిమధ్యం బరావణము సేయ
ముష్టికాదులఁ ద్రుంపఁబునసత్త్వము హరింపయవనసంహారకైథనము నొనఁగ
జలచరాకృతిఁ గమఠతఁ జటులకిటిత,నరమృగేంద్రతఁ గుబ్జతఁ బరశుధరత
రాఘవతహలితబుద్ధకలితహయుతి,సకలజనములు [illegible]

*భక్తిసాధిజ్ఞానమె—పా.

గీ. తేప యుత్తమ సచ్చరితత్వ మవని, భారకారులఁ గంసాదిఘోరదనుజ
నికరములఁ ద్రుంపవసుదేవసుతిజనించి, వఱలుచును గృష్ణుఁడనద్వారవతి వెలుంగు.

వ. అతనిమాయామాలబలపరిగ్రహీతదివ్యమంగళవిగ్రహంబునకు నుపమానంబు దు
ర్గ్రహం బన ననంతయుం జేమియుయునం గీర్తనధ్యానాదిసాధనంబులం బా
పుతుయార్థ లగుమాంద్యులు లగుదానులకుం దదుపమానకల్పనసాహసంబు
న నల్పదోషంబుఁ గాదని విచారించి నాయథాశక్తి నమ్మహాపురుషు నంగ
సౌందర్యం బీషల్కాలంబు గీర్తించి కృతార్థత గాంచెద సావధానుండవై
యవధరింపుము.

సీ. ఇంద్రనీలచ్ఛాయ నెనయు దేహమువాఁడు ముద్దుగుల్కెడునవ్వు మోమువాఁడు
ఘనశంఖనిభమైనకంఠంబు గలవాఁడు చక్కని వెడఁదవక్షంబువాఁడు
జయలక్ష్మి లీనునాజానుబాహులవాఁడు దనరారు సింహమధ్యంబువాఁడు
జవసంపదల మించుజంఘలు గలవాఁడు తమ్ముల మించుపాదములవాఁడు
కటిని జెన్నొందు బంగారుపటమువాఁడు, ధాళిఁ గన్నట్టినాభిపద్మమ్మువాఁడు
ప్రబలు శ్రీవత్సకౌస్తుభప్రభలవాఁడు, చక్కఁదనముల *కెల్లఁ బ్రాఁజరుగువాఁడు

ఉ. క్రిందయి తేఁకమోది పరికిన్నరఁ గృష్ణునిపాదయుగ్మ మిం
పొంద భజించి యంబుజము లొక్కెడఁ దత్సమమాంశ లేశకా
ప్తిం †దనరారఁ బద్మములపే రది వోనిడి లక్ష్యమంబుగాఁ
గొందురు పాదపద్మ మని కుంఠితబుద్ధులు గారె లోకముల్.

ఉ. అంగుళులే దళంబులు నఖాళులు కేసరము ల్పదప్రభీ
శాంగణసన్నుదేవముకుటాంచితనీలమణీరుచు ల్పల
ద్భృంగములై చెలంగఁ గమఁ దేజలుశౌరిపదాబ్జముల్ శుభా
లిం గరుణించి భక్తులకు లేములు వాపుఁ దమోనివారకా.

ఉ. ఆగజమేల్మి మంగయుగ మాకృతి కేమి సమానవైభవం
బుం గయికొంటె యింక సరిపోలము కాంతి నటంచు నల్గులం
‡బ్రుంగి తపించి తత్తనువు వీడిన నాదౌన లీడుగా వన
స్సంగతి నయ్యదూద్వహునిజంఘలసొంపుఁ దలంప శక్యమే.

చ. తన కుపమానవస్తు వింక ధారుణి లేదని కాంచి గెల్పునం
పున ధరియించు మేల్పిరుదు §పో యిదినాఁగ మణీమయాశ్మ కాం
చనమయనూపురాగ్నటి నెనంగెడుఁ దద్భసజంఘ లెంచ న
వ్వనజభవుండుఁ జాలఁడు దివాకర తల్ప్రథ నెన్న శక్యమే.

---

*నెల్లఁబ్రా.మా. †దనరారిపద్మములు*మా. ‡క్రుంగి—అవియుండుట [illegible]
మైనను గోష్ఠిప్రాచీనగ్రంథములందున్నది. క్రుంగి... [illegible] [illegible]
పద్యః. §మేల్పిరుదుపోకాండ.మా.

చ. తెఱఁగనిదాలు మీరఁగ హరియూరులతీక తేటిపాటికిం
గదలి సమంబుగా కవటికంబములుం బొరవిచ్చి పోయెఁ బ
ల్విడిసెడి దానఁ జేసి "కదలీ న కదాచన" యన్నిషేధ మె
క్కుడను వడి నిల్చెఁ గావె తమకుం జగతీస్థలియందు భాస్కరా.
సీ. విద్యుదావృత ముద్గురవృత్తి శోభి, దీర్ఘఘంటానురణనసందీప్తరత్న
పదలసద్గుణలలితశోభాబిలితము, పద్మదళనేత్రు నుత్కటిబంధ మమరు.
క. ఘన మగునేని జడంబగుఁ, దనయూత్రయు మృత్పుగావ స్థైర్యము గొనరా
దని తెలుఁగుఁదీఁగ హరికటి, ఘన మజడంబనుచుఁ జేల కైపున నిల్చెన్.
ఉ. దండిసజాండభాండములతోడను లుండఁగఁ దల్పిచండన
స్పందలితుండునుండి గరిమ న్వికల స్మగుడం జనంగ బల్
గండి కయిన ప్పిరో యి దనఁగాఁ దనరెం హరిదివ్యనాభి *యు
ద్దండత నల్వఁ గన్నవిరి తద్దయు నొప్పు(చునుండ)భాస్కరా.
ఉ. తనదు విచిత్రశక్తికి నిదర్శనమై తనరారఁగాఁ బ్రవ
ర్తన మృగరాజభద్రగజరాజులఁ గానగ యానకేళియం
దు సలవరించి మించె వసఁ దోఁచును దర్వభుమధ్యయానము
ల్గనుఁగొని మెన్న నచ్చెరు వగుం హరిసుందరభావ మిద్ధరన్.
ఉ. కవిబుధచంద్రలోకహితకారకమంగళజీవ కేతువై
భవత విపుల్యాకరంబు గెడపం గనుఁ గూడిన కాలసర్పమో
గవిభీఁ బ్రకాశమందెడు నఖండకిలసద్భుజదండకాండమై
భవముల నొప్పు మాధవునిఁ బ్రస్తుతిసేయఁ దరంబె భాస్కరా.
ఉ. అమర ధరాంబరద్వయమునం దెసలారుగుణంబునందు దీ
ప్త్యమములు(?)సురారి వైరికళనాకృతి దాలిచెఁ గాని(దా)సనం
తమణిసితాసితార్యగుసుధామ వినూతనచంద్రసౌమ్యభా
వనుఁ గనఁజాలునే రకవభావము లోనఁ దలంప భాస్కరా.
ఉ. కలికితనాన నోట మిటు గన్పడె నావను లింకఁ జెల్ల నం
చలవలరాజు చేలినిశితాసియుఁ బల్కడము నాన మునిగెల
న్నిలిపి స్వజన్మదేశమున నిల్చెను నాఁ గనుపట్టె నారును
న్గులుకుటురంబు నల్లయదుకుంజరుఁ డొప్పుఁజామి యాహార్పతీ.

ఉత్పలమాలవృ. †మత్తేభవృ. ‡శార్దూలవృ.

క. చతురాస్యవదనమాతుల, గతిచే వక్షమున కెగసి తనుపమనాభి
వితతపయోరుహకేసర, వితతి యనం గౌస్తుభంబు వెలయున్ హరికిన్.

క. ఒత్తులుపడుచు మార్దవ, భృత్తయు *సుస్వనత లేక వెలవెలఁబోవన్
రిత్తవడి శంఖ మచ్యుతు, హస్తగతమై పొలిచి నిలిచె గుణనిధి యగుచున్.

క. మంజుభుజకీర్తిహీరా, సంజనితఘనత్వము భూమిసాకల్యధురా
రంజితము కంసదానవ, భంజనుకే లమరు శేషఫణిసన్నిభమై.

చ. తను వెలఁగాఁ గొనుం బసిఁడి దాస మెలంగుటఁగాని చెల్వులే
దని యల కెంపు లక్ష్మిభుజయుగ్మయమై నవరత్నకోటికాం
తిసతిను ‡పీతఁ బుచ్చుకొనసాగి విరోచనదోషశ్రావలిన్
గొనలు వహించెఁ బాహ్యులకుఁ గోరిక లీక లీనుచుండఁగన్.

క. అకలంకగోవిలాస, ప్రకటిత దోషానిరుద్ధభావముఁ గొనుచున్
స్వీకరించు తన్ముఖంబున, కకటా దుష్టములు నెలయు నబ్జము సరియే.

చ. తమిఁ గొను ముద్దుకెం దలఁచు తామరసాలయకన్య కన్యకా
భ్రమ జనియింపఁ దప్పనకుఁ బన్నిన విద్రుపుఁదర్కమించుట
గ్రహము లనఁ దోఁచు జాపలికిఁ దద్దయు మీఱ్ఱునుచెక్కు లౌర చి
త్రముననను వాక్ష్రవం దలఁపఁ దత్ప్రథ నన్నుతిసేయ శక్యమే.

క. బలుగండ్లు వోవఁ బవడము, జలజాక్షుని మోవి యయ్యె సాగె నట నథూ
విలసద్రదనక్షతములు, తొలఁగ దెదట శాఖ రాగదోషము గొన్నన్.

చ. ఘనవజనాలవాలమునఁ గప్పవపన్నధ నాఁటుజేసి చి
న్నిసగవు వెన్నెలం గలసి చిక్కనయప్పవడంపు మోసులో
యన రదనాళి యింపొసరె నాసటఁ దళ్కుసలం బనంగఁ గృ
ష్ణునిముఖురాధరంబు గదుపొంపు వహించు నిలింపవందితా.

క. కమలాహితవరకాంతులు, కమలతిమిరజాత్త లమలపద్మథవర్తుల్
భ్రమితోదురశారకంబులు, కమలాక్షునియంబకములు కడుఁ దనరారున్.

ఉ. భవ్యతరంబుగా భరణధారవలాంచితవృత్తియుక్తమై
నవ్యపయోజజాతయమునం బయి యుత్పలమాలికాకృతి
ప్రస్తవ్యము గాంచి రాజిలును వైర్యవిరోధిసుభక్షగాలి త
క్షీవ్యదుదారశైఖరులు తెల్లఁగ నా కగునే విధాకరా.

---

*సుస్వనత-యూ. ‡పిత్త-యూ.

క. శిరిఁ బ్రతిపదగము లై, భావింప సువర్ణశబ్దభరణాంకము లై
దైవాతి మంగళమహో, శ్రీవృత్తము లగుచుఁ బొలిచె శ్రీపతిపీనుల్.

క. హరికవ్వంబవిరిగడ్డము, *సొరిదిగ నవ్వదనచంద్రుఁ జుట్టుకొను దళ
త్స్ఫురరాజనీలశోభా,పరిపంథిప్రభలఁ దనరుపరివేష మనన్.

క. హరిచెక్కుల సొంపారెడు,గురుతరనవపద్మరాగకుండలరుచి శ్రీ
తరుణీకృతచుంబనవి,స్ఫురదురుతాంబూలరాగముం దలఁపించున్.

గీ. విషయగంధరాగవిహృతిచేఁ జెన్నారు, కమలపత్రనేత్రుఘ్రాణమునకు
విషయ మనఁగరాదు వివరింపఁగా గంధ, ఫలివి†గంధమాత్రఫలిత మగుట.

క. గుణవృద్ధు లగుచు రాజిలు,ఫణిరాజశయనుబొమలు పరికించునుగా
గుణిగణము వక్రమే‡యిది,గణుతింపఁగ వక్రతమమె కా‡యిదియనుచున్.

క. చక్షుఃప్రియమృగమదతిల, కాక్షీణసులక్షణైకహారి యగురమా
ధ్యక్షునలికంబునకు నప,లక్షణవక్రంపు నెల తుల యనం దగునే.

గీ. ప్రథమకైనడి సత్కళాప్రథ వహించు,దీపితాకారమై సంవృతి కెన యగును
శక్యమే సన్నుతికి యదుసార్వభౌము,లాలితచ్ఛాయమృదులనిటాలతలము.

గీ. మహితజలధరమాలికామైత్రిఁ గాంచి,వఱలుచుండెడుహరివాలబంధమొప్పు
లఘుగుణోజ్జ్వల్యముఖ్యత రాజిలంగఁ,జాల రహిఁజెందుచంపకమాలికమర.

గీ. అతనిసౌందర్య మతనికళ్యాణగుణము,లనవశేషంబుగా నెన్న నలవిగాదు
వదనములు నాల్గు గల్గినవాని కైనఁ,దలలు వేయింట మెలఁగెడుఫణిప కైన.

ఉ. అట్టిసమస్తలోకనిధి యట్టిజగద్ధితవేషధూర్వహుం
డట్టిదయాపయోవసతి యట్టితమోపహనామకీర్తనుం
డట్టివిచిత్రరూపఖని యట్టిమహాద్భుతకార్యకర్త నీ
పట్టికి మేలుప ట్టయినపట్టు సుమీ పరికించి చెప్పితిన్.

క. మదిలోపల నిక్కార్యము,వదల ననౌచిత్య మచట వదలదును వదా
వదవదనవనజములు సమ, పదభాషితభూషణంబు పద మందదుగా.

గీ. అబ్జబాంధవ యింతపర్యంత మిట్లు,హరికథాగోష్ఠి సమయ మత్యంతమధుర
మగుచు వెడలెను సత్యలోకానుసరణ,వాంఛ దీర్పంగ నానతీవలయుననిన.

---

*సొరిదిగ నవ్వదనచంద్రు- †గంధమాత్రఫలిత- మూ. ‡రెం.తా.వుల 'యివి' యనియేకారు.

గీ. ఇట్లు బలు *పోటునాటలనింపుగాంచు, మించుజడదారిరతనంపు మేలుమాట
లాలకించి ముదంబాత్మఁ జాల నించి, యినుఁడుసద్భక్తిఁ బల్కె మెల్లనహసించి.

ఉ. అంతర మాతమంబుబలు పాఱుప నేరుపు గల్గె నాకు నే
కాంత మనంత మానుదయ మంది తనంతపదంబు గంటి శ్రీ
కాంతుసుధాతికాంతకథఁ గర్ణయుగం బాఁగిఁ దన్పి తీవు వా
క్కాంతతనూజ నమ్రజనకల్పకభూజ సుధీజనోత్తమా.

క. ఏకగుణహాని యెఱుఁగని, జోక విశేషోక్తియందు శోభిలు నమృత
శ్రీకలితసామ్యదార్ఢ్యము, లోకహితాచార బోధలులితవికారా.

గీ. అనఘుమీరానతిచ్చినయట్లు నడచుఁ, గాక యీజనుఁ డన్యథాగతిమెలఁగునె
వైదికోక్తికి మీవంటివారిమాట, కరయ సత్యత నీరెంటి కర్థమొకటి.

వ. ఇట్లు వచించి విరించితనయునకు సవినయంబుగా నమస్కారుండు నమస్క
రించి యతం డరుగఁ గొంతద వ్వనుగమించి మగుడఁ దదనుజ్ఞ భరించి తిరిగి
వచ్చి కూఁతుం గాంచి గ్రుచ్చి కౌఁగిలించి మెచ్చుగా ముచ్చట దీర న
మూల్యభూషణాంబరంబులు ధరింపించి తక్కినసీలవేణీముఖసఖీజనంబులకుఁ
దగిన సభాజనంబులు సభాజనదృక్సభాజనంబుగాఁ గావించి యయ్యింతి*మె
లపుటింతులతో నంతిపురంబునకు ననుపుటయు.

క. పరమార్థరూప వినము, †చ్చరమార్థవిధానదక్షసంస్మృతనామా
సురమాన్య మాన్యచరితా, పరతరమానీంద్ర హృదయపంకజభృంగా.

గద్యము. ఇది శ్రీమద్రామచంద్ర చరణారవిందమిళిందాంతఃకరణ పోలూరి
మాధవయజ్వసముజ్జ్వలత్కృపాకటాక్షాసాదితపాండిత్యాభరణ ప్రభంజన
వంశాబ్ధిరాకాశశాంక నిరంతరారాధితవిచక్షణశశాంక అభినవనన్నయ
భట్టారకాహో§బలపత్యాహ్వయకవిమహోపాధ్యాయభట్టారక ప్ర
ణీతం బైన కాళిందీకన్యాపరిణయం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమా
శ్వాసము.

*పోటినాటల-మూ. †మేలుపుటింతులలో. ‡పరమార్థగవిధాన. §బలపత్యా-మూ.

శ్రీ

కాళిందీకన్యాపరిణయము.

—: ద్వితీయాశ్వాసము :—

క. శ్రీమైథిలీమనోహర, కామితఫలదాయ సుజనకల్పమహీజా
శ్యామలవిగ్రహ నుతసుత్రామా సాకేతధామ దశరథరామా! ౧

వ. దేవా దివ్యచిత్తంబున నవధరింపుము. ౨

క. తనతండ్రికి నారదుఁ డా,వనజాక్షుని చరితములను వర్ణింపంగా
విని మనము నాటి కామిని,తనకుం దగినట్టివిభుఁ డతండని తలఁచెన్.

ఉ. ఉల్లము రంజిలం దనుఁ బయోరుహ*నేత్రలు గొల్వవచ్చి తాఁ
దల్లికి మ్రొక్కి యాయమ ముదంబున సేన లొసంగి దీవనల్
తెల్లముగా నొసర్ప నొకతీరునఁ గైకొని యొయ్య నొయ్యనే
పల్లవపాణి యంమఁ దగుబంగరుగద్దియఁ జేరెఁ జాలితోన్. ౪

చ. వనజభవేంద్రచంద్రధరవాఙ్మనసాతిగమై వెలుంగు కృ
ష్ణునిలలి సొంపునింపు జిగిసోయగము న్విభవంబునుం బ్రియా
తనుఁవకు నారదుండు తదుదంతము సాంతముగాఁగఁ జెప్పఁగా
వినిన మెలంత కచ్చుపడి వేగమె నిల్చె హృదంబుజంబునన్. ౫

చ. తలఁచినయంతనే మిగుల దర్పకుఁ డేపఁగ నంతకంతకు
న్వలపులు చింత వంత బలవంతపుఁగాఁకలు వింత సేయఁగాఁ
జెలులకు తెలుఁగనీక తనచెక్కిటఁ జెయ్యిడ నేరకుండె నా
జలరుహపాణి మాధ్యమునఁ జెమ్ములు దక్కుచు లోనఁ గుందుచున్. ౬

ఉ. పీనుల విన్నయంతయును వెన్నునిచక్కఁదనంబు సంతత
ధ్యానము సేయుచో నతనియాకృతి కన్నులఁ గట్టినట్లనై
మానుగఁ దోఁచినంతటన మానిని సిగ్గున మోము వాంచినం
గానమి నంతలో వగచి కన్నుల నించును బాష్పపూరముల్. ౭

చ. నెలఁతకు వెంటనే మరుఁడు నెమ్మదికొల్పి వియోగవహ్ని రా
గ్లోలుపను మించఁగా వెడలు క్రొత్తతిగాడ్పుల వేఁడియూర్పు లై
ర్లోలఁ కెఁ దదుద్గతాభినవధూమకునాంకురపాళినాఁ బయిం
బులకలు నిండెఁ దద్రసముపోలికఁ గ్రమ్మె శ్రమాంబు చెక్కులన్. ౮

---

*నేత్రలు.మా.

చ. తలఁగక నే మెలంగినను దామర*కంటికి మోమువన్నెకో
నెఱిఁ దొవరంగు పొంగిడెను నీటరి పాటి యటంచుఁ బల్కఁగా
నఱియలు లోఁగ వైరి యిఁక నుండఁగ నీకము గాదటంచుఁ దా
నలివలు లయ్యెఁ జెమ్మట నొయారపుఁ గస్తురిబొట్టు మోమునన్. ౯

ఉ. క్రమ్మిన చెక్కుఁ గ్రొంజెమట గన్నుఁ గరంబులఁ గ్రమ్ముచున్ నగు
ర్వుమ్మయు పైఁడిదువ్వలువ మూఁత దలిర్పఁగఁ గోఁక ల్మడి
న్మమ్మర మేనియు న్మఱుఁగుఁ బూని త్రపావశత న్వయస్యలం
గొమ్మ యెఱుంగనీక యటు గొంత మెలంగెఁ బ్రమోహమగ్నయై ౧౦

క. ఈగతి విన్నంతనె మను, లాఁగక రేఁచన్ హృదంబుజాతపునస్రా
ధారిమన్ గలితకు న్యాలోఁ గనఁబడియెన్ రమేశుహావం బెల్లన్.

ఉ. శౌరియచింత్యరూపపటుసంకద సింగిణి గాఁగఁ దగ్గణో
దారత నారిగా హాప్రధానమనోహరసామనస్యశృం
గారము లంపకోలలుగఁ గైకొని మన్మథుఁ డేయుఁ జొచ్చె నే
పార శిరీషపేశలము లైనతనూదరిసుప్రతీకముల్. ౧౨

ఉ. ఈయదుసార్వభౌముకథ లిట్టివి భావభవానుమోదదం
బై యెదఁ బాయకుండె సఖులార సదా యతనుప్రభావమో
హో యని వారువారుఁ బ్రకృతోక్తు లనన్నివి మగ్న గావున
న్నా యెడఁ గూర్చి పల్కు టని నాన నతాననయై వసించుచున్. ౧౩

వ. అంత నగ్గద్దియనుండి ముద్దియ దిగ్గన లేచి. ౧౪

సీ. శుక్తికానిర్ముక్తమౌక్తికంబులరీతిఁ గన్నుల బాష్పాంబుకణము లొలుక
జాలాంతరవిలోలచక్రద్వయములీలఁ జన్గవ పైఁటలోఁ జొకళింప
ఘనసంఘనిర్గతకరకలకరణిగాఁ దుఱుమున విరవిరు ల్డొరఁగుచుండ
సారసోపరిహిమజలబిందువులపోల్కి మోమునఁ జెమ్మట మొలకలెత్త
నడుము గడగడ వడఁకఁగ †బెడఁగుగడవ
నడుగుపుఁ బడంతు లుడిగెము లొగిఁ బరాకు
చేయుచును జెల్వకైదండ సేయ నదియు
నిచ్చగింపక యింటికి నేగి యచట. ౧౫

---

* కంటుక—మూలము. † బెడఁదు కడుక—మూ.

—: కాళిందివిరహావస్థ :—

క. కసికాటుగ భుజియించుచు, విసువున నేతెంచి పాన్పు వెసఁ జేరె మనో
రసజాతతీవ్రవిరహాభ,రసుకున్నహతాప యాచు రమణి రయమునన్. ౧౬

చ. ఎడయనిమోహవేదనల నెంతయుఁ గుందుచుఁ గృష్ణరూప మే
ర్పడ నును లేఁతకల్పతరుపత్రమునీఁదట వ్రాయు వ్రాసి యిం
పడరఁగఁ జూచుఁ జూచి తనయక్కునఁ జేరిచి ముద్దుగొంచు నా
కడఁదుక నమ్మికిం బొడమి పాయని ప్రేముడి రేఁప నెంతయున్. ౧౭

క. వనితకుఁ దాపజ్వర మెచ్చినచోఁ బ్రియుకథల రతిని జెందుచు ననిశం
బును మెలఁగ వయ్యకథ్యా,బునఁ గాదే మిగులఁ దాపమున్ గలుగకుండెన్.

గీ. సంతతధ్యాతహరికథాసరసిలోన, నెప్పుడును దేలుచుండు నాయిగురుఁబోణి
కదియ నుమ్ము వియోగతాపాహికజ్వ,రాంకురంబున కగు హేతు వాదిమంబు.

సీ. తళుకొత్తుచెక్కుటద్దములకాంతులతోడ మందహాసంబులు మంద మయ్యెఁ
జెలులతోఁ జేయుముద్దుల ముచ్చటలతోడ శృంగారరచనలు రంగు దప్పె
నునుగకవెడలు నిట్టూర్పులగమితోన కన్నీటిమఁసుకులు గడలుకొనియె
నతిమనోహరరుచిరాకారములతోన మేలిమిబంగారు నెమ్మేను డస్సె
మోహదశతోన కోరిక లుంచుకొనియె, వెడఁదకన్నులతోఁ జేష్టవిప్పవదలె
బడలికలతోన చెమటలు వొడమఁ జొచ్చె, విరహవేదన నక్కాంత వేఁగుచుండ.

క. గురుతరమదనజ్వరవి,స్ఫురణా
జూడ నప్పుడు, ఖరశిఖనంతప్తకనకకళికకు సరియై. ౨౧

వ. ఇట్లు దినదినప్రవర్ధమానవిరహవేదనాదోదూయమానమానస
న నిట్లని వితర్కించె. ౨౨

చ. నిగమగణోక్తికిం బరమనిర్మలమానసవృత్తికి న్సదా
సాగియనియట్టి కృష్ణపదసూచితవస్తువుఁ గాంతు (సేసెదన్)
పయోనిధి నీదఁగోరెద
న్నిగుల సుధాంశుమండలము మిన్నక చేతులఁ బట్టఁ గోరెదన్. ౨౩

గీ. అమ్మచెల్ల మహావిరక్తాగ్రయాయి,
ధికరాగసదావృతస్వాంతులైన, మాదృశులకబ్బునను చు నమ్మంగవచ్చు.

క. చిత్తము గోరిన నబ్బులు, విత్తము లభియించునెడ దు
పత్తరమై తాపవహ్ని వారకపుట్టున్. ౨౫

సీ. నిఖిలగాయనగాయినీసుదుర్లభం బైన యింపులపాట నా కేల యబ్బె
నబ్బుఁగా కేమి నా
వంపుఁగా కేమి నే వగ్గతి వినిపింప నద్దివ్యముని యేల యటకు వచ్చె
వచ్చుఁగా కేమి యవ్వాసుదేవస్వామిలాలితచారిత్ర (యేలచెప్పె)
యచ్యుతునిఁ గోర నీకోర్కి యజ్ఞరచిత
కావ్యసైఖరి విఫలతఁ గాంచి హాస్యపదము గానున్న దిం కేటిబ్రుకుత్రోవ.
ఉ. కన్నజ
విన్నయతెండు దీర్ప మదిఁ బెట్టునొ పెట్టఁడొ ప్రేమఁ జూన న
న్నన్నలినాక్షుఁ డియ్యకొన నయ్యెడునో మఱి కాఁడొ యిట్టినా
బన్న ౨౭
గీ. వేడివేలుపు కృష్ణునివేఁడఁబోవ, గురుత కొంచించుకాంతయే కొఱఁతవడిన
గారవము పోవు నని చెప్పఁగాఁ బనేమి ౨౮
ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనిచానలు చాలఁజాల న
చ్చక్కఁదనాలకుప్ప యదుచంద్రునిఁ దామె వరించి రన్న నే
నొక్కతఁ బోల నెట్లు
సౌఖ్య మీవిరహ మెట్లు తరించెద నేను దైవమా. ౨౯
క. అరయఁగ బహుకాంతాజన, వరణాస్పదమైన వరుని వరునిగ మదిలో
ధాత దా నఘ మొందదు.

* * * *

వ. ఇట్లూహించువేళ నబ్బాలయూహాబలంబున. ౩౦
ఉ. కన్నియయుంగకప్రదిమ గన్నులఁ దమ్మి జయింప బల్వెత
న్నిన్నక పంచతం గొనుచు మేల్గొనఁ దన్ను భజించు నమ్ములం
దిన్నఁగఁ జెల్విచేసి పగ దీర్పఁగ వేళ యిదంచు మన్మథుం
*డన్నువవెంట నంటుచు రయంబున లోఁగొనె నైదుబాణముల్. ౩౧
ఉ. తమ్ములుఁ గల్వలు న్మరు బృథగ్గతి సాటికి రాక నీటిలోఁ
బమ్మి తపం బొనర్చి మెయి వాయుచు నెచ్చెలికన్ను లయ్యెఁగా
యమ్మదనప్రతాపతపనావృతిఁగాఁ దమచేష్ట వాయమిం
జ మ్మరవిప్పు మోమ్ములను జూడఁగ నయ్యెడు నింతినేత్రముల్. ౩౩

---

* దన్నువువెంట- మూలము.

క. కలువలుఁ దమ్ములు సరిరా, మెలఁగుట కోర్వంగలేక మెలఁతుకకన్నుల్
*బలుకోపుగదుర నిద్దుర, నొలయవును వికాసభావ మొందవుఁ దలఁకన్.
క. కాంతకు మదిఁ బుట్టకుతల, పొంతలతో వేఁడియూరుపులతో మరుబ
న్ధొంతలతో మయిపూఁతల, రొంతలతో రేలు హ్రస్వలుత్తము లయ్యెన్.
క. కృశగాత్రి యనుచు నెప్పుడుఁ, గుశబుద్ధులు పిలువఁ బీరకుచయుగంబుల్
కృశతఁ గొని బుధగణోక్తులు, వశమే తప్పింప నెట్టివారికి నైనన్ ౩౬
క. రవణములు †విరాళిపడియెన్, ధవళేక్షణమేరుపీఁగ దాఁ గృశియింపన్
రవళి యిటు మాఱుఁ జెల్లదు, తవిలెన్యాభ్యస్యతమె నిల్వఁదరమాయనుచున్.
క. తరుణికిఁ గ్రమమున రుచితో, సరులు మిక్కుటము లయ్యె నతివకురుచిగా
కురువేదన దినదిన మ, చ్చెరువుగ సంగంబు లెల్లఁ జిక్కఁగసాగెన్. ౩౮
క. ఆసమయంబున గుణవతి, యాసురచనసాధ్వలంక్రియాసాహిత్యం
బీసడ చేసి నిజేష్టర, సానన్నస్వాంతవృత్తి నైవర్తిల్లెన్. ౩౯
ఉ. ఉత్తమగాత్రి కట్టెడయెడ నుత్తమ మయ్యెను గేశపాశ ము
త్యుత్తమ మయ్యెఁ జిత్తము మహోత్తమ మయ్యెఁ గటిప్రదేశ మే
కోత్తమ మయ్యె మోహనపయోధరయుగ్మము చిక్కనైనగను
ల్మత్తచకోరలోచనకు మధ్యమువైఖరిఁ గాంచెఁ జిక్కుచున్. ౪౦
చ. విరహనిదాఘకాలమున వేమఱు మోము వసంకసాగె ని
ర్భరహృదయానురాగరసవారిధికు ల్పయి కుబ్బ నూర్మికో
త్కరములు కంకణాకృతులఁ దాల్చె నెలంతకు నెంత వింత యి
ట్లరయ ఘటింపలేఁడె ఘటనాఘటనాకృతి మాఱుఁ డెంతయున్. ౪౧
గీ. మారనాశింధముఁడుతాపభారవహ్నిఁ
గ్రాఁచి తనతూపు మొనవాఁడి ‡కమ్మియమ్చు
చేత సంఘర్షణముసేయఁ జిక్కిచిక్కి
కనఁగనఁగఁ జెల్వలలితాంగకనకలతిక. ౪౨
గీ. గోకులాయతచేష్టసంకోచ మొదవె, నెమ్మిపురివిచ్చెఁ గాలువ్య మిమ్మ కొనియె
హంసజాతాంగయాతనాయత్తమైన, యతనుశరవర్షమవిరళంబగు నబరఁగ.
మ. స్మరదావాగ్ని హృదంతరాళము దహింపం జైకిఁ బొంగెక్కు ని
ర్భరపుమ్మాభి యనంగ నంగమున ధావళ్యంబు దైవాఱ భీ

* బలుకొప్పు— † విరుపడిటన్— ‡ కలిమియమ్చు— మూలము.

కరతాళమశరప్రవర్షణమున నగ్నపట్టు దూర్వా(తృణా)
కురపుల *జొంపమునంగఁ దీప్పు నెఱిపెల గుంపై నెఱి లోముర్ల. ౪౭

గీ. ధార్తరాష్ట్రనినాదంబు లార్తిలోదవ, మీఱఁగాఁ బాండురాజకుమారగోచు
లనుగ సద్వర్గమామోదమంద మెలఁగ, నతనుశరశయ్య గాంగేయసుతను †వారగ

క. పువ్వులవిలుతునిపువ్వుల, ఉవ్వుల నునుఁబూలబంతిఉవ్వులు మఱచెం
డువ్వులు నవ్వులు మఱచెఁ, బువ్వులు దవ్వులను మఱచెఁ బూఁబోణి తగన్.

సీ. తనువున నవమహాధనచేలము ధరింప దనులంపు కుంకుమకర్దమ మలఁదను
మోహనప్రాలంబముఖమాల్యములు గొన దతిరుచిరలలంతికాదు లిడను
భృంగీకంకధారణాంగీకృతికి రోయు నశనవాంఛకు దూర మగుచునుండుఁ
దాంబూలరుచు లానుతలఁపుగో మెలఁగను చనువులకై భ్రాంతిమొదవనీకు
హీరమయపంజరాంతర చారుకీర, శారికారావములు వినఁ జేరఁ జనదు
చిత్తపద్మనికేతనశ్రీనివాస, మోహజాలంబులోఁ జిక్కి రుదిరగాత్రి. ౪౮

గీ. అతనుసుమహేతిసముదయం బతనుకుచను
నతనుసుమహేతిసముదయం బయ్యె నపుడు
అతిఘనాబ్జసుచిస్ఫూర్తి యబ్జనయన
కతిఘనాబ్జసుచిస్ఫూర్తి యగుచు మెలఁగె ౪౯

క. అతిసూక్ష్మాంబరకుసుమో, ద్గతగంధము లానఁ బూన్కె కమలేక్షణకున్
అతిసూక్ష్మాంబరకుసుమో, ద్గతగంధము లానఁ బూన్కె గతిఁ గనదయ్యెన్.

లయగ్రాహి. ఆటలకు ముందెసఁగుమాటలకు
నింపొనరుపాటలకు లేనగవుతేటలకు నెమ్మే
నీటులకుఁ గప్పురపువీటులకుఁ బూఁబలపుఁ
జోటులకుఁ గేళివనవాటులకుఁ గూర్పుం
బోటులకు కేనికురపాటులకు రవణముల
కోటులకు బోనముల నేటులకు శారీ
చాటులకు సౌధముల చోటులకుఁ గిశలయల
వాటులకు బాల రొయిలెవాటులకు రోసెన్. ౫౦

గీ. అంతరంగము మాధవధ్యానపటిమ
కలితమై యొప్పఁ దద్వశగతము లగుచు

---

* జొంపమునారి— † వరగ— మూలము.

సకలవిషయములు మెలఁగ బాహ్యంబు మఱచి
యయ్యయోగిని యోగిని యనఁగఁ బరఁగె. ౫౧

క. అదిమఱచె నిదియుమఱచె, న్పదవతి యని పలుక నేల మది హరి నొకనిం
గదియించి మఱవదెప్పుడు, నదియుచితమె నేమి బాహ్యమంతయు మఱచెన్.

గీ. సర్వకార్యాంతరాయంబు సంఘటిల్లు, ప్రీతిసైకొన్న ననిచూడ ప్రేమ మాని
ప్రీతవతి యూత్తలోని యాభీప్సితంబు, కన్నతండ్రికి వినుపింపఁగాఁ దలంచు.

చ. నగుఁ దల యూఁచుఁ గన్మొగుచు నల్గడఁ జూచు వడంకు లేచు బ
ల్వగఁ గొను నూర్పుకుం బొరలు వాడును శౌరిఁ దలంచి వేఁడునై
నగుఁ రుపుఁ జేర్చు నుస్సు రను గద్గదపాటు గనుం జెమర్చు నిం
పగుచెలిఁ బిల్చుఁ బల్కు నువు వంబుజలోచన మన్మథార్తయై. ౫౪

శా. రంభారూపిణి చెట్టవట్టకొన నారంభించు శ్రీకృష్ణుఁడో
స్తంభం బంచు గృహేంద్రనీలరచిత స్తంభంబుఁ దచ్చారువ
క్త్రాంభోజం బని గేహకుడ్యఖచిత ప్రాంచన్మహాదర్పణాం
బుఁభోజానన ముద్దులాడ మొగ మొయ్యం జేర్చుఁ గామార్తయై. ౫౫

శా. నేత్రద్విత్రాలన మస్రుచై త్యవిరతం నిష్కంపతాం స్విన్నతాం
గాత్రం యాతిచ హృష్టరోమచయతాం కంపైకసంపన్నతామ్
పాత్రం దుశ్చవిసంగతే ర్భవతి సద్వక్త్రాంచలైశ్వర్యభా
క్శాత్రప్రథ వావఃగే స్మమజని గ్రీవా హ్యయోగక్రమాత్. ౫౬

క. మదనాసమశరమయ మని, ముదమున లోకంబు లెల్లఁ బొగడుట నిజమై
యొదవ మదనాగగామిని, మదనాసమశరమయంబు మానక యయ్యెన్.

క. అరయఁగ నస్ఫుటతాసు, దరతాస్వితమగుచు సాధుతా భావితమై
తరుణీమణివచనము ప్రాగ్విరచితసరసప్రబంధవిధములు దెలుపున్. ౫౮

గీ. విషమశరశరవేదనోద్విగ్నయైన, వెలఁది మైఁదీఁగ భారతీవృత్తిఁ గనియె
నట్టివేళ పంకేరుహాక్షసూతి, విన్నని మొగంబు భారతీవృత్తి వదలె. ౫౯

గీ. వాక్సుతోదుత నత్తేటచ్చెప్పులాఁడి
చాలఁజాలంగ నెడసేఁ బాంచాలిపొందు
చిత్రమొనరంగ నప్పేళఁ జెల్వమేను
చాలఁజాలంగఁ గొనియెఁ బాంచాలిపొందు. ౬౦

గీ. విషమబాణుఁడు విషమాస్త్రవేధ సేయ
నతనిమాయ మహాతపం బడరికాయ
నలసినేనాఘునార్భటు లరిది డాయ
మోహనాకార బలు నైనమూర్ఛ మునిఁగె. ౬౧

—: కాళిందివేదనకుఁ గారణము నీలవేణి యడుగుట :—

వ. ఇబ్భంగి ననంగదశాలింగితాంగి యై పొరలు యమునాతరంగిణీసోదరిం గని సఖీసుముఖు లందఱు గుంపులు గూడి కూడనిమనంబున గుజగుజలఁ బోవ వారల వారించి యమ్మించుఁబోఁడి విషాదంబు నివాదం బై సంభవిల్లుకుఁ దన్నిదానం బిద్ది యని నిదానింప నంతఃకరణం బకరణంబుగా నేర దిది యే మొకో తెలియఁ దగు నని సఖీజనంబులు నెఱుఁగకుండ రహస్యంబుగా నీలవేణి యయ్యలివేణి డాయం బోయి. ౬౨

ఉ. అల్లన లేవఁగాఁ దిగిచి యంకతలంబునఁ జేర్చి కన్నులం
జల్లఁగ జాఱునశ్రువులసంతతి కైవనఁ బాపి పెన్నెఱు
ల్మెల్లన గుంపుదీర్చి చనుమిట్టలపైటఁ గుదిర్చి కౌఁగిటం
జల్లఁగ దార్చి చెక్కుఁగవఁ జక్కఁగ నొక్కుచు మేను దువ్వుచున్. ౬౩

క. అమ్మవు గద రెండవమకు, నమ్మవు గద కాఁకదేఱు నట్టియుదిరిమే
లొమ్మవు గద మరు నాఱవ, యమ్మవుగద యనుచు ముద్దులానుచుఁబలికెన్.

క. కన్నియ విశ్వంభరుకుఁడి, కన్నన రాజిల్లునట్టి ఘనుఁడు గదా నిన్
గన్నట్టితండ్రి గావున, నెన్నఁగ దుర్లభము నీకు నెద్ది జగములన్. ౬౫

సీ. వ్యాకోచనలినంబు వన్నె తక్కువగాఁగఁ గన్నులు విప్పవే వన్నెలాఁడి
యుదితరాకాచంద్రు నొఱపు కొఱంతగా మోము మెత్తి చూపవే ముద్దులాఁడి
కలికి చిల్కలపల్కు కులుకు లుల్కులఁ జెందఁ దేటగాఁ బల్కవే నీటులాఁడి
తఱపివెన్నెలరంగు తలఁపులో మెలఁగంగ గొబ్బుగా నవ్వవే గుబ్బలాఁడి
విన్నఁదన మేటికే నీకు వింతలాఁడి, యేమి కన్నీరు నించెదే యించులాఁడి
వగకు నింతకుఁబనియేమిసొగసులాఁడి, తెలుపవే తెల్లముగ మోవితీపులాఁడి.

గీ. మగువ యక్లిష్టముఖపద్మమండలమునఁ
బాయకుండెను బిందుసంపాతమునను
మాధుకులు దేల్పఁ దలఁచి లో మాకుఁ దెలియఁ
బలుకఁగాఁ జిత్త మిడవమ్మ పైఁడిబొమ్మ. ౬౭

శా. కొమ్మా నీవిధ మెంతయుం దెలియ మాకుం దోఁచ దేమమ్మ నీ
విస్త్రై లోపలఁ గుందుచున్నఁ గని మా కెంతే భయం బయ్యెడు
న్నెమ్మి న్నీ కొనఁగూర్చు నచ్చెలిని నే నిన్నంటి యుండంగ నో
యమ్మా చెప్పిన దోసమే యెఱుకసేయన్రాదె యే వింతనే. ౧౮

క. ఏమైన మున్న నాతో, నేమంబునఁ జెప్పవలదు నీ కిపు డీవిం
తేమమ్మ తెలియఁ బలుకవు, తామరసదళాక్షి యింత దాఁపుర మేలా.

గీ. అతివ నీప్రాణపద మైనయట్టివస్తు
వితతిఁ బో గొట్టికొన్నట్టివిధము దోఁచు
చున్నయది నాకుఁ జూడ నోసన్నుతాంగి
మాయ వెట్టక యెఱిఁగింపుమా నిజముగ. ౨౦

క. మానుగ నాకన్నను నెన, రైనచెలు లెన్నకుఁ గలరె యరమర సేయం
గా నేల తెలుపు నీతం, డ్రానసుమీ నలువతండ్రియానయుఁ జుమ్మా. ౨౧

ఉ. ఈగతి నీలవేణి కమలేక్షణియాన మెలంగఁ బల్కఁగా
నాగజయాన సిగ్గు మది నాఁటఁగఁ గొంకుచుఁ గొంత దేఱి చే
తోగతిఁ బ్రేమతోడ వగ దొట్రకొన న్మను నారదుండు దా
నాగరుడధ్వజుం దెలుపు టాదిగ నంతయుఁ జెప్పెఁ జెప్పినన్. ౨౨

వ. విని యక్కాళిందీకీరవాణికి నానీలవేణి యొక్కింతవిచారించి యిట్లనియె. ౨౩

క. ఇంతీ యింతటిపనికిం, జింతింపఁగ నేల యొకటి చెప్పెద వినుమీ
యెంతైనఁ దల్లిదండ్రుల, వంతుసుమీ కూఁతుఁ దగినవరునిం గూర్పన్. ౨౪

వ. అదియునుంగాక. ౨౫

గీ. బాల్యమున మాతృపితరులుఁ బ్రాయమునను
మగఁడు *ముదిమిని దనయుండు మగువ కరయ
నధిపు లగుదురు తదధీన లగుటఁ గాన
మానవతులకుఁ దమయిచ్చ మలయఁజనదు. ౨౬

క. జనకాధీనలు కన్నియ, లనుట నిజం బాట వార లనుమతి సేయం
జనుఁ గాని తమకుఁ దామే, పనుపడి వరుఁ జేరఁ దగదు బాలల కెందున్.

వ. కావున మావలన నీవిధం బెఱింగి నీతండ్రి యగులోకలోచనుం డుచితో
పాయంబున శ్రీకృష్ణదేవుని రప్పించి నీమనోరథంబు సఫలంబుగాఁ బెండ్లి
సేయు నంతకు ధైర్యం బవలంబించి యుండు మని పల్కిన నీలవేణికిఁ గా
ళింది యిట్లనియె. ౨౮

---

* ముదిమిని-మూ.

—। కాళింది నీలవేణికిఁ దనయభిప్రాయంబుఁ జెప్పుట ।—

ఉ. కూఁతురు పుట్టినన్ జగతిఁ గోరికతోఁ దలిదండ్రు లెల్లెడన్
భాతిదనర్పు మేల్వరుని బంధులలో వెదకంగఁ జూతు రి
ట్లీతటి *సత్ప్రయత్నగతి నిట్టివిభుండు లభించు నప్పు డ
య్యో తలిదండ్రు లేలొకొ నయోచితిఁ గూర్పఁగఁ జాల రంగనా. ౭౯

ఉ. తల్లి ధనాఢ్య సశ్రుతునిఁ దండ్రియు బంధులు సత్కులీనుఁ గా
నెల్లరు నోదనప్రదుని నెన్నఁగఁ గన్నియ రూపవంతుఁగా
నెల్లెడఁ గోరు నిన్నియును నేడ్తెఱఁ గల్గినకృష్ణుఁ గూర్పలే
రుల్లము రంజిలం దన కయోచెల యిట్టి యయోగ మారఁగన్. ౮౦

శా. ఎన్నాళ్లోగాల నాకుఁ గూర్మి గలవారే కా చెలు ల్వీరలై
నన్నున్ డెందమునందుఁ బొందువఱుపంగాఁజాల రై రక్కటా
నన్నుం గాంచిన తండ్రిగా తపనుఁ డైనం దాఁ బ్రసన్నుండుగా
కున్న న్వన్నని మన్నన న్ననయుఁగా నూహించువా రెవ్వరో. ౮౧

చ. తమమది నెన్న నా వరుని దార్చినకన్యలబుద్ధి నెట్లుగా
నమరునో యంచుఁ గాదె జను లట్ల స్వయంవరకల్పితిఁ గాంతు రిం
తమనికితంబు లేక యిటు నాథుని మాధవుగాఁగఁ గోరికొం
టి మది గరంగి తండ్రియు వడిన్ ఘటియింపఁ డి దెట్టిభాగ్యమో. ౮౨

ఉ. కాఁకలు ముంచికొన్నమెయి గాంచినవానికి జన్మమంది నేఁ
గాఁకలు ముంచికొన్నమెయి గాంచితి హేతుగుణంబు గార్యము
న్నోఁకదె తప్పనంటిఁ గొఱనోములు నోఁచిననాక యిట్టి బ
ల్లాఁకలు గాక యీజమున కాఁకలు గాంచెనె సూర్యజాత నై. ౮౩

చ. గ్రహములు గన్నవారు గ్రహరాజకుమారిక సాటి గాంతు రే
రహి నని తోడ నాడఁగ విరాజిలుదు న్మది నట్టివారె ప్ర
త్యహ మవియుక్త లై కువలయాప్తశిలామయసౌధవీథిలో
బహువిధసౌఖ్యము ల్గనఁగఁ బంకజలోచన నేనె చూచెదన్. ౮౪

వ. అని యిట్లుత్తలపడి పలుకు నమ్మత్తకాశినిచిత్తంబు పురుషోత్తమాయత్తం
బగుట యెఱింగి యన్నీలవేణి యప్పూర్వఁబోణి కిట్లనియె. ౮౫

*సంప్రయత్న-మూ.

క. ఇపు డేను బోయి రవికిం, గృపవుట్టఁగఁ దెలియఁబలికి కృష్ణుని బిలువం
జపలాక్షి పంపి వచ్చెదఁ, జపలత వోనాడి స్థిరతనంధిల*వమ్మా. ౮౬

గీ. అనిన సమ్మతించి యతివ ధైర్యంబూని, చలవ ముడిఁగి కొంత శాంతిఁబొంది
స్నానపానవిధులు సలుపుచు నొకరీతిఁ, జెలులఁ గలసి మెలఁగి చింతదేఱ.

ఉ. అంతట నీలవేణి చెలు లందఱు కవ్విధ మెల్లఁ జెప్పి మీ
రెంతయు నాటఁ బాట మఱి యింపుల గానవిశేషవైఖరిన్
ఇంతికిఁ గృష్ణుపై మమత యించుక యైనను దోఁపకుండునా
వింతలు చూపుచుండుఁ డిట వేగమె పోఁ జని వచ్చునంతకున్. ౮౮

—। నీలవేణి ఛాయాదేవికిఁ గాళిందివృత్తాంతముఁ దెలుపనేగుట ।—

సీ. అని నీలవేణి యి ట్లతివలతోఁ జెప్పి కాళింది నూరార్చి కడఁకమీఱ
నతిరయంబునను ఛాయాదేవికడ కేగి సరవి నాయమ కుపచారవిధులు
సలుపుచు సుతవార్తఁ దెలిపి వేవెలుఁగున కావార్తఁ దెలుపంగ నవసరంబు
వడయక సందడిఁ బడియుండె నిచటఁ గాళిందియుఁ దమకూర్చు లేమగముల
యాటపాటల వింత సయ్యాటములను, హంసగతులను కేకినాట్యములఁ జిలుక
పలుకులనుమఱపుపుట్టింపఁబడియుఁబడక, వంతమరుఁ డేఁపమన్మథావస్థఁ జెంది.

చ. బయలును గాఁగిలింపఁ గయిబారలు సాఁచు వికావికన్నగుం
బయఁటఁదొలంగి కన్పడుఘనస్తనగుచ్ఛము లప్పళించుచు
న్నయమఱి పాదుదప్పి ధర నల్గుడుగైకొను పువ్వుఁదీఁగెఁ బో
లి యొరలి సజ్జపైఁ బొరలి లేచు వగ స్మరుబారి కగ్గమై. ౯౦

క. చదల శశాంకుని గనుఁగొని, మదిలో శ్రీకృష్ణు వదనమండల మనుచున్
ముద మొదవ సువదనామణి, వదనం బొగి వాంచి ప్రేలవసుధన్ వ్రాయున్.

చ. వలపులు గుల్కుపంకజము వారిజలోచను వక్త్రమంచుఁ దా
వలపులు బల్పు గైకొనఁగ వాసనచూడఁ దదంతరాళస
ద్మిళదళి వే చుఱుక్కనఁగ మెత్తనివాతెఱ నంట నోచ్చెరా
తలతలలోరి ధూర్త యని తన్వి మొగం బెగఁ ద్రిప్పు వేమఱున్. ౯౨

చ. చెలువలు మేనిపూఁతకయి చెంగటఁ బెట్టు మృగీమదంబుఁ దాఁ
నోలయక †యొల్లమీఱి వికచోత్పలలోచన రోషవీక్షణాం

* గమ్మా. † నొల్లమీఱి వెనుకన్ వికసితోత్పల-యూ.

చలములఁ జొచ్చురం గను నిజప్రియనీలతనూపమంబుగా
మలయజగంధి గన్గొను సమందరసావహదృష్టిలీలలన్. ౯౩

క. ఘనసారరజముఁ జూడఁగ, వనజేక్షణ వెలిచి శౌరివరహాసశ్రీ
తనరు నని తలఁచి వేడుకఁ, గనుఁగొను నొకకొంతతడవు కడుమోదమునన్

ఉ. సిగ్గున మోము వాంచి నునుఁజెక్కులఁ జెమ్మట గ్రమ్ము దేఱ మే
లగ్గుమిటారిగుబ్బచనుజక్కవ లుక్కున నిక్కి గ్రక్కునన్
లొగ్గక పైఠణీఱవికలో నుకుటారఁగ సారసాక్షి చే
నిగ్గులతమ్మి ద్రిప్పు హరినిద్దపుఁగైసుడివాలు *డంబుగన్. ౯౪

సీ. మృదులఫాలమునందు మృగమదంబు ధరించి యొమ్మునఁ జారురత్నమ్ముఁ బూని
నాసికాగ్రమునందు నవ్యమౌక్తిక మూని కరమున రత్నకంకణము లూని
కరతలంబున వేణుకాండంబు ధరియించి నెమ్మేన హరిచందనమ్ముఁ దాల్చి
కంఠదేశమున ముక్తాస్రజంబులు గూర్చి రాణించుపీతాంబరంబు గట్టి
కొంతతడవు సుఖంపదు కోమలాంగి, యాత్మనాయకకమలాసహాయవేష
సముచితాలంక్రియావస్తుసమితిఁ గొనుచు, నార్తిచేఁ గొంత సేపునకవియుఁగినియు.

గీ. మాధవుని పొందునకు నేను మనసుపడితి
నింపు గాకున్న నతఁడు నన్నేలఁడేని
అక్కటా యిద్ది కథయు దృష్టాంత మగుచుఁ
బరఁగునో యేమొ యిల రసాభాసమునకు. ౯౫

సీ. ఏగతి నతనిపొందే నందనమ్యెద బహువల్లభాప్రియుఁ బడయ నేమి
నీరజాక్షుని గన నేన పోమెద వేగ నీమెడ నింకేమి సేయుదాన
నిదెతా నపిభుఁ డిటకేలమినే తెంచెఁగా యితనిమోము గనంగ నెనయుదుమతి
వేళంబ కావలె నెన్నునితోఁ బొందు నింతలో సీసాఖ్య మేల కల్గు
నిట్టిచెలువున మెలఁగెడు నింతివిడుచు, మనసు గైకొన వెఱ్ఱియే మాధవుండు
ననుచు మన్మథవేదన నబ్జవదన, భావభేదంబులను జాల బడలుచుండు. ౯౬

క. ఇట్లు దరిలేనివేదన నింతి యొఱల, నింతనంత మెలంగెడు నిగురుఁ †బోండ్లు
మిగులవగ నూరుమనసుల మేలుదక్కి, భామ వినకుండ మెల్లనఁ బల్కుకొనిరి.

గీ. తలఁప జగతి నయోగఖేదంబు గాంచు
వెలఁదులను గన్నయది లేటా వినఁగ లేదొ

---

*డంబాగిన్. †బోణ్లు.

మనచెలి యశోగవేశన గనఁగ నరిది
గడనసేయుకు విరహదుఃఖంబు నైన. ౧౦౦

క. మగబొమ్మఁ జూడనొల్లని, మగువ మగఁడు గావలె నని *మరుగుచు వేర
మ్మగుసిగ్గు మూలముట్టుగ, దిగఁద్రోచెను గాక యింతి తీండ్రము గలదే. ౧౦౧

చ. అనుచుఁ దొడంగు నిందుముఖు లందఱు నవ్వఁగఁ జెంది యొ†ల్లకో
వనరుహపాణి నివ్వెతలఁ బాపునుపాయము నీలవేణి వ
చ్చినతరువాత నన్నియును జెల్వగుఁ జేరకపోయె నంచు ని
ల్వునఁ దలపోయువారలకు లోలవిలోచన దాసి నిల్చినన్. ౧౦౨

వ. ఇట్లు నిలిచిన నచ్చెలు లందఱు నీలవేణి మనమాటలోనె వచ్చె నింక నేల వలవని వలవంత చింత లనుచుఁ గద్చుకొని తన్నుఁ జుట్టుకొని గజిబిజిపడు నగ్గజగమనలం గనరుకొని తనతరువాతి ప్రోడ యగు శుకవాణి నిది యేమి యో యని యడిగిన నప్పడంతి యప్పొలంతి కిట్లనియె. ౧౦౩

—। కాళిందివిరహమును శుకవాణి నీలవేణికిఁ జెపుట ।—

ఉ. కప్పురవీడ్య మొల్ల దొసఁగన్ జిలుగుంజిగివల్వ గట్టఁ గా
నొప్పదు చామరంపువిసరోపఁగఁ జాలదు పూలదండలం
గొప్పున నుప్పొంగాని యదు క్రొన్నిలుటద్దముఁ జూడ ‡దింక నే
మప్పరొ యాడిగంపుఁబను లప్పను లన్నియు మానె నింతికిన్. ౧౦౪

చ. దిరిసెపుఁబువ్వువంటి నునుదీఁనబంగరుమేను కాఁకచేఁ
దెరలఁగఁబాతె మైనసదు దేర విభూషలు జాతెః §జెయ్యలుం
గలికతివాతె గుబ్బచనుగట్లు వణఁకఁగ వేఁడియూర్పుల్
దలదలు మీఱాతె నీకొలఁ దనం గనరాని విరాలిఁ గూరెడిన్. ౧౦౫

క. ఎక్కుడితాపము చెలువకు, నక్కజ మిది చూడ ముక్కువందలిముత్యం
బెక్కుడునూరుపుఁ గాఁకల, స్రుక్కుచు బలవైరినీలరుచి స్రుక్కించెన్. ౧౦౬

ఉ. చక్కని పెన్మిటిం గొన విచారము సేయఁగఁ గార్యసిద్ధికి
న్నిక్కము చాలఁ దప్పు నటు నిల్వఁగ నంటునఁ గందు దీనిమే
నక్కడ నిట్టితాపభర మెక్కుడఁ గప్రపుదావు లీను నీ
చక్కని కొమ్మ నెమ్మనము చాల మహానలకీల లీనెడున్. ౧౦౭

*మగనిమఱవేరొమ్మగు- †ట్లకో- ‡దింకయే- §చైవులు-మూ-

చ. అలికులవేణి నన్ముఖమునందు వసించుద్విజాళి నాఁగు మే
ల్గిల పవడంపుఁగోటగు చొకాటపుమోవిది వేఁడియూర్పులన్
బలువిశిఖంబులం బగులువాఱఁగ నేసె మరుండు వానిపై
నిలువది యంత నీ అయిన నిక్కము గా మన యీసుదీతెఱఁగున్. ౧౦౮

మ. చ్యుతసంస్కారతఁ బొంది రక్తిమ గుణస్ఫూర్తి న్నివారించి సం
తతపారుష్యము మించి సద్రసమృదుత్వంబు ల్విసర్జించి సం
గతిఁ దప్పించి వ్రణంబు మించి కుకవిగ్రంథంబు వోలెం గటా
సతిదంతచ్ఛద మొక్క హాస్యపదతం జాలించె వీక్షించితే. ౧౦౯

చ. హృదయమున *న్నిబిష్టజగదేకథరాతతకుక్షి శౌరి దాఁ
గదలక యుండుటం బోడమెఁ గావలె మేన నలంత సేద ని
మ్మదితకుఁ దత్పదానుగతభూరిభుజంగవిషాగ్నికీల లో
వదలక నిల్వఁగాఁ బోడము వక్త్రవినిస్సరదాశుగావళుల్. ౧౧౦

క. అనలంకృతి వ్యాకీర్ణతఁ, గని యక్రమ మైన పతత్ప్రకర్షం బగుచున్
వనజాక్షీకచకలాపం, బనభిజ్ఞకవిత్వరీతి నతిభిన్న మగున్. ౧౧౧

క. అక్క యిక్కాంత చింతకు, నక్కడిమే రకట చెక్కు నెడయదు హస్తం
బక్కుసుమధన్వుఁ డేయం, జిక్కినవిధుతూఁడుఁదమ్మిచిలుక మ్మనఁగన్. ౧౧౨

ఉ. పంజరమధ్యసీమ శుకభామకుఁ బల్కులు నేర్ప దంచకు
న్నంజలు గూర్ప దున్నదశిఖావ్రతపాళికి నాట్యవైఖరుల్
రంజిలఁ జూప దింపు లలర న్నశిపీణియ మీటి పాడ ది
మ్మంజులవాణి †నొండిలిక మాతరమా తరలాక్షి చెప్పఁగన్. ౧౧౩

ఉ. అంగన కంగజాతదశ లంగమునం గడుఁ దోఁచె సందియం
బుంగన లేదు కృష్ణుకడ మోహము దాహము దాఁకె నేలయం
చుం గనుపించుకోక సతిచుట్టు మెలంగితి నీవు వచ్చి తిం
కం గర మారయం దగునుగా యనఁ జెల్లెలి కక్క యిట్లనున్. ౧౧౪

గీ. వినుము శుకవాణి నీకన్నమునుపు నాకుఁ, దోఁచెనేఁ జెల్లయీ చెల్వదోసమేమి
యపల యేనియు వెన్నని ‡యవ్యవాథ్య, భావరేఖావిలాసవిభ్రమము లెల్ల.

ఉ. కన్నులఁ గన్న వీనుఁగవఁ గ్రన్నన విన్న నటంత నే వడిం
గ్రొన్నన విల్తుఁ డమ్ము విలుఁగూర్ప నెడ న్మగి లేక పైఁడిబం

*న్నివిష్ట. †నిందలిక- మా- ‡యావన- అనుట యుక్తము, గాని, పాదాదియందు రొ
వళియనుటకు యవళియని ప్రయోగింపుటచేఁ గవిప్రయుక్త మిదియె యేమో. కాని ప్రామాదికము.

టన్నను కన్నెఁ గెరఁగి తుటారిమిటారికటారిఁ దాఁకటా
మొన్నికఁ దీసి మాయమునసే యదరంటఁగ దానిఁ గ్రుమ్మెడే. ౧౧౯

గీ. అయిన నిట్టిమాట యూవెలందుకరొద్ద, ననిన డిల్లగుచుచు నట్లు గాన
నరయుదము పనుఁడని యుతివలఁదలు. దాను, నింతియుంటికేగి మొనటనచట.

కం. కనుఁగొను నెడ నన్నేడియు, తనమది మదనానలంబు దరికొని కాల్పన్
వనటం బొగులుచుఁ గృష్ణుఁడు, తనకన్నులఁ గట్టినట్లు దనరినఁ దెలుచన్.

—॥ కాళింది మనసునఁ దోఁచినకృష్ణుని బ్రార్థించుట. ॥—

కం. పలుకుం బెలి నునుముంగే, బలుకుంజిగి ముద్దుఁజిలుకపలుకులఁ బ్రోవం
బలుకుఁగులుకొలుకుపలుకులు, పలికెంబాఁ కూర్మిచిలుకు భావముదోలఁక్.

ఉ. కాయము మారుబా(ణముల) గాయముల న్వగఁ జెంది వేఁడఁగా
దాయవు మోముఁ జూపవుగదా యమునుగుండియ పూని యేఁచఁగా
వాయము గాదు సిగ్గు విడ నాయముగా దని మిన్నకుండఁగాఁ
జేయకు పాప మీవలపు చిత్తము తత్తఱ మాఱఁజేరవే. ౧౨౦

సీ. ఇపుడుగా కనుగల్వ లింపుసొంపులుమీఱి వెలసె నీరాకకు విబుధచంద్ర
యిపుడుగా యీమేన నెనయుతాపం బాఱె నినుఁజూడ సత్కాంతినీరవాహ
యిపుడుగా హృత్పద్మ మెసఁగె సామోదమై సరస నీవు మెలంగ సాధుసూర్య
యిపుడుగా మానసం బేస్పుథేనతమంబు స్రుక్కె నీచే సుతేజోమహితాశ
యిపుడుగా కామినీమాత్ర మెనయ లేని, సౌఖ్యసంపదఁ గైకొంటినన్నిధావ
యిపుడుగా సామసస్యంబుసిరపుకొనుచు, పాలుగు మీఱఁగవలరెదసురభిచరిత.

సుగంధి. మానరా చలంబు నిన్ను మాని యున్నఁ బూనరా
పూనరా నిజార్తి మాన్పఁ బుణ్యమొందు గావరా
కానరా కృపం దనర్చి కావు నేను దీనరా
దీన నాసికీర్తి లేదు దేవ నీకు దానరా. ౧౨౨

ఉ. చొక్కితి నీదుముద్దుజిగి చొక్కపుఁ బ్రాయపు రూపుమేల్మికిం
జిక్కితిఁ గమ్మఁజేన జడిచిల్కులఁ (జన్మెదు) మారుబాఁకిఁ
దక్కితి నీకు నాత్మయసుధారసధారలు గ్రుమ్మరింపఁగా
గ్రక్కున గారవింపు బిగికౌఁగిట జాగిటు లేల యేలరా. ౧౨౩

చ. మనమొగి సర్వకాలమును మానక నిన్నె భజింపఁ దర్పలం
బున భవదాకృతిం గనియెఁ బుణ్యవరేణ్య మనంబు కూర్మియున్

మనసిజవేదనాభరము మానుఁగ దేవర కేల లేదొ యి
ట్లనఁ దగు నెట్లు నీవు ఘటితాఘటనాకృతివాదు వీశ్వరా. ౧౨౪
చ. స్థిరత గనంగఁ జాల దొగిఁ జిత్తము బాహ్యవిశేషవస్తువం
సరణము గాంచు నంచుఁ బలుజంపులు సేయుచుఁ బ్రోవకుండెనో
యరయ నను ప్రమాణ మగునట్టిమనంబు సమస్తకుక్షి నై
పరఁగెదు నీవు ముంచికొన బాహ్యముఁ జేరఁ జరింప నేర్చునే. ౧౨౫
ఉత్సాహ. వగపు జాలి వగలు మీఱి వలపు లూరఁ జేరరా
నగవుపోన మొగముతోన నలువుపూనఁ బల్కరా
తగవు మానఁ జనదు గాన తలఁపులూనఁ గూడరా
బిగువుఁజన్ను లురము చెన్నుఁ బెరయ నన్ను నంటరా. ౧౨౬
క. కరుణ వొడమ నీకరణిం, గరుణ న్వనతఁ బలుక మదిఁ గనఁబను మాయా
తరుణుం డూరకయుండినఁ, దరుణీమణి హృదయసీమఁ దలకొనునలుకన్.
గీ. నెనరుచేఁ బాలొసంగెను నెలఁత పాలు, విసముగాఁ దలపోయుచుఁ జిన్ననాఁడు
అకట తెగటార్చుపనివాఁడ వౌటఁ దెలిసి, వెండి నినుఁగోరుటెల్లను వెఱ్ఱిగాదె.
చ. కల నయినం బయిం గనుట గానని వ్రేతలనెల్ల శీలముం
దొలఁగ విరాళి ముంచి రతిఁ దోఁగఁగఁ జేసితి వాదియందు ని
వ్వల బలిమాలినం దిరిగి వంగియుఁ జూడ వటన్న విన్కని
న్గలయఁగఁ గూడ దా వలపు గట్టిగఁ బట్టె న దేమి సేయుదున్. ౧౨౯
క. అగుణుఁ డరూపుఁ డనాముం, డగుట న్నా కతఁడు లక్ష్యమా యని శ్రుతులే
తెగి చాటి చెప్పఁ దెలిసియుఁ, దగని తగులునకు మనంబుఁ దాఁ బయివెత్తెన్.
చ. మునుపటిపుట్టుక న్భువనమోహిని మైథిలకన్య (కూర్మి) నిం
డినతనభార్యఁ జిచ్చున వడింబడఁ జేసెను నిర్దయాత్ముఁడై
నను నిపు డమ్మనోభవునవారతబాణపరంపరాహుతా
శనఘనకీల మ్రంద నిడఁ *జాలఁడె తాళఁడె వీఁడు జాణఁడే. ౧౩౧
గీ. ఒఱలు చిట్లు కృష్ణునోడఁ బెఱుంగక దూఱు, కొనుచు మోహవశతఁ గూరుచున్న
తరణితనయఁ జూచి తరుణులు మది మీఱు, నార్తి డాయవచ్చి యతివ కనిరి.
క. వచ్చె మనసీలవే ణిదె, మచ్చికఁ గను విచ్చి చూడు మనికిత మెల్లన్
విచ్చును సత్యం బాడెద, మెచ్చెము లే కిచ్చతెల్ల నొదవెడుఁ దల్లీ. ౧౩౩

* జా లెడు-మూ-

వ. అని పలుక నచ్చెలుకలకొలికి యించుక కన్నువిచ్చి హెచ్చు మనోజవేదనాభ
రంబున. ౧౩౪

చ. అదె సఖులార పట్టెఁడు మదంతరశాంతినితాంతరాగసం
పదలు హరించి చోరుఁ డటు మాయముఁ జెందు నటంచుఁ బ్రాఁగా
మఱదిలరో పించెద యా నవును ముద్దియకో యని తారకాణగా
మది సరిపుచ్చుకొంచు నదుమాననినెవ్వగ నీలవేణియున్. ౧౩౫

ఉ. డాయఁగవచ్చి యమ్మరుకటాటికి డాయఁగవచ్చు నెచ్చెలిం
బాయనికూర్మిఁ గాఁగిటికిఁ బాల్పడఁజేయుచుఁ దల్లి చింత నీ
కేమిట నేల చింతిత మొకించుక నాఁడు సహింపఁ జేకులుం
గాయజనాన నానకృప గల్గఁగఁ గల్గని దేమి నీకగున్. ౧౩౬

క. పరమాణుమధ్య వినుమా, పరమాణుద్రష్ట లేని పట్టఁగ నిది మా
తరమా యనఁదగునట్టిది, పరమార్థం బైన దొరకుఁ బరమార్థముగన్.

క. తరళేక్షణ పరిమాణ, స్వరసంధిక్రియ విపత్తిఁజను పటుధైర్య
స్ఫురణము తద్ధర్మాంచ, త్స్వరసంగతి సాటి శోకసంగతి కమరున్. ౧౩౭

గీ. ఇట్లు నీలవేణి యొంతేని నెనరునఁ, జెలులతోడఁ గలసి చింతదేర్చు
చుచితమైనయట్టియుపచారములుచేయు,చుండియించుకెడయనొకదినమున.

క. ఇంతి యమోఘవ్యథచే, నెంతయుఁ దెలుపెక్కు మేన నెనయు త్రియామా
కాంతద్యుతులుం దెలియు ని,తాంతోష్ణముచేఁ గ మిగులు తాంతతకలిమిన్.

క. మొగు లెఱుఁగనిబలుచిత్తడి,మిగుల నొగిలెఁగన్నదోయి మెలఁతకు దానన్
మిగులుచు నక్షోణితాపము, తొగకంటికిఁజిత్రమరయఁదోలఁగక నిలిచెన్.

— । కాళింది చెలుల మొఱఁగి యుద్యానమున కేగుట ।—

వ. అప్పు డమ్మోహనాంగి సొంపు దొఱంగి కుసుమశరుండు కుసుమశరాసనం
బు గుడుసువడ భసలగుణంబునం బొసంగించి ఖించి కుసుమశరవిసరంబు
లు విస్మృమరగతిం గసరి ముసురుకొనఁ బరఁగింప వెఱఁగుపడి విరహపరితా
పశరధిఁ దరియ దరి లేదని తదుద్భటభట చటులమహాటవిం బడి వడిం ద
ద్విశిఖశిఖిశిఖాసంఘాతంబుల నిడి యొడలు వికుతు నని కడిందిసాహసంబున
నుడిగంపుఁబడంతులఁ గూర్మిమడంతుల నెఱుంగ నీయక యొంటిఁ బనుకింటి
లోని పాన్పు డిగ్గి వెడలి చనుసమయంబున. ౧౪౨

క. అత్యుద్ధతకుచజఘన, ప్రత్యుక్తం బగుచుఁ గ్లేశపడు నవలగ్నం
బత్యంతదుర్బలం బై, యత్యుద్ధతు లొందవఁ బేద కబ్బునె సుఖముల్. ౧౪౩

24. a ప్రసంగరత్నావళి— గ్రం. సం. 77.

ఇందు 316 శ్లోకములు ప్రసంగోచితములైనవి కలవు. ఇందలిశ్లోకము లనేకకవుల గ్రంథములనుండి సంగ్రహింపఁబడినవి. కొన్ని యచ్చటను—

శ్లో॥ పక్షద్వంద్వవిరాజితోఽహ మమలో విఘ్నప్రసేపీసదా
పూర్ణాంగ స్సకలోదితః పరిభవశ్చంద్రస్సమః కిం మమ
సర్వస్థానుశిరోగతోఽహ మనిశం చంద్రం బకో హాసతే
మాత్సర్యేణ దురాత్మకోఽపి సుజనం దృష్ట్వా సదా హాసతే. 3౨

కర్పూరధూళీరచితాలవాలః కస్తూరికాచందనదోహదశ్రీః
పన్నీరసీరై రభిషిచ్యమానః ప్రాచీనం గుణం ముంచతి కిం పలాండుః.

వాక్మాధుర్యా త్సర్వలోకప్రియత్వం వాక్పారుష్యాత్సర్వలోకాప్రియత్వమ్
కోవాలోకే కోకిల స్యోపకారః కోవాలోకే గార్దభ స్యాపకారః.

పరోఽపి హితవాన్బంధుః బంధుర ప్యహితః పరః
అహితస్యాంగజవ్యాధే ర్హితమారణ్య మౌషధమ్.

—। ఇందే-పద్యావళి గ్రంథము గలదు ।—

ఈపుస్తకములో 300 శ్లోకము లగలవు- మొదట-

శ్లో॥ పద్యావళీ విరచితా రసికైర్ముకుంద సంబంధబంధురపథా ప్రమదోర్మిసింధు
రమ్యా సమస్తతమసోదమునిక్రమేణ సంగృహ్యతే కృతికదంబకకౌతుకాయ
ప్రారంభే మంగళాచరణమ్।

నమో నలిననేత్రాయ వేణువాద్యవినోదినే।
రాధాధరసుధాపానశాలినే వనమాలినే- కస్యచిత్.

ఇందుఁ గలశ్లోకముల కర్తలపేరులును జాలభాగము తెల్పఁబడినవి.

సారాంగస్య; శుభాంగస్య, రహస్య, కస్యచిత్, దాక్షిణాత్యస్య, విష్ణుపురీశ్రీపాదానాం, తేషామేవ, సర్వజ్ఞస్య, శ్రీరామానందరాయస్య, శ్రీధరస్వామినోక్తం, శ్రీలక్ష్మీధరస్య, శ్రీవిశ్వపురీశ్రీపాదానాం, శ్రీభగవతః, కేషాంచిత్, శ్రీవేదవ్యాసపాదానాం, కవిరత్నస్య, శారాదాకారస్య, పురుషోత్తమదేవస్య, సమాహర్తుః, శ్రీగోపాలభట్టానాం, ఔత్కలస్య, సర్వానందస్య, ఈశ్వరపురీశ్రీపాదానాం, ధనంజయస్య, మాధవేంద్రపురీశ్రీపాదానాం, రఘూపాధ్యాయస్య, శ్రీకవిరాజమిత్రస్య, శ్రీశంకరాచార్యాణాం, గోవిందస్య, భవానందస్య, సార్వభౌమభట్టాచార్యాణాం, జీవమాళినాం, సంజీవస్య, గజ

పతిపురుషోత్తమదేవస్య, శ్రీమతః, మయూరస్య, వసుదేవస్య, ఉమాపతిధరస్య, అభినందస్య, సర్వానందస్య, యోగీశ్వరస్య, కవిచంద్రస్య- ఇత్యాది కలవు.

మచ్చునకుఁ గొన్ని శ్లోకములు—

కల్యాణానాం నిదానం కలిమలమథనం పావనం పావనానామ్
పాథేయం యన్ముముక్షోః సపదిపరపదప్రాప్తయే ప్రోచ్యమానమ్
విశ్రామస్థాన మేకం కవివర వచసాం జీవనం సజ్జనానాం
బీజం ధర్మద్రుమస్య ప్రభవతు భవతాం భూతయే కృష్ణనామ॥

దీనికి శ్రీమద్విశ్వేశ్వపురీశ్రీపాదానాం అని యున్నది, దీనినే "రామనామ"యనుమార్పుతో హనుమన్నాటకము మొదటఁ జూచుచున్నారము.

శ్రుతి మితరే స్మృతి మపరే భారతమన్యే భజంతు భవభీతాః
అహమిహ నందంవందే యస్యాలిందే పరబ్రహ్మ॥
శ్రవణే మధురా నయనే మధురా తనేమధురాహృదయే మధురా
పురతో మధురా పరతో మధురా మధురా మధురా మధురా మధురా.
అబద్ధకృత్రిమసటా జటిలాంబిభర్తి స్వారోపితో మృగపతేః పదవీయతశ్చ
మత్తేభకుంభపరిపాటనలంపటస్య నాదం కరిష్యతి కథంహరిణాధిపశ్చౌ౧౧౦
యాలాభా యాపరద్రోహ యూపాత్తే యోపరార్థకః
శ్రీకీర్త్ల్క్ష్మీర్వ్యయః క్లేశః సాకిం సాకిం సకిం సకిమ్. ౨౨౮

25. అంగపాతాళసంఖ్యపద్యములు—గ్రం. సం. 92.

అంగపాతాళసంఖ్యపద్యములు, తాళప్రస్తారపద్యములును గల యొక విడివిడి పేఁచుకాగితముల పుస్తకము. ఇందు మొదటియంగతాళ సంఖ్యను గుఱించి లేదు.

"కోవిదులందఱుఁ గొనియాడఁగానుద్వియంగపాతాళసంఖ్యయుదెలుపుమ
భళిభళి యనిమెచ్చ భరతశాస్త్రజ్ఞులు లీలత్రియంగపాతాళసంఖ్య"

ఇట్లొక్కొక్క-పాతాళసంఖ్యలో ననేకవిధముల పద్యములు గలవు. ప్రస్తారములో దేని కెన్నివచ్చునో లెక్క- తెల్పఁబడినది.

క. ఆరయ శరత్రియంగము, భూరిగభరతజ్ఞ లెఱుఁగ ముప్పదివేలా
ర్న్నూఱుండొంబదియైకను, ధారుణిలోఁ పలను వెలయు దశరథరామా.

గీ. ధరణి ద్రుతశేఖరద్వయ గురుప్లుతమరు, రెండులఘులనలువది యొండునొక్క
వేలనిన్నూటపదియును వెనుకఁదొమ్మి, దియును నారసికవివరుల్ దెలియరామ

ఈరీతిని బదిపాతాళసంఖ్యలు చెప్పఁబడినవి. కొన్నితావుల నక్షరములు మాసిపోయినవి.

౨. తాళప్రస్తారములోని పద్యములు— ఇందు చతురశ్రజాతి, త్రిశ్రజాతి, మిశ్రజాతి, ఖండజాతి, సంకీర్ణజాతి ప్రస్తారసంఖ్యలకుఁ బద్యములు చెప్పఁబడినవి.

చతురశ్రజాతిలో నష్టము—

సీ. చతురశ్రజాతినష్టము చెప్ప మనినను కాల్మాత్రయాదిగాఁ గలిగియుండు
నిన్నియక్షరముల కింతసంఖ్య యటంచు నెఱిఁగి యేసంఖ్యలో నెవ్వరైన
నిన్నగుభేదము లెటువలె నుండును జెప్పుమీ నాతోడఁ దప్పకుండ
ననియడిగిన సంఖ్యలన్నియు వ్రాసుక యడ్డయనుద్రుతములయుండ ద్రుతము
చతుర్థమున లఘువు చెలఁగ నష్టమగురువు ద్వాదశప్లుతముతో దొరయఁగూడ
తన నడిగిన సంఖ్య గొనియు నాయింటను..............................

క. ధరఁ ద్రిశ్రజాతి యరచం, దురునిసికొక్కటియు మఱియు ద్రుతమున రెండుఁ
శిరమునను జట్టునాలుగు, స్థిరముగ మముఁ బ్రోవుప్రేమ సీతారామా.

క. ఒకటిం గాలుకు నాలు, న్నొకటియు ద్రుతలఘున నీనునొకపదము.దుఁ
ఇఁక రెంట నిరువదైదగు, శుకసన్నుత దివ్యనామ సురసుత్రామా.

ఈపుస్తకముకడపట నిట్లున్నది.

"శుభమస్తు"

శ్రీరంగరతిజయ శ్రీరంగమకరంద కందర్పదర్పణకంతుకాది
రతిలీల వనమాలి రాజచూడామణి ప్రత్యంగరూపక పంచభూత
రాజమార్తాండైకరాజనందన కోకిలప్రియమోదీక్షణ లలితబసవ
శంకరప్రతిరాయ వెంక్లోలఖత్తాఖ్య షట్పికాపుత్రికోద్భవ కుడుక్క
చంచత్పుటాభంగ చాచపుటానంగ జయమంగళద్వంద్వ శరభలీల
వర్ణభిన్న త్రిశ్రవర్ణ వర్ణయతి త్రిభిన్నవిలోకిత బిందుమాలి
కరుణద్వితీయకోద్ఘట్టకళధ్వని శ్రీకీర్తిచాతాళ సింహనాద
చతురశ్రవర్ణక రాజవిద్యాధర హంసనాద త్రిభంగి నమురవినుము

మల్లికామోద లీలాదు లెల్లఁదెచ్చి, సాహితీగీతికుచకుంభ శారదాంబ మెచ్చి శరభోజభూప నిన్నిచ్చగించు, నలరుఁబోణి పదంబున మొలఁగఁజేసె.

దీనింబట్టి యీపుస్తకము తంజావూరురాజగు శరభోజిభూపాలుని యాస్థానములోని సంగీతవిద్వాంసుఁ డెవ్వరో రచియించియుండు నని తెలుచున్నది. కర్తపేరు తెలియులేదు.

26. శృంగారపుపాటలు - ఖడ్గలక్షణము—గ్రం. సం. 95.

ఇదియు నొక్కపేఁచుకాగితపుగ్రంథము; చిన్నది. కొన్ని మచ్చునకు—

వందేత్వాం గోకర్ణేశ వకుళారణ్యనివేశ మహేశ॥

1. వందారుదానవసందోహసేవా మందానంద బృందముకుంద
సందము కుందపురందరవందిత వందేత్వా॥

4. సంగరరంగవిరూపా నిజకరసంగతసురగిరిచాపా
మంగళకరచిద్రూపా రవిరథాంగ వేదనుత గురుతరకోపా ॥ వందే॥

5. కాండభాండలయలీలా। పరవేదండాజినవరచేలా
పాండరకపాలమాలా। కోటితొండమాకులజనవరపాలా
భండనమండలఖండనపండిత। చండపిచండిలకుండలికుండల। వందే।

— రాగమాలిక —

గౌరీమనోహర గోకర్ణమాంపాహి గౌరమహానట నారాయణప్రియ
సారంగధరకళారంజిత మస్తక సామగానప్రియ సర్వలోకశరణ్య
దశముఖారివినుతచరణ సరసీరుహ దక్షలలితహరిప్రముఖభాగ్యోదయ
విశదపూర్ణవ్యోమలహరీజటాజూట విమలశంకరాభరణాయితాహీశ
సకలచరాచరనాటనాకార శమితారివేగవాహినీశనిషంగ॥
వికటవరాళికాక్షిహతమన్మథ వినుతజనకళ్యాణివమాదిభాగ్యప్రద.........

ఇంతయులుగనేల యేనేమిచేసితి నింతిరో బాగాయెనే ॥

రంతుకాఁడా కోటిరాజాబహద్దరుని యింతిపేరేమని యేఁదెలియవేఁడితి.

ఖడ్గలక్షణము - వచనము - ఇందుఁ గత్తులపేరులు పొడవు వెడలుపు లక్షణము ముద్రలు పిడులవివరము మొదలగునవి వ్రాయఁబడినవి.

కత్తులు 1 యిందుస్థానీసురై 2 అబ్బిసూబాగుసురై 3 బక్దర్ త్యాగా 4 స్యహాగ్ త్యాగా 5 రుమ్మీత్యాగా 6 బింకుపాస్ త్యాగా 7 హీరాగ్ త్యాగా 8 అబ్బాసీత్యాగా 9 పరగ్ సెరీత్యాగా 10 బగ్దాత్యాగా 11 సరవరి

త్యాగా 12 మావిలీత్యాగా 13 హైదరాబాద్ త్యాగా 14 కుచ్చిత్యాగా 15 చెంగ్లామాత్యాగా 16 విలాతిఅబాసీ 17 ఖురాసాన్ అబాసీ 18 మంసుమాథీర 19 అందాబాదికురువా 20 మొర్నల్ అనునవి చెప్పఁబడినవి. ఒక్కదాని కుదాహరణము.

ఖురాసాన్ ఆబాసీ:—కత్తి గడుసుగా నుండును. తక్కినలక్షణములు విలాతిఆబాసువలెను.

మిశ్రకత్తి:—(మిసర్ కత్తి?) కాలుతక్కువ నాలుగుజేనలు. వెడల్పు 3 వ్రేళ్లు. పిడికదగ్గర నొకదోరెము. పిడికెలాపు. పిల్లదోరెము ౧| బీరకాయపీఁచువలె ఛాయ.

నాలువాలు:—నిడివి 3 జేనలు. పిడికె కొనదాఁక సన్నగా నుండును. నడుమ నొకదోరెము, ఉక్కుటల్లు. నీరునల్పు వెడలుపు రెండువ్రేళ్లు.

ఖండా:—నిడివి కాలుతక్కువనాలుగుజేనలు వెడల్పు 3 వ్రేళ్లు. చూరి ముందు వంగియుండును. అడుగు దుత్తెడు. 3 దోరెములు. పిడికెదగ్గఱకడ వెళ్ల బటువుముద్దర. దుగళ్ం పేరామిదపుగిజవలె కత్తిగడుసు' రందాకట్టు ....దప్పం కత్తిలఘువు.

ఆమూఁతావులఁ గత్తియొక్క ముద్రలు చిత్రింపఁబడియున్నవి. ఫకుజులు ఫాల్‌లు కేడెములు పేరులు గుర్తుకొఱకుఁ గొన్ని వ్రాసికొన్నారు.

కేడెయములు— బరువ్రగానుండును. క్రొత్తది కోసిన నేరేడుపండు చెక్కనట్టుండును. ప్రాఁతగిలిన దోరబీరకాయదిక్కువఁ గోసినట్టుండును. నల్లకుదగిలినఁ గూడిపోవును. నాలుగుతావులను బెట్టునది కెవచము. తక్కినతావున పెట్టేది చిలువట్టు. ఇత్యాదికలవు.

ఈపుస్తకము జదివిన పుకుకోటసంస్థానములోనిదని తెలియవచ్చును.

27. స్కాందాంతర్గత ధర్మఖండము – గ్రం. సం. 117.

కవి యీఁదులపల్లి భవానీశుఁడు; కవి యీగ్రంథమును శ్రీశైలమల్లికార్జుననికంకితము చేసెను.

గద్యము:— ఇది శ్రీమద్గురుకరుణాతిశయలబ్ధ కవితావైభవ యీఁదులపల్లి శంకరమంత్రితనూభవ సుధీజనవిధేయ భవానీశనామధేయప్రణీతంబైన స్కాందపురాణంబున ధర్మఖండంబునందు......ఆశ్వాసము.

ఈ క్రిందిసీసపద్యములోఁ గవి తనవంశము చెప్పుచున్నాఁడు.

సీ. ధాత్రి భారద్వాజగోత్రపవిత్రుఁడై సురుచిరాపస్తంబసూత్రుఁ డగుచు
విరతాన్నదానాభిరతుఁ డౌసీఁకులపరి నరసామాత్యుపౌత్రవరుని
సంతతపూజితశంకరుం డగుశంకరామాత్యమహామతి కాత్మభవుని
బ్రాజ్ఞుని నచ్చమాంబాగర్భశుక్తిముక్తామణి నీశ్వరధ్యాననిరతు
భవ్యశృంగారమంజరీకావ్యరత్న, మాంధ్రభాష నొనర్చిన యనఘచరితు
శంభునిభుఁ డగు నివటూరిశంభుశిష్యు, ననుభవాసీశనామునిఁ గన్గొనుచుఁ బలికె.

ఇప్పద్యమందలి యివటూరిశంభుఁడు మతగురువు-

ఉ. శ్రీనుతవాగ్విలాసుఁడు నశేషలిపిప్రవణుండు భూరిశో
భామహనీయమూర్తియుఁ బ్రబంధనిబంధనబంధురక్రియా
భామహతుల్యసూత్రుఁడు నృపాలకపూజ్యుఁడు నంచుఁ దక్ జనుల్
వేమఱు నెంచ దిట్టకవి వేంకటరాయకవీంద్రుఁ డొప్పగున్.

చ. అతనికృపాకటాక్షవిభవాతిశయం బనిశంబుగల్గ నే
నతులకవిత్వతత్త్వమహిమాన్వితఁ బ్రౌఢిమఁ గంటిఁ గావునన్
గృతమతిచేఁ బ్రబంధ మొనరించు తలంపున స్వప్నమున్ సమం
చితగతి నమ్మహాత్మునకుఁ జేతులు మోడ్చుచు విన్నవించితిన్.

అనుపద్యముంబట్టి యీ వేంకటరాయకవి విద్యాగురువు నని తెలియ వచ్చును. ఇంతకంటె నీతనివంశాదికము వివరముగాఁ దెలియదు. సుకవిస్తోత్రము కుకవినింద స్వప్నము నిందును గలవు.

ప్రారంభము.

ఉ. శ్రీనగకన్య ముత్యములచేఁ దలఁబ్రాలిడువేళ శీర్షగం
గానదిఁ జిందు బిందువుల క్రందున సర్వసుపర్వకోటి ను
శ్రీనుల వైభవంబునఁ బవిత్రితగాత్రులఁ జేయు శంభుఁ డా
శ్రీనగరాజమందిరుఁ డశేషశుభంబులు మాకు నీవుతన్.

మ. గరిమం గౌస్తుభరత్నబింబిత నిజాంగస్ఫూర్తి వేఱొక్కసుం
దరియుంచున్ సిరి యెంచునత్తఱి నితాంతప్రీతి సంధిల్ల న
య్యురుభూషామణిఁ దత్కుచాగ్రమున నాయోజించి కేళీకళా
స్ఫురణన్ రంజిలఁ జేయు శౌరి దయఁ బ్రోచు న్నమ్ము నెల్లప్పుడున్.

చ. సురరమణీమణీచికురచుంబితపాదసరోజ మారఘు
స్మరనిరవద్యవామతనుసౌధనివాసిని యోగిలోకహృ
త్సరసిరుహాభ్రమద్భ్రమరి సర్వజగజ్జనయిత్రి సీత భూ
ధరవరపుత్రి నిత్యసుఖదాత్రి ననుం గృతకృత్యుఁ జేయుతన్.

....

గీ. అనుచు నిష్టదేవతాదుల సత్కృతి, వందనంబుఁ గుకవినిందనంబుఁ
జేసి తెనుఁగుబాస భాసురముగఁగతి, కబ్బమెలమిఁ జేయఁగా దలంచి.
గీ. స్కాందమునఁ దగు నేఁబదిఖండములను, ధరణిధరములఁ గనకభూధరముకరణి
మేటియై ధర్మఖండంబుమిగుల నలరు, నదియు నానేర్పురీతిఁ జెప్పెద ముదమున.

ఇట్లనుకొనుచుండఁగా స్వప్నములో నమృతలింగమూర్తి యీశ్వరుఁడు సాక్షాత్కరించి తన కాకృతి నిమ్మని కోరి పుచ్చుకొన్నాఁడు.

ఈప్రతిలో అగ్గి పత్రములలోఁ దొమ్మిదియాశ్వాసములు మాత్రము కలవు. తొమ్మిదవది పూర్తిగాలేదు. రామాయణకథలో నాగపాశములపిమ్మట.

క. సురవరులు నసురయోధులు, హరిపీకులు గనఁగ రాఘవానుజుఁ డస్త్రై
శరవృష్టిఁ ముంచిన న, య్యురుభుజుఁ డజశరము వింటయోజించి వెసన్.
గీ. అనఘుఁ డీరాముఁడు పరాత్ముఁ డయ్యె- అనునింతవఱకె కలదు.

ఈకవి యింతకుమున్ను శృంగారమంజరి యను కావ్యమును రచించియున్నట్లు వంశవర్ణనము పద్యముంబట్టి తెలిసికొంటిమి.

—› కవిత్వశైలికై కొన్నిపద్యములు ‹—

క. అడిగెడుధనికులు గనులేవడి మూకని యతిథిఁ దిట్టి స్వల్ప మొసఁగి యా
కడఁ బశ్చాత్తాపితు లగు, జడమతులకు నల్పసుఖము సమకూరుఁ దుదన్.
గీ. ఏలరానిచ్చి తని ద్వారపాలుఁ గినిసి, యతిథి గడనిడి కడువడి నారగింప
కిష్టమృష్టాన్న పానీయతృప్తుఁ జేయు, వలయు నైశ్వర్యకాములై వఱలువారు.
శా. ఆతం డధ్వరకర్మకర్తలకుఁ దా నార్త్విజ్యముం జేయుచున్
శ్రౌతస్మార్తవిధిజ్ఞుఁడై నిఖిలదేశస్తుత్య సద్విద్యుఁడై
ఘాతాఘుండు వినిర్జితేంద్రియుఁడు సంతుష్టాంతరంగుండునై
ఖ్యాతి న్సర్వమహీసుపర్వ నృపలోకాచార్యుఁడై వర్తిలున్.
ఉ. ఇష్టముఁ బూర్తముల్ వ్రతము లిద్ధతపంబులు దీర్థయాత్రలు
శిష్టపరోపకారములు నిమ్ముగఁ జేసినవాఁ డగు న్నిజా

దృష్టతఁ గాశి కేఁగి నిటలేక్షణు నీశ్వరు విశ్వనాథు భ
క్తేష్టదుఁ జంద్రశేఖరు మహేశ్వరుఁ జూచినవాఁడు పోఁడిమిన్.

శ. శంభుద్వేషులు దోషదూషితులు హింసాతత్పరుల్ క్రోధులున్
శుంభత్కర్మవిదూరులు న్బుధజనస్తోమక్రియాదూషణా
రంభగ్రస్తులు నైనభక్తులు సురేంద్రా తామసుల్ విష్ణుఁ డా
దంభాచారుల దుష్కుమారులఁ బలెం దాఁ గన్గొనన్ నిష్కృపన్.

వ్రాఁతతప్పులు మెండుగాఁ గలవు. ప్రతి మంచిస్థితిలో నున్నది.

28. గోపాలవిలాసము—గ్రం. నం. 135.

ఇది యొక్క యక్షగానము. దీనికిఁ గాళింగచరిత్ర మను నామాంతరము గలదు. ౪౧ పత్రముల పుస్తకము. ప్రారంభము :—

శా. శ్రీరామా నిను నే నుతింతు మదిలో సీతామనోనాయకా
ఘోరాకార మదారిదైత్యహరణా కోట్యర్కతేజోమయా
నీరేజాసనసేవితాంఘ్రికమలా నీవాఁడ నన్నేలు మీ
కారుణ్యాకర రాఘవాన్వయమణీ కాకుత్స్థవంశాగ్రణీ.

వ. ఇట్లు కృతీశ్వరుండైన రామస్వామిని వినుతించి హరిహరబ్రహ్మాదుల నేమని కొనియాడుచున్నాఁడు.

త్రిపుట—సిరికిఁ జెప్పక యుఱికి మకరిని నఱకివేగమె దరికి నీడ్చుకఁ గరికి
నభయం బొసఁగు శ్రీనరహరికి శరణు॥

మట్టిరథమంట గట్టువిల్లంట జంటనాలుకదంట నారంట కంటిమంటల
మరునిగెల్చిన ఘనునిఁ గొలుతున్॥

తమ్మిఁ బుట్టినదాత తానై క్రమ్మి లోకములెల్ల నేలిన। బొమ్మదేవరపద
ములెన్నుదు నెమ్మిమీఱన్.

వ. ఇందిరా గౌరీ వాణీ మహాదేవ్రుల నేమని సన్నుతించుచున్నాఁడు.........

ఇట్లు సకలదేవతాప్రార్థనంబును సుకవులకు వందనంబు నాచరించి శ్రీమన్మహాభాగవతంబున దశమస్కంధంబునందు శ్రీకృష్ణలీలలు వర్ణన సేయం దలంచి యున్న నొక్కనాఁడు.

సీ. నిగమగోచరుఁ డైననీలాద్రినిలయుండు విప్రవేషముదాల్చి వేడ్కతోను
నొకచేత బెత్తము నుత్తరీయంబును మసిమసినగవుతో మోదమునను

మధ్యాహ్నవేళను మందిరంబున కొచ్చి దాహముదెమ్మంచుఁ దరుపులికుచు
మాధవు చరితలు మఱచినాఁడవునీవు రచియింపుమీ చాల రమ్యమౌను
వినుము మాపల్కులన్నియు వీనులలరఁ, గనుము మోక్షము శ్రీహరికథలవలన
మనుము సుజ్ఞానివైచాల మన్నుమఅది, మనసుర జిల నిట్లనె మహీసురుండు
క. నడవడి గలిగిన యప్పుడె, పడయఁగవలె విష్ణుభక్తి పదిలుఁడవైతే
వినువక కృష్ణునిచరితలు, కనువేడుక వెన్నముద్దగణపతిపెద్దా.

వ. అనుచు నానతిచ్చి యదృశ్యాంబైనఁ బరమేశ్వరుండని నిశ్చయించి చూచి యేఁగూర్చుండి భాగవతార్థంబున దశమస్కంధంబున నేను రచియింపంబూనిన గోపాలవిలాసంబను యక్షగానంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన నెటువలెను.

సీ. అభిమన్యుపుత్రుండు హస్తంబు శోడను శుకయోగరాయని జూచిపలికె...

ఈపైవాక్యమువలనఁ గవియభిప్రాయము తేటపడినది. కథాసందర్భమును దెలిసినది. "కనువేడుక వెన్నముద్ద గణపతిపెద్దా" యను మాటలోఁ గవి గణపతి కొడుకు పెద్దన కవియేమో యని యూహింపవలయును. ఇంతకంటె నాతనివిషయము తెలియరాలేదు. కథాభాగములోని కొన్నివాక్యములు:—

త్రిపుట- బింకమున గాల్ద్రవ్వి అంకెలు పెల్లుగా మ్రోయించు వృషభము వంకఁజూచిన యపుడె గ్రక్కున తెంకిద్రోపెర...

జిట్టిజిట్టిన నట్టుతెత్తుక గుట్టములవలె దుమికి కోడెలు నట్టికొట్టిలు నడిచెఁ గదుపులనడుమ నపుడు.....

వ. అట్టికదుపులముందలు కుమర్చుకొని పాలు పిండుచు నీళ్ళు...దినదినంబును వింతలు గులుకుచు నావులమేఁపుచున్న రామకృష్ణులు ప్రలంబతృణావర్తబకధేనుకాసు రక్కసి మొదలైనరాక్షసుల...

జంపె. ఓదేవమీయాజ్ఞ నుల్లంఘించఁజాలనే నావిన్నపంబొకటి నలినాక్షవినుము।
వాడుచే గరుకుండు వైరంబు మదినుంచి భేదించునను జాల భీతిఁజెందెదను.

వ. అనినఁ గృష్ణుం డేమనుచున్నాఁడు.

జంపె. మాపాదములు నీకుమస్తకంబున నిలిచె నాశత్రి రాజు నిన్నలయింపఁ డింకను.

చిట్టచివర మంగళహారతియు వ్రాలాశ్వాభ్రలుపద్యమును గలవు.

చిత్రభానునామసంవత్సర కార్తిక శు ౯ శనివారము కార్తికి నెల ౧౦ తేదివఱకు వ్రాసిన కాళింగచరిత్ర గరటయసెట్టికి ముత్తరాజు కృష్ణయ్య వ్రాసి

యిచ్చినది. మొదటి యొత్తుపుటమీఁద "విఠోబా కాళింగచరిత్ర మెత్తినవారు చదివి యిచ్చేది- యివ్వకపోతే కొట్లోవేసి కొటుకెలుపుతో తీసియిచ్చేది. అని యున్నది. ఈవిఠోబా యెవ్వరో తెలియదు. దక్షిణదేశప్రతి- పుదుకోట వేంకటేశయ్యగా రిచ్చినది.

(౨౯) రామశతకము- గ్రం. సం. 136.

ఇది యొక కందపద్యశతకము. కాని యిరువదియొక్క పద్యములు మాత్రము గలవు. కవిపేరు తెలియదు- నైచ్యానువేదప్రకరణము, నిష్ఠురోక్తిప్రకరణము, అంతఃకరణదోషనివేదనప్రకరణము, చిత్తశుద్ధిప్రార్థనాప్రకరణము, ననిప్రకరణమునకైదేసిపద్యములు వ్రాయఁబడినవి. కొన్నిపద్యములు-

శ్రీరమణా నీచరితము, ఘోరము లగుపాపములను గొట్టుటచేతఁ
సారతమ మైననామము, తారకమని తలఁతు మదిలో దయగలరామా.
సరసుఁడ నీనామముచే, స్థిరముగ వేఁడంగఁజేయు దీనశరణ్య
కరతలుఁడు గావె భక్తుల, మఱవక ననుగావు సుగుణ మతిగలరామా.
తామసగుణంబుచేతనె, పామరుఁడుగఁ దిరిగినాను పరమాత్మక నీ
ప్రేమను గలిగెడి యతులిత, నామసుధం గ్రోలఁజేయు నరవరరామా.

ఇదియును బై వేంకటేశయ్యగా రిచ్చినదే.

(౩౦) పాండవాశ్వమేధవృత్తాంతము- గ్రం. సం. 138.

జైమినిభారతము- అశ్వమేధపర్వము కథ- వచనము. మొదటి ౧౧ పత్రములు లేవు. మొదటిది యమునాసుతునికథ, రెండవది నీలధ్వజునియుద్ధము. మూఁడవది యమృతధ్వజునికథ- ఇతనికుమారుఁడు సుధర్ముని కథ, నాలుగవది సురతునికథ, ఈసురతుఁడు సుధర్మునితమ్ముఁడు, అయిదవది వరాహదేశకథ, ఆఱవది బృహల్లీలకథ, ఈబృహల్లీలస్త్రీ- ఏడవది బభ్రువాహనునికథ. ఏడు భాగములు. ౨౬౯ పత్రములు. భాష వ్యావహారిక భాష. దానికిఁదోడు వ్రాఁత తప్పులు. కవిపేరు తెలియుట కాధారము లిందేమియుఁ గనఁబడవు. అఱవము చదివిన దక్షిణాది తెలుఁగువారు వ్రాసినది. ఉన్నదున్నట్లు వరాహదేశకథలోని కొంతచిత్తగింపుఁడు.

"అటుపిమ్మట అశ్వం సంరక్షణశాయవచ్చిన అర్జునుకు అమృతధ్వజ రాజున చుట్టంచేసుకొని సకలమైనరథగజతురగపదాదులతోకూడా అర్జునుడు రథారూఢుడై అశ్వం వెనకపార్శ్వముగా నడిచి దేశం దాటి అవతల పొయ్యే

టప్పుడు అనేకమైనవాళ్లున్నూ వచ్చి నోరుతెరచుకొని చూచి అష్టాదశవాద్య ఘోషముల శబ్దములు విని భయపడి కిరీటిదండుచు జూచి భ్రమశి పరుగెత్తిరి. దండు రెండామడదూరం అవతలనడిచి పొయ్యేటప్పుడు అక్కడ వకదండకార ణ్యావనం కనిపించును. అందుకు అవతల దక్షిణముగా నడిచి పశ్చిమ దిక్కుగా పొయ్యేటప్పుడు వరాహదేశమని వకదేశం ఆదేశం యొక్క వర్తమానం యేలాగంటేను అందులోవుండే మొగవాండ్లు ఆడవాండ్లు నిర్మాణముగా వృక్షశాఖలులో గబ్బిలమువల వేలాడుకొని వుండేదిన్ని పగులు ముప్పైన్ని వృక్షములమీద తొత్తుకొని వుండేదిన్ని ఆ స్తమానమునకు సంచారములు చేశేదిన్ని ... ... అర్జునుడు అమృతధ్వజరాజును అడుగగా వినవయ్యా కిరీటిమహారాజా తెలుస్తుంన్నదే ఆపట్నం బ్రహ్మదేశం ఆదేశములో వాళ్లు విధములు గల్గినకొంమ్ములవుండే మనుష్యులు వుంమురు. అనిపల్కరించగా అశ్వం ఆపట్నం సమీపమున పొయ్యేటప్పుడు రణభేరి శబ్దం విని అందులో వుండేజనులు బయలుదేరి వాళ్ళకు వొకరికి వొకకొంమ్ము వొకరికి రెండుకొంమ్ములు వొకరికి మూడుకొంమ్ములు ... ... వాళ్లున్ను వెయి రెండువేలు మూడువేలు యీప్రకారంగా వచ్చి దూరముగా నిల్చి చెతులుకట్టుకొని కొంమ్ములచాత పొడిచేభావముగా కొంమ్ములు ఆడించుకొని నిల్చివుండగా అర్జునునిదండు జూచి భయపడి ... ...

బృహల్లీలలోని కొన్ని వాక్యములు:—"వినవయ్యా కిరీటిమహారాజా యీఅశ్వంపొయ్యేది మదనమండలదేశమని వొకదేశం ఆదేశం యెలెటటువంటిది బృహల్లీలయనె ఆడది- ఆదేశములో ఆడవాండ్లువినాగ మొగవాండ్లు మందుకుకూడా లేగలదు. అటువంటి బృహల్లీల తపస్సుజేశి సర్వాస్త్రఘాతి అని అస్త్రము పరమేశ్వరుని దగ్గరతీసుకొని వచ్చింది. కాబట్టి యీఉత్తరకురుక్షేత్రములో వుండతగ్గ రాజాధిరాజులు దేశాధిపతులంధరున్ను బ్రహ్మరుద్రాదులున్ను నేటివఅకున్ను దానిం జయించింది లేదని అమృతధ్వజుడు చెప్పగా— అర్జునుడు విని పరమేశ్వరుడు మహావంచనజేశిరి నేను పోయి అడిగినందుకు పాశుపతాస్త్రము ఇచ్చను నాకు ఆ అస్త్రము యియ్యరాదా ... ..."

ఆంధ్రజైమినిభారతములో- సురథుండనిన- దీనసుకుతుండని, ప్రమీలకే కావచ్చును- బృహల్లీలయని- వృషదేశమునకు వరాహదేశమని యుండుట కథలభేదముచే నలువగ్రంథ మొక్కటి యున్నదేమోయని తలంపుగలుగుచున్నది.

(31) శ్రీపతీయమ్. సవ్యాఖ్యానమ్ గ్రం. సం. 143.

శ్లో॥ జగదుదయస్థితిసంహృతికారణ మవికారి సచ్చిదానందమ్।
శ్రీకుంఠం కృష్ణాఖ్యం తేజో మే హృది సదా స్ఫురతు॥
ఆచార్య శ్రీపతికృతా జాతకర్మాఖ్యపద్ధతిః।
వ్యాఖ్యాయతేమ.................దేవేనయజ్వనా॥
పశ్యంతు త దిమం గ్రంథం శాస్త్రవ్యామోపబృంహితమ్
పూర్ణం జాతకశాస్త్రాణా మలంకారం విపశ్చితః॥

శ్రీపతి రాచార్యో భీష్టదేవతానమస్కారపూర్వకం భాతిక.........
త్యాఖ్యం గ్రంథకిరణం శ్లోకేన ప్రతిజానీతే। నత్వేతి॥

శ్లో॥ నత్వా తాం గురు దేవతాం త్రిసమయజ్ఞానోద్గతేః కారణం
తత్పాదాంబురుహప్రసాదవికసద్బోధో బుధః శ్రీపతిః
శిష్యప్రార్థనయా విచార్య సకలాన్ హోరాగమార్థాన్ బహూన్
వక్ష్యే జాతకకర్మపద్ధతి మహం హోరావిదాం ప్రీతయే॥

నత్వేతి జాతకర్మపద్ధత్యాఖ్యం గ్రంథం జాతకజ్ఞానాం ప్రీత్యర్థం కరిష్యామి॥ అత్రజాతకశబ్దేన యవన బాదరాయణ విష్ణుగుప్త వరాహమిహిరాదికృతాని జాతకశాస్త్రాణ్యుచ్యంతె। తైరుపాదీయమాన భావాద్యానయనోక్తం గణితకర్మ జాతకర్మ తస్యపద్ధతిః తదపేక్షిత గణితకర్మానుపూర్వప్రతిపాదకో గ్రంథో జాతకర్మపద్ధతి రిత్యన్వర్థా సంజ్ఞా......

జాతస్యాయుర్దశావిపాకాది తనుపయోగాని యాని జ్ఞాతవ్యాని తాని ద్వితీయేపశ్లోకే నానుక్రామతి.

శ్లో॥ క్షేత్రోత్ర ప్రథమాహి జన్మసమయచ్ఛాయాదియంత్రైస్ఫుటం
తత్కాలప్రథవావిలగ్నసహితాం కార్యాస్తతశ్చ గ్రహాః
సిద్ధాంతోక్తపరిస్ఫుటోపకరణై స్తేచాపకృత్తర్మణా
భావాః ఖేటదృశో బలానిచతతః తేషాం విదింత్యానిషట్॥

ఇత్యాదిగా ౫౫ పత్రములు గలప్రాంతపుస్తకము దక్షిణదేశప్రతి. వ్యాఖ్యాతపేరు తెలియుటకాధారములేకుండ మొదటఁ గొన్నిపఙ్క్తులు పోయినవి.

(32) లీలావతీదండకము- గ్రంథసంఖ్య 151.

ఈదండకమును శేషయార్యుఁడు రచించెను. కచ్చిరంగరాజదండకము దాక్షాయణీదండకములు చదివినవారికి దిచదివిన దండకములు పూర్వకాల

మునవారు రచించు ప్రణాళిక బోధపడఁగలదు. ఇందును రాజువర్ణన లేవఁగనే యుద్ధముచూపుట, తర్వాత సాముచేయుట, స్నానముచేసి భోజనానంతరము సభలోఁ గూర్చుండి కొంతసేపైనపిమ్మట గుఱ్ఱమెక్కి బైలుదేఱుట, వీథిలో నొక్కతె చూచి రాజును మోహించుట, దానివిరహము నిత్యాది- ఈదండకము లోఁగూడ రాజుపేరు ముకుటవ్రాసి పిమ్మట నాయాతావుల దుడిచివైచి రామస్వామిక్షితీంద్రుండు, అనందకృష్ణక్షాత్రపుత్రుండు, అని సవరించినాఁడు, కారణము తెలియదు. పలుతావుల దిద్దఁబాట్లు జాగ్రత్తగాఁ బరిశీలించి వెలికిఁ దీయఁగా "శ్రీమూకరాజాన్వయాంభోధి సంపూర్ణచంద్రుం" డని యొక్కచోటను. "శ్రీ వేంకట పెరుమాళ్రాజభూనాయకుం" డనియొక్కచోటను దోఁచినవి. ఇందలి రామస్వామిక్షితీశుఁ డెవ్వరోగాని దండకాంతమునఁ గ్రొత్తగా నీతనిపైఁ జెప్పఁబడిన పద్యములు చేర్పఁబడినవి. అవి పిమ్మటఁ గనఁబఱుపఁబడును. ఈ దండకకవిత్వము పటుత్వము గలది.

శ్రీజానకీమంజులాపాఙ్గదానందసంజాతమందస్మిత శ్రీనిదానీకృతాక్షీయవక్త్రోక్తి లీలావహద్దివ్యతేజః పదద్వంద్వసేవాధురీణుండు......వారాశికన్యామణీ నృత్తరంగాయితాపాంగవీక్షాకృతైశ్వర్య సంతోషితార్యాతిచాతుర్య ధుర్యానివార్యత్స్ఫురత్సాహితీమార్గసంశోభితాత్మీయకీర్తి ప్రభావుండు... ("భాస్వచ్చిదానందచిత్తాంబుజానంద పృథ్వీంద్ర") ఇంతవఱకు గ్రొత్తగాఁ జేర్పఁబడినది- పుత్రుండు, శ్రీరామస్వామిక్షితీంద్రుండు......తానొక్కనాఁ డక్కజంబైన రంగారు బంగారు మేలద్దపు న్నేడలో నంబుజాక్షీవికాసస్ఫురద్గంధసంబంధి మందానిలాంకూరముల్వీవ......నిద్రమేల్కాంచి కాంచీకవఃకింకిణీకంకణంబుల్ క్వణింపంగ వచ్చెంగట న్నిల్చి......చీనాపసీహార్వులన్నిగ్గులీ ముద్దులంగుల్లు మేలద్దముల్ ముందట న్నిల్పు...నించువిల్గానివారించుచందంబుతో దంతపుం బల్కపావాలొయారంబుగా మెట్టి......కెంబట్టుదట్టి న్నొలంగట్టి- బస్తీలు గర్తాపురాల్ కొంతసాధించి జోడీలునుఁ సంగడాల్ లోడులం దీసి గోతాము పైకత్తికోణ్రానులా సించి...ప్రొద్దెనఁ బెంజెట్టితో మల్లుపోరాడి...పట్టాను చిల్లోడికేడెంబుచర్ఁ బూనిమాష్టీనితోఁ జేరథంగాయమానంబులౌ కాయమానమ్ములం జేసి తత్తాహ తద్ధిక్కు తద్ధైయ్య తద్ధిమ్మి తజ్జంత తక్కిణ్ణ తద్ధోం తకోయంచు... నటుండాడు బోఁటిం దగందిద్దుచందాన బారెంట మూరెంట జేనంట దుత్తెంట బెత్తెంట వేద్రిప్పుచో మేలుమాజ్యానవాహా భళా చాంగు దాదా యటం

చుం గకుంభ్రీశిఁ దారంగికు ల్నచ్చ వాహ్యాళిగా వచ్చు నవ్వేదుకర్ దక్షు గుల్కం బదార్వన్నె బంగారపున్నేడలర్ ఘుమ్మఘుమ్మంచు నెత్తావులంగుల్కు నక్కల్వపూచప్రపున్నీడల న్వెన్నెలల్ బోలు చిర్నవ్వు చెక్కిళ్లపైం గుల్కు నెమ్మేను శృంగారముల్ చిల్క...నిల్చుండి కన్పుండువై చూచు నప్పారవారాం గనాకోటిలో మేటినెత్తావికిం జేటి పూవిల్తుమేల్బొన్న పూఁబోండ్లకున్నిన్న... (ఒక్క తెప్రార్థింపఁగా) లాలించి తేలించి మెప్పించుచున్...సుఖానన్ చిరంజీవిగా వేక్కనున్నాఁడటంచున్ జగద్గీతచర్యాతివిస్తారుపేరన్ గుణ ధాముపేరన్ సంపన్నిదానీకృతాతుయ్యపద్మాక్షుసేవాధురీణోల్లసన్మాన సాంభోజపేరం గలాభోజపేరన్.........కవీంద్రు ల్నుతింపంగ నుద్దండవిద్వత్కవిత్వాంకుఁడైనట్టి శ్రీశేషయార్యుండు కైసేయుఁ శృంగారిణీదండకం బుర్వి నాచంద్రతారార్కమై వర్ధిలుంగాత !"—

దండకముపేరు మొదట లీలావతీదండకమని మొత్తుపత్రము మీఁదనున్నది దండకము చివర శృంగారిణీదండక మని చెప్పఁబడినది. ఈకవి కుద్దండుఁ డని బిరుదముగలదఁట. ఈదండకమంతయు ౧౩ పత్రములలోఁగలదు.

ఈదండకము తరువాయిని విశేషముగా ననేకులు రాజులపేర నంకితములైన చాటుపద్యములు గలవు.

(1) పైరామస్వామినృపునిమీఁది పద్యములు.

శా. శ్రీరంజిల్లగఁ బ్రాణభర్తమొదఁ దోఁచె స్వానురాగోదయం
బాహూఢిం దనలోన నిండి వెలికిం బైఁబర్వెనా నాఁగరం
గారున్ లేఁదొగరొప్పు మేనుగల శ్రీకాంతాంబుజాతాక్షిగం
భీరుండై తగు రామసామినృపునిం బ్రీతిం గృపం బ్రోవుతన్. ౧

మ. ధరలో నాజకుమారవృత్తి విబుధత్రాణోత్సుకస్ఫూర్తి శం
కరధర్మాహృతసారశక్తి సుమనఃకాంతాత్మవిఖ్యాతిచే
వరల న్నీవలరామమూర్తివె యనన్వర్థిల్లి తౌరార మేల్
స్మరసౌందర్యనిదాన దానఖని రామస్వామి భూపాగ్రణీ. ౨

శా. నీమాన్యం గటికేవి ? గనినంతే యాహిరణ్యోదరుం
జేమో యాహరినాభిగహ్వరము నందేదాఁగె నంతన్ హరిన్
ధామాంచద్భవదేకభక్తిదహరాంతర్లీనుఁ డైనిల్చె శ్రీ
రామస్వామి నృపాలచంద్ర యిది చిత్రం బయ్యెడిం డెల్పుమా. 3

కొన్నిపత్రములు విఱిగిపోయినవి. అందుఁ బెక్కుసీసములు విమలగుణ హార యానందవిభుకుమార, సరసవాగ్ధార శ్రీరామస్వామిధీర ? అని మకుటము కలవు. నిండుపద్యములు వ్రాయవలను లేదు. ఇట్టివి ౨౦ పద్యములున్నవి.

(2) అభఘరిచామధీరునిపై పద్యములు-

సీ. శ్రీనారాసింహ రాజీవాక్షపదభక్తి భూరిసత్కవులను బ్రోచుశక్తి
సకలవిద్యలయందు సంతతం బనురక్తి నీతిధర్మములందు నిండుయుక్తి
కలిదోషవిజయవిఖ్యాతియం దాసక్తి శిష్టులయందెల్ల శీతలోక్తి
తరుణులయందుఁ గందర్పకాభివ్యక్తి యిష్టులతోఁగూడి యెపుడు భుక్తి
యెసఁగ వెలసితి వౌరౌర యిప్పుడిలను, సంగరాకార కల్పద్రుమావతార
భళిర శ్రీలండకదిరి భూవరకుమార, సంగరకుమార యభఘరిచామధీర. ౧

సీ. చక్కెరపొంగలే సమరాన నెదిరించు మదవద్విరోధులమాంసరాశి
కమ్మనికూరలా కక్కసంపుతుటారి కుటిలవిద్వేషులగుండె లెల్లఁ
దాళిఫలమ్ములా దంటగొంటరి వీరమాన్యుల కుండలమస్తకములు
కజ్జాయరాసులా గడెమనేదారుల మేనుఁ గ్రొవ్వులు మెదడుమందఁ
బానకంబా రణాంగణవైరిభటుల, రాశిగావించు శిరముల రక్తధార
ధరను నీకత్తి యనెడు బేతాళునికిని, సంగరకుమార యభఘరిచామధీర.

ఇట్టివి ౧౬ పద్యము లున్నవి. నకుమ మూఁడాకు లిందు లేవని వ్రాసినారు. తొమ్మిదవ పద్యమునుండి ౧౩ పద్యమువఱకు దానిలోఁ బోయినవి.

రఘునాథరాజు మీఁది పద్యములునుగలవు. ఈపద్యములమకుటము కలితగుణపేటి కవికోటికల్పవాటి రమ్యవాగ్ఘాటి రఘునాథరాట్కిరీటి! కచ్చ యమ్మతిభూపాలుఘనకుమార విమలకవిచంద్ర రఘునాథమేదినీంద్ర! యని.

కొన్నిపద్యములు పూర్ణముగా లేవు.

మ. స్థిరలో యర్ఘరిచామభూమిపతి హే! నీవు ఘోరాజిరిం
బరరాజన్యముఖాబ్జబింబములు శేషంగంటిసేయుంగ భా
స్కరబింబంబును జంద్రబింబము వియత్కంజాతపత్రేక్షణా
ధరబింబంబును గంటిమె చెలఁగెఁ జిత్రం బేకవాక్యోన్నతిన్.

(3) చంద్రశేఖరనృపాలునిపై పద్యము.

శా. శృంగారాస్పదమైన సత్కరుణచే శ్రీరంగనాథుండు మా
తంగోత్తుంగతురంగముఖ్యబహుశాస్త్రశ్రేణి నీకిచ్చెనా

గాంగేయోపమ నీతిశౌర్యయుత వేత్కం గచ్ఛపద్వంశజా
రంగాధీశ్వరుచంద్రశేఖరనృపాలా పాలితార్థివ్రజా.

ఈప్రాసములో మూఁడునాల్గు చరణాలు మకుటముగాఁ గొన్నిపద్యములున్నవి.

ఉ. తెల్లమిగాఁగ ధీమణులఁ దేజనివాటి పిరంగికత్తిచేఁ
చెల్లునఁ దాఁకి శాత్రవుల పిక్కలు డొక్కలు చెక్కలుక్కలుం
జిల్లులు చేసి వేసితివి చెంగటిరాజులు మేలుమేలనన్
వల్లభముద్దురంగనరనాయకచంద్ర సురేంద్రవైభవా.

ఇట్టిమకుటముతో ౧౫ పద్యములున్నవి.

మ. దినమధ్యోద్భటసూర్యశౌర్యగుణసద్రీచీనసంభూతిచే
తన శత్రుక్షితిపాలజాలముల సంధన్ సందులన్ గొందులం
దున ఘూకావళిఁబోల్పన న్నిలిపి తోడ్తో మేలుగన్నా వహో
విను పర్వేశ్వరవిశ్వనాథ సుకృతీ విస్తారవాగ్మిమణీ.

ఇట్టిపద్యములుకొన్నిగలవు.

చ. వరవిజయాభిరామ శుభవైభవవిక్రమవిక్రమార్క నీ
గురుతరకీర్తికాంతకుచకుంభములం దిలసిల్లుస్వర్ణపు
స్సరమణిహారజాలముల నైపుణభాసిలె నబ్జజాండమున్
స్థిర మనుప్రోలురంగఘనుతిమ్మనృపాల కృపారసోజ్జ్వలా

ఉ. దానదయాస్వయాకబలధర్మపరాక్రమ చాపనైపుణిన్
ధీనిధిరంగరాజఘనతిమ్మనృపాలుఁడు పోలుఁ జంద్రునిన్
వానిమఱంది వానిసుతు వానిపితృవ్యుని వానిబావనున్
వానరుజన్ము వానరుజు వైఖరిమీఱఁగ ధారుణీస్థలిన్.

ఇట్టివి పెక్కుపద్యములున్నవి.

చ. ఘటనమొనర్చి స్వామిహితకార్యములెన్నక నిర్వహించి వి
స్ఫుటముగఁ గీర్తిఁగాంచె మును పొందుగ మంత్రియుగంధరుండు ది
క్తటముల వానిచందమునఁ గంటివి కీర్తిని పత్తికొండవేం
కటపతితిప్పయప్రభుశిఖామణి దానకళామరున్మణీ.

ఈప్రాసముపైఁ గొన్ని పద్యములున్నవి.

కౌటిలీయార్థశాస్త్రము.

వినయాధికారికము.

2. విద్యాసముద్దేశము.

ఆన్వీక్షికీస్థాపనము. (1)

ఆన్వీక్షికియు వేదత్రయంబును వార్తాశాస్త్రంబును దండనీతియు విద్యలనంబడు. ఆన్వీక్షికి వేదత్రయవిశేషం బగుటచే, దండనీతియు వార్తాశాస్త్రంబును వేదత్రయంబును మాత్రము విద్య లని మనుధర్మశాస్త్రానుసారుల మతము. లోకయాత్రావిదులకు వేదత్రయంబు సంవరణమాత్రం బగుటచే వార్తాదండనీతులే విద్య లని బార్హస్పత్యు లందురు. సర్వవిద్యాయోగక్షేమంబులును దండనీతియందుఁ బ్రతిష్ఠితంబు లగుట నదియే విద్య యని యౌశనసులమతము. విద్యలు నాల్గని కౌటిల్యునిమతము. వానివలన ధర్మార్థంబులు దెలియఁబడుటచే వానికి విద్యాభిధానము సిద్ధించినది.

సాంఖ్యయోగలోకాయతంబు లాన్వీక్షికివలనను ధర్మాధర్మంబులు వేదత్రయంబువలనను అర్థానర్థంబులు వార్తాశాస్త్రంబువలనను నయాపనయబలాబలంబులు దండనీతివలనను దెలియంబడు. వేదత్రయాదివిద్యలచేఁ బరీక్షింప నాన్వీక్షికి వ్యసనాభ్యుదయముల మనోదృఢత్వము ను బ్రజ్ఞావాక్యక్రియావైశద్యము నొసంగుచు లోకమున కుపకరించుచున్న దని స్పష్టపడఁగలదు. ఆన్వీక్షికియే సర్వవిద్యలకుఁ బ్రదీపంబు; సర్వకర్మంబుల కుపాయభూతంబు; సర్వధర్మంబుల కాశ్రయంబు.

(3) త్రయీస్థాపనము.

ఋగ్యజుస్సామవేదంబులు వేదత్రయంబు; అథర్వేతిహాసములఁ గూడి వేదము లనంబడు. వానికి శిక్షాకల్పవ్యాకరణనిరుక్తచ్ఛందోజ్యోతిషంబు లంగంబులు; చతుర్వర్ణ చతురాశ్రమంబుల స్వస్వధర్మ స్థాపనంబుచే వేదత్రయం బౌపకారికంబు.

అధ్యయనము, అధ్యాపనము, యజనము, యాజనము, దానము, ప్రతిగ్రహము బ్రాహ్మణులకు స్వధర్మంబులు. అధ్యయనము యజనము దానము

(1.) ఆన్వీక్షికి యనఁ దర్కతత్త్వపరీక్షణమును బ్రయోజనముగాఁ గలది.

శస్త్రజీవిక భూతరక్షణము క్షత్త్రియధర్మంబులు. అధ్యయనము యజనము దానము కృషి పశుపాలన వాణిజ్యంబులు వైశ్యధర్మంబులు. ద్విజశుశ్రూషయుఁ గృషిపశుపాలనవాణిజ్యంబులును శిల్ప కుశీలవత్వంబులును శూద్రధర్మంబులు.

స్వకర్మజీవనంబును, దుల్యభిన్నగోత్రజులతో వివాహబాంధవంబును ఋతుగామిత్వమును దేవపిత్రతిథిభృత్యులయందుఁ ద్యాగంబును శేషభోజనంబును గృహస్థునకు ముఖ్యధర్మంబులు. స్వాధ్యాయంబును అగ్నికార్యాభిషేకంబులును భిక్షాటనంబును బ్రాణంబున నైనను లెక్కసేయని గురుభక్తియు గురుఁడు లేనియెడ గురుపుత్రసబ్రహ్మచారులయం దట్టిగురుభావమున మెలంగుటయు బ్రహ్మచర్యంబున ననుష్ఠింపవలయు.

వానప్రస్థంబున బ్రహ్మచర్యము భూశయనము జటాజినధారణంబు అగ్నిహోత్రాభిషేకంబు దేవపిత్రతిథిపూజ వన్యాహారభక్షణంబు లనుష్ఠేయంబులు. జితేంద్రియత్వము నైష్కర్మ్యము నిష్కించనత్వము సంగత్యాగము వివిధగృహభిక్షాన్నసేవనము బాహ్యాభ్యంతరశౌచంబులు అరణ్యావాసంబును, బరివ్రాజకధర్మంబులు.

సర్వవర్ణాశ్రమంబులకు నహింస, సత్యము, శౌచము, అసూయలేమి, అనృశంసత్వము, క్షమయు సమానధర్మంబులు.

స్వధర్మానుష్ఠానంబు పరలోకసుఖంబును మోక్షంబును నొసంగును. స్వధర్మాతిక్రమణంబువలన లోకము సాంకర్యముచే నశించును. కావున రాజు తన ప్రజల స్వధర్మచ్యుతి నొందకుండ రక్షింపవలయును. సదాచారనియమములను వర్ణాశ్రమధర్మంబుల ననుసరించుచు స్వధర్మంబుల ననుష్ఠించుమనుజుఁ డిహపరలోకముల సుఖంబు నొందును. వేదత్రయరక్షితం బగులోక మభివృద్ధి నొందును గాని నశింపదు.

4. వార్తాదండనీతిస్థాపనము.

కృషి పశుపాలనము వాణిజ్యవిషయకము వార్తాశాస్త్ర మనఁబడు. ధాన్యపశుహిరణ్య కుప్య[1] విష్ట్యాదు[2]ల సేకరించుటకీ శాస్త్ర ముపకరించును. వార్తాశాస్త్రలభ్యము లగుకోశదండంబులవలన రాజు స్వపక్షపరపక్షవశీకరణ మొనర్పఁగలఁడు.

1. కుప్యమనుటచే స్వర్ణరజతాతిరిక్త మగు తామ్రాదులును ఆరణ్యక వస్తువిశేషములును ధ్వనితము
2. విష్టి-కూలివాఁ; కూలిపనిచేయువాఁడు.

ఆన్వీక్షికీ త్రయీ వార్తాశాస్త్రంబుల యోగక్షేమసాధనము దండశాస్త్రము. ఆశాస్త్రమున నుపపాదింపఁబడు నీతియే దండనీతి నాఁబడు. దండనీతి వలన నలభ్యార్థంబులు లభియించును; లభ్యములు రక్షితంబు లగును; రక్షితంబు లభివృద్ధి నొందును; వర్ధితంబులు తీర్థాదికంబుల వినియోగింపఁబడును. లోకయాత్రయే దండనీతిపై నాధారపడియుండుఁ, గావున లోకయాత్రార్థు లగు మనుజులు నిత్య ముద్యతదండులై యుండవలయును. (1)దండమువలె సర్వభూత వశీకరణసాధనము వేఱొండు లే దని యాచార్యులమతము.

కౌటిల్యమతానుసార మది సరికాదు. ఉగ్రదండనమును విధించెడిరాజు ప్రజల కుద్వేగజనకుఁ డగును. మృదుదండనవిధానమువలన రాజు పరిభవింపఁబడును. అర్హదండవిధానము వలన నాతఁడు పూజ్యుఁ డగును. సువిజ్ఞాతప్రణీత మగు దండమువలనఁ బ్రజలు ధర్మార్థ కామంబుల యోజింతురు. అజ్ఞాన కామ క్రోధంబులచే దుష్ప్రణీత మగుదండనము వానప్రస్థపరివ్రాజకులకుసైతము క్రోధజనక మగును. గృహస్థులవిషయమున నిఁకఁ దెలుపనేల? దండనాభావము వలన మాత్స్యన్యాయ ముద్భవించును. దండనాధికారి లేమి బలవంతుఁడు బలహీనులను (2)బీడించును. సుప్రణీతదండ రక్షణము వలన దుర్బలులు బలయుక్తు లగుదురు.

రాజదండపాలితు లగుచోఁ జతుర్వర్ణాశ్రమంబుల మెలఁగుప్రజలు స్వధర్మానుష్ఠానపరులై సుఖంబుగ నుందురు.

5. వృద్ధసంయోగము.

ఆన్వీక్షికీత్రయీవార్త లను విద్యాత్రయం బందువనే దండాధీనం బని తెలియనగు; ప్రాణుల యోగక్షేమావహం బగుదండనీతియు వినయంబు(3)పై నాధారపడి యుండు.

వినయము కృతక స్వాభావికంబుల రెండు విధములు. శాణఘర్షణాది సంస్కరణంబుచే ఖనిజం బగుద్రవ్యంబును సంస్కరింప నగుఁ గాని శిలాఖండంబుల సంస్కరింప వలను పడదు. అటులే శుశ్రూష, శ్రవణ, గ్రహణ, ధారణ, విజ్ఞాన, ఊహా, పోహ, తత్త్వాభినివేశగుణసంపన్నులు దక్క నితరులు వినయంబుచే సంస్కరింపఁబడరు.

---

1. మూలమున దండశబ్దము దండనము, చతుర్విధోపాయంబుల నొకయుపాయమగు దండము, దండనమును విధించెడిరాజు అనునర్థములఁ బ్రయోగింపఁబడినది.
2. గ్రసతే- గ్రసించును అని మూలము, 3 శిక్షణము.

ఆచార్యప్రమాణంబుచే విద్యాభ్యసనకాలమున శిష్యులకు నియమశిక్షణంబులు కలుగును.

నిర్వృత్తచౌలకర్ముండై గణితంబును, లిపియు, నుపనయనసంస్కారానంతరము శిష్టులవలన వేదత్రయాన్వీక్షికీవిద్యల నధ్యక్షుల(1) వలన వార్తాశాస్త్రంబును బ్రవచనప్రయోగకుశలు లగుశాస్త్రజ్ఞులవలన దండనీతియు నభ్యసింపవలయు.

షోడశవర్షప్రాయంబువఱకు బ్రహ్మచారియై యనంతరము గోదానం బొనర్చి వైవాహికంబు వడయవలయు. శిక్షణం బెవ్వరివలన లభియించునో యట్టివిద్యావృద్ధుల నిత్యము సేవించుచు వినయవృద్ధి నొందవలయును.

పూర్వాహ్ణమున గజాశ్వరథప్రహరణవిద్యాశిక్షణంబు నొందుచు నపరాహ్ణము నితిహాసశ్రవణంబునఁ గడపవలయు. పురాణము, ఇతివృత్తము, ఆఖ్యాయిక, ఉదాహరణము, ధర్మశాస్త్రము, అర్థశాస్త్రము, నితిహాసంబులనంబడును. శేషించిన యహోరాత్రంబుల నూతనవిషయగ్రహణంబును గృహీతచింతనంబు నగృహీతపునఃపునఃశ్రవణంబును జేయవలయును.

శ్రవణంబువలనఁ బ్రజ్ఞయుఁ బ్రజ్ఞవలన యోగంబును(2) యోగంబువలన నాత్మ్యాతిశయంబును గలుగుచున్నవి. ఇదియే విద్యవలనఁ గలుగుఫలంబు.

విద్యావినీతుఁడును, బ్రజాశిక్షణాసక్తుఁడునై సర్వభూతహితంబును గోరు నృపుఁ డనన్యం బగుపృథివీసామ్రాజ్యము ననుభవించును.

6. ఇంద్రియజయము- అరిషడ్వర్గత్యాగము.

విద్యావినయహేతు వగునింద్రియజయంబు కామక్రోధలోభమానమదహర్షత్యాగంబువలన లభించును. శబ్దస్పర్శరూపరసగంధంబులయందుఁ గర్ణత్వగక్షిజిహ్వాఘ్రాణేంద్రియంబు లవిరుద్ధప్రవృత్తి నొందుటయే యింద్రియజయంబు. శాస్త్రార్థానుష్ఠానంబు నదియె. ఏలయన శాస్త్రంబులచేఁ బ్రతిపాద్యమానంబగునది యింద్రియజయమే.

ఇంద్రియంబుల విరుద్ధవృత్తివలనఁ జతుస్సముద్రముద్రితధరావలయపాలకుండైనను రాజు శీఘ్రముగ నశించును. దాండక్యాపరనాముఁ డగు భోజుఁడు కామంబుచే బ్రాహ్మణకన్య నపహరించి వైదేహుఁ డగుకరాళునివలె

1. అధికారులు.
2. అనుష్ఠానమున శ్రద్ధగహించుట.

నే నబంధురాష్ట్రంబుగ నశించెను. కోపంబుచే బ్రాహ్మణభృగువులయెడ నపరాధ మొనర్చి జనమేజయతాళజంఘులును లోభంబుచేఁ జాతుర్వర్ణ్యధనంబుల నపహరింప యత్నించి సౌవీరుఁ డగు యజబిందుఁడును, ఐలుండును వినాశ మొందిరి.

మానంబుచేఁ బరదారరాజ్యాంశంబుల నొసంగక రావణదుర్యోధనులును మదంబుచేఁ బ్రజల నవమానపఱిచి దంభోద్భవహైహయార్జునులును హర్షంబుచే నగస్త్యుని వంచింపఁ దలఁచి వాతాపియు, వ్యాసశప్తు లై యాదవులును నశించిరి.

మఱియుఁ బలువురు రాజులు జితేంద్రియత లేమి శత్రుషడ్వర్గపీడితు లై బంధురాష్ట్రములతో వినాశము నొందిరి. శత్రుషడ్వర్గమును జయించి జితేంద్రియు లై జామదగ్న్యుఁ డగు నంబరీషుఁడును నాభాగుఁడును మహీచక్రమును జిరకాల మనుభవించిరి.

7. ఇంద్రియజయము- రాజర్షివృత్తము.

అరిషడ్వర్గత్యాగంబుచే నింద్రియజయము నొందవలయు. వృద్ధసంయోగంబుచేఁ బ్రజ్ఞను, చారులచే నక్షియుగవ్యాపారంబును, ఉద్యోగంబుచే యోగక్షేమసాధనంబు ను గార్యానుశాసనంబుచే స్వధర్మస్థాపనంబు ను విద్యోపదేశంబుచే వినయంబును అర్థసంయోగంబుచే లోకప్రియత్వమును వడసి సర్వజనహితంబుగ లోకయాత్ర నొనరింపవలయును. అటులు విజితేంద్రియుఁ డై పరస్త్రీ ద్రవ్య హింసాకర్మంబులను స్వప్నములఁ గూడ ననృతము చపలత యవినీతవేషధారణము ననర్థసంయోగము నధర్మానర్థసంయుక్తంబు లగు వ్యవహారంబులను వర్జింపవలయును.

ధర్మార్థంబుల కవిరోధంబుగఁ దృతీయ పురుషార్థం బగు కామంబును సేవింపవలయు. సుఖరహితుఁ డై యుండుట చనదు. త్రివర్గంబు లన్యోన్యానుబంధంబు లగుటచే వానిని సమంబుగ సేవింపవలయును. ధర్మార్థకామంబులయం దేదైనను విపరీతంబుగ సేవితం బగునేని యది శేషించిన పురుషార్థద్వయంబును బీడన మొనరించును.

ధర్మకామంబు లర్థసాధ్యంబు లగుటచే నర్థమే ప్రధాన మని కౌటిల్యునిమతము.

అపాయస్థానంబుల వారించుచు ఛాయానాళికాప్రతోదనము(1)ల రహస్యప్రమాదములను నివారణ మొనర్చెడి యాచార్యామాత్యవరులను వారివారిస్థానముల నియమింపవలయును.

చక్రాంతరసహాయంబు లేక నేకచక్రం బెట్టు లుపకరింపదో యట్లే సచివసహాయంబు లేక రాజ్యతంత్రము నిర్వహింపఁబడదు. కావున సచివుల నేర్పఱిచి రాజు వారల యభిప్రాయ మెఱుఁగవలయును.

8. అమాత్యోత్పత్తి.

శౌచసామర్థ్యంబులఁ బరీక్షించి యుండుటచే సహాధ్యాయుల నమాత్యులుగ నొనర్పవలయు. అట్టివారే విశ్వాసయోగ్యు లగుదురు. ఇది భారద్వాజుని మతము.

విశాలాక్షుని మతానుసార మిది సరికాదు. వారితోఁగూడి బాల్యక్రీడ లొనర్చి యుండుటచే, వారు రాజును బరిభవింతురు. ఎవరు సమానశీలవ్యసనాత్మకులో, ఎవరిరహస్యములు రాజునకుఁ దెలియునో, యట్టివా రమాత్యులుగ నుండఁదగును. స్వరహస్యభేదనభయంబుచే వారు రాజున కపరాధ మొనర్పరు.

అట్టిభయం బుభయులకు సమానంబు. తనరహస్యంబులు వారలకుఁ దెలిసియుండుటచే వారికృత్యాకృత్యంబుల రా జనుసరింపవలసివచ్చును. ఎవరికిఁ దనరహస్యంబుల నెఱుకపఱుచునో యట్టివారలకు రాజు వశుఁడగును. ప్రాణాపాయసమయంబుల నెవ్వ రుపచరింతురో యట్టివిధేయానురాగుల నమాత్యులఁ జేయవలయు నని పరాశరులు వచించుచున్నారు.

అది ప్రభుభక్తిజనితము గాని బుద్ధిగుణవిశేషంబు గాదు. ఎవరు ద్రవ్యోత్పత్తిమార్గంబుల నియుక్తులై యాదిష్టానుసారము గాని విశేషంబుగఁ గాని యార్జింతురో యట్టిపరీక్షితగుణసంపన్నుల నమాత్యవరులుగ నియోగింపవలయు నని పిశునమతము. అది సరి కా దని కౌణపదంతుఁ డిట్లు వచించుచున్నాఁడు. వారికి శేషించిన గుణము లలవడవు. పితృపైతామహక్రమాగతంబుగ నెవ రనుభూతాపదానంబుల(2)చే నమాత్యపదవికర్హులగుదురో యట్టివారి

1. కార్యాంతకాలాతిపాతనాదనంబుచే నిష్టకర్మంబులకు విఘ్న మేర్పఱిచి మనోవ్యథ నొసంగుట ప్రతోదశబ్దముచే సూచింపఁబడెడి.

2. కులక్రమాగతరాజ్యసంబంధానుభవంబులు.

నెన్నవలయును. వారు పరిచయవిశేషంబుచే, రాజు తనయొక నపరాధ మొనరించినను సైరింతురు. అమానుషంబులగు జంతువులయందు సైత మిట్టిది గన్పడుచున్నది. గోవులు పరిచితగోగణంబులఁ జేరును గాని యపరిచితగోగణంబుల నెన్నఁడును జేరవు గదా.

అట్టివారు రాజ్యవిభవంబు నపహరించి స్వతంత్రు లగుదురు. కావున నూతనంబుగ నీతికోవిదుల నమాత్యులఁ జేయవలయు. నూతను లగుట రాజును యమునివలె నుగ్రదండధరునిగా భావించి యపరాధ మొనర్ప యత్నింప రని వాతవ్యాధునిమతము.

బాహుదంతీపుత్రునిమతానుసారము కేవలము శాస్త్రజ్ఞానసంపన్నులై యనుభవము లేనియమాత్యులవలన రాజు విషాదము నొందును. గుణంబు ప్రధానం బగుటచే నభిజనప్రజ్ఞాశౌచశౌర్యానురాగయుక్తు లగుపురుషుల కమాత్యపదవి నొసంగవలయును.

కార్యసామర్థ్యంబులచే బురుషతారతమ్యంబు నిర్ణీత మగుట నిదియే యుత్తమపద్ధతి యని కౌటిల్యునిమతము.- దేశకాలకర్తానుగుణం బగు కార్యసామర్థ్యంబుచే నమాత్యగుణంబుల నరసి యట్టివారల నమాత్యులుగా నొనరింపవలయుఁ గాని మంత్రులఁ జేయఁజనదు.

౨. (1)మంత్రిపురోహితోత్పత్తిక్రమము.

జానపదుండును, విశుద్ధాన్వయుండును, స్వవగ్రహుండును(2), శిల్పశాస్త్రజ్ఞుండును, అర్థశాస్త్రవిశారదుండును, ప్రాజ్ఞుఁడును, జ్ఞాపకశక్తిగలవాఁడును, దక్షుండును, వాగ్మియు, ప్రగల్భుఁడును, ప్రతివక్తృత్వప్రతికర్తృత్వసామర్థ్యములు గలవాఁడును, ఉత్సాహప్రభావయుక్తుఁడును, క్లేశమును, సహించువాఁడును, శుచియు, మిత్రుఁడును, దృఢభక్తియుతుఁడును, శీలబలారోగ్యసత్త్వసంయుక్తుఁడును, స్తంభచాపల్యవర్జితుండును, సౌమ్యుండును, వైరంబుల నుత్పాదింపనివాఁడు నగు పురుషుని ప్రధానామాత్యునిఁ జేయవలయును. పైగుణంబులఁ జతుర్థాంశహీనుండు మధ్యముండును, అర్ధగుణహీనుం డధముండు నగును.

అందు జనపదత్వావగ్రహంబుల నాప్తులవలనను, శిల్పాదిశాస్త్రజ్ఞానమును దుల్యవిద్యావిశారదులవలనను, ప్రజ్ఞయు, జ్ఞాపకశక్తియు, దక్షతయుఁ గార్యానుష్ఠానంబువలనను, వాగ్మితయుఁ బ్రగల్భతయు, ప్రతిభావత్త్వంబును

1. ప్రధానామాత్యుఁడు. 2. సుఖంబుగఁ బ్రమాదములఁ దప్పించుకొనువాఁడు.

గార్యకథనప్రసంగంబువలనను, ఉత్సాహప్రభావక్లేశసహిష్ణుత్వంబుల నాపద లందును, శౌచంబును, మిత్రత్వమును, దృఢభక్తియు సమాచరణంబువలనను, శీలబలారోగ్యసత్త్వంబులును, స్తంభచాపల్యరాహిత్యమును సహవాసజనుల వలనను, సౌమ్యతయు వైరరాహిత్యమును బ్రత్యక్షముగను దెలియవలయును.

రాజవ్యవహారంబు ప్రత్యక్ష పరోక్షానుమేయంబులపై నాధారపడి యుండు. అందు స్వయముగఁ జూచి గ్రహించినది ప్రత్యక్షము నాఁబడు. ఆప్తవాక్యావగతంబు పరోక్ష మనఁబడు. అనుష్ఠితంబు లగుకర్మలవలనఁ జే యఁబోవుకర్మల పరిణామంబు గ్రహించు టనుమేయంబు.

రాజకార్యంబులు వివిధములై, వివిధదేశానుష్ఠానంబు లైనను దేశకాల వ్యత్యాసంబు లేక జరుపుటకు రాజు తన పరోక్షమున నమాత్యవరుల నియో గింపవలయును. ఇదియే యమాత్యులధర్మము.

ప్రశంసనీయకులశీలసమన్వితుఁడును, వేదషడంగ, శకునజ్యోతిషంబుల శిక్షితుండును, దైవమానుషకృతంబు లగునాపదల నధర్వమంత్రప్రయోగం బులచేఁ బ్రతిఘటింప సమర్థుండు నగువానిని బురోహితునిఁ జేయవలయును. ఆచార్యుని శిష్యుఁడును, జనకునిఁ బుత్రుండును, యజమానుని భృత్యుఁడును వలె రాజు పురోహితు ననుసరింపవలయును.

పూర్వోక్తగుణసంపన్ను లగుపురోహితామాత్యులచే వర్ధితమై, శాస్త్రో క్తానుష్ఠానంబు నొనర్చు క్షత్రియకులంబు శస్త్రరహిత మైనను నజేయ మై మిక్కిలి యభివృద్ధి నొందును.

10. అమాత్యపరిశోధనము.

మంత్రిపురోహితసహితుఁడై సామాన్యాధికారపదంబుల నియోజించి రాజు తనయమాత్యుల వక్ష్యమాణవిధంబుగఁ బరిశోధింపవలయును.

అయాజ్యయాజనాధ్యాపనముల(1) నియుక్తుఁడై కుపితుఁ డగుపురోహి తుని రాజు తొలఁగింపవలయును. అట్టిపురోహితుఁడు గూఢపురుషులచే నమా త్యవరుల నొక్కొక్కరిని భేదోపాయమువలన విడఁదీయుటకై శపథపూర్వక ముగ వారి కిట్లుపదేశింపఁ జేయవలయును. మనరా జధార్మికుఁడు. కావున నాతనిస్థానమున ధార్మికునిగాని తత్కులసంజాతుని గాని, యాటవికుఁ డగుసా మంతుని గాని, కులీనుఁడును, బూజార్హుఁడు నగు మఱియొకనినిగాని బందీకృతుని

1. యాజన మెుగ్యనర్హు లగువారల యాజనాధ్యాపనముల నియుక్తుఁడై.

ధాతుమాల.

అ

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అక్కళించు	కుక్షినిమ్నీకరణే	*స కడుపుపల్లముచేయుట
అగలు	విదారణే	అ పగులుట
అగ్గించు	స్తుతౌ	స స్తుతియించుట
అంగలార్చు	దైన్యరోదనే	అ దైన్యముగా నేడ్చుట
అగపడు, అగుపడు	దర్శనవిషయే	అ దృశ్యమవుట
అగ్గపడు	అధీనతాప్రాప్తౌ	అ అధీనత్వమును బొందుట
అగ్గలించు	దుస్సహాధిక్యే	అ వెక్కసమవుట
అచ్	ఆధమర్ణ్యే	స అప్పుపడుట
	అన్యాయదానే చ	అ అన్యాయముగానిచ్చుట
అంటు	స్పర్శే	స తాఁకుట
	సంశ్లేషణే	అ రంగు మొదలైనది వస్త్రాదులనంటుట
	అభ్యంజనే	స అభ్యంగనము సేయుట
అటమటించు, అటమరించు	వంచయిత్వాహరణే	స వంచించి హరించుట
† అటకాయించు, అడ్డగించు	నిరోధనే	స నిరోధించుట
అడఁగు	నాశే	అ నశించుట
	వినయే చ	అ వినయము వొందుట
అడుగు	యాచనాయాం ప్రశ్నే చ	స యాచించుట, ప్రశ్న సేయుట
అడుగుకొను, అడుక్కొను	సాంత్వనాయాం	స సాంత్వనసేయుట
	స్వార్థయాచనాయాం	తనకై యాచించుట
	స్వార్థప్రశ్నే చ	తనకై ప్రశ్న సేయుట
అడు	తలప్రహారే	స అఱచేతఁ గొట్టుట
అడిచిపడు	అత్యౌద్ధత్యే	అ మిడిసిపడుట

* స సకర్మకము. అ అకర్మకము. † గ్రామ్యము = మ్లేచ్ఛము.

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అడరు	ప్రకాశే	అ ప్రకాశించుట
అడరించు	ప్రయోగే	స ప్రయోగించుట
అడలు	ఉచ్చైరోదనే	అ గట్టిగా నేడ్చుట
	భయేచ	భయపడుట
అడుగంటు	అధోగమనే	అ క్రిందికిఁబోవుట
	అంధోవిదాహేచ	అన్నాదులడుగుమాఁడుట
అడ్డపడు	ప్రతిబంధే	అ ప్రతిబంధక మవుట
	తిర్యక్పతనే	అడ్డముగాఁ బడుట
	దర్శనప్రతిబంధకతయాంతరావస్థానేచ	చూడవలసినవస్తు వగుపడకుండ నడుమనుండుట
అణఁగు, అణుగు	నాశే, వినయే	అ నశించుట, వినయముపొందుట, క్రుంగుట
	అధోవసర్పణేచ	
అణవరించు	బుద్ధికరణేనపోషణే	స బుద్ధిచెప్పి పోషించుట
అతుకు	సంయోగే	అ కూడుట
అదుకు	సంయోజనేచ	స కూర్చుట
అద్దు	ఉదనే	స నీళ్లలోఁదడుపుట
	వస్త్రాదిరంజనేచ	అద్దకము వేయుట
అందు	ప్రాప్తౌ	స పొందుట
	విప్రకృష్టస్యస్పర్శయోగ్యతాయాంచ	అ చేతముట్టఁదగుట (దూలమందెనని)
అందుకొను	గ్రహణే	స గ్రహించుట
	విప్రకృష్టస్యస్పర్శనేచ	చేతముట్టుకొనుట (దూలమందుకొను)
అందగించు	అలంకారే	అ అందమగుట
	పరోక్తి సంయోగే	అ ఒకనిమాటలోఁ గలసికొనుట
	అలంకరణేచ	స అందముచేయుట
అదుము	అధఃప్రాపణే	స క్రుంగఁజేయుట
అదరు, అదురు	కంపనే	అ కంపించుట
అదరిపడు	ఆకస్మికకంపనే	అ ఆకస్మికముగఁ గంపించుట
అదల్చు, అదలించు, అదిలించు	పశ్వాదినివారణే	స పశ్వాదులను దోలుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అనుఁ	చలనే	అ చలించుట
అను	ఉక్తౌ	స చెప్పుట
అనుపించుకొను అనిపించుకొను	ఉక్తే	అ చెప్పఁబడుట
అనుకొను	స్వయ మనుసంధానే	స తనలోఁదాను దలఁచుట
అనఁగిపెనఁగు	సంవాసేన స్నేహంసంపాద్య కార్యేషుసహప్రవృత్తౌ	అ సహవాసముచేత స్నేహము సంపాదించుకొనియొకనితోఁగూడ బనులయందుఁబ్రవర్తించుట—అన్యోన్యప్రీతిగా నుండెననుట.
అనుచు, అనుపు అంపు, అంపించు	ప్రస్థాపనే ప్రేషణేచ	స పంపించుట
అప్పళించు	ఆస్ఫాలనే	స భుజములుమొదలైనవి చఱచుట
అప్పగించు	అర్పణే	స ఒకనివశముచేయుట
అబ్బు	లభ్యతాయాం	అ లభ్యమగుట
అమ్ము	విక్రయే	స విక్రయించుట
అమరు అమురు	శోభాయాం సిద్ధౌచ	అ శోభించుట సిద్ధించుట
అయిదుపదిచేయు	పరాగతౌ	అ వెనుకదీయుట
అరుగు	గతౌ	అ పోవుట
అరుగుదెంచు అరుదెంచు	ఆగమనే	అ వచ్చుట
అరయు	విచారణే మార్గణేచ	స విచారించుట వెదకుట
అరికట్టు	నిరోధనే	స నిరోధించుట
అఱు	నాశే హ్రాస్యేచ	అ నశించుట తగ్గుట
అఱుగు	జీర్ణతాయాం, లోహాదీనాం ఘర్షణేన హ్రాస్యేచ	అ జీర్ణలచుట, లోహాదులు తోముట మొదలగువాని చేతఁ దగ్గిపోవుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
అటు, అఱు	ఉద్ఘోషే	అ ఉద్ఘోషించుట
అఱువు	గ్రహణాదిశక్యతాయాం, లభ్యతాయాంచ	అ పట్టుకొనుటకుశక్యమవుట చేతికి అఱువుట, దక్కుట
అఱువుకొను	ప్రాప్తస్యజీర్ణకరణే	స ప్రాప్తమైనదానిని జీర్ణము చేసికొనుట
అఱుము	ఆక్రమణే	స ఆక్రమించుట
అలుకు	గోమయాదిలేపనే	స పేడమొదలగువానిచే లేపనము సేయుట
అలుగు	రోషే	అ రోషముపొందుట
అలంచు	పీడనే	స పీడించుట
అలందు	చర్చనే	స గంధముమొదలైనవి పూసికొనుట
అలందురు	దుఃఖే	అ దుఃఖపడుట
అలము	వ్యాప్తౌ	స వ్యాపించుట
అలయు, అలియు	శ్రాంతౌ	అ శ్రాంతుఁడగుట
అలరు	వికాసే, సంతోషేచ	అ వికసించుట-సంతోషించుట
అలవడు	అభ్యస్తే	అ అలవాటుపడుట
అల్లాడు అల్లల్లాడు అల్లనాడు	అనవలంబస్పందే	అ అవలంబనము లేక కదలుట
అల్కు	భయే	అ భయపడుట
అల్లు, అల్లు	అన్యోన్యగ్రథనేన నిర్మాణే	స అల్లికగానిర్మించుట, నాఁపయల్లెను
	లతాదిప్రసరణేచ	అ తీఁగమొదలైనది ప్రసరించుట
అవ్వు	భవనే	అ అవ్వుట
అవియు అవిడు	రూపపరామర్శే	అ రూపుచెడిపోవుట
అవుడుగఱు	కోపేనోష్ఠదంశనే	అ కోపముచేతఁ బెదవులు కొఱికికొనుట

ఆ

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఆఁకొను	క్షుధితే	అ ఆఁకలిగొనుట
ఆఁగు	అనాశావస్థానే	అ నశింపక నిలుచుట
	అనాశావస్థాపనేచ	స నశింపకుండ నిలుపుట
ఆఁచు	అనాశావస్థాపనే	స నశింపకుండ నిలుపుట
ఆటు	కార్యారంభసమర్థతాయాం	అ పనికిఁదాళుట (ఈకత్తి యుద్ధమున కాఁటును)
	పర్యాప్తౌచ	చాలుట (ఈయన్నమందఱకు నాటెను)
ఆడు	కృత్తౌ	అ కృత్తము చేయుట
	భాషణాదౌచ	స మాటాడుట, మాటచెప్పుట, తానమాడుట, తానము సేయుట
ఆను	పానే	స త్రాగుట
	ఉపధానేచ	చేరుకొనుట
ఆనుకొను	ఉపధానే	స చేరుకొనుట
ఆదమఱు	జ్ఞప్తిభ్రంశే	అ జ్ఞప్తిదప్పుట
ఆఁపు	అనాశావస్థాపనే	స నశింపకుండ నిలుపుట
ఆపోవు	తృప్తౌ	అ తృప్తియౌట
ఆమతించు ఆమెతించు	సత్కృత్యాహ్వానే	స సత్కారపూర్వకముగాఁ బిలుచుట
ఆరగించు	భోజనే	స భుజియించుట
ఆరయు	పరిశీలనే	స పరిశీలించుట
	ఆర్తివారణేచ	ఆర్తి వారించుట
ఆరాయు	పరిశీలనే	స పరిశీలించుట
ఆరు	పూర్తౌ	అ నిండుట
ఆరితేఱు	సమర్థీభవనే	అ సమర్థుండౌట
ఆఱు	నిర్జలీభావే	అ నిర్జలమౌట, ఎండఁజనుట
	ఉష్మశాంతౌ	వేఁడిశమించినౌట
	దీపాదీనాం నాశేచ	దీపాదులు నశించుట

ధాతువు	సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఆర్చు	ఉద్ఘోషే	స ఉద్ఘోషించుట
	దీపాదినిర్వాపణేచ	దీపాదులు చల్లార్చుట
ఆర్పు	దీపాదినిర్వాపణే	స దీపాదులు చల్లార్పుట
ఆలకించు	సావధానశ్రవణే	స సావధానముగా వినుట
ఆలించు		
ఆవులించు	జృంభణే	అ ఆవులింత విడుచుట
ఆవలిగచు		
ఆవటిల్లు	భూతాదీనా మావేశే	అ భూతాదులావహించుట
ఆవటించు		

ఇ

ఇంకు	నిర్జలీభావే	అ నిర్జలమగుట
ఇగ్గు	ఆకర్షణే	స ఈడ్చుట
ఇగ్గులాడు	అన్యోన్యాకర్షణే	అ అన్యోన్యమీడ్చికొనుట
ఇగురు	నిర్జలీభావే	అ నిర్జలమగుట
ఇగుర్చు	పల్లవోద్భేదే	అ చిగిరించుట
ఇగిలించు	దంతాన్ ప్రదర్శ్యావస్థానే	అ పండ్లు తెఱచికొనియుండుట
	అశ్వఘోషేచ	గుఱ్ఱము శబ్దించుట
ఇచ్	దానే	స దానముచేయుట
ఇచ్చగించు	సమ్మతౌ	స సమ్మతించుట
ఇడు	దానే, నిధానేచ	స ఇచ్చు, ఉంచు మొ॥
ఇడియు	విశ్లేషే	అ విరియుట
ఇనుకు	నిర్జలీభావే	అ నిర్జలమౌట
ఇందు		అ భక్షింపఁబడిన యన్నాదులు దక్కుట
ఇనుమడించు	ద్విగుణీభావే	అ ద్విగుణమగుట
ఇబ్బడించు	ద్విగుణీకరణేచ	స ద్విగుణము సేయుట
ఇమ్మడించు		
ఇముడు	సంకుచితస్థలేపర్యాప్తావస్థానే	అ సంకుచితస్థలంబునఁ జాలియుండుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఉప్పొంగు	అ	ఉద్వేల్లనే	పైకిఁబొంగుట
ఉప్పతిలు / ఉప్పతిల్లు	అ	ఉద్భవే	ఉద్భవించుట
ఉప్పతించు	స	ఉత్పాతానుధ్యానే	ఉత్పాతమనియెంచుట అనఁగాఆశ్చర్యమనియెంచెననుట.
ఉబ్బు / ఉబుకు	అ	పీనతాయాం	బలియుట,
		సంతోషేచ.	సంతోషించుట
ఉబ్బరించు	అ	ఉచ్ఛూనతాయాం	ఉబ్బుగానౌట
	స	ఉచ్ఛూనీకరణేచ	ఉబ్బుగాఁజేయుట
ఉముచు / ఉమియు	స	నిష్ఠీవనే	ఉమ్మివేయుట
ఉమ్మగిలు	అ	ఊష్మణాపాకే	ఆవిరిచేతఁబక్వమౌట
ఉమ్మవించు	అ	నివాతోష్మణి	గాలిలేనందున ఉక్కగానుండుట
ఉరడించు	అ	విజృంభణే	విజృంభించుట
ఉరియు	అ	విస్రంసే	విడిపోవుట
ఉరలు	అ	విస్రంసే	విడిపోవుట
		పతనేచ	పడిపోవుట
ఉరళించు	అ	శోభాయాం	శోభించుట
ఉరుము	స	సకోపదర్శనే	కోపముగాఁజూచుట
		హుంకారేచ	హుంకారముసేయుట
ఉరియాడు	అ	కంపనే	కంపించుట
ఉఱు	అ	అర్హత్వే	అర్హమవుట
	అ	హానౌ	తగ్గిపోవుట
	స	బహూకరణేచ	గొప్పగాఁజూచుట
ఉఱుకు	అ	ధావనే	పరుగెత్తుట
	అ	ఊర్ధ్వభాగాత్పతనేచ	మీఁదినుండి దుముకుట
ఉఱియు	అ	వర్షజలస్రావే	వాననీళ్లు స్రవించుట
ఉఱుము	అ	మేఘగర్జితే	మేఘముగర్జించుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఉబ్బులూఁగు ఉబ్బూఁత లూఁగు	అ	డోలనాతిశయే కార్యాత్యుత్సాహే చ	మిక్కిలియూఁగుట పనియందు మిక్కిలి ఉత్సాహయుక్తుఁ డౌట
ఉలుకు ఉలికిపడు	అ	ఆకస్మికవల్గనే	ఆకస్మికముగా నదిరిపడుట
ఉవ్విళ్ళూరు	అ	గృధ్నుతాయాం	మిక్కిలిమనసుపడుట
ఉసుము	స	వస్త్రక్షాళనే	వస్త్రక్షాళనముచేయుట
ఉసికొలుపు	స	శునాంప్రేరణాయాం	కుక్కలఁ బ్రేరేపించుట
ఉసూరను ఉసురను ఉస్సురను ఉస్సను	అ	నిర్వేదే	విసుకుట

ఊ

ఊకొను ఊకొట్టు	స	శ్రవణే	వినుట
ఊకించు	స	చాలనే	కదలించుట
ఊఁగు ఊఁగులాడు	అ	డోలనే	ముందటికి వెనుకకుఁ గదలుట
ఊఁచు ఊఁచిపోవు	అ	రోగేణ కేశభ్రంశే	తల రోగముచే వెండ్రుకలు లేనిదగుట
ఊఁచు	స	డోలాచాలనే నిష్ఠీవనేచ	ఉయ్యెలనూఁగఁజేయుట ఉమియుట
ఊటు	స	పశ్వాదీనాం నిశ్శేషపానే	పశ్వాదులు నిశ్శేషముగాఁ ద్రాగిపోవుట
ఊడు	అ	పలాయనే విస్రంసేచ	పలాయితుఁడౌట విడిపోవుట
ఊడు ఊడ్చు	స	అంకురారోపణే ధూళినిర్హారే విస్రంసనే భూషణావమోచనే	మొలకలునాటుట దుమ్ముద్రోసివేయుట వదిలించుట సొమ్ములుతీసివేయుట

ధాతువు		సంస్కృతార్థము	తెలుఁగర్థము.
ఊఁదు	స	ఆధ్మానే	శంఖాదులుపూరించుట
	స	అవష్టంభే	ఆనుకొనుట
	అ	ఉచ్ఛ్వానతాయాంచ	లావౌట
ఊను	స	అవలంబే	అవలంబించుట
ఊయు	స	నిష్ఠీవనే	ఉమ్మివేయుట
ఊర్చు	అ	శ్వాసే	నిట్టూర్పువిడుచుట
ఊరార్చు	స	అనునయే	అనునయించుట
ఊరడిలు ఊరడు ఊరడిల్లు	అ	ఆశ్వాసే	తెప్పిఱిల్లుట
ఊరడించుకొను ఊరటించుకొను	అ	స్వయమాశ్వాసే	తెప్పఱిల్లుకొనుట
ఊఱటిలు ఊఱటిల్లు ఊఱడిల్లు ఊఱడిలు ఊఱడు	అ	శాంతౌ	శాంతిపొందుట
ఊఱు	అ	జలోత్పత్తౌ	నీరుపుట్టుట
	అ	కండోత్పత్తౌ	గడ్డపుట్టుట
	అ	దేహపీనతాయాం	దేహములావౌట
	అ	లవణాదిసంస్థారేచ	ఉప్పుమొదలైవానిలో నూఱుట

ఎ

ఎక్కు	స	ఆరోహణే	ఆరోహించుట
ఎక్కుపెట్టు	స	ధనుషిగుణారోపణే	వింటనల్లెమోపెట్టుట
ఎక్కిరించు	స	అనుకృత్యాపహాసే	అనుకరించిపరిహాసముచేయుట
ఎగయు ఎగసు	అ	ఉత్పతనే	పయికిఁబోవుట

ధాతువు		సంస్కృతార్థము	తెనుఁగర్థము.
ఎగిసిపడు / ఎగిరిపడు	అ	అత్యూర్ధ్వత్యే	మిట్టిపడుట
ఎగఁజేపు / ఎగఁదన్ను	స	దుగ్ధానావిష్కరణే	ఆవు పాలుపైకిఁజేపుట
ఎగవేయు	స	కర్తవ్యకర్మాకరణే	చేయవలసినపనిచేయకపోవుట
		ఊర్ధ్వక్షేపేచ	పయిగావేయుట
ఎగు	స	బాణప్రయోగే	బాణముప్రయోగించుట
ఎంచు	స	గణనాయాం	లెక్కపెట్టుట
		అనుధ్యానేచ	తలఁచుట
ఎచ్	అ	ఆధిక్యే	అధికమౌట
	స	అతిక్రమణేచ	అతిక్రమించుట
ఎచ్చరించు	స	జ్ఞాపనే	జ్ఞాపకము సేయుట
ఎండు	అ	శుష్కీభావే	శుష్కమౌట
ఎడయు / ఎడవాయు	స	వినాభావే	విడిచియుండుట
ఎడలు	అ	గతౌ	పోవుట
ఎడదెగు	అ	విచ్ఛేదే	విచ్ఛిన్నమౌట
ఎత్తు	స	ఉన్నయనే	పయికిఁదీయుట
		ఉత్తంభనే	పయిగాఁబట్టుకొనుట
		గ్రహణే	గ్రహించుట
		ఆరంభే	ఆరంభించుట
ఎత్తుకొను	స	గ్రహణే	గ్రహించుట
		ఆరంభే	ఆరంభించుట
		స్వస్మిన్నారోపణేచ	తనయందెక్కించుకొనుట
ఎత్తుపడు	అ	అశక్తౌ	అశక్తుఁడౌట
ఎత్తిపొడు	స	సోల్లుంఠనే	చేసినతప్పులు దెప్పిపెట్టుట
ఎదుగు / ఎసుగు	అ	వృద్ధౌ	వృద్ధిఁబొందుట